ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 184, పేజీలు : 10+6 వెల : 6.50

## మహిళా సాధికరతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి: మోడీ

5లో

## మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది అదృశ్యం

# ఎమ్మెల్యేల ఆస్తులు 55వేల కోట్లు పైనే..

అందరూ బిలియనీర్లే..
మొత్తం బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు - 16,234 కోట్లు
కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 15,798 కోట్లు
వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు 3,379 కోట్లు
బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 1,443 కోట్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశంలోని సంపన్నులైన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు సుమారు 4వేల మందికిపైగా ఉన్నసంగతితెలిసిందే. ఇపుడు వీరందరి వద్ద ఉన్న ఆస్తుల విలువ అక్షరాలా 55 వేల కోట్ల రూపాయలని తేలింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ నేషనల్ ఎలక్షన్‌వాచ్, ఎన్ఇడబ్ల్యు సంస్థలు సంయుక్తంగా అధ్యయనంచేసిన నివేదికను తాజాగా విడుదలచేసారు. ఈ ఎమ్మెల్యేల్లో ఒక్క కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలే దేశంలోని మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తంకలిపినా కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఇక బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల ఆస్తుల మొత్తం విలువలు 32 వేలకోట్లకుపైగానే ఉనర్నాయి.

దేశంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి అందించిన అఫిడవిట్‌లలో పొందుపరిచిన సమాచారం ఆధారంగానే ఈ నివేదికలనుక్రోడీకరించారు. మొత్తం 28రాష్ట్రాలు, అసెంబ్లీలు ఉన్న రెండు కేంద్ర పాలితప్రాంతాల్లోని ఎమ్మెల్యేల సమాచారంతో ఈ నివేదిక విడుదలయింది. ≫2

# గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం


వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ్ ప్లస్ టెక్‌హోమ్ రేషన్ కిట్లుపంపిణీ చేస్తున్న సిఎం జగన్

## చిన్నారులకు అత్యంత నాణ్యమైన చదువు
## ఆంగ్ల పరిజ్ఞానం, సామాజిక విజ్ఞానం బోధన
## వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ్ ప్లస్ కిట్ల పంపిణీని ప్రారంభించిన సిఎం జగన్

**విజయవాడ ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా అంగన్‌వాడీలను రూపొందించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ పౌండేషన్ స్కూళ్లలో పిల్లలకు అత్యంత నాణ్యమైన విద్య. శక్తివంతమైన పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు తరాల కోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ్ ప్లస్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసామన్నారు. చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత, నాణ్యమైన విద్యాఅవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామన్నారు. ఈ పూర్వ ప్రాథమిక విద్యాలయాలో విద్యార్థులను అతి చిన్న వయస్సునుంచే ప్రపంచాన్ని అర్థం చేసుకునే సామాజిక విజ్ఞానం, ఆంగ్ల పరిజ్ఞానం అందిస్తామన్నారు.

ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతాక్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. పౌండేషన్ స్కూళ్లలో చిన్నారులకు బోధనపై దృష్టిపెట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమంపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంతకు ముందు గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ ప్లస్‌హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలకు టేక్‌హోమ్ కిట్‌లను సిఎం అందించారు. వారితో చిన్నారులతో ముచ్చటించారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగచిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలోబెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో ≫2



# ఈ సభకు.. నే రాను!

## ఇంత గందరగోళమా! సభ జరగనివ్వరా?
## ఎంపిల ప్రవర్తనలో మార్పు వచ్చేదాకా లోక్‌సభలో అడుగుపెట్టబోనంటూ ఆవేదన వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** మణిపూర్ అంశంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముందుకు సాగడం లేదు. ఈ తరుణంలో బుధవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. అయితే ఈ వ్యవహారాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్రంగా పరిగణించారు. ఎంపీల ప్రవర్తనలో మార్పు వచ్చేంత వరకు తాను సభలో అడుగుపెట్టబోనంటూ ప్రకటించారు ఆయన. ఓ వైపు అధికార పక్షం, మరోవైపు విపక్ష సభ్యులపైనా ≫2

# టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు

5లో

## కేంద్ర రవాదారుల శాఖ సహాయ మంత్రి వికె సింగ్

# కిడ్నీ మార్పిడి కేసులో వీడిన మిస్టరీ

## నలుగురు నిందితుల అరెస్ట్, తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు వెల్లడి


మీడియాతో మాట్లాడుతున్న ఎసిపి హనుమంతరావు

**విజయవాడ క్రైం,ఆగస్టు 2,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ కిడ్నీ మార్పిడి కేసులో భవానీపురం పోలీసులు భవానీపురం, హెచ్‌బి కాలనీకి చెందిన కాటి కార్తీక్, కాటి నాగమణి, తమ్మిశెట్టి వెంకయ్య, బాలభాస్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన వనమాల కనకలక్ష్మి అలియాస్ బంగారిలను అరెస్ట్ చేశారు. ఈ కేసు గురించి మధ్యాహ్నం 2 గంటలకు భవానీపురం పోలీస్ స్టేషన్‌లో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 27న భవానీపురం తహసీల్దార్ భవానీపురం పోలీసులకు ఒక ఫిర్యాదు చేశాడని తెలిపారు. అందులో ఒక మహిళ తన బంధువుకు కిడ్నీ సమస్య ఉందని తన కిడ్నీని అతనికి దానమివ్వడానికి నిర్ణయించుకున్నానని, దీని నిమిత్తం ఫ్యామిలీ స్ట్రక్చర్ వాస్తవిక, రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకున్నామని, సదరు అర్జీని విచారించగా సదరు మహిళ డబ్బు కోసం తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో తేలిందని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. దానిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. అంతేకాక సదరు తహసీల్దారుపై వ్యక్తులు కిడ్నీ డొనేట్ చేయడానికి ఫ్యామిలీ స్ట్రక్చర్, వాస్తవిక, రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకుందని మరొక ఫిర్యాదును దాఖలు చేయగా దానిపై కూడ భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంపై సిపి క్రాంతి రాణా టాటా తీవ్రంగా స్పందించి, ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి హనుమంతరావు, భవానీపురం సిఐ అబ్దుల్ సలాం వారి సిబ్బందితో కలిసి పలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానితులపై నిఘాను ఏర్పాటు చేసామని వెల్లడించారు.

బుధవారం భవానీపురం షాదీఖానావద్ద పై నిందితులు నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడించారు. కాటి కార్తిక్ తాపి పనిచేస్తుంటాడు. కరోనా అనంతరం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో తనకు తెలిసిన వారి ద్వారా కిడ్నీ మార్పిడిలో మధ్యవర్తిగా వ్యవహరించే బాబూరావు అను వ్యక్తి పరిచయం కాగా, బాబూరావు వద్ద కొన్ని రోజులు రోజు వారి జీతం క్రింద పనిచేస్తూ బాబూరావు చెప్పిన వ్యక్తులను ఆస్పత్రికి తీసుకెళ్లడం, పరీక్షలు చేయించడం, తీసుకురావడం వంటి పనులను చేసేవాడు. ఈ క్రమంలో ప్రముఖ ఆస్పత్రిలో పనిచేసే ఒక వ్యక్తి ద్వారా దీపక్‌రెడ్డి(కిడ్నీ రిసీవర్)ని పరిచయం చేసుకుని కిడ్నీ ఇచ్చినందుకు గాను రూ.29 లక్షలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్తీక్ తనకు తెలిసిన మహిళ ద్వారా వేరొక మహిళ కిడ్నీ, ఇవ్వడానికి సుముఖం తెలిపిందని ఆమెను తనిఖీ ≫2




# జనసేన తెనాలి అభ్యర్థిగా నాదెండ్ల

## ఖరారు చేసిన పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు 2,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ దూకుడు పెంచారు. తనకు అత్యంత సన్నిహితుడు, పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్‌ను తెనాలి జనసేన అభ్యర్థిగా ప్రకటించారు. ఈ స్థానం నుంచే 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆయనకు ఆ ఎన్నికల్లో 25వేల వరకు ఓట్లు లభించాయి. ఎన్నికల అనంతర పరిణామాల్లో ఐఎఎస్ అధికారి తోట చంద్రశేఖర్, ఐపిఎస్ అధికారి వివి (జెడీ) లక్ష్మీనారాయణ పవన్‌ను వదిలి వెళ్లినా, వైకా ంగ్రెస్‌ను నుంచి భారీ ఆఫర్ లభించిన నాదెండ్ల పవన్‌ను అంటి పెట్టుకుని ఉన్నారు. ఆయన పవన్ కీలక రాజకీయ మార్గనిర్దేశకుడు. ఆయన గత నాలుగేళ్లుగా తెనాలి నుంచే పోటీచేసి గెలుస్తాననిస్పష్టం చేసారు. ఈ క్రమంలో తమ పార్టీ తొలి అభ్య ≫2

# అమాయకులకు 'షేర్' టోకరా

## హైదరాబాద్‌లో పట్టుబడిన ఎపి నేరగాళ్ల ముఠా

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** షేర్ మార్కెట్ వ్యాపారం పేరిట అమాయకులను నిండా ముంచిన ఓ ముఠా బాగోతాన్ని నగర సైబర్ క్రైం పోలీసులు రట్టు చే శారు. ఈ సందర్భంగా ఎపిలోని పీలేరుకు చెందిన ఐదుగురు నేరగాళ్లను అరెస్టు చేసి వారి వద్దనుంచి 31 లాప్‌టాప్‌లు, ఆరు సెల్‌ఫోన్లను జప్తుచేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా బుధవారం మీడియాకు వెల్లడించారు. పీలేరుకు చెందిన తిప్పనగిరి సాయిచరణ్ కుమార్ రెడ్డి ఎనిమిది నెలల క్రితం ఇంటిగెయర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేశాడు. షేర్ మార్కెట్‌లో వ్యాపారం చేసేవారికి సలహాలు ఇచ్చేందుకోసం దీనిని ఏర్పాటు చేశాడు. ఈ కంపెనీకి సెబి నుంచి లైసెన్స్ తీసుకోవాల్సి వుండగా అలాంటిది ఏమీ చేయలేదు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఎలాంటి అను మతి పొందలేదు.

ఇదే సమయంలో పీలేరులో తన కంపెనీని ప్రారంభించి 38 మంది టెలికాలర్స్‌ను ఉద్యోగులుగా చేర్చుకున్నాడు. దీంతో పాటు తన కంపెనీలో సహాయంగా వుండేందుకు తానుండే ప్రాంతానికే చెందిన కొత్తల మహేష్‌ను మేనేజర్‌గానూ, రెడ్డివారి హరిబాబు యాదవ్, కొర్రు అజిత్‌లను ఫ్లోర్ మేనేజర్లుగానూ మాదిగ దివాకర్‌ను టీం లీడర్‌గానూ నియమించుకున్నాడు. దీని తరువాత సాయిచరణ్ కుమార్ రెడ్డి తన కార్యాలయంలో పనిచేసే టెలికాలర్స్ సహాయంతో దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాలకు చెందిన షేర్ మార్కెట్ ≫2

03-08Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:42 AM Page 1





బుధవారం గురుగ్రామ్‌లో ఆందోళనకారుల ఆగ్రహానికి ధ్వంసమైన దుకాణాలు

# 55వేల కోట్లు పైనే..

మొత్తం 84 రాజకీయ పార్టీలకు చెందిన 4033 మంది ఎమ్మెల్యేల్లో సిట్టింగ్‌లుగా ఉన్న 4001 మంది అఫిడవిట్లను పరిశీలిస్తే ఆశ్చర్య కరమైన ఆస్తులవివరాలు వెల్లడి అయ్యాయి. వీరి మొత్తం ఆస్తులు విలువ 54,545 వేలకోట్లుకాగా ఎమ్మెల్యేల సగటు ఆస్తివిలువలు 13.63 కోట్లుగా ఉంది. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో సగానికిపైగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలవేనని తేల్చింది. ఈ రెండుపార్టీలకు చెందిన ఎమ్మెల్యేలకు మొత్తం 32,032 కోట్ల ఆస్తులున్నాయి. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో 58.73 శాతం బిజెపి,కాంగ్రెస్ పార్టీలవేకాగా బిజెపి కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తుల విలువ సిక్కింలో బడ్జెట్ 11,807 కోట్లు, మిజోరమ్‌బడ్జెట్ 14,210 కోట్లు బడ్జెట్లు కంటే ఎక్కువ ఉన్నట్లు తేలింది. ఇక మొత్తం ఆస్తుల విలువను చూస్తే నాగాలాండ్, మిజోరమ్, సిక్కిం రాష్ట్రాల్లోని తాజా బడ్జెట్‌కంటే ఎక్కువ ఉంది. ఈ మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తం కలిపినా 49,103 కోట్లుమాత్రమేనని ఎడిఆర్ స్పష్టం చేసింది. దేశంలో అత్యధిక ఆస్తులున్న ఎమ్మెల్యే రాష్ట్రంగా కాంగ్రెస్‌పాలిత కర్ణాటక ఎక్కువగా ఉంది.మొత్తం 14,359 కోట్లుగా ఎమ్మెల్యేల ఆస్తులున్నాయి. ఇక త్రిపురలో అతితక్కువ ఆస్తులు ఉన్న ఎమ్మెల్యేల రాష్ట్రంగా నిలిచింది. ఇక్కడ మొత్తం 90 కోట్లుమాత్రమే ఉన్నట్లు తేల్చింది. ఇక కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలు మిజోరం, సిక్కిం రాష్ట్రాల బడ్జెట్‌కంటే ఎక్కువ ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలోపొందుపరిచారు. ఎమ్మెల్యేల మొత్తం ఆస్తుల్లో కర్ణాటక సభ్యుల వాటాయే 26శాతంగా ఉంది. ఇక రాజస్థాన్, పంజాబ్, బీహార్,బెంగాల్, అరుణాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, ఒడిశా, అస్సాం ఛత్తీస్‌గఢ్, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, గోవా, ఉత్తరాఖండ్, మేఘాలయ సిక్కిం, నాగాలాండ్, జార్ఖండ్, మిజోరమ్, మణిపూర్, త్రిపుర, పుదుచ్చేరి వంటి 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులకంటే కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ అని తేలింది. 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తుల విలువ 13,976 కోట్లు మాత్రమేనని నిర్ధారించింది. కర్ణాటకలో 223 మందిఎమ్మెల్యేలుంటే 14,359 కోట్లు ఆస్తులతో అగ్రస్థానంలో ఉంది.

రెండోస్థానంలో 284 మంది ఎమ్మెల్యేలున్న మహారాష్ట్ర 6679 కోట్లుతో ఉంది. మూడో స్థానంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేల ఆధ్రప్రదేశ్ 4914 కోట్లతో ఉంది. ఇక చివరి మూడు స్థానాల్లో మణిపూర్, మిజోరం, త్రిపురలునిలిచాయి. 60స్థానాలున్న మణిపూర్‌లో ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు రూ.225 కోట్లు, 40 మంది స్థానాలున్న మిజోరమ్ ఎమ్మెల్యేల ఆస్తులు 190 కోట్లు, 59 స్థానాలున్న త్రిపుర ఎమ్మెల్యేల ఆస్తులు 90 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. దేశంలో ఉన్న పార్టీల ఆధారంగా ఎమ్మెల్యే లెక్కలు కూడా ఎడిఆర్ విడుదలచేసింది.

వీటిలో 1356 మంది ఉన్న బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు 16,234 కోట్లుగా ఉంది. 719 మంది ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తులు 15,798 కోట్లుగా ఉన్నాయి. ఇక146 మంది వైసిపి ఎమ్మెల్యేల ఆస్తులు 3379 కోట్లుకాగా 131 మంది ఎమ్మెల్యేలున్న డిఎంకెపార్టీ సభ్యుల ఆస్తులు 1663 కోట్లు అని తేల్చింది. 103 మంది ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు 1443 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్‌నివేదిక వెల్లడించింది.

# పౌష్టికాహారం

లబ్ధిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కి, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారుఅంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.చిన్న వయస్సు లోనే పసిమొగ్గలలాంటి బాలికల జీవితాన్ని చిదిమేస్తుంటే సహించేది లేదన్నారు. మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.గత 46నెలల తమ పరిపాలనలో మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలని న్నింటికి మంచి స్పందన లభిస్తోందన్నారు.2011 జనభా లెక్కలు ప్రకారం మహిళల్లో 60శాతం మాత్రమే అక్షరాశ్యత ఉందన్నారు.ఇప్పటికి 40శాతం మంది మహిళలకు చదువు అందడం లేదన్నారు.ఆ ఉద్దేశంతోనే అమ్మఒడిని ప్రవేశ పెట్టామని మరో పర్యాయం స్పష్టం చేసారు.సంపూర్ణపోషణ్,ప్లస్.గోరుముద్ద పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.వైఎస్సార్ కాలనీల్లో అక్షరాల 31లక్షల ఇళ్ళ నిర్మాణం అక్కచెల్లెమ్మలకే హక్కు కల్పిసూ చేస్తున్నామన్నారు.రాజకీయంగా కుడా అక్కచెల్లెమ్మలు వాళ్ళకాళ్ళ మీద నిలబడటానికి వీలుగా నామినేటేడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు.రాష్ట్రంలో గతంతో పొల్చితే మహిళలపై నేరాలు తగ్గాయన్నారు. మహిళలపై నేరాల దర్యాప్తుకు గతంలో100 రోజులు పడితే ఇప్పుడు 53రోజులు అంతకన్నా తక్కువకు తగ్గించామన్నారు.1000 వరకు నేరాలకు వారం రోజుల లోపు చార్జిషీటులు తయారు చేసినట్లు తెలిపారు.సైబరు నేరాలకు సంబంధించి కేసుల్లో, లైంగిక నేరాలకు సంబంధించి కేసుల్లోను చార్జ్ షీటు అత్యంత వేగంగా నమోదు చేసామన్నారు.ఈ రోజున అక్క చెల్లెమ్మలకు ఏ సమస్య వచ్చినా ఎటువంటి వేదింపు జరిగినా దిశ యాప్ డౌన్లోడు చేసుకుని వాళ్ళ ఫోటో దిశ యాప్ బటన్ నొక్కిన వెంటనే కేవలం 20 నిమిషాల్లో పోలీసులు వారి దగ్గరకు వచ్చి,వారికి అన్ని విధాలుగా తోడుండే వ్యవస్థను తీసుకుని రాగలిగామన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 7 నుంచి 12 వతరగతి వరకు చదువుతున్న చిన్నారులకు స్వేఛ్ఛ కార్యక్రమంలో భాగంగా ఉచిత శానిటరీ నేప్‌కిన్స్ ఉచితంగా అందిస్తున్నామన్నారు,18 దిశ స్టేషన్లుకు సంబంధించి 18 దిశ దర్యాప్తు వాహనాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.900ల దిశ పెట్రో లింగ్ స్కూటీలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.సైబరు కవచ్ పేరిట కియోస్కులను ఏర్పాటు చేసామన్నారు.అక్కచెల్లెమ్మలకు మంచి చేసే అవకాశం దేవుడు ఇంకా ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారుఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలకుతెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు. వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్థులు ప్లేస్కూళ్ళలో చదివే స్టూడెంట్స్ కన్నా మంచి అవగాహన కలిగివుండాలన్నారు.వారికి తదనుగుణంగా పాఠ్యంశాలు అందుబాటులో ఉంచాలన్నారు.

గర్భిణీలు, బాలిం తలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు,అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. మూడవ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ ఇచ్చే కార్యక్రమం మొదలైందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కచ్చితంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించాలన్నారు.ఎట్టి పరిస్దితులో ఫౌండేషన్ స్కూళ్లలో చదువు విషయంలో నాణ్యతా ప్రమాణాలుండాలన్నారు.ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం, ఫొనిటిక్స్, వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలనా న్నరు.మాంటిసోరి విద్యావిధానంపైన శ్రద్దపెట్టాల న్నారు. మాంటిసోరి విద్యావిధానంపై ఆ సంస్థ ప్రతినిధితో ఇదే సమావేశంలో సీఎం జగన్ చర్చించారు. సమావేశంలో మహిళాభివృద్ది,శిశు సంక్షేమశాఖమంత్రి కెవి ఉషాకిరణ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్ రెడ్డి, మహిళాభివృద్ది ,శిశు సంక్షేమశాఖ ముఖ్యకార ్యదర్శి జి.జయలక్ష్మి,పాఠశాల విద్యా.కమిషనర్(మౌలిక సదుపాయాలు) కాటమనేని భాస్కర్ ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ లిమిటెడ వీసీ అండ్ ఎండీ వీరపాండియన్, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీ అహమ్మద్‌బాబు,మహిళాభివృద్ది,శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత,ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ జె.నివాస్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# 'షేర్' టోకరా

వ్యాపారం చేసే వారి సెల్ నంబర్లను వెబ్‌సైట్‌ల ద్వారా సేకరించడం ప్రారంభించాడు. వీరందరికి ఫోన్‌లు చేస్తూ మీ షేర్ మార్కెట్ వ్యాపారం బాగా సాగాలంటే మా సలహాలు తీసుకోండని నమ్మించేవాడు. ముందుగా వారి వద్ద నుంచి కొంతమేర నగదు తీసుకుని లాభాలు వచ్చినట్లు వారిని నమ్మించి వారి ఖాతాల్లో కొంత డబ్బులను వేసేవాడు. ఆ తరువాత తన ను నమ్మిన షేర్ మార్కెట్ వ్యాపారుల డి..మ్యాట్ బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకుని వా టిని తనకు ఇవ్వాలని కోరేవాడు. వీటిని తానే నిర్వహిస్తామని నమ్మించేవాడు. అనంతరం తనను నమ్మిన వారి నుంచి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లక్ష రూపాయల నుంచి మూడు లక్షల రూపాయల వరకు నగదు తీసుకుని ఆ తరువా త ఫోన్‌లను స్విచాఫ్ చేసేవాడు. ఈ క్రమంలో ఇతని వద్ద ఉద్యోగులుగా పనిచేసే టెలికాలర్స్ సిం కార్డులను మార్చేసే వారు. ఇలా ఇప్పటి వరకు 140 మందికి పైగా షేర్ మార్కెట్ వ్యాపారులను నిండా ముంచి వారి వద్ద నుంచి కోటీ ఎనిమిది లక్షల రూపాయలను కాజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి రెండు లక్షల 60 వేల రూపాయలు ఇలా సమర్పించుకుని మోసపోయాక గత జూలై నెల 11వ తేదీన సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు సాయిచరణ్ కుమార్ రెడ్డి గోల్ మాల్ బండారాన్ని రట్టు చేశారు. ఇదే క్రమంలో పీలేరులో అతని కార్యాలయంపై దాడిచేసి అతని సహచరులుగా వున్న నలుగురు ఉద్యోగులను కూడా అరెస్టు చేశారు. దీంతో పాటు ఆరు సెల్‌ఫోన్లు, 31 లాప్‌టాప్‌ల ను జప్తు చేశారు. కాగా ఈ మోసకారి ముఠా తమ లావాదేవీల కోసం తాముండే ప్రాంతంలోనే ఐదు బ్యాంకు ఖాతాలను నిర్వహించింది. ఈ ఖాతాలను పోలీసులు జప్తు చేశారు. ఈ సంస్థలో టెలికాలర్స్‌గా పనిచేసిన 38 మంది మహిళా ఉద్యోగులకు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు జారీ చేసి విచారణకు రావాలని కోరారు. ఈ సంస్థ ఇప్పటి వరకు మోసాలకు పాల్పడినట్లు రికార్డులు లేవని డిసిపి స్నేహా మెహ్రా తెలిపారు. ఇప్పటి వరకు 140 మందిని మోసం చేసినట్లుగా తేలినా ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే వుండే వీలుందని ఆమె తెలిపారు.

బాధితులు ఏ ఏ ప్రాంతాలకు చెందిన వారన్నది ఇంకా తెలియరాలేదని ఆమె చెప్పారు. ఈ వివరాలు సేకరిస్తు న్నామని, దీంతో పాటు ఈ కంపెనీ అధిపతి సాయిచరణ్ కుమార్ రెడ్డి అతని అనుచరులు ఇంతకు ముందు ఏమైనా నేరాలకు పాల్పడ్డారా...? అనే విషయమై కూడా ఆరా తీస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎసిపి శివమారుతితో పాటు ఇన్‌స్పెక్టర్ హరిభూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 16 మంది టిడిపి నేతలకు పార్టీ షోకాజు నోటీసులు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఆగస్టు 2 ప్రభాతవార్త :** పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 16 మంది టిడిపి నాయకులకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జి.వి.ఆంజనేయులు షోకాజు నోటీసులు జారీ చేశారు. సత్తెనపల్లి టిడిపి ఇన్‌చార్జిగా రాష్ట్ర మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణను టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు నియమించారు. ఈ నేపథ్యంలో షోకాజు నోటీసులు జారీ చేసిన 16 మంది పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉంటున్న నేపథ్యంలో నోటీసులు జారీ చేశారు. ఇకనైనా పార్టీలో చురుకైన పాత్ర పోషించి పార్టీ గెలుపుకు పాటు పడాలని నోటీసులో సూచించారు. నోటీసులు అందుకున్న వారిలో సయ్యద్ పెద్ద కరిముల్లా, గుర్రం వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్ నాయక్, సయ్యద్ ఖాశిం, షేక్.పెద్ద మస్తాన్‌వలి, ఎన్.కృష్ణప్రసాద్, సునీల్, వెంకట్రావు, కొల్లు రామమల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కిడ్నీ మార్పిడి కేసులో వీడిన మిస్టరీ

చేయగా ఆరోగ్యం సరిగా లేదని ఆమెను వద్దని అనుకున్నారు. తర్వాత మరో మహిళకు డబ్బులు ఆశ చూపి తీసుకురాగా ఆమెకూడ అనారోగ్యంతో ఇబ్బంది పడుతోందని వైద్య పరీక్షలో తేలింది. అనంతరం గతంలో బాబూరావు ద్వారా పరిచయమైన భవానీపురం బాలబాష్కర్ నగర్ ఏరియాకు చెందిన వనమాల కలకమహాలక్ష్మి అలియాస్ బంగారిని సంప్రదించగా తాను గాడు చిన్నా అనే మహిళకు ఎక్కువ డబ్బులు వస్తాయని మాయమాటలు చెప్పి కిడ్నీ ఇవ్వడానికి ఒప్పించి కార్తీక్,కార్తీక్ భార్య అయిన నాగమణికి అప్పగించింది. ఈ విధంగా కనకమహాలక్ష్మి ఒక కిడ్నీ డొనేట్ చేయడానికి అప్పచెప్పినందుకు గాను సుమారు 80 వేల రూపాయల నుండి లక్ష వరకు తీసుకుంటుందని తెలిపారు. ఈ ముగ్గురికి పరీక్షలు చేయించినందుకు గాను దీపక్ రెడ్డి వద్ద నుండి రూ.3లక్షల50వేలను కార్తీక్ తీసుకున్నాడు. గాను చిన్నా వైద్య పరీక్షలో సరిపోవడంతో దీపక్‌రెడ్డి తనకు అన్నయ అవుతాడని తప్పుడు పత్రాలను సృష్టించి అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు 2 నెలల క్రితం మరో మహిళ సత్యవతి(కిడ్నీ రిసీవర్)కు కిడ్నీ కావాలని బాబూరావు ద్వారా కార్తీక్‌కు పరిచయమైన రాజేశ్వరి అనే మహిళ ద్వారా తెలియగా, కార్తీక్ తన భార్య కాటి నాగమణి తన ఇంటి పక్కన నివసించే తమ్మిశెట్టి వెంకయ్యతో విషయం చెప్పి వెంకయ్య భార్యకు మాయమాటలు చెప్పి కిడ్నీ మార్పిడికి ఒప్పించి భాధితుల వద్దకు తీసుకెళ్ళి డబ్బులకు కిడ్నీ ఇచ్చే విధంగా మాట్లాడుకొనే నేపథ్యంలో డబ్బులు దగ్గర తేడా రావడంతో కార్తీక్ వదిలేశాడని తెలిపారు. కొద్ది రోజులకు తమ్మిశెట్టి వెంకయ్య సత్యవతి(కిడ్నీ రిసీవర్)కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడుకొని తన బార్య కిడ్నీ ఇచ్చే విధంగా మాట్లాడుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో మాట్లాడుకున్న తర్వాత కిడ్నీ డొనేట్ చేయడానికి ఫ్యామిలీ ట్రక్చర్ వాస్తవిక,రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం తప్పుడు వివరాలతో అర్జీ పెట్టారని తెలిపారు. సదరు అర్జీ విచారణలో తప్పుడు వివరాలని తెలియడంతో వీరిపై భవానీపురం తహశీల్ధార్ భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారని తెలుసుకొని వీరు ఎక్కడికైనా వెళ్ళిపోదామని నిర్ణయించుకొని భవానీపురం షాదీఖానా వద్ద నలుగురు కలుసుకున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు.

# ఈ సభకు.. నే రాను!

స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ కార్యకలాపాలు జరగకుండా ఇరు పక్షాలు వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ క్రమంలో బుధవారం సెషన్‌కు కూడా ఆయన హాజరు కాలేదు. ఎంపీలు సభ గౌరవానికి అనుగుణంగా నడుచుకున్నప్పుడే తాను తిరిగి సభలో అడుగుపెడతానంటూ ప్రటించారాయన. ఇక మణిపూర్ నినాదాల మధ్యే బుధవారం లోక్‌సభ జరగలేదు. గురువారానికి సభ వాయిదా పడింది. మణిపూర్ అంశంపై సుదీర్ఘ చర్చ జరగాలని రూల్ 267 ప్రధాని మోడీ మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తుండగా, స్వల్ప కాలిక చర్చతో రూల్ 176 సరిపెడతామని, అదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడతారంటూ కేంద్రం చెబుతోంది. మణిపూర్ అల్లర్లపైనా, హర్యానా హింసాకాండపైనా ప్రతిపక్షం పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.ప్రత్యేకించి మణిపూర్ హింసాకాండపై ప్రధాని మోడీ నోరువిప్పాలని, ఆయన సభకు వచ్చి మాట్లాడాలని విపక్ష కూటమి ఇండియా డిమాండ్‌చేస్తోంది. వర్షాకాల సమావేశాలుప్రారంభం అయినప్పటినుంచి సభా సమావేశాలు సజావుగా సాగిన సందర్భాలు లేవు. దీనితో తీవ్ర అసహనం, ఉద్వేగానికి లోనయిన స్పీకర్ సభలో సామరస్య వాతావరణం ఏర్పడేంతవరకూ తాను సభకు హాజరుకానని స్పష్టంచేసారు. అందుకు తగినట్లుగానే బుధవారం లోక్‌సభ సమావేశాలకు స్పీకర్ హాజరుకాలేదు. బిగ్గరగా నినాదాలు కొనసాగాయి. దీనితో మధ్యాహ్నం రెండు గంటలవరకూ సభను వాయిదావేసారు. మళ్లీ అదేపరిస్థితి కొనసాగించడంతో చివరకు గురువారానికి వాయిదాపడింది. మణిపూర్ సంఘటనలపైనే విపక్షాలు ప్రభుత్వపరంగా సమగ్ర చర్చకు అనుమతించాలని, ప్రధానిమోడీ ప్రకటన చేయాలని పట్టుబడుతున్నాయి. బిజెపి సభ్యుడు కిరీట్‌సోలంకి మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు సభ హుందాతనాన్ని గౌరవాన్ని పరిరక్షించాలని పదేపదే కోరారు. అయినా కూడా నిరసనల హోరు కొనసాగడంతో సభను వాయిదావేసారు. వాస్తవానికి ఢిల్లీ ప్రభుత్వ సేవలు అధికారుల బదలీలకు సంబంధించిన సవరణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది. సభ వాయిదాపడటంతో వోటింగ్, బిల్లుపై చర్చ జరగలేదు. అధికార, విపక్ష సభ్యుల వైఖరికి స్పీకర్ ఓంబిర్లా మనసు నొచ్చుకున్నారని తెలుస్తోంది. బిల్లుల ఆమోదంపరంగా మంగళవారం లోక్‌సభలో జరిగిన సంఘటనలపై ఆయన కలతచెందారని నాయకులు చెపుతున్నారు.

# తెనాలి అభ్యర్థిగా నాదెండ్ల

ర్థిగా నాదెండ్లను పవన్ ప్రకటించారు.జెఎస్పీ,టిడిపి మధ్య పొత్తు ఉన్నా లేకున్నా టిడిపి ఇక్కడ పోటీ చేయాలని భావిస్తోంది. 2019 ఎన్నికల్లో ఇక్కడ టిడిపి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పోటీ చేసినప్పుడు 70వేల ఓట్లు లభించాయి.నాదెండ్లను అభ్యర్థిగా ప్రకటిస్తూ ఆయన ఈ పర్యాయం అక్కడ నుంచి మంచి మేజార్టీతో గెలుస్తారని వెల్లడించడం విశేషం,పవన్ నాదెండ్లను అభ్యర్థిగా ప్రకటించడం ఒక రకంగా షాకేనని చెప్పాలి. పొత్తులో ఈ సీటు తమదనుకున్న టిడిపికి ఇది ఊహించని పరిణామేనంటున్నారు. ఇంకా టీడీపీ,జెఎస్పీల మధ్య పొత్తులు ఖరారు కాలేదు.ఒక వేళ పొత్తులు ఖారైన ప్పటికి తాము ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తామో టిడిపి అక్కడ పోటీ చేయదని కార్యకర్తలతో వ్యాఖ్యా నిస్తున్నట్లు చెబుతున్నారు.ఈ క్రమంలో జనసేన విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విజయవాడ పశ్చిమ, సెంట్రల్, మైలవరం, నందిగామ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు.మచిలీపట్టణ పార్లమెంటు నియోజకవర్గంలో మచిలీపట్టణం, పెడన, పెనమలూరు ,పామర్రు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు.ఈ నియోజకవర్గాలపై టిడిపి ఇప్పటికే ఆశలు పెట్టుకుంది.

## వారం - వర్జ్యం

**3-8-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుష్యమి
విదియ రా.07-39; ధనిష్ఠ మ.01-38
వర్జ్యం రా.08-20 ల 09-49
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృశ్చికం:** ఆకస్మిక ధన యోగం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**మకరం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** కొన్ని చోట్ల స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 155539
2nd Prize Rs.7000/- 07073
3rd Prize Rs.3500/-
23950 30623 32374 32518 33314
35355 45536 51247 62893 69327
4th Prize Rs.200/-
2380 2898 3823 4975 5345 5975 6131
7390 9521 9651
5th Prize Rs.100/-
0916 1283 1721 2314 3981 4145 5210
8160 8179 9809
6th Prize Rs.50/-
0063 1453 2263 3985 5469 7029 8623
0131 1504 2684 4026 5604 7049 8715
0269 1516 2836 4306 5628 7084 8725
0273 1552 3303 4373 5663 7143 8750
0297 1638 3396 4398 5726 7246 8980
0317 1682 3420 4417 5752 7261 8991
0596 1723 3454 4555 5821 7400 9122
0615 1771 3516 4603 5953 7544 9348
0687 1788 3555 4720 6048 7608 9454
0729 1939 3596 4778 6140 7655 9788
0835 1981 3651 4876 6376 8101
0887 1984 3661 4962 6534 8127
0941 2021 3702 5108 6739 8408
0961 2064 3776 5251 6825 8515
1163 2098 3936 5466 6995 8542

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 587293
2nd Prize Rs.7000/- 88015
3rd Prize Rs.3500/-
22503 60536 62204 63320 65460
70537 73039 77377 81209 81520
4th Prize Rs.200/-
0037 1231 3402 3964 4379 4598 5592
5855 6862 8071
5th Prize Rs.100/-
0095 3799 4261 4836 5049 5244 6506
7030 7410 9199
6th Prize Rs.50/-
0090 2369 3403 4848 6618 7560 8812
0103 2456 3750 4946 6620 7577 8840
0311 2462 4122 5061 6630 7623 8878
0893 2495 4138 5076 6641 7717 8991
1235 2679 4223 5106 6703 7786 9025
1262 2751 4290 5211 6761 7824 9204
1359 2769 4366 5549 6772 7961 9371
1604 2809 4466 5697 6887 8360 9765
1606 2899 4480 5719 6932 8366 9862
1641 2910 4487 5784 7007 8407 9911
1669 2963 4527 6179 7024 8449
1692 3035 4577 6220 7335 8620
1784 3058 4658 6227 7354 8645
2155 3178 4714 6245 7464 8698
2206 3283 4721 6497 7548 8720

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 539825
2nd Prize Rs.7000/- 07277
3rd Prize Rs.3500/-
17463 30891 32186 33631 34341
36432 50864 62456 77531 86720
4th Prize Rs.200/-
0410 0841 1295 1342 3829 4102 5982
7592 8394 9497
5th Prize Rs.100/-
0065 2139 4369 6327 6674 8361 8640
8822 9401 9864
6th Prize Rs.50/-
0218 2067 3451 4598 5807 7221 9136
0704 2302 3473 4812 5993 7347 9241
0801 2330 3491 4895 6010 7584 9410
0869 2352 3608 5100 6064 7638 9415
0980 2359 3625 5104 6210 7698 9556
0981 2669 3674 5175 6329 7801 9615
1130 2872 3931 5244 6339 7894 9706
1219 2976 3935 5270 6412 7959 9749
1347 3053 3944 5285 6474 8317 9952
1423 3094 4089 5428 6598 8598 9955
1494 3106 4246 5469 6679 8807
1779 3140 4288 5620 6756 8892
1859 3177 4512 5682 6783 8893
1871 3297 4526 5713 6821 8942
1900 3398 4565 5726 6856 9073

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 445457
2nd Prize Rs.7000/- 80072
3rd Prize Rs.3500/-
02768 04419 06565 16063 26424
33715 45235 78301 86752 88378
4th Prize Rs.200/-
4564 6031 6049 6056 6660 6738 7717
8254 8934 9029
5th Prize Rs.100/-
1477 2932 3120 3363 3403 5902 6371
6972 8295 9883
6th Prize Rs.50/-
0302 1498 2835 4578 6016 7521 9333
0308 1712 2886 4678 6053 7527 9448
0465 1736 3116 4787 6193 7821 9504
0572 2105 3213 4806 6197 7932 9626
0717 2162 3369 4934 6241 8150 9698
0807 2216 3528 4952 6250 8458 9712
0906 2315 3633 4977 6429 8494 9731
1051 2461 3644 5107 6497 8642 9828
1072 2503 3655 5417 6502 8719 9835
1144 2525 3657 5434 6517 8953 9853
1283 2531 3703 5448 6524 8991
1302 2554 4139 5460 7167 9000
1322 2609 4216 5654 7300 9083
1331 2662 4220 5834 7485 9089
1362 2663 4395 5936 7506 9258

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 831156
2nd Prize Rs.7000/- 43171
3rd Prize Rs.3500/-
02173 07621 37529 39789 44981
52043 52559 83511 87560 90803
4th Prize Rs.200/-
1026 1150 1544 1702 2496 4772 6095
7145 8365 8600
5th Prize Rs.100/-
0027 0765 2575 4288 4813 5661 6216
8064 8976 9462
6th Prize Rs.50/-
0009 0948 2815 3928 5597 7151 9283
0052 0993 2896 3961 5682 7210 9288
0214 1096 2906 4110 5705 7636 9307
0300 1130 3198 4309 5740 7970 9380
0319 1148 3220 4517 5855 8304 9534
0489 1335 3256 4552 5871 8310 9555
0494 1925 3502 4652 6285 8405 9750
0495 2210 3558 4859 6392 8458 9773
0535 2425 3638 5040 6505 8511 9811
0545 2443 3712 5055 6751 8547 9961
0613 2611 3759 5204 6826 8669
0716 2618 3835 5360 6897 8791
0866 2621 3839 5425 7006 9013
0874 2704 3869 5546 7044 9064
0915 2769 3925 5591 7084 9119

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 795728
2nd Prize Rs.7000/- 78912
3rd Prize Rs.3500/-
01058 08473 09868 19243 30547
32809 35456 83271 83745 90979
4th Prize Rs.200/-
0666 1001 1107 1744 4029 4360 4491
5348 7136 9698
5th Prize Rs.100/-
0878 1215 2017 2535 2842 4663 5097
6679 8063 9931
6th Prize Rs.50/-
0034 1498 2830 4470 5855 7222 8861
0075 1505 2879 4593 5874 7253 9034
0241 1531 2929 4630 5956 7459 9036
0301 1553 3282 4761 5984 7480 9245
0357 1560 3430 4881 6370 7485 9387
0566 1722 3488 4893 6640 7703 9584
0591 1880 3519 4928 6834 7805 9715
0728 2131 3570 5047 6869 7825 9746
0788 2132 3644 5138 6886 7861 9790
0929 2182 3649 5160 6988 7878 9861
1152 2295 3704 5454 6993 7993
1228 2391 3794 5571 7021 8061
1237 2439 4301 5731 7070 8108
1263 2464 4310 5771 7124 8599
1307 2791 4467 5822 7151 8638

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 763938
2nd Prize Rs.7000/- 79295
3rd Prize Rs.3500/-
13477 18720 34008 36475 40003
48651 73231 79780 84354 92100
4th Prize Rs.200/-
0917 1069 1151 1448 3963 4887 6313
7237 8784 9666
5th Prize Rs.100/-
0239 0245 1039 1519 3494 3697 4294
4839 6399 7893
6th Prize Rs.50/-
0006 2374 3414 4904 6318 7560 8869
0111 2381 3484 5087 6561 7773 8895
0249 2519 3699 5135 6575 7793 9004
0280 2652 3750 5195 6590 8086 9102
1083 2726 3919 5408 6685 8123 9261
1263 2773 3932 5487 6699 8130 9301
1286 2806 4057 5563 6768 8166 9540
1302 2817 4098 5653 6786 8181 9758
1436 2849 4351 5774 6852 8182 9782
1485 2870 4423 5828 7118 8199 9800
1492 2957 4471 5883 7186 8590
1656 2958 4502 5952 7270 8689
2167 3068 4538 5967 7290 8743
2177 3378 4809 5969 7368 8773
2324 3413 4901 6269 7386 8814

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 816638
2nd Prize Rs.7000/- 13529
3rd Prize Rs.3500/-
02697 04665 14906 17270 28794
30305 31068 34153 46274 81758
4th Prize Rs.200/-
0541 1768 3294 4623 5136 5278 6469
8737 9315 9794
5th Prize Rs.100/-
1276 1544 3005 4048 4715 6910 7035
7556 7583 7803
6th Prize Rs.50/-
0002 1952 3749 5135 6216 7599 8747
0011 2019 3790 5152 6251 7638 9087
0130 2099 3843 5175 6257 7719 9116
0432 2162 3879 5180 6492 7752 9126
0486 2186 3957 5195 6522 7779 9168
0543 2202 4038 5310 6542 7953 9365
0924 2328 4079 5408 6687 8004 9550
0936 2358 4195 5428 6778 8021 9707
1009 2656 4462 5469 7072 8102 9917
1082 2869 4643 5515 7131 8131 9991
1136 2902 4719 5567 7390 8321
1611 2997 4886 5606 7394 8547
1636 3350 4935 5623 7454 8551
1878 3448 4997 5640 7544 8600
1881 3556 5112 5958 7548 8609

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 923847
2nd Prize Rs.7000/- 33724
3rd Prize Rs.3500/-
11870 11988 17799 18465 33520
35710 50658 54772 73719 86646
4th Prize Rs.200/-
0843 1087 1933 2746 3485 4731 5088
6008 6842 8682
5th Prize Rs.100/-
0151 0178 0534 0713 3010 4299 4879
5435 7505 8860
6th Prize Rs.50/-
0025 1453 2945 4635 6097 7358 8924
0085 1642 2984 4705 6142 7405 8986
0139 1779 3040 4865 6263 7564 9037
0144 1868 3041 5067 6274 7771 9358
0162 2009 3092 5123 6384 7775 9395
0170 2309 3151 5154 6411 7886 9439
0236 2409 3183 5258 6547 8061 9571
0254 2438 3358 5359 6580 8117 9581
0313 2478 3671 5397 6780 8178 9693
0337 2577 3809 5438 6811 8254 9998
0498 2588 4118 5767 6982 8358
0669 2663 4170 5864 7085 8783
0676 2755 4558 5915 7213 8823
0717 2890 4617 5943 7214 8876
1208 2920 4621 5980 7235 8896

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 963504
2nd Prize Rs.7000/- 46916
3rd Prize Rs.3500/-
11655 22003 22600 38058 38799
39337 47874 53444 61316 96612
4th Prize Rs.200/-
0626 0922 2590 3035 4676 4952 5785
6407 6920 7747
5th Prize Rs.100/-
0728 1146 5245 5598 6244 6401 7077
7165 7577 8115
6th Prize Rs.50/-
0224 1509 3311 4756 6092 7391 9007
0281 1514 3594 4849 6190 7397 9185
0449 1635 3630 4922 6493 7707 9187
0501 1801 3639 4976 6530 7733 9276
0551 1842 3666 5135 6536 7863 9306
0572 2079 3820 5249 6541 7905 9458
0612 2522 3850 5318 6574 8094 9543
0679 2622 3968 5419 6691 8129 9630
0793 2720 4132 5456 6766 8176 9854
0952 2802 4202 5730 6786 8402 9884
1183 3058 4242 5733 6891 8518
1262 3104 4305 5875 6946 8766
1358 3155 4426 5885 6956 8836
1449 3180 4618 5999 7207 8879
1463 3260 4622 6081 7353 8948

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:02/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 241802
2nd Prize Rs.7000/- 74861
3rd Prize Rs.3500/-
17258 28433 41171 52480 52726
63820 74303 85616 96118 96719
4th Prize Rs.200/-
1580 1708 2650 4019 4178 4416 4682
6383 6503 8641
5th Prize Rs.100/-
0164 0610 3919 3978 5014 5054 8796
9075 9228 9450
6th Prize Rs.50/-
0048 1363 2309 4005 5525 6707 9067
0200 1390 2660 4068 5636 6758 9200
0268 1444 2788 4077 5655 6772 9493
0526 1465 2910 4213 5778 7075 9600
0620 1486 2955 4235 5840 7495 9624
0701 1614 3016 4289 6024 7857 9636
0755 1633 3446 4320 6077 7865 9719
0760 1640 3469 4328 6165 8054 9777
0805 1654 3508 4706 6306 8401 9868
0899 1803 3568 4799 6487 8558 9950
1000 1815 3635 4851 6622 8702
1100 1907 3748 5079 6645 8869
1130 1914 3809 5415 6669 8932
1225 1990 3813 5498 6674 8965
1324 2294 3970 5523 6682 9041

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 527289
2nd Prize Rs.7000/- 49525
3rd Prize Rs.3500/-
16678 27738 38614 38782 49815
51540 62448 73470 84375 95641
4th Prize Rs.200/-
1047 3171 3712 5982 7317 7598 7640
7754 8946 9896
5th Prize Rs.100/-
0225 0880 1188 1192 4387 5108 5261
6007 6648 6873
6th Prize Rs.50/-
0111 1704 3073 4247 5777 7362 8702
0180 1763 3175 4280 5801 7410 8752
0309 1822 3265 4294 5854 7426 8925
0452 2020 3361 4391 5857 7564 9148
0627 2065 3492 4577 5910 7796 9320
0776 2163 3504 4990 6224 7887 9442
0982 2208 3620 5017 6281 7895 9555
1123 2414 3675 5038 6350 7918 9602
1351 2500 3676 5443 6507 7973 9638
1394 2587 3692 5481 6621 7982 9983
1400 2660 3699 5538 6841 8000
1404 2695 3765 5567 6937 8052
1429 2722 3814 5580 7123 8080
1533 2841 4056 5687 7137 8324
1657 2972 4100 5753 7234 8534

03-08Pg3fVS:Layout 1 1/1/02 6:36 AM Page 1



# పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం

## తిరుపతిలో జిందాల్, కడపలో జెఎస్‌డబ్ల్యు ఉక్కుకర్మాగారాలు: స్పెషల్ సిఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్




బుధవారం తిరుపతిలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న నీరబ్ కుమార్

**తిరుపతి, ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా కాలుష్యనియంత్రణలో భాగంగా పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం కావాలని రాష్ట్రపర్యావరణ, అటవీ, సైన్స్‌టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేవ్‌రాష్ట్రంలో త్వరలో మరో రెండు ప్రధాన ఉక్కుకర్మాగారాలు తిరుపతిలో జిందాల్‌స్టీల్ (2.25 ఎంటి),కడపలో జెఎస్‌డబ్ల్యు (3ఎంటి)సామర్థ్యంతో ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూలమని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ వరుసగా 2వసారి ర్యాంకింగ్‌లో కూడా అగ్రస్థానంలో ఉందని తెలిపారు. బుధవారం తిరుపతిలోని ఓ హోటల్‌లో కాన్ఫెడరేషన్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ), ఆంధ్రప్రదేశ్ దేశంలోని పలు రాష్ట్రాల స్టీల్ ఉత్పత్తిదారులు, ట్రేడర్స్, సప్లయిర్స్‌తో "ఉక్కు భవిష్యత్ రూపొందించడం"అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్రపర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతిలో జిందాల్, కడపలో జెఎస్‌డబ్ల్యు ఉక్కుకర్మాగారాల ఏర్పాటు జరుగుతుండటం శుభపరిణామమన్నారు. ఉక్కు మన జీవితంలో, సమాజంలో కీలక పాత్ర పోషిస్తోందని, కాలుష్యనియంత్రణలో భాగంగా పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం కావాలని అన్నారు. స్టీల్ అల్లాయ్ సుస్థిరత, భవిష్యత్తుపై ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్టీల్ ఉత్పత్తిలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉందని అన్నారు. ప్రపంచంలో 8శాతం కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు స్టీల్ ఉత్పత్తి నుండి వస్తున్నాయనితద్వారా పర్యావరణ, వాతావరణ మార్పులకు దోహదం చేస్తున్నాయన్నారు. అలాగాకుండా కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించే దిశలో పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి ఉండేలా సమర్థ, వినూత్న విధానాల్ని, సరికొత్త టెక్నాలజీని అమలు చేయడం ద్వారా ఇది సాధ్యం అన్నారు. జాతీయ ఉక్కుపాలసీ 2017 సూచించిన మేరకు స్వల్పకాలిక ప్రణాళిక ప్రకారం 2030 నాటికి ముడి ఉక్కు ఉత్పత్తి తలసరి వినియోగాన్ని మూడురెట్లు పెంచడం, ఇనుము ఉక్కురంగం ప్రత్యక్ష సిఓ2 తీవ్రత తగ్గింపు, మధ్యస్థకాలం (2030-2047),గ్రీన్ హైడ్రోజన్ ,కార్బన్ క్యాప్చర్ ,నిల్వ, వినియోగం దీర్ఘకాలిక నికర సున్నాకి పరివర్తనను సాధించడంలో సహాయపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో 9.4ఎంటిఎ ఉక్కు ఉత్పత్తితో భారతదేశంలో ఉక్కు ఉత్పత్తిలో 7శాతం వాటాను కలిగి ఉందన్నారు. నెలకు 1.20లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దాదాపు 35పరిశ్రమల ఉనికితో ఫెర్రో మిశ్రమాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు.

ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమలకు కావలసిన వివిధ స్థాయిల్లో నైపుణ్యం వున్న ఇంజనీర్లను వివిధ యూనివర్సిటీలు తయారుచేస్తున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు సిఐఐ ఛైర్‌పర్సన్ ప్రియమంజరి సదస్సు ముఖ్య ఉద్దేశ్యం వివరించారు. ఈ సదస్సులో ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఆచార్య డిసి కిరణ్, సిఐఐ ప్రతినిధులు మాజీ ఛైర్మన్ విజయ్‌నాయుడు గల్లా, తిరుపతి ఛైర్మన్ ప్రియమంజరి, వైస్‌ఛైర్మన్ పుస్‌పిట్‌గార్గ్, ఎలక్ట్రో స్టీల్ రాజీవ్ ప్రకాష్, టాటాస్టీల్ హరిబాబు ఉపాధ్యాయ, గాడ్రేజ్ గ్రీన్ ముతుసిజియన్, జిసి అడ్వయిజరీ ప్రియాంక, ఆర్గాన్‌స్టీల్ కృష్ణమూర్తి, డేనియల్ ఇండియా గజేంద్రసన్వార్, వీల్స్ ఇండియా భారతి, వోల్వో -గిరీష్ ,నిస్సాన్‌స్టీల్ రాఘవన్,పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు పాల్గొన్నారు.



సిఎం జగన్‌కు ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

## సిఎం జగన్‌తో ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి భేటీ

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్త ప్రతినిధి:** విపత్తుల నిర్వహణలో ఎన్‌సిసి క్యాడెట్‌లు అందిస్తున్న సేవలు అపూర్వమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. సిఎం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఎపి,తెలంగాణా ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి ఆయనను కలుసుకున్నారు. విపత్తుల నిర్వహణలో ఎన్‌సిసి క్యాడెట్‌ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఎపిలో ఎన్‌సిసి విస్తరణ ప్రణాళికపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. అదనంగా 60వేల మంది ఎన్‌సిసి క్యాడెట్‌లను రిక్రూట్ చేయడం ద్వారా ప్రతి జిల్లాలో ఎన్‌సిసి క్యాడెట్‌లు అందుబాటులో ఉంటారని సీఎం జగన్‌కు ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి వివరించారు. ఎన్‌సిసి క్యాడెట్లు చాలా క్రమశిక్షణతో అందించే సేవలు స్ఫూర్తిదాయకమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఎపిలో విద్యార్థులకు సమర్ధవంతమైన శిక్షణను అందించేందుకు వీలుగా ఎపిలో సెంట్రల్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. అందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం జగన్ వెల్లడించారు.

ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి సీఎం జగన్‌కు ఎన్‌సిసి తరపున జ్ఞాపికను అందించారు.ఎన్‌సిసి అసిస్టెంట్ డైరెక్టర్ కల్నల్ సంజయ్‌గుప్తా,గ్రూప్ కమాండర్ చంద్రశేఖర్ సిఎం జగన్‌తో ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డితో కలిసి భేటీలో పాల్గొన్నారు.



## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల, ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి,లడ్డూప్రసాదాలు తదితర వాటిపై కలిగిన అనుభవాలు, మెరుగుపరచాల్సిన అంశంపై సూచనలు చేసేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం (రేపు)శుక్రవారం 04వతేదీ ఉదయం జరగనుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు కాల్‌చేసి ఇఒ ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# విజయవంతంగా ముగిసిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ



**నెల్లూరుటౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అధికారిక రాష్ట్ర పండుగ అయిన నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ అధికారికంగా గత నెల 29వ తేదీన ప్రారంభమై బుధవారం అన్ని శాఖల అధికారుల సమిష్టికృషితో విజయవంతంగా ముగిసింది. బుధవారం రొట్టెల పండుగలో చివరి రోజు దర్గాలో భక్తులు ప్రశాంతంగా దర్గాలో దర్శనం, స్వర్ణాల చెరువులో రొట్టెల మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ దిశానిర్దేశంలో అలుపెరగక శ్రమించి అధికార యంత్రాంగం ప్రణాళిక మేరకు శాఖలను విడగొట్టి విధులు అప్పగించడంతో సత్ఫలితాలు వచ్చాయి. ఇందులో అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయడంతో భక్తులందరూ అన్ని చోట్ల ఏర్పాట్ల విషయంలో సంతృప్తి వ్యక్తం చేయడంతో బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతం అయింది. అధికారులు చేపట్టిన రొట్టెల పండుగ ఏర్పాట్లు ఘనంగా ఉండడంతో అందరితో ప్రశంసలు అందుకున్నారు. అన్నింటా భక్తుల సంతృప్తే ఈ పండుగలో ప్రధానాంశంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య విభాగానికి అధికంగా భక్తుల నుంచి విశేషంగా ప్రశంసలు అందుకున్నారు.

## శివయ్య సన్నిధిలో యుఎస్‌కాన్సల్ జనరల్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయానికి యుఎస్ కౌన్సిల్ జనరల్ ఇన్ హైదరాబాద్ జెనీఫర్ లార్సన్‌లు విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి కెవి.సాగర్‌బాబు, ఎంఎల్‌ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి, తనయుడు బియ్యపు ఆకర్ష రెడ్డిలు దక్షిణగోపురం వద్ద ఘనస్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఆలయంలో శిల్పకళ, ఇక్కడ వెలసిన పలువురు దేవుళ్ళను దర్శనం చేసుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంలో శిల్పకళ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అనంతరం వీరికి ఆలయంలోని మేధాగురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయ ఇఓ కెవి.సాగర్‌బాబు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి స్వామిఅమ్మవార్ల చిత్రపటం అందించడంతో పాటు వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. అనంతరం పవిత్రారెడ్డి వారిని కలంకారి కండువాతో సత్కరించి స్వామిఅమ్మవార్ల కలంకారి చిత్రపటాన్ని బహూకరించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఏఈఓ సతీష్‌మాలిక్. సూపరింటెండెంట్ నాగభూషణంయాదవ్, పిఆర్‌ఓ నాగభూషణం నాయక్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్న కొడుకుకు కొరివి పెట్టిన తల్లి



కొడుకు అంతిమసంస్కారం చేస్తున్న తల్లి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని సంఘటనలు హృదయాన్ని ద్రవీస్తాయి.ఈ కష్టం ఎవ్వరికి వద్దు దేవా అన్పిస్తాయి. కడుపున మోసిన కన్నకొడుకుకే కొరివి పెట్టాల్సి వస్తే ఆ కన్నతల్లి గుండె ఆటకదరా శివా, ఆటకదారా కేశవా అంటూ తల్లడిల్లుతుంది.కృష్ణా జిల్లా మోపిదేవి మండలం మేరకపల్లి గ్రామంలో ఇటువంటి సంఘటననే చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన పామర్తి ప్రసాద్‌కు ఇద్దరు ఆడపిల్లలు. ఇటీవల ప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు.ఆయనకు కొడుకులు లేరు, తండ్రిలేడు. ఈ క్రమంలో కన్నతల్లి పామర్తి ఝాన్సీ కొరివి పెట్టారు. ఆమెకు బదులుగా ప్రసాద్‌కు కొరివి పెట్టడానికి బంధువులు, స్నేహితులు ముందుకు వచ్చారు. ఎందుకో కోడుకు పోయిన దుఃఖాన్ని గుండెల్లోనే దాచుకుని ఝాన్సీ కుమారుడి చితికి నిప్పు పెట్టారు. హృదయాలను ద్రవించే ఈ ఘటన ప్రజలందరి కళ్లలో నీళ్లు నింపింది.ఆ తరువాత ఆమె కన్నీటి వెక్కి,వెక్కి ఏడుస్తూ గుండెలు బాదుకుంది.ఎవ్వరు ఆమెను ఒదార్చినా ఆమె తన తలరాతను తిట్టుకుంటూ శోకిస్తోంది. ఆమెకు దేవుడే ధైర్యాన్నివ్వాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వాటర్ హీటరుతో విద్యుత్ షాక్: తల్లి, కూతురు మృతి

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా బంటుమిల్లి మండల పరిధిలోని జానకీపురం బిసి కాలనీలో వాటర్ హీటరుతో విద్యుత్తు షాక్‌కుగురై తల్లి, కూతురు మృతి చెందిన సంఘటన చోటు చూసుకుంది. గ్రామానికి చెందిన వల్లభ అనూష (23), ఆమె కుమార్తె చిన్నారి వల్లభ ధన్విక(1) ఇంట్లో వాటర్ హీటరు ఆకస్మాత్తుగా పట్టుకోవడంతో విద్యుత్తు షాక్‌కు గురై అక్కడిక్కడే మృత్యువాత పడ్డారు.ఈ సంఘటన గమనించిన వారిని ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది.ఈ ఘటనతో జానకీరామపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరమైన సహకారం అందించేదుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వాటర్ హీటర్ల వాడకం విషయంలో పూర్తి స్థాయి భద్రత చర్యలు తీసుకోవాలని ఈ ఘటన సందర్భంగా అధికారులు ప్రజలు సూచించారు. పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా వీటి ఉంచకూడదని వారు సూచించారు.

# పెరుగుతున్న శివయ్య హుండీ రాబడి

## రూ.1.28 కోట్ల ఆదాయం



శ్రీకాళహస్తీశ్వరుని హుండీల లెక్కింపులను పర్యవేక్షిస్తున్న ఇఓ సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని హుండీల ద్వారా భక్తులు సమర్పిస్తున్న రాబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఇక్కడి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె వి సాగర్‌బాబు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,ఎసి మల్లికార్జున్ ప్రసాద్ సారథ్యంలో లెక్కింపు నిర్వహించారు. హుండీల్లో నగదు రూ.1కోటి,28 లక్షల 91వేల 813లు వచ్చినట్లు అధికారికంగా తెలిపారు. అలాగే హుండీల్లో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తులు సమర్పించిన వెండి నాగపడగలు రూపంలో 412 కిలోలు వచ్చింది.

**పెరుగుతున్న హుండీ రాబడి:**

గతంలో నెలకు 60లక్షల లోపు వస్తున్న ఆదాయాలు గణనీయంగా పెరగటానికి ఎన్నో కట్టుదిట్టమైన చర్యలు, కఠిన చర్యలు,దళారులపై నిఘా,కంచుగడపల వద్ద దళారుల ఆటకట్టించటంతో హుండీల ఆదాయాలు పెరిగాయని చెప్పవచ్చు.స్వామి ఆదాయాలకు గండి పడకుండా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.

మరో వైపు ఇఓ కె వి సాగర్‌బాబు నిత్య పరిశీలనలు పోలీసు అధికారి సిఐ అంజూ యాదవ్ దళారులపై నిఘా పెట్టి అరికట్టడానికి తీసుకున్న నిర్ణయాలు హుండీల్లో ఆదాయాలు పెరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు.గత కొంత కాలంగా శివయ్య రాబడికి గండిపడుతున్న అంశాలపై ఛైర్మెన్ కఠినంగా వ్యవహారిస్తున్నారు. ముఖ్యంగా ప్రత్యేక దర్శన టిక్కెట్లకు సంబంధించి కట్టడి చేసారు. ఎవరైనా సరే ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సిందే అని నిర్ధారించారు. అంతేకాకఆయనే స్వతహాగా కంచుగడప వద్దకూర్చొని పరిశీలించటంతో భక్తులు ఆ సొమ్ములను హుండీల్లో వేస్తున్నారు. అంతేకాక పూజలు జరిపించుకున్న భక్తుల వద్ద నిర్బంధ వసూళ్లపై, ఆలయంలో హారతి తట్టలపై ఆంక్షలు విధించారు. ఇదికూడా హుండీల్లో ఆదాయాలుపెరగటానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు. అయితే ఈ విధానాలు పూర్తిగా అమలు జరగకపోయిన సిబ్బందిలో విచ్చలవిడి వసూళ్లకు తెరపడిందని చెప్పవచ్చు. దాంతో హుండీల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. బుధవారం హుండీల లెక్కింపుల్లో ఇంజనీరింగ్ ఇఇ నూకరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడికృత్తిక మహోత్సవాలకు కుమారస్వామి కొండ ముస్తాబు

### ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, ఛైర్మన్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడి కృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతినెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు.ఈ నెప థ్యంలో ఈ నెల 4 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో అంకురార్పణతో ప్రారంభమయ్యే ఉత్సవాలు కుమార స్వామితిప్పపై భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గోడపత్రికలను ఆవిష్కరించగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ వికె సాగర్‌బాబు వారి సిబ్బందితో కలసి ఏర్పాట్లను పరిశీలించారు.

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు,సంస్కృతికి నిదర్శ నాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆయన మాట్లాడుతూ నెలనెలా ఓ ఉత్సవంతో నిత్యకల్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళకళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు.ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలన్నారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆల యంలో దర్శనం తప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు అదే స్ఫూర్తితో రాబోవు ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని ఛైర్మెన్ అధికారులను కోరారు.

**ఉత్సవాలతో సందడి:**

'శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలనెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి మహోత్సవాలు నిర్వహిం చటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహిం చటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని బుధవారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారు లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైనశ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూపరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికిపైగా తమిళ సోదరులు న్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్లేవారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడేనిర్వహిస్తున్నారని వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు,ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు. ఈ నెల 4 నుంచి ఆలయంలోనూ, 8నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో విజయ వంతం చేస్తామన్నారు. తాను ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన రెండవ ఉత్సవాలు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్ని ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటంతోమంచి పేరు వచ్చిందన్నారు.

## రాజకీయాల్లోకి వచ్చిన ఓ నటుని జీవితం ఆధారంగా సినిమా

### పవన్ సినిమాలన్నీ ఇక అట్టర్ ఫ్లాప్‌లే: మంత్రి అంబటి

**విజయవాడ,ఆగస్టు2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లోకి వచ్చి వచ్చిన ఓ నటుని జీవితం ఆధారంగా తామో సినిమా చేయాలనుకుంటున్నామని ఎపి జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.ఈ సినిమాకు నిత్య పెళ్లి కొడుకు, బహుభార్య ప్రవీణుడు, పెళ్లిళ్ల పెటాకులు, తాళి-ఎగతాళి,మూడు ముళ్ళు- ఆరుపెళ్లిళ్ళు, మ్రో (మ్యారెజెస్ రిలేషన్స్ అఫెండర్) వంటి టైటిల్స్‌ను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆయన తాడేపల్లి వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సినిమా రంగంలో హీరోగా రాణించి, మూడు,నాలుగు పెళ్ళిళ్ళు చేసుకుని రాజకీయాల్లోకి వచ్చిన ఓవ్యక్తి కథతో తాము ఈ సినిమా చేయాలను కుంటున్నామన్నారు.

పవన్ కల్యాణ్ సినిమాలు ఇక ఆడవన్నారు.ఆయన రాజకీయాల కోసం సిని మాలు తీస్తున్నందు వలనే అవి అట్టర్‌ఫ్లాప్ అవుతు న్నాయన్నా,బ్రో సినిమాకు ఫ్లాప్ కావడం కోసం,ఓ ఎన్‌ఆర్‌ఐ నల్లధనం వైట్ కావడం కోసం చంద్ర బాబు ఎత్తుగడ మేరకు తీసారన్నారు,బ్రోను తీసిన విశ్వప్రసాద్ ఎన్‌ఆర్‌ఐ,పైగా తెలుగుదేశం కార్యకర్త అన్నారు.,ఈ సినిమాకు అన్ని కలెక్షన్లు,ఇన్ని కలెక్షన్లు అని ఊదరగొట్టించారన్నారు.పవన్ కల్యాణ్ సినిమాలు ఇక ఆడవని గతంలో తాను చేప్పిన మాటకు కట్టుబడి ఉంటానన్నారు.ఎందుకంటే వారాహి వంటి పవిత్ర పేరును తన వాహనానికి పెట్టుకుని,దానిపై ఎక్కి ఆడిన అబద్దాలు, విమర్శలు, ఆఖరికి దిగజారి మరి బూతులు తిట్టన పవన్‌కు అమ్మవారి శాపం తగులుతుందన్నారు. పవన్ పూర్తి స్థాయి రాజకీయ చిత్రం తీసినా పర్వాలేదు,తప్పులేదన్నారు. ఒక కమర్షియల్ సినిమాలో కావాలని ఒక పాత్రను సృష్టించి తన కక్ష తీర్చుకోవాలనుకున్నారు.ఈ విషయంలో నిర్మాత విశ్వప్రసాద్ జాగ్రత్తగా ఉండాల్సిందన్నారు.

రేఖా.సెం.1592/2023/ఎస్.ఎ(ఎల్.ఎ)తేది.24.07.2023 కలక్టరు వారి కార్యాలయం, విజయనగరం

**ఫారం( నమూనా) నెం 6(ఎ)**

2013 వ సంవత్సర 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందేహక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2004 లో రూలు 19, సబ్ రూలు(1) ననుసరించి

**ప్రాథమిక ప్రకటన**

విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, బి.పి.వరకట్టు గ్రామంలో ఈ దిగువ నుదహరించి షెడ్యూల్ దాఖలు భూములను ప్రజా ప్రయోజనముకై అనగా తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ ప్రదాన కుడి కాలువకు సంబంధించిన శ్రీకాకుళం బ్రాంచ్ కెనాల్ కి.మీ.14.250 వద్ద 24ఆర్ మైనర్ నిర్మాణం కి.మీ.0.039 నుండి కి.మీ.0.350 మరియు కి.మీ.0.470 నుండి కి.మీ.0.525 వరకు నిర్మాణం కొరకు భూమి కావలనని జిల్లా కలక్టరు, విజయనగరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బావించినందున,2013వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందేహక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు నిబంధనల ననుసరించి ఇందుకు సంభంధిత యావన్మందికి ఇందు మూలముగా నోటీసు జారీచేయడమైనది.

తోటపల్లి బ్యరేజ్ ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణం ప్రభావం ముదింపు (ఇఐఎ)-2005 సంవత్సరములో ఐ&సిఎడి డిపార్టుమెంటు వారు జరిపినారు. మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్ మెంట్ ఫారెస్ట్ వారి లేఖ నెం.జె 1211/10/2002ఎ/ తేది 29-08-2005డి లో క్లియరెన్సు ఇవ్వబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియులేవు

పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలక్టరు (భూసేకరణ) తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ యూనిట్ - 2,విజయనగరం వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారం ఇవ్వబడినది.

పై చట్టంలో సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి కలక్టరు / భూసేకరణ అధికారి వారు ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నఎడల సంబదించిన వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుంచి 60(అరువది) దినములలోగా కలక్టరు/ భూసేకరణ అధికారి వారి ఎదుట అభ్యర్థనలు దఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూల్**

మండలం : చీపురుపల్లి

గ్రామం : బి.పి.వరకట్టు (ప్రదాన కుడి కాలువకు సంబంధించిన శ్రీకాకుళం బ్రాంచ్ కెనాల్ కి.మీ.14.250 వద్ద 24ఆర్ మైనర్ నిర్మాణం కి.మీ.0.039 నుండి కి.మీ.0.350 మరియు కి.మీ.0.470 నుండి కి.మీ.0.525 వరకు) (ఒమిటెడ్ బిట్)

| వ. నెం. | సర్వే నెంబరు | [illegible] | సేకరించ వలసిన విస్తీర్ణం | భూ స్వభావం | పేరు మరియు చిరునామా | పట్టాదారు/ అనుభవదారు | సరిహద్దులు ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | | | | (9) |
| 1 | 377-1ఎ1 | 0.44 | 0.15 | రై.పుంజ | పూసపాటి చంద్రమ్మ భర్త శీతారామ మూర్తి పూసపాటి వెంకట క్రిష్ణం రాజు తండ్రి శీతారామ రాజు | పట్టాదారు అనుభవదారు | 1బి | 2ఎ1 | 1ఎ2 | సర్వే నెం. 366 | |
| 2 | 377-2ఎ1 | 16.46 | 0.47 | రై.పుంజ | చిరువూరి జగ్గయ్యమ్మ భర్త నారాయణ రాజు పూసపాటి వెంకట క్రిష్ణం రాజు తండ్రి శీతారామ రాజు | పట్టాదారు అనుభవదారు | 1ఎ1, సర్వే నెం.367 | 2ఎ2 | 2ఎ2 | సర్వే నెం. 366, 368 | |
| | మొత్తం | | 0.62 | | | | | | | | |

సం/-శ్రీమతి.ఎమ్ఎస్.నాగలక్ష్మి.ఎస్,ఐ.ఎ.ఎస్.,
జిల్లా కలక్టరు, విజయనగరం

3-8Pg4 :Layout 1 1/1/02 6:32 AM Page 1



ప్రకృతిని కాపీకొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

- రేనాల్డ్స్

## వాయిదాల పర్వం!


ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశ,దశ నిర్దేశించాల్సిన, ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు జరుగుతున్న తీరు ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి నేటికీ వాయిదాల పర్వంలో కొనసాగుతున్నాయి. పార్లమెంటు ప్రతిష్ఠ ఇలా దిగజారిపోతే ప్రజాస్వామ్యం మంటగలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభలకు, సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సిన దేశ అత్యున్నత వేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశాలు లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఈ సభల నిర్వాకం ద్వారా ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. ఒకటి,రెండు రోజులు కాదు. వారాల తరబడి సభలు చర్చలు లేకుండా వాయిదాలుపడుతుంటే ఏమనుకోవాలి? మణిపూర్‌లో జరిగిన అత్యంత దారుణమైన అమానవీయమైన సంఘటన పట్ల దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. ఆసంఘటనపై పార్లమెంటులో చర్చించాలని విపక్షాలు ప్రారంభమైన మొదటి రోజునుంచే డిమాండ్ చేస్తున్నాయి. గతనెల 20వ తేదీన ఉదయం 11గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఇటీవల మృతిచెందిన సిట్టింగ్ సభ్యులు మాజీ ఎంపిలకు ఉభయ సభలు సంతాపన ప్రకటించాయి. లోక్‌సభ తిరిగి సమావేశం కాగానే 'మణిపూర్, మణిపూర్' అంటూ ప్రతిపక్షపార్టీలు నినాదాలతో హోరెత్తించాయి. కొంతసేపు వాయిదాపడి తిరిగి సమావేశం అయినా ఇదే పరిస్థితి కొనసాగడంతో వాయిదాలపర్వానికి స్పీకర్ శ్రీకారం చుట్టారు. ఇక రాజ్యసభ మధ్యాహ్నం 12గంటలకు తిరిగి మొదలవ్వగానే అక్కడ కూడా అదే పరిస్థితి. మణిపూర్ అల్లర్లపై చర్చించాలని ప్రధానంగా ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనసభను కుదిపేసింది. ఆనాటి నుంచి ఉభయసభలు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా నోరువిప్పి మాట్లాడాలని ప్రతిపక్షాల డిమాండ్‌కు సానుకూలత వ్యక్తం కాకపోవడంతో ఉభయ సభల్లోనూ భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డ్ ప్రదర్శిస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారు. అత్యంత కిరాతకమైన ఈ సంఘటనపై సమగ్రంగా చర్చిస్తే మరెన్నో వాస్తవాలు బయటకువచ్చే అవకాశాలున్నాయి. చర్చించకపోవడంతో అందుకు పాలకపెద్దలు ముందుకురాకపోవడం అనేక ఆరోపణలకు బలం చేకూర్చినట్లు అవుతుంది. వాస్తవంగా మణిపూర్‌లో సామాజికంగా, రాజకీయంగా ప్రాబల్య వర్గీయులైన మైతీలు తమను ఎస్టీలుగా గుర్తించాలని ఎంతోకాలంగా కోరుతున్నారు. వారి డిమాండ్‌ను అంగీకరిస్తే తమ అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని కుకీలతోపాటు మరికొందరు ఆదివాసులు గట్టిగా వాదిస్తున్నారు. రక్షిత అటవీ ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు పేరిట నిర్వాసితులను రాష్ట్రప్రభుత్వమే ఖాళీ చేయించడం, గిరిజన వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. పాలకులు తమపై సవతితల్లి ప్రేమ కనబరుస్తున్నారని కుకీ విద్యార్థుల సంఘం చాలాకాలం క్రితమే గళమెత్తాయి. మైతీలను ఎస్టీజాబితాలో చేర్చడం కోసం కేంద్రానికి సిఫారసు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు కొద్దినెలల క్రితమే నిర్దేశించడంతో ఆదివాసుల్లో భయాందోళనలు పెరిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో చోటు చేసుకున్న అమానుష సంఘటనల్లో దాదాపు 150 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అరవైవేల మందికి పైగా నిర్వాసితులయ్యారు. మహిళలకు భద్రత లేకుండా పోయింది. సామూహిక అత్యాచారాలు, లైంగిక వేధింపులను అడ్డుకునేవారే లేకుండాపోయారు. పోలీసులు ఒక వర్గం వారికి చేయూతనిస్తున్నారనే ఆరోపణలే కాదు జరిగిన, జరుగుతున్న సంఘటనలను చూస్తే అవివాస్తవమనే నమ్మకం ఏర్పడుతున్నది. కేంద్ర సాయుధబలాలు, సైన్యం రంగంలోకి దిగినా పరిస్థితులు ఏమాత్రం మెరుగుపడలేదు. మణిపూర్‌లో శాంతిస్థాపనకు గవర్నర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదు. స్థానిక పోలీసుయంత్రాంగం శాంతిభద్రతలు కాపాడడంలో ఘోరంగా విఫలమైందనేది వాస్తవం. సోమవారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో తీవ్రమైన ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తంచేసింది. అత్యంత భయంకర పరిణామంగా పేర్కొన్నది. సాయుధమూకలకు మహిళలను పోలీసులే అప్పగించారన్న వార్తలు తమను తీవ్రంగా కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేసింది. మే 4 తేదీన సంఘటన జరిగితే పధ్నాలుగు రోజుల తర్వాత ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడం ఏమిటని పోలీసులనే సూటిగా ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా మహిళలకు వ్యతిరేకంగా నేరాలు జరుగుతున్న మాటవాస్తవమే అయినా మణిపూర్‌లో జరిగింది అసాధారణ సంఘటన అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మరొకపక్క విపక్షాలు బుధవారం రాష్ట్రపతిని కలిసి విజ్ఞాపన పత్రం అందించారు. ఇప్పటికైనా పాలకపెద్దలు ఆలోచించాలి. పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు కోట్లాది ప్రజాధనం ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని పాలకపెద్దలు విస్మరించరాదు. మణిపూర్‌లో జరిగిన సంఘటనలు ప్రధానంగా శాంతిభద్రతలపై చర్చలకు అవకాశం ఇవ్వాలి. అలాగే దేశంలో ప్రజలు వరదలు, వానలు, ధరల మంటలు ఒకటేమిటి రకరకాల సమస్యలతో అల్లాడిపోతున్నారు. వాటిపై కూడా సమగ్రచర్చ జరిపి సమస్యలకు పరిష్కారంవైపు అడుగులు వేయాలి.

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.



అమ్మ

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

## ప్రజావాక్కు

### పిఆర్‌సి మీద ప్రకటన చేయని కేబినెట్

తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సిమీద నిర్ణయం తీసుకుని ఐ.ఆర్ ప్రకటిస్తారని ఆశపడ్డ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులునిరాశ, నిస్పృహలకు గురి అయినారు. వారం ముందు నుండే అన్ని పత్రికల్లో ఏజెండా అంశంగా పిఆర్‌సి ఉంటుందని కనీసం రెండు కరవు భత్యాలు ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. తీరా కేబినెట్ సమావేశం తర్వాత టీవీలకు అతుక్కుపోయి ఖుషీగా ఉన్న ఉద్యోగులకు తీపి కబురు లేకపోవడంతో నారాజు అయినారు. ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వరాలు ప్రకటించకపోవడం, పాత పెన్షన్ రద్దు పునరాలోచనగూర్చి చర్చించకపోవడం బాధాకరం. పిఆర్‌సి గడువు కూడా అయిపోయింది. నెల కూడా దాటింది. నాలుగు విడతల కరవు భత్యం బకాయి ఉంది. టీచర్లకు బదలీలు, పదోన్నతులు లేక అసంతృప్తిగా ఉన్నారు. కోర్టు కేసువల్ల వాయిదా పడుతూ ఉంది. ప్రభుత్వం మళ్లీ చర్చించి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి పిఆర్‌సి ప్రకటించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజలకు రక్షణ ఏది?

ఎన్నికల సమయంలో రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్న తమపార్టీ గెలుపుకోసం ప్రచారం చేసుకునే ప్రధాని గృహదహనాలు, పౌరుల మరణాలు, మహిళలపై అత్యాచారాలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇంతవరకు పర్యటించలేదు. బాధితులను పరామర్శించలేదు. శాసనసభ ఎన్నికలు జరగబోతున్న రాజస్థాన్‌లో పర్యటించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇది ఎంతవరకు సమంజసం. మణిపూర్‌లో శాంతి భద్రతలనునెలకొల్పి ఆ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రధానికి లేదా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దశాబ్దాలుగా అన్యాయమే

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడూ లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి. బిసిలకు న్యాయం చేయాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేటజిల్లా

### నిద్రమత్తులో రోడ్డు ప్రమాదాలు

దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలురోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఎక్కడ చూసినా ఏదో చోట అత్యంత ఘోర దుర్ఘటనలతో మరణాల సంఖ్య పెరుగుతుంది. అయితే ఇవి ఎక్కువగా నిద్రమత్తు, మద్యంమత్తు, అతివేగంతో జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. డ్రైవర్‌లేదా వాహనదారుడు గంటలు, రోజుల తరబడి నడపడంతో అలసిపోతారు. అదే విధంగా ప్రయాణానికి ముందురోజు మద్యంసేవించడం వల్లవాహనం నడుపుతున్నప్పుడు నిద్రమత్తులోకి జారే అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయాల్లో ఆగిఉన్న, కదులుతున్న బండిని ఢీకొడితే ప్రమాదం జరుగుతుంది. నిద్ర వస్తోందని అనుకున్నప్పుడు నడపకుండా పక్కనఆపేసికొంతసేపు పడుకోవాలి. వాహనాల వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి. మద్యం సేవించినడపరాదు. ఇవి పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### ఆర్టీసీలో కొరవడిన అవగాహన

నగదురహిత లావాదేవీలు ప్రోత్సహించేందుకు ఎపిఎస్ఆర్టీసీ బస్సుప్రయాణాలలో యూనిఫైడ్ టికెటింగ్ సొల్యూషన్ సిస్టం విధానాన్ని2022లో ప్రవేశపెట్టింది. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిమొబైల్స్ నుంచే నేరుగా టికెట్లు అందించేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫోన్‌పే, గూగుల్‌పే, క్యూఆర్‌కోడ్, ఇతర యూపిఐ ద్వారా నగదు చెల్లించి టికెట్‌పొందే అవకాశం ఉండడం ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరం. డిజిటల్ చెల్లింపులతో చిల్లర సమస్య ఉండదు. డిజిటల్ విధానంపై ఆర్టీసీ సిబ్బందికి కూడా పూర్తి అవగాహన ఉండటం లేదు. దీంతో చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే డిజిటల్ విధానంలో టికెట్లు పొందుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రకటనలు, పోస్టర్ల రూపంలో ఈ విధానంపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### విద్యార్థులకు సెలవులు తగ్గించాలి

కరోనావైరస్ కారణంగా విద్యార్థుల భవిష్యత్ దెబ్బతిన్నది. పాఠశాలలు మూసివేయడం వల్లవిద్యార్థులు విద్యకు దూరమయ్యారు. ఆన్‌లైన్ చదువులు అంతగా ఒంటబట్టలేదు. అలా రెండు విద్యాసంవత్సరాలు గడిచిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన విద్యార్థులకు ఎన్నడూ లేని విధంగా సెలవులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో విద్యాభ్యాసానికి కొంత ఆటంకంగా ఉండడంతో 2023-24 విద్యాసంవత్సరంలో సెలవులను తగ్గించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# రాజకీయాల్లో ప్రజాస్వామ్య విలువల పతనం!

**తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయిఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు.**

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

మరికొద్ది రోజుల్లో దేశంలో, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు అప్రమత్తమై అంగబలాన్ని, అర్థబలాన్ని సమకూర్చుకుంటున్నాయి. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవగలిగిన అభ్యర్థులనే ఎంపిక చేసుకుంటున్నాయి. వారికి కావలసిన లక్ష్యం ఒక్కటే. ఎలాగైనా అధికారంలోకి రావటం. అందుకు కావల్సిన అర్హతలతో కుటుంబ వారసత్వం, అవినీతి, నేరచరిత్ర, అక్రమ సంపాదన, పార్టీ ఫిరాయింపులు ఏమివున్నా అసలు పట్టించుకోవడం లేదు. పైగా ఇవి అదనపు అర్హతలని కూడా పార్టీలు భావిస్తున్నాయి. ఇప్పుడు రాజకీయ పార్టీలకు సిద్ధాంతాలు, విలువలు, గతంలో ఇచ్చిన హామీలు, ఎన్నికల ప్రణాళికలు అంత ముఖ్యం కాదు. అవి పేపర్లలో ప్రజల జ్ఞాపకాల అట్టడుగున మరుగునపడి ఉంటాయి. ఇప్పుడు ప్రజలు కూడా వాటిని అసలు పట్టించుకోవడం లేదు. రాజకీయ పార్టీలు, ప్రజలు కూడా తక్షణ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య పరస్పరం ఇచ్చి,పుచ్చుకునే సంబంధాలే నడుస్తున్నాయి. దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రయోజనాలు ఎవరికి పట్టడం లేదు. తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయి ఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు. నిన్నటి దాకా చెడ్డ తిట్టిన పార్టీలోకే ప్రజలు ఏమనుకుంటారోననే వెరపు, జంకు లేకుండా తమ మందీమార్బాలంతో అట్టహాసంగా, బాజాబజంత్రీలతో పార్టీలు ఫిరాయిస్తున్నారు. అలాగే ఇతర పార్టీలు కూడా 'నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు' అన్నట్లుగా వారికి స్వాగత, సత్కారాలు చేసి తమ పార్టీ కండువాలు కప్పుతున్నారు. పైగా చాటుమాటుగా కాకుండా బాజాప్తా బహిరంగ సభలుఏర్పాటు చేసి, తమ అనుచరులతో సహా మరీ పార్టీలు ఫిరాయిస్తున్నారు. ఈ నాయకుల గుణగణాలతో, గత చరిత్రకు అంత ప్రాధాన్యత లేదు.



వారు వచ్చిందే చాలు అన్నట్లు మరోపార్టీ వారిని తమలో కలిపేసుకుని పార్టీ పదవులు కట్టబెడుతున్నారు. ఒకప్పుడు ఏ పార్టీ అయినా, తమ పార్టీ సీనియర్ నాయకులతో చర్చించి, అభ్యర్థుల ఎంపిక కమిటీతో పలు విధాలు ఆలోచించి అధిష్టాన వర్గం నిర్ణయించేది. వారి సలహా, సూచనల మేరకు పార్టీ టికెట్ల పంపిణీ జరిగేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఎన్నికల వ్యూహరచన అంతా సాంకేతిక నిపుణులతో కూడిన ఎన్నికల కన్సల్‌టెన్సీలు చేస్తాయి. ఇటీవలే రంగప్రవేశం చేశాయి. ఈ సంస్థలకు పార్టీ పెద్దలు కోట్ల రూపాయల ఫీజులు చెల్లించి వారు చెప్పే సలహాలు పాటిస్తే చాలు. వారే నియోజకవర్గాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి గెలుపు గుర్రాలను నిర్ణయిస్తారు. ఈ కన్సల్‌టెన్సీలు చాలా ఖరీదైనవి. వీరి సలహాలను కేంద్రంలోని పార్టీ అధిష్టానం ఒప్పుకొని తీరాలి. లేకపోతే ఎప్పుడైనా వారు ఒప్పంద కాంట్రాక్టును రద్దు చేసుకుంటారు. వారు తమ సాంకేతిక నిపుణులతో సిబ్బందితో నియోజకవర్గాలను పోలీంగ్ బూత్‌వైజ్‌గా విభజించుకొని, జల్లెడ పడతారు. వారు ఎన్నికల సర్వేలు చేయడంలో, సమస్యల అధ్యయనంలో శిక్షణ పొందిన నిపుణులు. వారు నియోజకవర్గంలో మొత్తం విస్తీర్ణంలో జనాభా స్త్రీ, పురుషులు, కులాలు, మతాలు, వర్గాలు టికెట్ ఆశించేవారు, గ్రూపు తగాదాలు, పార్టీలో అసంతృప్తులు వారి ఆర్థిక స్థితిగతులు, అనుకూల ప్రతికూల అంశాలు మొదలైన అన్ని విషయాలను స్పష్టంగా, క్షుణ్ణంగా, శాస్త్రీయంగా సర్వేలు నిర్వహించి ప్రతి చిన్న విషయాన్ని లోతుగా అధ్యయనం చేసి నియోజకవర్గాల వారిగా గెలవగల అభ్యర్థుల లిస్టును, పార్టీ అధిష్టానవర్గానికి లిఖిత రూపంలో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తగిన విశ్లేషణలతో, గణాంకాల ఆధారాలతో గ్రూపులతో నిష్పాక్షిక నివేదిక తయారు చేసి ఇస్తారు. వారి సలహాలను పాటించిన పార్టీలు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ గతంలో అధికారంలోకి వచ్చాయి. అందుకే ప్రశాంత్‌భూషన్ వంటి కన్సల్‌టెన్సీలకు ప్రాముఖ్యత, విశ్వసనీయత పెరిగాయి. వీరి సలహాలు, సూచనలు పార్టీ అధిష్టానం ఎంతమేరకు పాటిస్తాయి అనేది వారి ఇష్టం. ఇప్పుడు ఎన్నికలు చాలా ఖరీదైనవి. కోట్లు ఖర్చు పెట్టగలిగినవారే ఎన్నికల బరిలోకి దిగాలి. సిద్ధాంతాలు, విలువలుహుళక్కి వారికి అధికారం చేపట్టడమే అంతిమ లక్ష్యం. అభ్యర్థులు ఎంతగా దిగజారి, ఎన్ని బండబూతులు తిట్టగలిగితే సమాజంలో వారికి అంత పాపులారిటీ పెరుగుతుంది. ఈ రోజుల్లో ప్రచార, ప్రసార సాధనాలు, సోషల్ మీడియా గ్రూపులు అన్నీ తమ విశ్వసనీయతను కోల్పోయాయి. అవి కారుకూతలను యధాశక్తి ప్రచారం చేసి వాటిని వ్యాపార సరుకుగా అమ్ముకుంటున్నాయి. ఈ రోజుల్లో ప్రతి రాజకీయ పార్టీకి సొంత మీడియా సంస్థలు ఉన్నాయి. అవి అందించే సమాచారం ఆడియో, విడియోలు 90 శాతం బూటకం అని సామాన్య ప్రజలకు కూడా తెలుసు. ఫేక్‌న్యూస్, పేయిడ్ న్యూస్‌ను ప్రజలు గుర్తిస్తున్నారు. వాటిని ఆస్వాదిస్తున్నారు కూడా. టీవీల్లో రాజకీయ విశ్లేషకులు ముఖం చూడగానే ఆయన ఏ పార్టీకి కొమ్ముకాస్తున్నాడో, ఏం మాట్లాడతాడో ముందుగానే ప్రజలు అంచనా వేస్తున్నారు. టివీ చర్చల్లో పాల్గొనే రొటీన్ ఆస్థాన విద్వాంసులు విశ్లేషణలు వెగటు పుట్టిస్తున్నాయి. వారు ఎన్నడూ నిజాలు మాట్లాడరనీ, నిష్పాక్షికత పాటించరనీ ప్రజలు ముందుగానే నిర్ణయానికి వచ్చేశారు. ప్రస్తుతం మనదేశంలో రాజకీయ ముఖచిత్రం ఇలా ఉంది. భవిష్యత్తులో ఏమి కానుందో? ●

# పొత్తుల పంచాయతీ తెగేనా?

బొల్లం సునీల్ కుమార్

వచ్చే 2024 సార్వత్రిక లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ హ్యాట్రిక్ కొట్టకుండా నరేంద్ర మోడీని ప్రధాని కాకుండా నిలువరించడానికి దేశంలోని 26 పార్టీలు కలిసి ఇండియా ( ఇండియన్ నేషనల్ డెవలప్మెంట్ ఇంక్లూజివ్ అలియన్స్)గా జతకట్టాయి. భారత్ జోడోయాత్రతో నూతన ఉత్సాహంతో ఉండడమే కాకుండా ఇటీవల కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన విజయంతో మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ విపక్షాలన్నింటిని ఏకతాటిపై తెచ్చి జతకట్టే ప్రయత్నంలో కొంతవరకు సఫలీకృతమైందని అనొచ్చు. ఇండియా 26 జాతీయ, ప్రాంతీయ పార్టీల కలయిక ఏర్పడ్డ కూటమి మంచి రాజకీయ దురందరుల నేతృత్వంలో ప్రస్తుతానికి బలంగా కనబడుతుంది. ప్రస్తుతం ఈ కూటమి లోక్‌సభలో 143 సీట్లు కలిగి ఉంది. అలాగే రాజ్యసభలో 245 సీట్లకు గాను 98 సీట్లు కలిగి ఉంది. దేశం మొత్తంలోని 4036 అసెంబ్లీ స్థానాలకు గాను 1934 చోట్ల ప్రాతినిధ్యం వహిస్తుంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 11 చోట్ల అధికారంలో ఉంది. ఇక ప్రాంతాల వారీగా బలాలను బేరీజు వేసుకుంటే దక్షిణాదిన కేరళలో ముఖ్యమంత్రి పినరయ్ విజయ్ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ కూటమి అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని మరో కూటమి యుడిఎఫ్ కూడా బలంగా ఉంది. తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం డిఎంకె 34 పార్లమెంటు స్థానాలను 24 లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులను కలిగి ఉంది. వైకోకు చెందిన ఎండిఎంకే కూడా మద్దతుగా ఉంది. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ పార్టీయే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ తెరాసను బారాసగా మార్చి దేశ రాజకీయాల్లో అడుగు పెట్టాలని చూస్తున్నా ప్రస్తుతానికి దక్షిణాదిలో ఇండియాకు సానుకూలంగానే ఉంది. ఇక ఉత్తరాది విషయానికి వస్తే ఇండియా కూటమికి పురుడు పోసి పేరు పెట్టిన మమత దీదీ తృణమూల్ కాంగ్రెస్ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి తన పట్టును కొనసాగిస్తుంది. అలాగే అక్కడ




సుదీర్ఘకాలం పాలించిన కమ్యూనిస్టు పార్టీ కూడా కూటమిలో భాగస్వామిగానే ఉండడం కలిసి వచ్చే అంశం. ఇక ఇండియా మొదటి సమావేశానికి వేదికైన బీహార్ విషయానికి వస్తే అప్రతిహతంగా విజయయాత్రను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జెడిపార్టీ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ నేతృత్వంలోని ఆర్జెడిలు బలంగా ఉన్నాయి. మహారాష్ట్రలో శరత్‌పవార్, ఎన్‌సిపి పార్టీ, ఉద్ధవ్ థాక్రేకు చెందిన శివసేన పార్టీలు జట్టుకట్టాయి. దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన కేజ్రీవాల్ హయాంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో బలీయశక్తిగా ఎదిగింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ ఎస్పీ పార్టీ జమ్మూకాశ్మీర్‌లో ఫారుక్ అబ్దుల్లా, ముక్తి మహబూబ్ పార్టీలు కూటమికి ఊపిరి అందిస్తున్నారు. ఇండియా కూటమి మొత్తంగా చూస్తే బలంగా కనబడుతున్నప్పటికీ మెజార్టీ రాష్ట్రాలలో కూటమిలోని పార్టీలు గత ఎన్నికల్లో ప్రధాన పక్షాలుగా పోటీపడ్డాయి. బీహార్‌లో నితీష్ కుమార్, లాలూ తనయుడు తేజస్వి యాదవ్ నువ్వా నేనా అన్నట్టు మాటల యుద్ధంతో తలపడ్డారు. అలాగే పంజాబ్‌లో ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్‌లు కుస్తీపడ్డాయి. ఇలా చాలా రాష్ట్రాల్లో హోరాహోరీగా తలపడ్డాయి. రాష్ట్రాలలో ఆయా పార్టీలు బలమైనవిగా ఉన్నాయి. ఇక్కడే అసలైన సమస్య ఉత్పన్నమవుతున్నది. రాజకీయాలలో శాశ్వత శతృత్వం శాశ్వత మిత్రుత్వం ఉండవు అనేది నానుడి. కానీ క్షేత్రస్థాయిలో విరోధి పార్టీ కార్యకర్తలతో ఒక్కసారిగా మిత్రుత్వం, సీట్ల పంపిణీ విషయంలో కూడా పేచీలు వచ్చే అవకాశం మెండుగా కనబడుతున్నది. ఇండియా కూటమికి వెన్నుముక ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. కానీ ఆ పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే. తాము అధ్యక్ష పదవికి, ప్రధాని పీఠానికి రేసులో లేమని ముందుగానే అస్త్ర సన్యాసం చేశారు. ఇక మిగిలిన వారిలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బలమైన అభ్యర్థిగా కనబడుతున్నప్పటికీ ఆమె అభ్యర్థిత్వాన్ని మిగిలిన పార్టీలు, ప్రధాని రేసులో తానుకూడా ఉన్నాను అంటున్నబీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సమర్థిస్తారా? అలాగే మేధావి వర్గంలో మంచి పేరును సంపాదించుకున్న ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ వైపు మొగ్గు చూపుతారా లేక అన్ని పార్టీలు సమన్వయంతో కాంగ్రెస్ అధ్యక్షులు దళిత సామాజిక వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖార్గేనే ఎన్నుకొంటారా అనేది ముంబైలో జరిగే కూటమి మూడవ సమావేశం వరకు వేచి చూడాల్సిందే. ●

# మణిపూర్‌లో మంటలు చల్లారేదెలా?

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

ఈశాన్య భారతంలోని మణిపూర్ రాష్ట్రం జనాభా 3.22 మిలియన్ల వరకు ఉంటుంది. ఈ రాష్ట్రంలోయ ప్రాంతంలో మెజారిటీ మైతీ హిందువులు, మైనారిటీలో కుకీలతో పాటు 30కిపైగా ఇతర గిరిజన తెగలు జీవనం గడుపుతున్నారు. గిరిజన తెగలు, లోయలోని మైతీలకు సంబంధించిన మిలిటెంట్‌గ్రూపుల మధ్య 1947 పూర్వం నుంచే తరుచుగా అనేక జాతి సంఘర్షణలు జరగడం, తాత్కాలికంగా సమసిపోవడం చూస్తున్నాం. దాదాపు 60 శాతం మైతీ మెజారిటీ కలిగిన మణిపూర్‌రాష్ట్రంలో మైతీల చేతిలో పాలనాపగ్గాలు కొనసాగుతుండడం, అల్పసంఖ్య 'కూకీ, నాగా, జో' (40 శాతం) ఇతర గిరిజనులకు ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో రెండు జాతుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండుతున్నది. కుకీ మెజారిటీగా ఉన్న కొండ ప్రాంతంలో మైతీ వర్గం కుటుంబాలను, అదే విధంగా మెజారిటీ మైతీలు ఉన్న లోయ ప్రాంతంలో కుకీలను నిర్దాక్షిణ్యంగా కాల్చివేయడం, ప్రజలను హింసించడం, ఇండ్లు తగలబెట్టడం, మహిళల్ని వివస్త్రల్ని చేయడం, మానభంగాలకు కూడా వెనుకాడకపోవడం లాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. మైతీ వర్గానికి చెందిన మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బిరేంద్రసింగ్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణలను అదుపు చేసే ప్రయత్నాల్లో పూర్తిగా విఫలమయిందని పలువురు వాపోతున్నారు. గత మూడు నెలలుగా వర్గ విద్వేషాలతో మణిపూర్ పెను మంటల్లో కుతకుత ఉడుకుతోంది. పోలీసు స్టేషన్లు, పోలీసు దళాల క్యాంపుల నుంచి వేల సంఖ్యలో అత్యాధునిక ఆయుధాలను లాక్కెళ్లి వైరివర్గాలను కాల్చివేయడం, గృహదహనాలు, హత్యలు, అత్యాచారాలు, జుగుప్సాకర నేరాలు, మహిళలపై లైంగిక వేధింపులు యధేచ్ఛగా చేసే దుస్థితికి చేరడం అత్యంత హేయనీయం. కడు విచాకరం. అల్లరిమూకలపై ఉక్కుపాదం మోపడంలో ప్రభుత్వయంత్రాంగం, కేంద్ర సాయుధ బలగాలు కూడా విఫలం కావడంతో నేటికీ దారుణ దాడులు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం తమపై సవతితల్లి ప్రేమను కుమ్మరిస్తున్నదని, అటవీ రక్షిత ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుపై కుకీ వర్గీయులు గతం నుంచే నిరసన గళాలు వినిపించడం మనకుతెలుసు. ఈ సమయంలో సంకుచిత ప్రయోజనాలను మణిపూర్‌లోని అసాంఘిక శక్తులు మానవత్వానికి మంటలు పెడుతున్నారు. ప్రభుత్వాలు, బాధ్యత గల పౌర సంఘాలు ఇరుపక్షాల మధ్య నిలిచి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపని యెడల మణిపూర్ ఘటనలు ఇతర రాష్ట్రాలకు కూడా పాకడానికి ఎంతోదూరం లేదనే హెచ్చరికలు కూడా వింటున్నాం. ఇటీవల స్థానిక కోర్టు మైతీలకు షెడ్యూల్డ్ కాస్ట్ హోదా అనుమతించడంతో మైనారిటీ కుకీలు అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తమ కొండప్రాంతంలో మైతీలు భూములను కొనుగోలు చేయడం, కొంత ప్రాంత ఖనిజ సంపదపై కన్నేయడం, ఉద్యోగాలను కొల్లగొట్టి తమ ఉనికికే ప్రమాదకరంగా మారవచ్చని భావించి ఆ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఘర్షణలు ప్రారంభించారు.



ఈ కోర్టు తీర్పుతో కుకీల ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు భూములను మైతీలు లాక్కుంటారని కుకీలు భావించడంతో జాతిపోరు తీవ్రస్థాయిలో సాగుతున్నది. 03మే 2023న ప్రారంభమైన ప్రస్తుత పోరు గత మూడు నెలలుగా భీకర యుద్ధంలా తలపిస్తున్నది. మెజారిటీ మైతీ పక్షాలు కుకీ తెగలను తీవ్రవాదులుగా భావించి వారి ప్రార్థనాస్థలాలను ధ్వంసం చేశారని కుకీలు ఆరోపిస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు చొరవ తీసుకొని రాష్ట్ర కోర్టు ఇచ్చిన రిజర్వేషన్ తీర్పుకు స్టేఇచ్చినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రాకపోగా మరింత భీకరంగా కొనసాగడం కొంత భయాన్ని కలిగిస్తున్నది. కుకీ గిరిజన గ్రామాలకు నిప్పంటించడం, వేలమంది కుకీలను హింసించడంతో కుకీలు కూడా ప్రతిఘటిస్తూ హింసాత్మక ఘటనలకు పూనుకోవడంతో ఇరుపక్షాలకు చెందిన 140 మంది అమాయక ప్రజలు మరణించడం, వేలమంది గాయపడడం, కొన్ని మానభంగ కేసులు నమోదుకావడం లాంటి భయానక, అవమానకర పరిస్థితుల్లో తమ ఆవాసాలు వదిలి 60వేల మందిప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు వలస పరుగులు తీస్తున్నారు. నేటికీ మణిపూర్‌లో ఇంటర్నెట్ సౌకర్యాలను నిలిపివేత కొనసాగుతున్నది. కుకీవర్గ ఇద్దరు మహిళల్ని వివస్త్రలను చేసి హింసిస్తూ నడిరోడ్డు, పొలాల్లో నగ్నంగా నడిపించడమే కాకుండా సామూహిక మానభంగాలు చేశారని కాంగ్‌పోక్సి జిల్లాలో 04 మే 2023 జరిగిన దుర్ఘటన నాటి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో మణిపూర్ మంటలకు ఆజ్యం పోసినట్లయింది. మైతీ వర్గీయులు దాడులతో తాము అభద్రతకు లోనవుతున్నామని, తమకు ప్రత్యేక రాష్ట్రం లేదా పాలన కావాలని, తమకు పూర్తిగా న్యాయం జరగాలంటే కుకీలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కుకీవర్గీయులు భీష్మించుకొని పోరాడుతున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి సర్కార్లు ఉండడంతో ఆ పార్టీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాల మీద బాధ్యత ఎక్కువగా ఉందని, ఇటీవల హోంశాఖా మంత్రి అమిత్‌షా మణిపూర్ పర్యటన చేసి గవర్నర్ నేతృత్వంలో శాంతికమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరిపినా పరిస్థితుల్లో ఏ మార్పురాకపోవడం, ప్రధాని ఈ పోరు పట్ల ఇప్పటివరకు మాట్లాడకపోవడం విమర్శలకు తావిస్తున్నది. మహిళల సామూహిక మానభంగాల ఘటనకు స్పందించిన ప్రధాని ఈ ఘటనకు కారణమైన వారిని వదిలేదిలేదని విశ్వాసం ప్రకటించడం చూశాం. ఈ అమానవీయ ఘటనలకు స్పందించిన సుప్రీం కోర్టు నేటి హింసాత్మక పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు చేయడం వరకు పరిస్థితులు దిగజారడం విచారకరం. సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించి పాలకుల అలసత్వాన్ని ఎండగడితే ప్రత్యేక దర్యాప్తునకు ఆలోచిస్తున్నామని తెల పడం నేటి దుర్భరపరిస్థితులకు అద్దంపడుతున్నది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టేవరకు మణిపూర్ పరిస్థితులు దిగజారడం సమైక్య భారతావనికి మంచిదికాదు. రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకు గెలవడం కావాలి. సమస్య పరిష్కారం కాదు. ఒకరిమీద మరొకరు బురదజల్లుకోవడం, వర్గాల వారీగా ప్రజలను విభజించడం అనాదిగా జరుగుతూనే ఉంది. నేడు వదంతుల వ్యాప్తిని అరికట్టాలనే నెపంతో అంతర్జాల సేవలను నిషేధించడం కూడా సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, చర్చలకు ద్వారాలు తెరిచే ప్రయత్నాలు చేయడమే సంక్షోభానికి చికిత్స అని పాలకులు నమ్మాలి. ఓటు రాజకీయాలతో ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టడం ఖండనీయం. ప్రత్యేక పాలనకు కుకీలు పట్టుబడటం, మైతీలు మణిపూర్ సమగ్రత పాటలు పాడంతో చర్చలు ఒక కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ●

03-08Pg5:Layout 1 1/1/02 6:31 AM Page 1



# టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు

## కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వికెసింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశంలోని జాతీయ రహదారులపై టోల్‌ప్లాజాల వద్ద వాహనదారులు ఆగనవసరంలేకుండా త్వరలో కొత్త టోల్ వ్యవస్థను అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అధునాతన సాంకేతికతతో కూడిన ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రయాణికులు ఇకపై టోల్ ప్లాజాల వద్ద అరనిమిషం కూడా వేచి ఉండాల్సిన అవసరం ఉండదని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సహాయమంత్రి వికెసింగ్ తెలిపారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.



ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ స్థానంలో అడ్డంకుల్లేని టోల్ వ్యవస్థ లేదా ఓపెన్ టోల్ సిస్టమ్ అమలుకు సంబంధించిన ట్రయల్స్ కొనసాగుతున్నాయన్న ఆయన ఇది విజయవంతం కాగానే అమల్లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ నూతన వ్యవస్థ ద్వారా సామర్థ్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. అలాగే కి.మీల ఆధారంగా చెల్లింపులు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్టాగ్ వ్యవస్థతో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని 47 సెకన్లకు తగ్గించగలిగామని ఆ సమయాన్ని 30 సెకన్ల కంటే తక్కువకు తగ్గించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఉపగ్రహ, కెమెరాలు వంటి సాంకేతికతల ఆధారితంగా పనిచేసే ఈ నూతన టోల్ వ్యవస్థను ప్రస్తుతం ఢిల్లీ , మేరట్ ఎక్స్‌ప్రెస్‌వేలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నట్లు చెప్పారు. జాతీయరహదారిపైకి ప్రవేశించినపుడు టోల్ ప్లాజా వద్ద వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్‌ను కెమెరా స్కాన్‌చేసి డేటాను క్రోడీకరిస్తుంది. ప్రయాణించిన కిలోమీటర్లకు ఛార్జీలు విధిస్తుంది. టెలికాంతో పాటు అన్ని రంగాలలో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగానే ఇలాంటి పురోగతి సాధ్యమవుతోంది. టెలికమ్యూనికేషన్స్ రంగం అన్ని ఇతర రంగాలతో అనుసంధానమై ఉంది అని మంత్రి తెలిపారు. మరోవైపు ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలో సిసిఐ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఇదే అంశంపై మాట్లాడిన విషయం తెలిసిందే. జాతీయ రహదారులపై టోల్ ఫీజు వసూలుకు జిపిఎస్ ఆధారిత వ్యవస్థను ఆరు మాసాల్లో తీసుకొస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల స్థానే వీటిని ఏర్పాటు చేస్తామన్న ఆయన వీటివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంతో పాటు, ప్రయాణించిన దూరానికే ఫీజు వసూలు చేయడం వీలుపడుతుందన్నారు.

# మహిళా సాధికారతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి



## జి20 సదస్సులో మోడీ వర్చువల్‌ప్రసంగం

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** మహిళలు సుసంపన్నం అయినపుడే ప్రపంచం ఆర్థిక సమృద్ధి సాధిస్తుందని మహిళల ఆర్థిక సాధికారత అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. వారు మరింతగా విద్యావంతులయితే అదిప్రపంచం మరింత పురోగ మించేందుకు దోహదంచేస్తుందని, మహిళల నాయకత్వం సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు పోవడాన్ని ప్రోత్సహిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జి20 మంత్రుల స్థాయి సమావేశంలో మహిళలకు సాధికారత కల్పనఅన్న అంశంపై జరిగిన సదస్సులో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. మహిళలు వెల్లడించే అభిప్రాయాలు ఒక స్పష్టమైన మార్పునకు స్ఫూర్తినిస్తాయన్నారు. మహిళల సాధికారత కల్పనకు అన్నింటికంటేప్రభావవంతం అయినటువంటి మార్గం ఏదంటే అది మహిళల నాయకత్వంలో అభివృద్ధిని సాధించాలి అనే విధానమేననిప్రధాని స్పష్టంచేసారు. ఇందులోభాగంగానే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ప్రేరణిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి పుట్టినిట్లు అయినటువంటి ఈదేశంలో ఓటుహక్కు ఆదినుంచి రాజ్యాంగం మహిళలుసహా పౌరులందరికీ సమానంగా అందిస్తోందన్నారు. అలాగే ఎన్నికల్లో పోటీచేసే హక్కును కూడా సమానత్వప్రాతిపదికన మహిళలకు అందుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నికైన మహిళాప్రతినిధులు ఆర్థిక పరివర్తనకు పర్యావరణ సంబంధిత పరివర్తనకు సామాజిక పరివర్తనకు కీలకమైన ప్రతినిధులుగా ఉన్నారన్నారు. గ్రామ ప్రాంతాల స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రతినిధులలో 46శాతం మంది ప్రతినిధులు మహిళలే ఉన్నారని మోడీ గుర్తుచేసారు. వారి సంఖ్య ప్రస్తుతం 1.4 మిలియన్లుగా ఉందన్నారు. స్వయం సహాయకబృందగాల్లో మహిళలకు ప్రేరణ అందించేవ్యవస్థ ఏర్పడిందని, ఒకశక్తివంతమైన వ్యవస్థగా మారుతున్నదన్నారు. కరోనా మహమ్మారి కాలంలో ప్రభుత్వ వ్యవస్థలకు వెన్నుదన్నుగా పనిచేసాయని ప్రధాని కొనియాడారు. మాస్కులు, శానిటైజర్ల తయారీ, వైరస్ కట్టడికి అమలుచేసిన ప్రతిచర్యల్లోను మహిళలు భాగస్వాములయ్యారని కొనియాడారు. ప్రధానమంత్రి ముద్రయోజనలో సూక్ష్మస్థాయి యూనిట్‌లకు సాయపడటం కోసం ఒక మిలియన్ రూపాయలవరకూ సుమారు 70శాతం రుణాలను మహిళలకు మంజూరుచేయడం జరిగిందన్నారు. స్టాండప్ ఇండియా లబ్ధిదారుల్లో 80శాతంమంది లబ్ధిదారులు మహిళలేనని, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల కోసం బ్యాంకులనుంచి రుణాలు పొందారని మోడీ వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉజ్వలయోజన కింద కోటి కనెక్షన్లు పంపిణీ అయ్యాయని, 2014నుంచి ఐటిఐల్లోని సాంకేతిక విద్య విభాగంలో మహిళల సంఖ్య రెట్టింపు అయిందని,ఇ విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, ఇంజనీరింగ్; గణితం పట్టభద్రుల్లో దేశంలో 43శాతంమంది మహిళలేనని గుర్తుచేసారు. చంద్రయాన్, గగన్‌యాన్, మిషన్‌మార్స్ లవంటిప్రతిష్ఠాత్మక కార్యాచరణల వెనుక కూడా మహిళల శ్రమ ఉన్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మహిళాపైలెట్లు పెరిగారని, వాయుసేనలో యుద్ధవిమానాలనుసైతం నడుపుతున్నట్లు ఆయన గుర్తుచేసారు. సాయుధ బలగాలన్నింటిలో మహిళా అధికారులకు నిర్వహణ భూమికలను ఇచ్చామని వారిని యుద్ధరంగాల్లో మోహరించడం కూడా జరుగుతోందని మోడీ చెప్పారు. పాడి రంగంలో ఒక్క గుజరాత్‌లోనే 3.6 మిలియన్ల మందివరకూ ఉన్నారన్నారు. భారత్‌లోని సుమారు 15శాతం యూనికార్న్ స్టార్టప్స్‌లో కనీసం ఒక మహిళ వ్యవస్థాపకురాలిగా ఉన్నారని మోడీ ప్రశంసించారు. మహిళల నేతృత్వంలోని యూనికార్న్‌ల ఉమ్మడి విలువలు 40 బిలియన్ డాలర్లకుపైబడిందని, మహిళలకృషికి ఇదొక నిదర్శనమన్నారు. మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను వృద్ధిచేయడంకోసం టెక్ ఈక్విటీ ప్లాట్‌ఫార్మ్‌ను ప్రారంభించడంపట్ల సంతోషం వ్యక్తంచేసారు. జి20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత తరుణంలో మహిళలకు సాధికారత కల్పన అంశంపై కొత్తవర్కింగ్‌గ్రూప్ ఏర్పాటుచేసే సన్నాహాలుచేస్తున్నట్లు మోడీ వివరించారు.



## ఢిల్లీలో టమాటా

# ధరల మంటలు

## కిలో రూ.259కి విక్రయం

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశరాజధాని ఢిల్లీలో టమోటా ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మదర్‌డైరీ అధ్వర్యంలో టమోటాలను కిలో ఒక్కంటికి 259 రూపాయలకు విక్రయిస్తున్నారు. సఫల్ రిటైల్ స్టోర్లలో కూడా ఇవేధరలు కొనసాగాయి. నెలరోజులనుంచి టమోటాధరలకు రెక్కలు వచ్చినసంగతి తెలిసిందే. ఒకప్పుడు ధరలు లేక రోడ్లపైనే పారబోసిన సందర్భాల నుంచి ఇపుడు టమోటాలను అతిప్రియంగా భద్ర పరుచుకునే పరిస్థితి వచ్చింది. కేంద్రప్రభుత్వం జోక్యంతో టమోటాలధరలు సబ్సిడీ రేట్లకు విక్రయించారు. తగ్గినట్లే తగ్గి మళ్లీ ధరలు పుంజుకున్నాయి. వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ గణాఈంకాలప్రనకారం టమోటా రిటైల్‌ధరలు బుధవారం 203 నుంచి ప్రారంభం అయ్యాయి. మదర్‌డైరీకి చెందిన సఫల్ రిటైల్ స్టోర్లలో ఈ ధరలు కిలోకు 259రూపాయలుగా కొనసాగినట్లు తేలింది. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు, వరదలకు పంట దెబ్బతినడంతో ఉన్న పంటను ఇతర రాష్ట్రాలకు ఎగుతమలు చేస్తుండటంతో సరఫరా కొరత ఏర్పడి డిమాండ్ గణనీయంగా పెరిగింది. కొత్తపంట వచ్చేంత వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని అంచనా. ఆజాద్ పూర్‌ఖ మండికి కొత్త పంట తక్కువగా మాత్రమే వస్తోంది. ఢిల్లీ నగరానికి మొత్తంగా ఆజాద్ పూర్‌మండి నుంచే టమోటాలు సరఫరా అవుతాయి. సరఫరా కొరత కారణంగానే ధరలు మరింతగాపెరిగినట్లు మదర్‌డైయిరీ ప్రతినిధి వివరించారు. ఆజాద్‌పూర్‌మండిలో టోకుధరలు పరిశీలిస్తే కిలో ఒక్కింటికి 170 నుంచి 220 రూపాయలవరకూ పలికింది.ఆజాద్‌పూర్ టమోటా సంఘం అధ్యక్షుడు అశోక్‌కౌశిక్ మాట్లాడుతూ కొత్తపంట వచ్చినా సరఫరా లేమి తో ధరలు పెరుగుతున్నట్లుచెప్పారు. పంట సాగుచేసే రాష్ట్రాల్లో భారీ వర్షపాతం వల్లనే దిగుబడి నశించిందన్నారు. కేవలం 15 శాతం టమోటా మాత్రమే ఆజాద్‌పూర్ మండికి వచ్చిందని ఆరు చిన్నసైజు ట్రక్కుల్లో వచ్చాయని, కర్ణాటక ఆంధ్రప్రదేశ్‌లనుంచి వచ్చినట్లు కౌశిక్ వివరించారు. పరిస్థితి వచ్చే పదిరోజుల్లో కొంత మెరుగవుతుందని ఆకాంక్షించారు.

# వారికి రాళ్లు, సిలిండర్లు ఎక్కడివి?

# 'నూహ్' హింస ముందస్తు ప్రణాళికే!

**గురుగామ్, ఆగస్టు 2:** రెండు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలో హర్యానాలోని నూహ్ జిల్లాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. అక్కడ చెలరేగిన హింసపై రాష్ట్ర హోం మంత్రి అనిల్ విజ్ మీడియాతో మాట్లాడారు. అది ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన హింసగా భావిస్తున్నట్లు చెప్పారు.' ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉన్నాయి. ఘర్షణలు చెలరేగిన ప్రాంతాన్ని ఎనిమిది సెక్టార్లుగా విభజించి పోలీసులు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. అలాగే సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నాం. ఇప్పటి వరకు 41 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశాం. 116 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నాం. గురుగామ్, రేవారీ, సోహ్నా ప్రాంతాల్లో మరికొందరిని అరెస్టు చేశాం అని చెప్పారు. అలాగే ఈ ఘటనల వెనక ఉన్న సూత్రధారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.' ఈ హింసలో మొదట



రాళ్ల దాడి, నిప్పంటించడం కనిపించింది. ఇది అప్పటికప్పుడు జరిగింది కాకపోవచ్చు. శాంతియుత పరిస్థితులను దెబ్బతీసేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగినట్లు కనిపిస్తోంది. లేకపోతే ఇళ్ల మేడలపై అన్ని రాళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? సిలిండర్లు ఎక్కడివి? అక్కడ అన్నీ సిద్ధంగా ఉన్నాయి. అందుకే ఇక్కడ చెలరేగిన హింస గంటల వ్యవధిలోనే పలు ప్రాంతాలకు వ్యాపించింది. ఫైరింగ్ కూడా జరిగింది. పోలీసు స్టేషన్‌కు కూడా నిప్పంటించారు. వారికి ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయి' అని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో ప్రజలందరికీ భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పొరుగున ఉన్న హర్యానాలో హింస చెలరేగడంతో దేశ రాజధాని ఢిల్లీలోని సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అదనపు బలగాలను మోహరించారు. నూహ్‌లో జరిగిన ఘర్షణలను వ్యతిరేకిస్తూ కొన్ని వర్గాలు నిరసనకు దిగాయి. ఈ ర్యాలీలు ఢిల్లీ వరకు చేరాయి. ఈ క్రమంలో ఈ ర్యాలీలపై స్టే విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇదిలా ఉండగా, హర్యానాలో చెలరేగిన ఘర్షణలో మృతుల సంఖ్య ఆరుకు చేరిందని తెలిపారు.

# హాలీవుడ్ రేంజ్ దొంగతనం

## పట్టపగలే రూ.100 కోట్లకు పైగా సొత్తు చోరీ

**పారిస్, ఆగస్టు 2:** అత్యంత రదీగా ఉండే ప్రాంతంలో బాగా ఖరీదైన ఆభరణాలు, విలువైన గడియారాలతో ఉండే దుకాణం. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ముగ్గురు దొంగలు పట్టపగలే భారీ లూటికి పాల్పడ్డారు. ఆయుధాలతో వచ్చి ఆ దుకాణంలో ఉన్న వారిని బెదిరించారు. అనంతరం అక్కడ ఉన్న ఆభరణాలు, వాచ్‌లను తమ బ్యాగుల్లో సర్దుకున్నారు. అనంతరం అక్కడి నుంచి క్షణాల్లో పరారయ్యారు. వాటి విలువ రూ.100 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని అంచనావేస్తున్నారు. ఈ ఘటనతో ఖంగుతిన్న ఆ దుకాణం యజమాని పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయం వెల్లడించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన ఫ్రాన్స్‌లో చోటు చేసుకుంది. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో సినిమాటిక్ స్టైల్‌లో ఓ భారీ దోపిడీ ఘటన జరిగింది. విలువైన ఆభరణాలు, విలాసవంతమైన గడియారాలు ఉండే పియాజె దుకాణంలోకి ముగ్గురు దుండగులు ప్రవేశించారు. ఈ లగ్జరీ దుకాణంలోకి వెళ్లిన ముగ్గురు వ్యక్తుల చేతుల్లో ఆయుధాలు ఉన్నాయి. వాటితో అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బందితోపాటు లోపల ఉన్న దుకాణ సిబ్బందిని బెదిరించారు. దీంతో వారు వెంట తెచ్చుకున్న బ్యాగుల్లో దుకాణంలోని నగలు, డబ్బు, ఇతర ఖరీదైన వస్తువులను నింపుకుని, అక్కడి నుంచి ఉడాయించారు. అయితే ఈ చోరీ సంఘటనలో దుకాణంలో ఉన్న కస్టమర్లు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని, పారిస్ పోలీసులు వెల్లడించారు. ఈ పియాజె అనే సంస్థ స్విట్జర్లాండ్‌కు చెందినది. రిచ్‌మాంట్ గ్రూప్‌కు అనుబంధంగా ఉండే ఈ పియాజె సంస్థ విలాసవంతమైన గడియారాలు, ఖరీదైన ఆభరణాలను తయారుచేసి అమ్ముతుంది. ఇందులో ఉండే ఒక్కో గడియారం ఖరీదు కనీసం రూ.9 లక్షల నుంచి రూ.10



లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ చోరీకి గురైన పియాజె దుకాణం ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లోనే అత్యంత రద్దీ ప్రదేశంగా పేరు గాంచిన రూ డెలా ప్రి అనే ప్రాంతంగా జరిగింది. ఈ రూ డెలా ప్రి అనే ప్రాంతంలో మొత్తం అనేక హై ఎండ్ జ్యువెలరీ దుకాణాలు, హై ఎండ్ వాచ్‌లు విక్రయించే దుకాణాలు ఉంటాయి. ఫేమస్ టూరిస్ట్ ప్రాంతం అయిన వెండోమ్, ఈ రూ డె లా ప్రి అనే ప్రాంతానికి దగ్గర్లోనే ఉంటుంది. అయితే గత ఏప్రిల్‌లోనూ ఇలాంటి భారీ దొంగతనం ఈ ప్రాంతంలో జరిగిందని పోలీసులు తెలిపారు. బైక్‌లపై వచ్చిన ముగ్గురు దుండగులు బల్గరీ స్టోర్‌లోకి దూరి కోట్ల విలువైన వస్తువులను దోచుకుని వెళ్లినట్లు వివరించారు.

# దేశంలో కరోనా

# తాజా కేసులు - 36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95, 665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,274మంది కోలుకోగా 1474 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,155కి చేరగా, 80,21,524మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,109కి చేరింది.

## మణిపూర్ అమ్మాయిల

# బాధ్యత నాదే



## కర్ణాటక మంత్రి మంచి మనసు

**బెంగళూరు, ఆగస్టు2:** మణిపూర్ శరణార్థుల విషయంలో కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ మంచి మనసు చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా 29 మంది మణిపూర్ అమ్మాయిల బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మణిపూర్ అల్లర్ల కారణంఆనే మణిపూర్ నుంచి చాలా మంది ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లారు. ఆ రాష్ట్రం నుంచి కొందరు కర్ణాటక చామరాజ్‌పేట సెయింట్ థెరెస్సా విద్యాసంస్థల్లో ఆశ్రయం పొందుతున్నారు. వాళ్లలో 29 మంది చదువుకునే వయసున్న అమ్మాయిలు ఉన్నారు. ఆగస్టు 1వ తేదీన జమీర్ అహ్మద్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వెళ్లారు. ఆ అమ్మాయిలతో మాటామంతీ కలిపిన ఆయన వాళ్ల పరిస్థితికి చలించిపోయారు. తక్షణ సాయంగా రూ.2 లక్షలను ప్రకటించారు. వాళ్ల చదువులు పూర్తి కావాలంటే ఏడేళ్లు పట్టొచ్చు. ఈ ఏడేళ్ల కాలంలో వాళ్లకు అయ్యే ఖర్చంతా నేనే భరిస్తా. వాళ్లు ఇక్కడ ఉన్నంతకాలం సురక్షితంగా ఉండవచ్చు అని ప్రకటించారు. జమీర్ అహ్మద్ నేషనల్ ట్రావెల్స్ భాగస్వామ్య యజమాని. చామరాజ్‌పేట నుంచి వరుసగా అయిదు సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారాయన. అందులోమూడుసార్లు జెడిఎస్ నుంచి, రెండుసార్లు కాంగ్రెస్ తరపు నుంచి నెగ్గారు. ప్రస్తుతం హౌజింగ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారాయన.

# విహార యాత్రలో విషాదం

# నౌకలో అదృశ్యమైన మహిళ మృతి

**సింగపూర్, ఆగస్టు 2:** నడి సముద్రంలో క్రూజ్‌షిప్ నుంచి భారతీయ మహిళ అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. సిసిటివి దృశ్యాలు పరిశీలించిన అనంతరం వారు ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో తెలియచేశారు. రీటా సహానీ, జాకేశ్ సహానీ భార్యభర్తలు, నాలుగు రోజుల క్రూజ్‌షిప్ విహార యాత్రకు వెళ్లారు. ఇందులో భాగంగా చివరి రోజైన సోమవారం మలేషియాలోని పెనాంగ్ రాష్ట్రం నుంచి సింగపూర్ వస్తుండగా, 70యేళ్ల జాకేశ్ నిద్రలేచే సమయానికి 64 యేళ్ల రీటా గదిలో కనిపించలేదు. దాంతో ఆయన నౌకలోని సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే అప్రమత్తమై తమ ఓవర్‌బోర్డ్ డిటెక్షన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేశారు. నౌక సింగపూర్ జలసంధిలో ప్రయాణిస్తున్న సమయంలో ఏదో సముద్రంలో పడిపోయినట్లు గుర్తించారు. రీటానే జలసంధిలో దూకినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై రీటా కుమారుడు అపూర్వ సహానీ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. తన తల్లి జాడ గుర్తించేప్రయత్నాల్లో భాగంగా ప్రధానమంత్రి కార్యాలయం, విదేశాంగ శాఖ సహాయాన్ని కోరారు. అనంతరం మరో పోస్టు చేసిన ఆయన, తన తల్లి మరణాన్ని ధృవీకరించారు.' నౌక నిర్వాహకులు మాకు ఫుటేజ్‌ను షేర్ చేశారని చెప్పారు. గాలింపు కూడా జరుగుతోంది. అలాగే ఆ ఫుటేజ్ ద్వారా మా అమ్మ చనిపోయిందని తెలిసింది' అని పేర్కొన్నారు. దీనిపై సింగపూర్‌లోని భారత కార్యాలయం కూడా స్పందించింది. ఈ ఘటనలపై తాము సహానీ కుటుంబం, సింగపూర్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.



## ఉక్రెయిన్‌లో ఓడరేవు

# లక్ష్యంగా రష్యా డ్రోన్ల దాడి

**కీవ్, ఆగస్టు 2:** ఉక్రెయిన్‌లోని ఓడ రేవు, ధాన్యం ఎగుమతులు లక్ష్యంగా రష్యా డ్రోన్లతో దాడి చేసింది. బుధవారం ఉదయం ఉక్రెయిన్ తీరప్రాంతంలోని ఒడెసా నగరానికి దక్షిణంగా ఉన్న ఓడ రేవుతోపాటు ధాన్యం నిల్వ కేంద్రాలపై రష్యా డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ధాన్యం నిల్వలు మంటల్లో చిక్కుకున్నట్లు ఆ ప్రాంత గవర్నర్ ఒలేహ్ కీపర్ తెలిపారు. నల్ల సముద్రం మీదుగా అంతర్జాతీయ మార్కెట్‌కు ఆహార ధాన్యాల ఎగుమతుల విషయంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం పొడిగింపు నుంచి కొద్ది రోజుల క్రితం రష్యా బయటికొచ్చింది. అప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని వ్యవసాయ, మౌలిక వసతులు లక్ష్యంగా రష్యా దాడులను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే తాజా డ్రోన్ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. బుధవారం ఉదయం నల్ల సముద్రం మీదుగా వచ్చిన డ్రోన్లు డాన్‌బే నది తీరం వెంబడి ఇజ్మాయేల్ వైపు వెళ్లినట్లు ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ప్రస్తుతం ఈ ఓడరేవు నుంచే రొమేనియాలోని నల్ల సముద్రం తీరంలో ఉన్న కాన్‌స్టాన్‌టా నగరానికి ఉక్రెయిన్ ధాన్యాన్ని తరలిస్తుంది. రష్యా ధాన్యం ఎగుమతుల ఒప్పందం నుంచి బయటికి వచ్చిన నేపథ్యంలో ధాన్యం రవాణా చేసే పలు విదేశీ ఓడలు ఆదివారం నల్ల సముద్రం గుండా ఇజ్మాయేల్ పోర్టుకు చేరుకున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ఈ క్రమంలో రష్యా దాడులు చేసి వాటిని అడ్డుకోవాలని చూస్తుందని ఉక్రెయిన్ ఆరోపించింది. గత కొద్ది రోజులుగా మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడులకు పాల్పడుతోంది. ఆదివారం ఉదయం మాస్కో విమానాశ్రయంపై డ్రోన్ల దాడి జరిగింది. ఈ ఘటనలో రెండు ఆఫీస్ టవర్లు దెబ్బతిన్నట్లు రష్యా పేర్కొంది.

# సింగపూర్ మంత్రి జీతం నిలిపివేసిన ప్రధాని లీ

**సింగపూర్,ఆగస్టు 2:** సింగపూర్‌ప్రధాని భారతీయ సంతతికి చెందిన రవాణా మంత్రి ఎస్ ఈశ్వరన్ మంత్రిపదవినుంచి తప్పించారు. అంతేకాకుండా ఆయన జీతాన్ని సైతం నిలిపివేసారు. ఆయనపై అవినీతి కేసులు దర్యాప్తుజరుగుతుండటం, ఆయనన్ను గతనెలలోనే అవినీతికి సంబందించి అరెస్టుచేయడంతోప్రధాని లీ ఈ చర్యలు తీసుకున్నారు.సింగపూర్‌ను ఇటీవల కుదిపివేసిన అవినీతి కుంభకోణాలపై ప్రధాని లీ పార్లమెంటులోప్రసంగించారు. సింగపూర్ వాస్తవానికి అవినీతి రహిత సుస్థిర రాజకీయాలు నడిచే దేశంగా పేరుంది. ఇటీవలికాలంలో అవినీతి కుంభకోణాలు పెరిగిపోయాయి. 61 ఏళ్ల ఈశ్వరన్‌తోపాటు ఇద్దరు పార్లమెంటుసభ్యులు రాజీనామాలు కూడా అవినీతి ఆరోపణలపైనే జరిగాయి. స్పీకర్ తాన్‌చువాన్‌జిన్, చెంగ్‌లీహుయిలకు ఉన్న వివాహేతర సంబంధాలుకూడా వారి పదవకులకు ఎసరుపెట్టాయి. ఈశ్వరన్‌కు నెలకు 6300 డాలర్ల జీతం ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఈ జీతం నిలిపివేస్తున్నట్లు లీ చెప్పారు. వార్షిక ప్రాతిపదికన చూిస్తే 8.20 లక్షల డాలర్లుగా ఉంది. సింగపూర్ అవినీతి నిరోధక చర్యల విచారణ బ్యూరో గతజులై 11వ తేదీ ఆయన్ను అరెస్టుచేసింది. అయితే ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. అంతేకాకుండా గైర్హాజరు కింద ప్రభుత్వం పరిగణించింది. బిలియనీర్ ఆంగ్‌బెంగ్‌సెంగ్ ఫార్ములా వన్ రేసింగ్ తెచ్చిన బిలియనీర్‌తో అనేక అవకతవకలు చేసారని ఆయనపై ఆరోపణలున్నాయి. ఒక మంత్రికి ఉన్న రాజకీయ సంబంధాలు, ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న సంబంధాలను దర్యాప్తుచేయాల్సి ఉందని, అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని చెప్పారు. సిపిఐబి డైరెక్టర్ కూడా తనవద్దకు వచ్చి ఈశ్వరన్‌కేసు వివరాలు అందించారని, అంతేకాకుండా మంత్రి హోదాలో ఉన్నందున ఆయన్ను విచారించేందుకు అనుమతులు కూడా కోరారన్నారు. ఈశ్వరన్ సిపిఐబి 11వ తేదీ అరెస్టుచేసి తదనంతరం బెయిల్‌పై విడుదలచేసింది. విచారణపూర్తిచేసి సిపిఐబి తన నివేదికను అటార్నిజనరల్ ఛాంబర్స్‌కు అందించిన తర్వాత ఏంచేయాలన్నది నిర్ణయిస్తామని ప్రధాని వివరించారు.కనీసం పదిమందికిపైగా ఎంపిలు సిపిఐబి విచారణలపై ప్రశ్నలు గుప్పించారు. టాన్ చెంగ్ ఇతరులపై ఉన్న వివాహేతర సంబంధాల వ్యవహారాలపై విచారణలు జరిగిన తర్వాత చర్యలు తప్పనిసరి అయ్యాయన్నారు. అంతేకాకుండా వారికి ఎలాంటి ఇబ్బందులులేని నిష్క్రమణ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే టాన్, చెంగ్ ఇప్పటికీ వారి వ్యవహారశైలి మార్చుకోలేదని అందువల్లనే వారిపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ప్రధాని వివరించారు.



# మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది మిస్సింగ్

**ఇంఫాల్, ఆగస్టు 2:** కోచింగ్ క్లాసులకు వెళ్లిన స్టూడెంట్ ఇంటికి తిరిగి రాలేదు. ఉదయం ఎప్పట్లాగే పనికి వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఇంటికి చేరుకోలే, విధుల్లో భాగంగా రోడ్డెక్కిన ఓ జర్నలిస్టు ఏమైపోయాడో తెలియదు ఇలా ఒకరిద్దరు కాదు, మూడు నెలల్లో 30 మంది



కనిపించకుండా పోయారు. అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఘోరాలివి. మూడు నెలలుగా కొనసాగుతున్న హింసాత్మక ఆందోళనలలో చోటు చేసుకున్న ఘోరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో ఎంతోమంది కనిపించకుండా పోయారని, వారంతా ఏమయ్యారో తెలియదని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఉపయోగం లేకుండా పోయిందని బాధితులు చెబుతున్నారు. అల్లర్లకు సంబంధించి ఇప్పటి వరకు సుమారు 6వేల జీరో ఎఫ్‌ఐఆర్‌లు నమోదయినట్లు అధికార వర్గాల సమాచారం. కుటుంబానికి ఆధారమైన కొడుకు కనిపించకుండా పోవడంతో దిక్కులేనివారిమయ్యామంటూ ఓ జర్నలిస్టు తల్లి వాపోయారు. రెండు నెలల క్రితం స్నేహితుడితో కలిసి వెళ్లిన జర్నలిస్ట్ ఆటమ్ సమరేంద్ర సింగ్ ఇంటికి తిరిగి రాలేదు. ఇప్పటికీ అతని ఆచూకీ గుర్తించలేకపోయామని పోలీసులు తెలిపారు. నీట్ కోచింగ్ క్లాసులకు వెళ్లిన పదిహేడేళ్ల కూతురు ఇంటికి తిరిగిరాలేదని ఆమె తల్లి వాపోయింది. జులై 6న బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి వెళ్లిందని, సాయంత్రం అవుతున్నా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేశానని చెప్పింది. ఎక్కడున్నావని అడిగితే నంబోల్‌లో ఉన్నట్లు భయపడుతూ చెప్పిందని, అక్కడేం చేస్తున్నావని అడుగుతుండగానే ఫోన్ కట్ అయిందని వివరించింది. దీంతో భయాందోళనకు గురై పోలీసులను ఆశ్రయించామని ఆ తల్లి తెలిపారు. తన కూతురు బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి బైక్‌పై నంబోల్ వెళ్లినట్లు ఓ సిసిటివి ఫుటేజీలో రికార్డైందని పోలీసులు చెప్పారన్నారు. ఆపై తన కూతురు ఎక్కడుందో తెలుసుకోవడం సాధ్యం కావడంలేదని, ప్రాణాలతో ఉందో లేదో కూడా తెలియదని వాపోయారు. బాధితురాలితో పాటు వెళ్లిన యువకుడు కూడా కనిపించకుండా పోయాడని, అతడి ఫోన్‌లో వేరే సిమ్ వేసి వాడుతున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇంఫాల్ వ్యాలీ మెయిన్ రోడ్‌కు పది కిలోమీటర్ల దూరంలోని టిడ్డిమ్ రోడ్‌లో ఆ ఫోన్ లొకేషన్‌ను పోలీసులు గుర్తించారు. అయితే అక్కడికి వెళ్లేందుకు పోలీసులు భయపడుతున్నారని బాధిత యువతి తల్లి చెప్పారు. మరోవైపు అల్లర్లలో చనిపోయిన వారి మృతదేహాలను ఇంఫాల్‌లోని వివిధ ఆసుపత్రుల మార్చురీల్లో ఉన్నాయని, వాటిని సామూహిక ఖననం చేసేందుకు అనుమతివ్వాలని అధికారులను కోరినట్లు ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ నేతలు చెబుతున్నారు.

# నుహ్ హింసపై ఢిల్లీలో 30 కేంద్రాల్లో భజరంగ్‌దళ్ నిరసనలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** హర్యానాలో జరిగిన మతఘర్షణలపై విహెచ్‌పి,భజరంగ్‌దళ్ విభాగాలు భారీ ఎత్తున నిరసనలు లేవదీసాయి. దేశరాజధాని న్యూఢిల్లీలో కనీసం 30 ప్రాంతాల్లో భారీ ఎత్తున ర్యాలీలునిర్వహించాయి. ఈర్యాలీలను గమనించిన సుప్రీంకోర్టు సిసిటివి కెమేరాలు, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. ర్యాలీల్లో ఎలాంటి హింసలేకుండా చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా విద్వేష ప్రసంగాలను కూడా కట్టడిచేయాలని, అవసరమైతే పారామిలిటరీ సిబ్బందిని దించి చర్యలుచేపట్టాలని ఆదేశించింది. ర్యాలీల్లో ప్రతి అంశాన్ని రిపోర్టుచేసేందుకు సిసిటివి నిఘా వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించింది. విహెచ్‌పి బజరంగ్‌దళ్ విభాగాలు ఢిల్లీలోని 30 ప్రాంతాల్లో ర్యాలీలునిర్వహించాయి. హర్యానాలో చోటుచేసుకున్న హింసపై తీవ్ర నిరసనను ప్రకటించాయి. ఈర్యాలీల్లో జాతీయ దర్యాప్తుసంస్థ విచారణచేయాలని నిరసనకారులు డిమాండ్‌చేసారు.



కాగా హర్యానా హింస సంఘటనలన్నీ సుప్రీంకోర్టువద్దకు చేరాయి. పిటిషనర్ల కౌన్సెల్ సియుసింగ్ జస్టిస్ అనిరుద్ధబోస్ బెంచ్‌వద్ద దాఖలుచేసి అత్యవసర విచారణకు కోరారు. అయితే జస్టిస్‌బోస్ పిటిషనర్‌నున చీఫ్‌జస్టిస్‌వద్దకువెళ్లాలని సూచించారు. ఈ సమయంలోనే 370వ అధికరణం రద్దుకు సంబంధించిన పిటిషన్లను ధర్మాసనం విచారణచేస్తోంది. భోజన విరామసమయంలో పిటిషనర్ చీఫ్‌జస్టిస్‌కు విజ్ఞప్తిచేయడంతో కట్టుదిట్టమైన ఆదేశాలు జారీచేసారు. పిటిషన్ల దరఖాస్తులుపరిశీలించిన చీఫ్‌జస్టిస్ విచారణకోసం ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటుచేసారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ ఎస్‌విభట్టిలతో కూడిన బెంచ్ ఈ పిటిషన్‌ను విచారిస్తుందని ప్రకటించారు.

రాజధాని ఢిల్లీకి 80 కిలోమీటర్లదూరంలో ఉన్న నుహ్‌లో విహెచ్‌పి, భజరంగ్‌దళ్ రాలీలపై జరిగిన విధ్వంసంపై ఢిల్లీలో భారీ నిరసనలు వ్యక్తం అయ్యాయి. రాళ్లు రువ్వడంతో సుమారు 2500 మందివరకూ ఒక దేవాలయంలో తలదాచుకున్నారు. ఈసంఘటనలపై ఎన్ఐఎ వంటి సంస్థలు దర్యాప్తుచేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరడంతో ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేసారు.

## మహాశక్తి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ



భీమునిపట్నం, ఆగస్టు2, ప్రభాతవార్త

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మహాశక్తి మ్యాని ఫెస్టో ప్రచారంలో భాగంగా మహాశక్తి ప్రచార రథాలను రూపొందించడం జరిగింది. భీమిలి నియోజకవర్గం గాను రూపొందించిన మహాశక్తి రథాన్ని బుధవారం భీమిలి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాల ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన జెండా ఊపి మహాశక్తి చైతన్యరదాన్ని ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, జీవీఎంసీ రెండో వార్డ్ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జీవీఎంసీ మూడో వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, ఐదవ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, ఏడవ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి మెంబర్ వాసుపల్లి పోలమ్మ, విశాఖ పార్లమెంట్ తెలుగు మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ సేతాపతి మంగాదేవి,మోటూరి కనక రత్నం, భీమిలి నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ, తదితర నియోజకవర్గ ముఖ్య నాయకురాలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాధితునికి నిత్యావసర సరుకులు వితరణ

భీమునిపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త



జీవీఎంసీ ఒకటో వార్డు కొత్తపేట ప్రాంతవాసి ఎర్ర సన్యాసిరావు, తగరపువలస జంక్షన్‌లో టీ దుకాణంలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటాడు. అతనికి చూపు మందగించి కళ్ళు కనిపించక, వృద్ధాప్యం కారణంగా మంచానికే పరిమితమై అనారోగ్యంతో బాధపడుతూ ఉపాధి లేక అతి కష్టంలో ఉన్నటువంటి అతని గురించి తెలుసుకున్న వాస్తవ సేవా సంఘం వారు గాయత్రీ జిరాక్స్ అధినేత దేశెట్టి లీలావతికి తెలియజేయగా ఆ కుటుంబానికి అవసరమైన నెలకు సరిపడే రేషన్ సరుకులు ఇవ్వడం జరిగినది. వాస్తవ సేవ సంఘ అధ్యక్షులు పిట్టా సురేష్, వాలంటీర్లు భీమవరపు ప్రకాష్, కంది వలస దుర్గారావు, పిల్ల రాజేష్, పిట్ట రామారావు తదితరులు పాల్గొన్నారు. ఆ కుటుంబానికి సాయం చేసినందుకు గాయత్రీ జిరాక్స్ అధినేతకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



హుకుంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండల కేంద్రానికి సమీపాన గల గడుగుపల్లి తాడేపుట్టు జంక్షన్ వద్ద భారీ లారీ ట్రైలర్ ఆటోను ఢీకొన్న సంఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. హుకుంపేట మండలం తాడిపట్టు పంచాయితీ ఉర్రాడు నిమ్మలపాడు గ్రామానికి చెందిన రేంగ, నారాయణ రాజు(35) తన సొంత పనులు ముగించుకుని మంగళవారం అర్ధరాత్రి తన సొంత గ్రామానికి ఆటో నడుపుకుంటూ వెళ్తున్న సమయంలో తాడిపుట్టు గడుగుపల్లి జంక్షన్ వద్ద కొట్నాపల్లి గ్రామం నుండి ఎన్-516 పనులు నిర్వహిస్తున్న భారీ లారీ ట్రైలర్‌పై జెసిబిని తీసుకుని వస్తూ అదుపుతప్పి ఆటోను బలంగా ఢీకొట్టి సుమారు 30 మీటర్ల వరకు ఈడ్చు కొని వెళ్లింది. ఈ సంఘటనలు ఆటోడ్రైవర్ రోడ్డుపై పడి తలను బలంగా కొట్టడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. ఆటోను ఢీకొన్న లారీ నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జిని ఢీకొట్టి బోల్తా పడింది. లారీ పైనున్న జెసిబి కూడా పూర్తిగా ధ్వంసమై ట్రైర్లతో సహ పొలానికి దూసుకుపోయింది. ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడి పరారీలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న హుకుంపేట ఎస్సై బి.సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు అప్పటికే ఈ మరణ వార్తను ముందుగా తెలుసుకున్న ఆటో డ్రైవర్ బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని మాకు న్యాయం జరిగే వరకూ మృతదేహాన్ని అదుగు కూడా కదలనివ్వమని భీష్మించుకుని కూర్చున్నారు. మరుసటి రోజు బుధవారం హైవే అధికారులకు ఆటో డ్రైవర్ బంధువులకు చర్చలు కుదరడంతో మృతదేహాన్ని పాడేరు ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టానికి తరలించడానికి ఒప్పుకున్నారు. దీంతో ఎస్ఐ మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించగ సాయంత్రం అంత్యక్రియ నిర్వహించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ద్వారా బాలింతలకు సరుకులు

హుకుంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ద్వారా బాలింతలకు గర్భిణులకు నేరుగా సరుకులు అందుతాయని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అంగన్వాడీ సెంటర్లలో నేరుగా వచ్చి పోషకాహార సరుకులు తీసుకునే వారిని అయితే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో టేక్ హోమ్ రేషన్ ఈ బృహత్తరమైన పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బియ్యం పప్పులు నూనె పాలు గుడ్డు తదితర పౌష్టికాహార పదార్థాలన్నీ నేరుగా లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి సిబ్బంది అందిస్తారని వారికి అందిందో లేదో వారి రూపొందించిన యాప్ ద్వారా ఫోటోలు తీసి పంపించాలన్నారు. అయితే లబ్దిదారులకు సక్రమంగా ఈ టేక్ హోమ్ రేషన్ అందుతుందో లేదో పరిశీలించవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే కార్యక్రమం ద్వారా 30 మంది బాధితులకు గర్భిణులకు సరుకులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్ఠమైనదని వాటికి సాటి మరేది లేదని పుట్టిన ఆరు నెలల పిల్లల వరకు తప్పకుండా ప్రతి తల్లి పాలు అందించాలని ఆయన కోరారు. నేటి ప్రాచ్యాత నాగరికత సమాజంలో తల్లిపాలు పిల్లలకు పెట్టడం వలన వల్ల ఆరోగ్యం చెడిపోతుందని మూఢనమ్మకాలతో తల్లిపాలు పెట్టకుండా పిల్లలు అనారోగ్యాలను గురికావాల్సి వస్తుందని అటువంటి తప్పులు చేయకుండా పిల్లలకు శ్రేష్టమైన తల్లిపాలు అందించడానికి ఆసక్తి చూపాలని తెలిపారు. అధికారుల ద్వారా పౌష్టికాహారాలను వినియోగించుకుని తల్లి బిడ్డలు ఆరోగ్యవంతులు ఉండా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజు బాబు జెడ్పిటిసి రేగం మత్యలింగం ఎంపీడీవో వెంకట్రావు ఎంపీటీసీ కొమ్మరమ, వైసీపీ నాయకులు నైని సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం భేష్ పాఠశాలను సందర్శించిన డిఎల్‌పిఓ ఉదయశ్రీ






నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డివిజనల్ పంచాయితీ అధికారిణి ఉదయశ్రీ బుధవారం సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. బైజూస్ ట్యాబ్‌లు పిల్లలు ఏ మేరకు వినియోగిస్తున్నారో అనేది విద్యార్థులను అడిగి వారి వద్ద ఉన్న ట్యాబలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం రుచి చూసినా ఆమె భేష్ అంటూ నిర్వాహకులను నిత్యం పరిశీలిస్తున్న ప్రధానోపాధ్యాయులను అభినందించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై హెచ్.ఎం.తోటి ఉపాధ్యాయులు విద్యార్థులను ఉదయశ్రీను అభినందించారు. సర్పంచ్ ఏడిద నూకరత్నం వేంపాడు పంచాయితీకి సంబంధించి పలు విషయాలను పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు ఆధ్వర్యంలో ఆమె దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కల్లేపల్లి వరహాల రాజు (బుజ్జి), ఏడిద సూర్యనారాయణ, పలు ఉపాధ్యాయులు ఉన్నారు.

## గురుకులం విద్య సంస్థల్లో ఖాళీలను ఆదివాసీలతో భర్తీ చేయాలి

### పిఓకి వినతిపత్రాన్ని సమర్పించిన ఆదివాసీ గిరిజన సంఘం



పాడేరు, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో గురుకుల విద్య సంస్థలలో ఖాళీలను ఆదివాసీలతో భర్తీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స పాడేరు ఐ.టి.డి.ఏ పి.ఓ ఏ.అభిషేక్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు. సోమవారం పాడేరు ఐ.టి.డి.ఏ కార్యాలయంలో పి.ఓ.పి.ఏ అభిషేక్‌కి ఆదివాసీ గిరిజన సంఘం ప్రతినిధులు బృందం వినతిపత్రాన్ని సమర్పించారు. పాడేరు గిరిజన ప్రాంతాల్లో గురుకుల విద్య సంస్థలలో ఖాళీలను ఆదివాసీలతో భర్తీ చేయకుండా గిరిజనేతరులతో భర్తీకి ఐ.టి.డి.ఏ పిఓ నోటిఫికేషన్ జారీ చేశారని ఆయనకు గుర్తు చేశారు. జీఓ నెం.3 రద్దు చేసినప్పటికీ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ విచారణ దశల్లో ఉండగా ప్రభుత్వ ద్వంద వైఖరితో వ్యవహరిస్తూ మరోపక్క ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ శాఖల గిరిజనేతరులతో భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తున్నారని, గురుకులంలో జారీ చేసిన నోటిఫికేషన్‌తో స్థానిక ఆదివాసీలలో తీవ్ర ఆందోళన చెందుతున్నారని పి.ఓకి వివరించారు. 1/70 చట్టం ప్రకారం గిరిజనేతరులకు ప్రవేశానికి అనుమతి లేనిది ఉద్యోగం పేరుతో నాన్ ట్రైబల్‌ను ఏజెన్సీ ప్రాంతంలో అనుమతించడం దారుణం అన్నారు.

**ప్రభుత్వ ఆదేశాలతోనే నోటిఫికేషన్ జారీ....పి.ఓ.అభిషేక్**

గురుకులంలో ఖాళీ పోస్టులు భర్తీకి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతోనే నోటిఫికేషన్ జారీ చేశామని అన్నారు. డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమశాఖ మంత్రి, ముఖ్యకార్యదర్శి నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారని, వారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆదివాసీ గిరిజన సంఘం ఫిర్యాదుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని అన్నారు. ప్రభుత్వం ఆదేశాలతో గిరిజన గురుకులంలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని అన్నారు.

## మళ్లీ ఆ సొసైటీలు వాళ్లకే...!

### అధ్యక్షులుగా అయినంపూడి, పొడగట్ల



నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండలంలోని కీలకమైన గొడిచర్ల వేంపాడు పిఏసిఎస్ సొసైటీలు గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న పాత వారికే మళ్లీ కేటాయించారు గత ఆరు నెలల క్రితం ఈ సొసైటీలకు కొన్ని అనివార్య పరిస్థితుల మధ్య ఈ సొసైటీలకు ఇరువురును కేటాయించారు. వారి పదవీకాలం ఆరు నెలలు కావడంతో జూలై నెల నెలాఖరుకు ముగిసింది. రాష్ట్ర పెద్దలు సూచన మేరకు ఆ సొసైటీలు మళ్లీ గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగు తున్న పిఏసిఎస్ అధ్యక్షులు అయినం పూడి బంగార్రాజు (మణి), పొడగట్ల పాపారావులను మళ్లీ కొనసాగించాల ని జీవో జారీ చేశారు. ఈ సొసైటీల విషయంలో రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర వైకాపా నేత



వీసం రామకృష్ణ అటు ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఇటు రాష్ట్ర పెద్దలు వైవి సుబ్బారెడ్డితో మాట్లాడి మళ్ళీ కొనసాగించేటట్లు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మండలంలోని వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షులుగా అయినంపూడి బంగారు రాజు (మణి), గోడిచర్ల పిఏసిఎస్ అధ్యక్షులుగా పొడగట్ల పాపారావులను నియమించారు. ఈ మేరకు ఆ సొసైటీల అధ్యక్షులుగా కార్యదర్శులు టీవీఎస్ సత్యనారాయణ, కురందాసు సూర్యనారాయణ లు జీవో ప్రకారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వేంపాడు సొసైటీ డైరెక్టర్‌గా దొంగల ముసలి (రాయుడు), నక్క చిట్టమ్మలు ఎన్నికయ్యారు. ఇది ఇలా ఉండగా గోడిచర్ల సొసైటీ డైరెక్టర్ గా అల్లు వెంకటరమణ, కాకర స్వరూప రాణి లను ఎంపిక చేశారు. వీరందరిచే ఆయా సొసైటీల కార్యదర్శులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్లు అయినంపూడి బంగారు రాజు (రాణి), పొడగట్ల పాపారావులు మాట్లాడుతూ రైతులు ఈ రెండు సొసైటీలు విషయంలో ఎప్పుడు కూడా చైర్మన్‌లను చైర్మన్‌గా చూడకుండా మనలో ఒక రైతుల్లాగా చూశారని, మేము కూడా ఆ విధంగా చూసి వారి సహకారంతో సొసైటీలను అభివృద్ధి చేశామని భవిష్యత్తులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వ్యవసాయ శాఖ మాత్యులు గోవర్ధన్ సూచనల మేరకు చైర్మన్ కోలా గురువులు, జిల్లా బ్యాంక్ అధికారులు, స్థానిక శాసనసభ్యులు గొల్ల బాబురావు ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో నడిపిస్తామని చెప్పారు. మళ్లీ సొసైటీలకు అధ్యక్షులుగా కొనసాగేటట్లు సహకారం అందించిన శాసనసభ్యులు గొల్ల బాబురావు, టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన తల్లిపాలు వారోత్సవాలు

నక్కపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త



ప్రతిష్టాత్మంగా ప్రారంభమైన జాతీయ తల్లిపాలు వారోత్సవాలు బుధవారం చందనాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఘనంగా ప్రారంభమయ్యాయి సందర్భంగా సిడిపిఓ ఎం శ్రీవిద్య ఆధ్వర్యంలో కార్యకర్త బొడ్డు వరలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కె.లలిత, తులసి, హైమావతి, దుర్గ, నిషా, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం సింహాచలం పాల్గొన్నారు.

## గర్భిణుల జాబితా నమోదు



నక్కపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని చందనాడ అంగన్వాడి కేంద్రంలో గర్భిణుల జాబితా నమోదు కార్యక్రమాన్ని కార్యకర్త బొడ్డు వరలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ముందుగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాలతో కూడిన ఆహారం విషయంలో ఎటువంటి శ్రద్ధ వహించాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం సింహాచలం తదితరులు ఉన్నారు.

## నేడు రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్



పాడేరు, ఆగస్టు 2,ప్రభాతవార్త

మణిపూర్ ఆదివాసీలపై కార్పొరేట్, మతోన్మాద శక్తుల పైశాచిక, మరణహోమాన్ని ఆపాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంయుక్త ప్రజా సంఘాలు ఈ నెల 3న పిలుపు నిచ్చిన రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయాలని బంద్ నిర్వాహకులు విస్తృతంగా ప్రచారం చేశారు. బంద్‌కు సహకరించి పాడేరు ఆర్టీసి బస్సులను నిలుపుదల చేయాలని, వ్యాపారులు షాపులు, దుకాణాలు, హోటళ్ళు, మూసివేసి బంద్‌కు సహకరించాలని కోరారు. రాష్ట్ర మన్యం బంద్ ముఖ్య ఉద్దేశ్యం మణిపూర్ ఆదివాసులపై కార్పొరేట్, మతోన్మాద శక్తుల పైశాచిక మారణ హోమాన్ని ఆపాలని, మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని బోయవాల్మికీలను ఎస్టీ జాబితాల్లో చేర్చొద్దని ఏపి అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలనీ, జి.ఓ నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని, పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలనీ నాన్ షెడ్యూల్డ్ ఏరియా గ్రామాలను 5వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని బంద్‌కు పిలుపు నిచ్చారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎల్.సుందర్రావు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మువ్వల లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు చిన్నారావు, బొజ్జయ్య పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ పింగళి వెంకయ్య జయంతి



పాడేరు, ఆగస్టు 2,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ జెండా రూపకర్త భారత స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ పింగళి వెంకయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. చరిత్ర విభాగం, రాజనీతి శాస్త్ర విభాగం జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో కళాశాలలో పింగళి వెంకయ్య జయంతిని నిర్వహించడమైనది. దీనిలో భాగంగా ప్రిన్సిపాల్ డా.వి.చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు రాజనీతి శాస్త్ర విభాగ్యపతి డా.వి రమేష్‌బాబు మాట్లాడుతూ అన్ని మతాలు ఒక్కటే అని ప్రత్యేకమైన జెండాను రూపకర్త పింగళి వెంకయ్య ఒక తెలుగువాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలియజేశారు. అలాగే అర్థశాస్త్ర విభాగ్యపతి ఏ.మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు పింగళి వెంకయ్య చరిత్రను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యువేసి కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ కుమార్, జి.గౌరీ శంకర్రావు, కామర్స్ అధ్యాపకులు వి.శంకర్రావు, సిహెచ్ అచ్యుత్, ఐవి జయలక్ష్మి, వినీల, కే.ధర్మారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సేవలు అందించండి

### తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవివి ప్రసాద్

చింతపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త




ఎపిడమిక్ సీజన్ కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాటి నుంచి ప్రజలకు రక్షించవలసిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని, వైద్య సేవలు అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొట్టడం వీర వెంకట వరప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రిని సందర్శించి సూపరింటెండెంట్ రుక్మిణిని రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాలకు పెద్దదిక్కయిన చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు ఉండడం సంతోషకరమన్నారు. ఈ మూడు మండలాల పరిధిలోని రోగులతో పాటు, ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల రోగులకు కూడా ఈ ఆసుపత్రి పెద్ద దిక్కని ఈ ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. ఇప్పటికే కండ్ల కలకలతో అనేకమంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కండ్ల కలకలు తగ్గించేందుకు ఆసుపత్రిలో ప్రత్యేక మందులు ఉంచాలన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ రుక్మిణికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకుడు ఏనుగుల సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## పోలవరం గిరిజనేతర నిర్వాసితులకు కోరుకున్నచోట పునరావాసం కల్పించాలి

### ఐటిడిఎ పిఓ సూరజ్ గనోరేకు బాధితుల వినతి

వి.ఆర్.పురం, ఆగస్టు 2, ప్రభాతవార్త



పోలవరం ప్రాజక్ట్ నిర్మాణంతో నిరాశ్రయులవుతున్న మండలంలోని గిరిజనేతర నిర్వాసుతులకు, ప్రభుత్వం ప్రకటించినట్లుగా, తాడ్వాయి కాకుండా, కోరుకున్న చోట పునరావాసం కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం వి.ఆర్.పురం మండల పర్యటనకు వచ్చిన ఐటిడిఎ పిఓ సూరజ్ గనోరేకు మాజీ ఎంపిటిసి సభ్యులు గూటాల శ్రీనివాస్ రావు, మాజీ సొసైటి అధ్యక్షులు ముత్యాల చంద్రసేఖర్ రావులు, గిరిజ నేతరుల సంఘం ద్వారా తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడిన నాయకులు వినతిపత్రంలో పేర్కొన్న విషయాలను వెల్లడించారు. గిరిజనేతరులకు తాడ్వాయి కాకుండా ఉపాధి అవకాశాలు ఉన్న చోట ఇళ్ళు కట్టించి, మౌళిక సదుపాయాలు కల్పించి, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల నష్ట పరిహారం చెల్లించాలన్నారు. నిర్వాసితులను తరలించే వరకు ప్రతీ సంవత్సరం రీ నోటిఫికేషన్ విడు దల చేస్తూ సర్వేలు నిర్వహిస్తూ అర్హులను గుర్తించి ఆర్ అండ్ ఆర్ వర్తింప చేయాలన్నారు. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు, దాని అనుబంధ ప్రాజెక్టుల ఉద్యోగాలలో నిర్వాసితులకు 50% ఉద్యగాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం జిఒ తేవాలన్నారు. ఒన్ టైం సేటిల్ మెంట్ కోరుకున్న గిరిజనేతరులకు రూ.30 లక్షల చెల్లించాలన్నారు. ఇంటి నిర్మాణం ఇచ్చే పరిహారం 2022 లెక్కల ప్రకారం చెల్కించాలని విజ్ఞప్తి చేశారు. ముంజపు రామచంద్రం, మాదిరెడ్డి శ్రీను, ముత్యాల శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 8న చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి శస్త్రచికిత్సలు



### దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డా.గాలి జగన్

చింతపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఈ నెల 8న అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఎ వారి సహకారంతో స్థానిక ప్రాంతీయ వైద్యాలయంలో ఉచితంగా మెగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తు న్నామని దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్, కన్సల్టెంట్ ఒప్టోమెట్రిస్ట్ గాలి జగన్ అన్నారు. ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో అనుభవజ్ఞులైన కంటి వైద్యులచే శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఉచిత రవాణా, భోజనం, వసతి సౌకర్యం కల్పించబడునన్నారు. రిజిస్ట్రేషన్ 8 కంటే ముందు రోజు లోపల చేయించుకోవాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం (ఈహెచ్ఎస్), ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్(ఈఎస్ఐ), ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్ కార్డు కలిగిన వారు అర్హులన్నారు. 500 విజయవంతమైన శస్త్ర చికిత్సల అనుభవంతో మరింత సమాచారం కొరకు 7013407421 నెంబరుకు ఫోన్ లేదా ఫేస్ బుక్ పేజీ ఎట్ ద రేట్ ఆఫ్ దృష్టి ఐ కేర్ చూడాలని ఆయన కోరారు.

## వరద బాధితులకు అండగా వైకాపా

ఎటపాక, ఆగస్టు 2 ప్రభాతవార్త



వరద బాధితులకు వైకాపా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది అని స్థానిక జెడ్పీటీసీ ఉబ్బ సుస్మిత మండల అధ్యక్షుడు తానికొండ వాసు అన్నారు. మండల పరిధిలోని నందిగామ మురుమురు తదితర గ్రామాలలో బుధవారం బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే గోదావరి వరదల్లో కూడా వరద బాధిత కుటుంబాలకు దగ్గర ఉండి నిత్యావసర వస్తువులు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంతబాబు వరద బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్ని విధాలా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముంపు ప్రాంతాల వాసులకు వారు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. వరద బాధితులు అధైర్య పడవద్దని వారు అన్ని విధాల వరద బాధితులను ఆదుకుంటారని అలాగే వరద బాధితులకు కావాల్సిన సదుపాయాలు సహాయక చర్యలు చేపడతారని అన్నారు. స్థానిక సర్పంచ్ బేబీ, మాజీ ఎంపీపీ ఉబ్బా సత్యం, గోడపర్తి నాగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత గ్రామాలలో మెడికల్ క్యాంపులను సందర్శించిన సర్పంచ్, ఎంపీటీసీ

ఎటపాక, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుండాల గ్రామంలో నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ప్రత్యూష్ బుధవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాలను స్థానిక సర్పంచ్ గుండి సీతాలక్ష్మి ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి సందర్శించారు. వైద్యాధికారి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, వరద ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దీనిని గ్రామ ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అంతేకాకుండా గుండాల కాలనీలో తలసేమి యాతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, తోట శశికుమార్, సచివాలయ కన్వీనర్లు, ఎర్రగోల నరసింహారావు, కాకాని సురేష్, ముత్తి బోయిన రాము, సెక్రటరీలు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సిహెచ్ఓ నాగలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గ్రామాన్ని పోలవరం ముంపు 41.15 కాంటూరులో చేర్చాలి

### ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరికి గిరిజనుల వినతి

విఆర్ పురం, ఆగస్టు 2, ప్రభాతవార్త



పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కారణంగా ప్రతీ ఏట సంభవిస్తున్న గోదావరి వరదలకు ముంపుకు గురవుతున్న తమ గ్రామాన్ని 41.15 కాంటూరు పరిధిలో చేర్చాలని కోరుతూ రేఖపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని అన్నవరం గ్రామ గిరిజనులు ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరెకు వినతిపత్రం అందించారు. బుధవారం ముంపు గ్రామాల పర్యటనలో భాగంగా, వి.ఆర్.పురం మండలంలో పర్యటించారు. పిఒ వచ్చారని తెలుసుకున్న అన్నవరం గ్రామ గిరిజనులు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని, వినతిపత్రం అందించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని పరిశీలించిన పిఒ, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగనన్న సచివాలయ కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు చిక్కాల బాలకృష్ణ, అన్నవరం గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

## కూలీలు కాదు.. వారు కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు

### మోకాళ్ళలోతు బురదలో భుజాన బరువైన సామాన్లతో...



వి.ఆర్.పురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

గోదావరి గట్టు. మోకాళ్ళలోతున బురద భుజాలపై బరువైన సామాన్లు.. అవి మోస్తున్నది మాత్రం కూలీలు కానేకాదు... వారంతా కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు.. విషయానికి వస్తే గత 12 రోజులుగా గ్రామాలను ముంచెత్తిన గోదావరి వరదలు తగ్గాయి. వరద తగ్గిన ముంపు గ్రామాల్లో బురద మాత్రం మోకాళ్ళలోతున మేట వేసింది. ఇక గ్రామాల్లోనే బురద ఆ స్థాయిలో మేట వేసిందంటే, గోదావరి గట్లు, తీరం వెంబడి గ్రామాల్లో బురద ఏ స్థాయిలో మేట వేస్తుందో ఊహించుకోవచ్చు. అలా మోకాళ్ళ లోతున మేటవేసిన బురదలో భుజాలపై బరువైన సామాన్లు ఎత్తుకొని గోదావరి గట్లు ఎక్కుతు, దిగుతూ వరద బాధితుల చెంతకు చేర్చ టం అంటే ఆషామాషి విషయం కాదు. చాలా కష్టంతో కూడుకున్న సహసోపేతమైనపని. రాష్ట్ర ప్రభుత్వం గోదావరి వరద బాదితులకు బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులకు, వస్తువులు సరఫరా చేస్తుంది. ఇలా ప్రభుత్వం నుండి వచ్చిన సరుకులు సంబంధిత గ్రామ పంచాయితీలకు చేరు తున్నాయి. దీంతో స్థానిక ప్రజా ప్రతినిధులు బాధితులకు వివిధ మార్గాల ద్వార నిత్యావసరాలను చేరవేసి అందిస్తున్నారు. బుధవారం శ్రీరామగిరి గ్రామ సర్పంచ్ పులి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ పులి ధర్మరాజు, సిపిఎం మండల నాయకులు గుండెపుడి లక్ష్మణ్‌రావు, కమ్మచిచ్చు సత్తిబాబు, నాళ్ళవరపు చందర్‌రావులు, తమ పంచాయితీ పరిధిలోని మారుమూలన ఉన్న కల్తునూరు గ్రామానికి చెందిన వరద బాదితులకు వచ్చిన సరుకులను, మోకాళ్ళ లోతున ఉన్న బురదలో స్వయంగా భుజాలపై మోసుకొని వెళ్ళి బాధితులకు పంపిణి చేశారు. వారు చేసిన శ్రమ, వారి బాధ్యతను, వారు అనుసరించే కమ్యూనిజానికి అద్దంపట్టింది.

## రేఖపల్లిలో యుద్ధప్రాతిపదికన దోమల మందు పిచికారి

వి.ఆర్.పురం, ఆగస్టు 2, ప్రభాతవార్త



గోదావరి వరదలు తగ్గుముఖం పట్టటంతో అధికారులు గ్రామాల్లో యుద్ధప్రాదిపదికన పారిశుధ్య పనులు చేయిస్తు న్నారు. వరదల నేపద్యంలో వడ్డిగూడెం, ధర్మతాళగూడెం, పాతరాజుపేట, వి.ఆర్.పురం గ్రామాల నుండి వరద బాధితులు మైదాన ప్రాంతమైన రేఖపల్లికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందారు. దీంతో సహజంగానే రేఖపల్లిలో అత్యంత జన సందోహం కారణం అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. వరదలు తగ్గటంతో, బాధితులు పునరావాస కేంద్రాల నుండి ఇళ్ళకు వెళ్ళిపోయారు. బుధవారం సర్పంచ్ పూనెం సరోజిని, గ్రామ పంచాయితీ కార్యాదర్శి శివకుమార్ రేఖపల్లితోపాటుగా, గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో బ్లీచింగ్ జల్లించి, దోమల నివారణ మందును పెద్దఎత్తున పిచికారి చేయించారు.

## లబ్ధిదారుల ఇంటి వద్దకే పౌష్టికాహారం

### టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



అడ్డతీగల, ఆగస్టు 2, ప్రభాతవార్త

గర్భవతులకు, బాలింతలకు అందించే పౌష్టికాహార కిట్‌ను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించే కార్యక్ర మాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. బుధవారం అడ్డతీగల మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అడ్డతీగల సిడిపిఓ వి.దివ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టేక్ హోమ్ రేషన్ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ కిట్ లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ బాలింతలకు గర్భవతులకు గతంలో అంగన్వాడీ కేంద్రాల వద్ద పౌష్టికాహారం అందించే వారిని ఇప్పుడు ఇంటి వద్దకే పౌష్టికాహార కిట్‌ను అందిస్తారని ఈ పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు మాత్రమే ఉపయోగించుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలని తెలియజేశారు. సిడిపిఓ వి.దివ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల వద్ద తల్లులకు ఆహారం వండి వడ్డించడం జరిగేదని లబ్ధిదారులు కోరిక మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారాన్ని నేరుగా ఇంటి వద్దకే అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల తహశీల్దార్ తాతారావు, ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, అడ్డతీగల పంచాయతీ సర్పంచ్ పప్పుల చిట్టెమ్మ, అడ్డతీగల వైస్ సర్పంచ్ ముప్పన శెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు వడ్లమూరి రత్నం, నక్కా ఈశ్వరి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఐఐఎంలో ఎఐఎంఎస్ సహకారంతో ఎన్ఎండబ్ల్యు-2023 ప్రారంభం



జగదాంబ, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఇంటిగ్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ మేనేజ్మెంట్ (ఐఐఎం), ఎఐఎంఎస్ సహకారంతో విశాఖ పట్నం ఎన్ఎం డబ్ల్యు-2023ని నిర్వహిస్తుంది. మేము మా డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ అలివాడిని, గౌరవ అతిధిగా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీచంద్రమౌళీ జంగం, ఛీఫ్ గెస్ట్ కెఎల్ఎస్ రెడ్డి,జిఐటి, జిఐటి గెస్ట్ డైరెక్టర్, వారు మా ఇన్గ్రేషన్ వేడుకలో భాగమైనందుకు మేము చాలా విశేషమైనది. భక్తి గీతంలో జ్యోతి వెలిగించారు. ఎంఎస్ఎంఇ యొక్క శ్రీచంకద్ర హౌలి జంగం అసిస్టెంట్ డైరెక్టర్నేషనల్ మేనేజ్మెంట్ ఈవెంట్-2023లో భాగంగా ఐడిఇఎటిఇ-ది ఓన్నవేట్హబ్ని ప్రారంభించారు. నేషనల్ మేనేజ్మెంట్ వీక్-2023లో భాగంగా ఐఎం యొక్క అధ్యాపకులు, విద్యార్థులు సమతా కళాశాల, వీఎంసి కళాశాల విద్యార్థులతో కలిసి ది ఇన్నోవేటివ్ హబ్యొక్క ఆవిష్కరణలో పాల్గొన్నారు. సహక రిస్తున్న పాట్నర్స్ శ్రీచంద్రమౌళి జంగం, ఆర్ఎల్ఎస్రెడ్డి, జి.రాంబాబు, లక్ష్యం. ఎంటర ప్రన్యూర్షిప్ కు అవసరమైన అంశాల తో విద్యార్థులను సన్నద్ధం చేయడం, అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వారిని ప్రేరేపించడం, స్టూడెంట్ కో ఆర్డినేటర్లు కిరణ్ గుణవర్థన్ సాయిలక్ష్మి, సాయి ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు ఉమాసుందరిమామ్, భవానీ శ్రీరమ్య పాల్గొన్నారు.

కోస్తా రాష్ట్రాల కోసం

## ఏదైనా ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తారా?


**రాజ్యసభలో హోంమంత్రిని ప్రశ్నించిన విజయసాయిరెడ్డి**



జగదాంబ,ఆగస్టు 2, ప్రభాతవార్త

తరచుగా తుఫాన్ల బారిన పడుతున్న కోస్తా రా ష్ట్రాలకు సాయపడే విధంగా ప్రత్యేక నిధిని ఏర్పాటుచేసే ఆలోచన ఏదైనా ఉందా... తుపాన్ల వలనసంభవించే విపత్తును ఎదుర్కొనే ప్రణాళికలను కాలానుగుణంగా సమరిస్తున్నారా...విపత్తు సహాయక ప్రణాళికలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో, సహాయంపంపినిలో, సకాలంలో భాధితులకు వైద్య సాయం అందించడంలో, వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం చేసుకుంటూ పనులను సమర్థంగా నిర్వహించే విధంగా రూపొందుతున్నాయా అంటూ బుధవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో వైఎస్సార్సీపి సభ్యుడు విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.దీనికి హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ మౌఖికంగా జవాబిస్తూ ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు 2021-2026 కాలంలో వినియోగించేందుకు ఎన్డిఆర్ఎఫ్కు 1,60,153 కోట్ల రూపాయలు కేటాయించినట్టు తెలిపారు. గత మిగతా 11లో

# పార్టీ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డి శ్రమిద్దాం!




**-రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ విజయం ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి**

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

పార్టీ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డి శ్రమిద్దాం అని రానున్న ఎన్నికలలో వైయస్సార్సీపీ విజయం కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సర్వశక్తులు ఒడ్డి శ్రమిద్దాం అని పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ టీడీటీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఉద్బోధించారు. బుధవారం సాయంత్రం మద్దిలపాలెంలో వైసీపీ నగర కార్యాలయంలో నూతనంగా నియమించబడిన నగర వైసీపీ అధ్యక్షుడు కోలాగురువులు ప్రమాణాస్వీకారోత్సవం అత్యంత అట్టహాసంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రమించాల్సిన అవసరం వుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక మత్స్యకార సోదరుడ్ని రాజ్యసభకు పంపి మత్యకారుల పట్ల మన ముఖ్యమంత్రికి వున్న ప్రేమాభిమానాలు నిరూపించారన్నారు. మత్స్యకారులకు చేపల వేట విరామ కాలంలో ఆర్థికంగా మిగతా 11లో

రాష్ట్ర సీఎం ఇచ్చే

## దసరా కానుకకు సిద్ధంగా ఉండండి

**పార్టీ కోసం పనిచేసే వారందరికీ న్యాయం జరుగుతుంది -కోలా గురువులు భాధ్యతలు స్వీకరణ -సభలో మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడి**



11లో

ఎప్పుడూ శంకుస్థాపనలే కానీ ఈ నాలుగున్నారేళ్లలో

## ఏ ఒక్క ప్రారంభోత్సవమైనా చేశారా సీఎం సారూ...



విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఈ నాలుగున్నారేళ్లలో కొత్తగా వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదు. ఒప్పందం చేసుకున్న కంపెనీలు రివర్స్ పాలనతో పక్క రాష్ట్రాలకి వలస వెళ్లి పోయాయ్. ఇక ఉద్యోగాలేమొస్తాయ్... ఆదాయం ఏం వస్తుంది...అయినా ఏముందిలే అప్పులు చేసి బ్రతికేయగలరూ కదా...? మీరు ముఖ్యమంత్రి అయ్యాక అప్పు చెయ్యని నెల...ఆర్బిఐ దగ్గరా పెక్యూరిటీలు తాకట్టు పెట్టని మంగళవారం ఒకటి కూడా లేదు కదా..?

**ట్విట్టర్ వేదికగా గంటా శ్రీనివాసరావు**

ఎన్నికలు సమీపిస్తుండటంతో చివరి సంవత్సరంలో హడావుడిగా నిన్న విశాఖపట్నంలో ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన దగ్గర నుంచి చూస్తే ఈసంవత్సరం మే 3న భోగాపురం విమానాశ్రయం అదానీ డేటా సెంటర్కు శంకుస్థాపన ఇదే సంవత్సరం మే 22న మచిలీపట్నం పోర్టుకు శంకుస్థాపన...ఇదే సంవత్సరం జూలై 20న రామయపట్నం పోర్టుకు శంకుస్థాపన....ఇలా ప్రతి కార్యక్రమమం కూడా శంకుస్థాపన పేరిట ప్రజలను మభ్యపెడుతూ వారిని మోసం చేస్తూనే ఉన్నారు. చంద్రబాబు నాయుడు మిగతా 11లో

రెడ్యూస్ రీయూజ్,

## రీసైకిల్ సెంటర్ను సందర్శించిన నగర మేయర్



విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

అభివృద్ధి పర్యావరణ నియంత్రణ కొరకు రెడ్యూస్ రీయూజ్ రీసైకిల్ సెంటర్లు ఎంతో ఉపయోగపడతాయని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె నగరంలోని ఎండాడలోని త్రిబుల్ ఆర్ సెంటర్ లను మాజీ మంత్రి భీమిలి మిగతా 11లో

అడవుల పరిరక్షణలో

## ఆంధ్రప్రదేశ్ ఆదర్శం

**అటవీ సంరక్షణ బిల్లుపై రాజ్యసభలో విజయసాయిరెడ్డి**



11లో

ప్రభుత్వ వసతి గృహాల

## వార్డెన్లతో రివ్యూ మీటింగ్

**నిర్వహించిన భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి**



11లో

## ఎయు హబ్లో కోట్ల రూపాయల విశేష ఏర్పాట్లతో నిర్మాణాలు

జగదాంబ, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్శిటిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రారంభించిన హబ్ ఎలిమెంట్ ఆల్గో రిథమ్ ఇంక్యుబేషన్ సెంటర్లకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. హబ్ 30,000విస్తీర్ణంలో ఇంక్యుబేషన్ సెంటర్లో 21కోట్లతో నిర్మాణం చేపట్టారు. వీటిని నేచుర్ఫార్మ్ కంట్రీస్ ఏర్పాటు చేసారు. దీనిలో మోడరన్ సెమినార్ తరగతులు నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లుచేసారు. అంతేకాకుండా ఎక్స్ట్రార్డనరీ క్లాస్ మిగతా 11లో

అరుదైన ఖనిజాల వెలికితీతకు

## భారీ పెట్టుబడులు అవసరం

**గనులు, ఖనిజాల బిల్లుపై రాజ్యసభలో విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఆరుదైన పరమాణు ఖనిజాల వెలికితీత భారీ పెట్టుబడులతో కూడిన సంశ్లిష్ట ప్రక్రియ అని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అన్నారు. గనులు, ఖనిజాల సవరణ బిల్లుపై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుదైన పరమాణు ఖనిజాలు ఇతర ఖనిజాలలో అంతర్భాగమై ఉంటాయి. కాబట్టి వాటిని వెలికితీసే ప్రక్రియ చాలా ఖర్చుతో కూడకున్నదని పేర్కొన్నారు. అరుదైన ఖనిజాలు వెలికితీతలో జపాన్ చైనా వంటి కొన్ని దేశాలు ప్రావీణ్యాన్ని అభివృద్ధి చేశారు. ఇది కేవలం ఖనిజాల మిశ్రమాలుగాను ఇతర ఉత్పాదనలుగా మిగతా 11లో

ప్రభుత్వ స్థలంలో కల్వర్టు నిర్మాణం చేసిన వారిపై

## చర్యలు తీసుకోవాలంటూ ధర్నా



గాజువాక, ఆగస్టు2, ప్రభాతవార్త

షీలానగర్ ఈఎస్ఐ హాస్పిటల్ స్థలం వద్ద విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పటల్ నిర్మాణం వద్ద సర్వే నెంబర్ 104లో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ కల్వర్టు మిగతా 11లో

## విశాఖను అభివృద్ధి చేసింది టీడీపీయే

**టీడీపీ నాయకులు గండి బాబ్జీ**



విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

విశాఖ అభివృద్ధి చేసింది టిడిపీయే అని శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జరుగుతున్న సెల్ఫీ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం 27వ వార్డు ఎరుకుమాంబ ఆలయం వద్ద నుంచి సెల్ఫీ కార్యక్రమం ప్రారంభమైంది. దొండపర్తి లోని మండావారి వీధిలో ఉన్న పాఠశాల మిగతా 11లో

వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ ప్రతి గ్రామానికే

## పోషకమైన ఆహారాన్ని సరఫరా చేయడం

**ఈర్ల అనురాధ వెల్లడి**



11లో

ఆర్ఆర్ఆర్ రెడ్యూస్ రియూజ్,

## రీసైకిల్ సెంటర్ను ప్రారంభించిన ముత్తంశెట్టి




11లో

# వైఎస్సార్సీపీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదు...

**దీనికి నిదర్శనం కోలా గురువులే... -చట్ట సభలో కూర్చోబెడతానని సీఎం జగన్ హామీ ఇచ్చారు. -బీసీలకు అధిక ప్రాధాన్యత సీఎం జగన్ ఇస్తున్నారు... -పరిపాలన రాజధానికి అధ్యక్షుడుగా గురువులను సీఎం జగన్ నియమించారు. -ఖచ్చితంగా గురువులను చట్ట సభలో సీఎం కూర్చోబెడతారు : మంత్రి గుడివాడ అమర్నాధ్**



11లో



## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో పింగళి జయంతి



నక్కపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామంలో బుధవారం జాతీయజెండా రూపకర్తపింగళివెంకయ్య జయంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రంధలయఅధికారి కెజనార్ధన్ఆధ్వర్యంలో పింగళివెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ జెండాకు ఉన్న మూడురంగులు కాషాయిరంగు త్యాగానికి, తెలుపురంగు స్వచ్ఛతకు, పచ్చరంగు సాఫల్యతకు చిహ్నాలుకాగా మధ్యఉన్న ఆశోకచక్రం ధర్మానికి గుర్తుగా నిలిచినట్లు తెలిపారు. వ్యవసాయంపట్ల పింగళివెంకయ్యకు ఆశక్తి ఎక్కువని అమెరికానుంచి కంబోడియా పత్తివిత్తనాలను తెప్పించి పరిశోధనలు చేసారన్నారు.బ్రిటీష్ప్రభుత్వం కూడా పింగళిపరిశోధనలను గుర్తించడంతో పత్తివెంకయ్య అని పేరుగాంచినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయఅభివృద్దికమిటీ చైర్మన్ ఎ అప్పలరాజు,యూత్సభ్యులు, సిబ్బంది విరమణమ్మ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## చిక్కాలను మర్యాదపూర్వకంగా కలిసిన బోడపాటి

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 2 ప్రభాతవార్త



ఉమ్మడివిశాఖజిల్లా వ్యవసాయ సలహా మండలికమిటీ చైర్మన్ చిక్కాల రామారావును సౌత్సెంట్రల రైల్వేజెఆర్యుసిసి సభ్యులు కాకినాడ జిల్లా తునిపట్టణ ఎస్సీ సెల్ కన్వీనర్ బోడపాటిశ్రీను బుధవారం పాయకరావుపేట మండలం పెంటకోటలో చిక్కాల స్వగృహంవద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. చిక్కాలకు పుష్పగుచ్ఛం అందచేసారు. పేటనియోజకవర్గ ప్రజలకు సేవలు చేయాలన్న తన ఆకాంక్షను బోడపాటిశ్రీను చిక్కాలరామారావుకు తెలియచేసారు. ఈకార్యక్రమంలో చింతమనీడినాగమోహన్రావు, చీలిప్రసాద్ బోడపాటిసత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

## 108 వాహనాల పనితీరుపై తనిఖీలు



నక్కపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా కశింకోట మండలంలో గల 108 వాహనాన్ని ఆజిల్లా డివిజన్ అధికారినాగేష్ ఆకస్మికంగా తనిఖీచేసారు. వాహనంలో ఉన్న బయోమెడికల్ ఎక్విప్మెంట్గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాల్సెంటర్నుంచి ఫోన్ రాగానే వీలైనంత తొందరగా సంఘటన ప్రమాదస్థలం వద్దకు చేరుకుని పేషెంట్ను అసుపత్రిలో చేర్పించాలని కోరారు. అదేవిధంగా శిశుమరణాల రేట్లు తగ్గించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నవజాతిశిశు అంబులెన్సుఅనకాపల్లి ఏరియా హాస్పిటల్లో పెట్టడం జరిగిందని ప్రజలు దీనిని వినియోగించుకోవాలని నాగేష్ ఈసందర్భంగా కోరారు. డివిజన్ అధికారి నాగేష్తో పాటు స్థానిక 108 సిబ్బంది ఈఎంటి చంద్రమౌళి, ఫైలెట్ మణికుమార్ పాల్గొన్నారు.

## మేము ఎలక్ట్రికల్ సిబ్బంది.. మీకు ఉచితంగా సేవలు అందిస్తాం

నక్కపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త



మండలంలో నూకాంబికా ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు ప్రభుత్వకార్యాలయాలకుఉచితంగా సేవలు అందిస్తామని ఆయాకార్యాలయాల అధికారులను కలుస్తున్నారు. మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో యూనియన్ జిల్లానాయకులు కొల్లాటిసాయి, మండలఅధ్యక్షులు ప్రభాకర్ల సారధ్యంలో యూనియన్ నాయకులువెంకటేష్, శ్యామ్కిషోర్, శ్రీను, అప్పారావు తదితరులు తహసిల్దార్ అంబేధ్కర్నుకలిసి విషయాన్ని వివరించారు. వీరితో పాటు ఎస్సై శిరీష, ఎండీఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరిసీతారామరాజు, ఈవోపిఆర్డీడి వెంకటనారాయణ 50పడకల ఆసుపత్రివైద్యులకు వేర్వేరుగా విజ్ఞప్తి ద్వారా తెలియచేసారు. ఈవిధంగా ముందుకు వచ్చినందుకువారిని అభినందించారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి



పాయకరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త

జాతీయజెండారూపకర్త శ్రీపింగళివెంకయ్య 145వ జయంతి కార్యక్రమం పాయకరావుపేట పట్టణశాఖా గ్రంధాలయంలో బుధవారం జరిగింది. ఆయన చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలనచేసారు. పూలమాలతో నివాళులు అర్పించారు. పింగళివెంకయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు. గ్రంధాలయ ఇంచార్జు వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైకాపానాయకులు ధనిశెట్టితులసి, కేశనకుర్తిసత్తిబాబు వీరితోపాటు సీతారామమూర్తి,అచ్చుతరావు, ఆశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు చేసేందుకు ఆవిర్భవించిన పార్టీ జనసేన

**గతంలో 150తో మొదలైన సభ్యత్వాలు నేడు**

**4వేల752 -జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్**



పాయకరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త

డబ్బుకోసం పుట్టిన పార్టీ కాదని ప్రజలసేవలకోసం ఆవిర్భవించిందే జనసేన పార్టీఅని జనసేనరాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. రాజకీయం శాశ్వతంగాదని ప్రజలకు చేసిన సేవలే శాశ్వతంగా నిలిచిపోతాయన్న రాజకీయాలలో ఒకమంచి మార్పుతేవాలని పవన్ కళ్యాణ్ గత10ఏళ్ళుగా అలుపెరగని యోధుడిగా సుదీర్ఘప్రయాణంతో శ్రమించారని ఎన్నో అవమానాలు భరించారని ఎంతోమంది ఎన్నిమాటలన్నప్పటికి సామాన్యుడికి అండగా నిలబడాలన్న పవన్ ఆశయం ఎంతో గొప్పదని చెప్పారు.బుధవారం పాయకరావుపేట జనసేన పార్టీ కార్యాలయం వద్ద బోడపాటి శివదత్ పార్టీనాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో సభ్యత్వం పొందిన ప్రతిఒక్కరికి కిట్లను అందచేసారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో శివదత్ మాట్లాడుతూ 150తో ప్రారంభించిన జనసేన సభ్యత్వాలు ప్రస్తుతం 4వేల752 సభ్యత్వాలు పేట నియోజకవర్గంలో నేటికి జరిగాయని ఇందులో 60మంది జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్లుగా పనిచేసారన్నారు. జనసేనపార్టీరధసారధి గెద్దంబుజ్జి ప్రోత్సాహంతోనే అలాగే పార్టీని బలోపేతం చేయడంవల్లే పేటనియోజకవర్గంలో ఈసభ్యత్వాలు సాధ్యమైనట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వనమోదు రూ500లతో సభ్యత్వం తీసుకుంటే రూ1500విలువచేసే కిట్లును సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికీ పవన్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు దుర్ఘటన జరిగి ఒకవేళ మృతిచెందితేఆకుటుంబానికి అండగా నిలబడాలన్న ఉద్దేశ్యంతో రూ5లక్షలు పార్టీ తరుపునుండి పవన్ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే సభ్యత్వం తీసుకున్న వ్యక్తికి ప్రమాదవశాత్తు గాయపడితే 24గంటలలోపు సమాచారం వివరాలను పార్టీకి అందించిన తరుణంలో రూ10వేలనుండి 50వేలవరకూ సహాయం అందించే విధివిధానాలు పవన్ చేస్తున్నట్లు చెప్పారు. పవన్కళ్యాణ్ మనోగతంనకు సంభందించిన పుస్తకాన్ని అలాగే జనసేన పార్టీ ఎన్నికలగుర్తుకల ఒకగ్లాజుగ్లాసు, సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఒక ఐడికార్డు, ఒకబ్యాడ్జు, నోట్ప్యాడ్, కంప్లైంట్పుస్తకం, ప్రత్యేకించి ఒకబ్యాగ్తోఇంతటి విలువైన కిట్ను పవన్కళ్యాణ్ సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికీ అందించడం జరిగిందన్నారు. జనసేనపార్టీ రాబోయే ఎన్నికలలో ఏవ్యూహంతో ముందుకువెళుతుందోనన్న విషయంపట్ల ప్రత్యేకంగా పుస్తకంలో రూపొందించడం జరిగిందని బోడపాటిశివదత్ ఈసందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్ర మంలో జగ్గన్నదొర, పల్లిదుర్గారావు, ఆచంటినూకరాజు, ఆకేటిగోవిందరావు, కర్రిబాబూరావు, జనసేన వీరమహిళలు నారపురెడ్డిపద్మ, మహాలక్ష్మి, పెదిరెడ్డిఈశ్వరరావు, తుమ్మలగణేష్ పాల్గొన్నారు.

## జాతీయజెండా రూపకర్త పింగళి వెంకయ్యకు ఘన నివాళి



కశింకోట జూలై 2,ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం గ్రామంలో స్వాంత్ర సమరయోధుడు భారతజాతీయ రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు ఉగ్గిన గంగునాయుడు సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రతెలుగురైతు కార్యదర్శి గొంతిన శ్రీనివాసరావు,తెలుగురైతు ప్రధానకార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం శ్రీనివాసరావు, రమణమూర్తి మాట్లా డుతూ భారతజాతీయ పతాక రూపకర్త జాతీయోద్యమంలోనే విద్య శాస్త్రీయ జాతీయ రంగాలలోనూ దేశానికి ఎన్నో సేవలందించారని పింగళి వెంకయ్యకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నైనంశెట్టి రమణారావు, మాజీ సర్పంచ్ కర్రి దుర్గనాయుడు,గంటాయుసేన జెర్రిపోతుల నూకునాయుడు,ఆంధ్ర ప్రసాద్,శెట్టిపల్లి అప్పలనాయుడుగుమ్మాల మాణిక్యం,మాజీ సర్పంచ్లు సిదిరెడ్డి శ్రీనివాసరావు,బుదిరెడ్డి గంగయ్య పాల్గొన్నారు.

## భారీ... బొప్పాయి

**వినోదంగా చూస్తున్న వైనం**



పాయకరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త

భారీఆకారంలో ఉన్న బొప్పాయిపండును చూసిన వారంతా అమ్మో ఎంత పెద్దకాయో అంటూ ఆశ్చర్యచకితులవుతున్నారు. పాయకరావుపేట పట్టణంలో హోల్సేల్ వ్యాపారి సూరా సుబ్రహ్మణ్యంషాపులో భారీబొప్పాయి కాయలు చూపరులకు కనువిందు చేస్తున్నాయి. 5కిలోలనుండి8కిలోల బరువు ఉండే ఈబొప్పాయిలను దూరప్రాంతాలనుండి కొనుగోలు చేసినట్లువ్యాపారి సుబ్రహ్మణ్యం అంటు న్నారు. ఈతరహాసైజు ఉన్న కాయలు అరుదుగా దొరుకుతాయని వ్యాపారి సుబ్రహ్మణ్యం తెలియచేసారు.

## వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లలో పోషక విలువలు : ఎంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న వైయస్ ఆర్ సంపూర్ణ పోషణ కిట్లలో రక్తహీనత సమస్యను నివారించే 10 రకాలు వస్తువులుల్లో పోషక విలువలు ఉన్నాయని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయ మీటింగుహాలులో వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం రాజవొమ్మంగి సిడిపిఓ ఎల్.దేవమణి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జెడ్పిటిసి వడుగుల జ్యోతి మాట్లాడుతూ తల్లి బిడ్డకు అందించే కిట్లలో ఉన్న పోషక దినుసులు గర్భవతులు క్రమం తప్పకుండా పోషకాహార దినుసులను తీసుకోవడం వలన రక్తహీనత నివారణతో బాటు ఆరోగ్య వంతమైన శిశువు జన్మించడం జరుగుతుందన్నారు. తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి మాట్లాడుతూ కిట్లులో ఉన్న వస్తువులు గర్భవతులు, బాలింతలు తీసుకోవడం వలన అనారోగ్య సమస్యలు రావని అన్నారు. వైస్ యంపిపి సత్యచంద్రరాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి టేక్ హోమ్ రేషన్ తీసుకోకుండా ఇంటివద్ధకే టేక్ హోమ్ రేషన్ను అందించే వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజవొమ్మంగి సిడిపిఓ దేవమణి మాట్లాడుతూ వైయస్ఆర్ కిట్టులో బియ్యం 3కిలోలు, కందిపప్పు కిలో, పామాయిల్ అరకిలో, 25 గ్రుడ్లు, 5 లీటర్ల పాలు, గోధుమ పిండి 2 కిలోలు, రాగిపిండి కిలో ఖర్జూరం అరకిలో, బెల్లం అరకిలో, వేరుశనగ చెక్కీలు అరకిలో వస్తువులను అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ వర్కరు ఎఫ్.ఆర్.యస్ యాప్లో గర్భవతులు, బాలింతల వివరాలను రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. వైయస్ ఆర్ కిట్లు యండియు వాహనం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందిస్తారన్నారు. అప్పుడు కిట్లు అందినట్లుగా పోటోలు తీసి అంగన్వాడీ వర్కరు యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. 101 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 285 మంది గర్భవతులు, 273 మంది బాలింతలకు కిట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం సర్పంచ్ గొల్లపూడి రమణి, ప్రజాప్రతినిధులు, అధికారులు కిట్లను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, వైస్ యంపిపి సప్పా సత్యచంద్రరాణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సిడిపిఓ ఎల్.దేవమణి, సూపర్వైజర్లు అరుణలత, అమ్మాజీ, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అంగన్వడీ వర్కర్లు పాల్గొన్నారు.


## తల్లిపాల వారోత్సవాల ర్యాలీ.. తల్లిపాలతో బిడ్డ సురక్షితం : సిడిపిఓ దేవమణి

రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త



బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో సిడిపిఓ దేవమణి ఆద్వర్యంలో తల్లి పాల వారోత్సవ ర్యాలీ జరిగింది. 6నెలలు వరకూ తల్లిపాలు పట్టాలి, తల్లి పాలు ముద్ధు డబ్బా పాలు వద్ధు అంటూ నినాదాలు ర్యాలీ సాగింది. ఈసందర్భంగా సిడిపిఓ దేవమణి మాట్లాడుతూ తల్లిపాలులో రోగ నిరోదకశక్తి ఉంటుందన్నారు. బిడ్డకు తొలిపోషణ తొలి రక్షణ ఇచ్చేది కేవలం తల్లిపాలే అని అన్నారు. 8తేదీ వరకూ తల్లి పాల వారోత్సవాలను ప్రతీ అంగన్వాడీ కేంద్ర పరిధిలో నిర్వహిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచ్ గొల్లపూడి రమణి, వైస్యంపిపి సప్పా సత్యచంద్రరాణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సూపర్వైజర్లు అరుణలత, అమ్మాజీ, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అడవుల విస్తీర్ణంలో మూడో స్ధానం : రంపచోడవరం డిఎఫ్ఓ జి.జి.నరేంద్రన్



రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త

అడవుల విస్తీర్ణంలో భాగంగా రాష్ట్రంలో అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ మూడో స్ధానంలో ఉందని రంపచోడవరం డివిజన్ డిఎఫ్ఓ జి.జి.నరేంద్రన్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయం పరిధిలో గల సూరంపాలెం అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయంలో జరిగిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాను పాడేరు, చింతపల్లి, చింతూరు, రంపచోడవరం డివిజన్లగా అడవులను విభజించారని అన్నారు. నాలుగు డివిజన్లకు నలుగురు డిఎఫ్ఓలు ఉన్నారన్నారు. రంపచోడవరం డివిజన్లో 2 లక్షల 78 వేల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకూ రూ.20 లక్షలు అపరాదరుసుం (సిపిజ్) వసూలు చేయడం జరిగిందన్నారు. రంపచోడవరం డివిజన్లో 10 బేస్క్యాంపుల్లో 50 మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు వెల్లడించారు. బేస్ క్యాంపు సిబ్బంది వారంలో ఐదు రోజులు పాటు బేస్క్యాంపుకు ఐదుకిలో మీటర్లు పరిధిలో ప్రతీ రోజూ అడవులను పర్యవేక్షిస్తూ రెండు రోజులు రేంజ్ కార్యాలయానికి వచ్చి చేసిన విధులను తెలిపి చేయాల్సిన విధులను తెలుసుకుని తిరిగి విధులకు హాజరవుతారని అన్నారు. వై.రామవరంలో బేస్ క్యాంపు సిబ్బంది పనితీరుని అభినందించారు. ఈకార్యక్రమంలో రేంజర్ మడకం అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసర్లు డి.యస్.యన్.మూర్తి, రాము, సుబ్బయ్యమ్మ, అర్జునుడు, రైటర్ మధు, బీట్ ఆఫీసర్లు, అసిస్టెంటు బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు నిమ్మకాయ ద్రావణం తయారీపై శిక్షణ

రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ పద్ధతులుల్లో చీడపీడలు నివారణకు కోడిగ్రుడ్డు నిమ్మకాయ ద్రావణం చాలా ఉపయోగకరమని యంసిఆర్పీ అప్పలరాజు అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ కొమరాపురం గ్రామంలో రైతులకు కోడిగుడ్లు, నిమ్మకాయలతో ద్రావణం తయారీపై శిక్షణను ఇచ్చారు. ఈద్రావణాన్ని వరి పంటలో పిచికారీ చేయడం వలన అగ్గితెగులు, పొడతెగులు, దోమపోటు నివారణ జరిగి పంట పచ్చగా ఎదుగుతుందన్నారు. 12 గ్రుడ్లు, 50 నిమ్మకాయల రస మిశ్రమాన్ని పావులీటరు నీటిలో కలుపాలన్నారు. ఆద్రావణాన్ని పిచికారీ చేయవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పీ లోవరెడ్డి, ఐ.బి. వలంటీరు వసంత, రైతులు రాజులమ్మ, యం.సత్యవతి, సిహెచ్.రామలక్ష్మి, సిహెచ్.లక్ష్మి, వెంకటరమణ, కె,.అర్జుమణి, ఎస్.మల్లేశ్వరి, యం.మహాలక్ష్మి పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ పనుల్లో విగ్రహాలు తరలింపు



రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త

516 ఈ జాతీయ రహదారి పనుల్లో భాగంగా అల్లూరి సీతారామరాజుజిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో రహదారి ప్రక్కనే ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గల ఆంజనేయస్వామి, వినాయకుడు విగ్రహాలను స్ధానిక పెద్ధలు, యువకులు కలిసి ప్రొక్లయిన్ సహాయంతో తొలగించి ట్రాక్టరుపై స్ధానిక దుర్గాదేవి ఆలయానికి తరలించారు. రామాలయంలో సీతారామ లక్ష్మణ, హనుమంత విగ్రహాలను కూడా దుర్గాదేవి ఆలయంలో ఉంచారు. దుర్గాదేవి ఆలయంలో దుర్గాదేవి, సుబ్రమణ్యస్వామి, వినాయకుడు విగ్రహాలతో బాటు ఈవిగ్రహాలుతో అన్ని దేవుళ్ళు ఒకే చోటకు చేరారు.

## చిన్నారితో కలిసి వివాహిత అదృశ్యంపై భర్త ఫిర్యాదు

రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామానికి చెందిన యండ్ల వరలక్ష్మి (23), కుమార్తె తనుశ్రీతో కలిసి ఈనెల ఒకటో తేదీన జగ్గంపేట వెళ్ళివస్తానని చెప్పి వెళ్ళి రాకపోవడంతో రాజవొమ్మంగి పోలీస్స్టేషన్కు ఆమె భర్త చంద్రశేఖర్ పిర్యాదు చేసినట్లు అడిషినల్ ఎస్ఐ వి.జాన్కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పైపొటోలో ఉన్నవారు ఎక్కడైన ఉన్నట్లు సమాచారం తెలిస్తే రాజవొమ్మంగి పోలీస్స్టేషన్కు తెలుపాలన్నారు.

## కలగా మిగిలిన పాయకరావుపేట మెయిన్రోడ్ విస్తరణ



**మెయిన్రోడ్డుకు ఆగస్టునెలలో కొంతమేరమోక్షం**

**రోడ్డు విస్తరణలో విఫలమైన ప్రజా ప్రతినిధులు,అధికారులు**

పాయకరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త

పాయకరావుపేట మెయిన్రోడ్ వినస్తరణ కలగా మిగిలి పోయింది. టిడిపి హయాంలో మెయిన్రోడ్విస్తరణ జరుగుతుందని అందరూ భావించారు. కోర్టులో మెయిన్ రోడ్ విస్తరణ ఉండటం వల్ల అప్పటి టిడిపి ప్రభుత్వం ఏమీ చేయలేకపోయింది. వైసిపి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తరువాత మెయిన్రోడ్ విస్తరణ అదిగో ఇదిగో అంటూ కాలక్షేపం చేసిందే తప్ప విస్తరణకు ఆశించిన స్థాయిలో ప్రయత్నం చేయలేదు.కోర్టుచిల్లర వర్తకులకు ప్రత్యామ్నాయం చూపించమని చెప్పినప్పటికీ ఆపనిచేయడంలో ఇటు అధికారులు ప్రభుత్వం విఫలం కావడంతో మెయిన్రోడ్ విస్తరణ ఆగిపోయింది. ఈఆరు, ఏడు సంవత్సరాల్లో పడ్డగోతుల్లో ప్రయాణికులు అనేకమంది కాళ్ళూ చేతులూవిరగొట్టుకున్నారు. చివరకు ఈరోడ్డు పాదయాత్రలు సవాళ్ళు ప్రతి సవాళ్ళు వరకూవెళ్ళింది. మొత్తం మీద అధికారపార్టీ దిగివచ్చి పాయకరావుపేట పాత మెయిన్రోడ్ స్థానంలో కొత్తగా మెయిన్రోడ్ వేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సంభందించి టెండర్ కూడాఖరారు చేసారు. సుమారు రెండు కిలోమీటర్లు పొడవుగల ఈరోడ్డుకు దాదాపు 2కోట్లరుపాయలు మంజూరుచేసారు. ఆగష్టు15తర్వాత ఈరోడ్డుపనులు మొదలుపెట్టేందుకు ప్రజాప్రతినిదులు ఏర్పాట్లు చేస్తున్నారు. మెయిన్రోడ్ విస్తరణ ఎలాగూ చేయలేకపోయామని పాతమెయిన్రోడ్ వేసైనా సరే ప్రయాణికుల కష్టాలుకొంతమేర తీర్చి వారి మన్నలను పొందాలన్న ప్రయత్నం అధికారపార్టీ చేస్తుంది.ఇదిలా ఉండగా ఉడా అధికారులు బుధవారం పాయకరావుపేట మెయిన్రోడ్ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో అధికారులతో పాటుగా ఈవో చంద్రశేఖర్, జెడ్పీటిసి లంకసూరిబాబు, వైసిపినాయకులు గూటూరుశ్రీను, గారాప్రసాద్,జగతాశ్రీను తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : ఎస్ఐ టి.రఘునాధరావు

రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త



బాల్యవివాహాలు చట్టరీత్యానేరమని రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు చీడిపాలెంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, ఆన్లైన్ అప్పుల వలన జరిగే నష్టాలు, సారా, గంజాయి జోలికి వెళ్ళవద్దన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జెడ్డంగి పోలీస్స్టేషన్కు తెలుపవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

### మన్యంబంద్ను శాంతియుతంగా జరుపుకోవాలి

గురువారం తలపెట్టిన మన్యం బంద్ను శాంతియుతంగా జరుపుకోవాలని గిరిజన సంఘ నాయకులకు ఎస్ఐ సూచించారు. బుధవారం గిరిజన సంఘ నాయకులు కోండ్ల సూరిబాబు, తెడ్ల అబ్బాయి, గూడెం మల్లిఖార్జునరావులతో ఎస్ఐ మాట్లాడటం జరిగింది.

## కౌలురైతు కార్డుల మంజూరుపై శిక్షణ



కొయ్యూరు, ఆగస్టు2, ప్రభాతవార్త

బుధవారం మండలవ్యవసాయశాఖ ద్వారా కౌలురైతుకార్డుల మంజూరుపై వ్యవసాయాధి కారిణి ఉమాదేవి, తహాశీల్దార్ తిరుమలరావు ఆధ్వర్యంలో విఆర్వో,విఎఎలకు శిక్షణనిచ్చారు. మండలంలోని వివిధ పంచాయితీల్లోగల కౌలురైతులను గుర్తించేవిధానం, వారికి కౌలురైతుకార్డులు అందించే విధానంపై శిక్షణలో వివరించడం జరిగింది. ఈ కార్డుల కాలపరిమితి 11నెలలు మాత్రమేనని, ఈ కౌలురైతులకు పంటమీద మాత్రమే హక్కుఉంటుందని, భూమిమీదకాదని వివరించడం జరిగింది. దీనివలన కౌలురైతులు కూడా పంటలబీమా, పంటనష్టపరిహారం, పంటగిట్టుబాటుధర మొదలగు నవి పొందవచ్చునని వివరించారు. గ్రామస్థాయి వ్యవసాయసిబ్బంది ఎంపికచేసిన కౌలురైతులను గ్రామ రెవెన్యూ సిబ్బంది పరిశీలించిన పిదప కౌలురైతుకార్డులను తహాశీల్దార్ మంజూరుచేస్తారని ఈ శిక్షణలో తెలిపారు. కార్యక్రమంలో పలువురు విఆర్వోలు, విఎఎలు పాల్గొన్నారు.

## ఎస్టీ, ఎస్సీ, బిసి నిధులను శతశాతం ఖర్చుచేయాలి

**పార్లమెంటు సాక్షిగా అరకు ఎంపి గొడ్డేటి మాధవి విన్నపం**



కొయ్యూరు, ఆగస్టు2, ప్రభాతవార్త

ఎస్టీ,ఎస్సీ,బిసిల సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన నిధులను శతశాతం వారి సంక్షేమాభివృద్ధికే ఖర్చుచేయాలని బుధవారం పార్లమెంటుసాక్షిగా అరకుఎంపి గొడ్డేటిమాధవి కేంద్రప్రభుత్వాన్ని కోరారు. లోక్సభలో షెడ్యూలుకుల రాజ్యాంగసవరణబిల్లు 2023పై పలుసలహాలు, సూచనలు చేసిన ఎంపిమాధవి సభలో మాట్లాడుతూ-అణగారిన వర్గాల అభ్యున్నతికై, వారిని ఆర్థికంగా మరింత బలోపేతంచేసేందుకు జాతీయబడ్జెట్లో బిసిలకు రూ.36605కోట్లు, షెడ్యూలుకులాలకు రూ.20.005కోట్లు, షెడ్యూలు తెగలకు రూ.6,929కోట్లు కేటాయించినట్టు ఆమె వివరించారు. ఈ కేటాయించిన బడ్జెట్ను శతశాతం వారి అభ్యున్నతికే వినియోగించాలని కోరారు. దీనివలన వారి సామాజిక,ఆర్థికస్థితిగతులు మారతాయని ఆమె ఆశాభావం వ్యక్తంచేసారు. అలాగే విద్య, ఆర్థికాభివృద్ధితోపాటు న్యాయవ్యవస్థలో కూడా వీరికి సముచితస్థానం కేటాయించాలన్నారు. కేవలం ఐదుగురు ఎస్సీలు మాత్రమే సుప్రీంకోర్టు జడ్జీలుగా ఉన్నారని, 850మందికిగాను 24మంది మాత్రమే హైకోర్టుజడ్జిలుగా ఉన్నారని ఆమె వివరించారు. కావున దీనిని పరిగణలోనికి తీసుకుని న్యాయవ్యవస్థలో వీరికి సముచితస్థానం కల్పించేదిశగా పాలసీలు తీసుకురావాలని ఆమె సభద్వారా కోరినట్టు ఎంపి కార్యాలయవర్గాలు ఒకప్రకటనలో తెలిపారు.

## మర్రివాడలో తాత్కాలిక ఆధార్ కేంద్రం



కొయ్యూరు, ఆగస్టు2, ప్రభాతవార్త

మండలంలోని మర్రివాడ గ్రామసచివాలయం కేంద్రంగా బుధవారం తాత్కాళిక ఆధార్కేంద్రాన్ని ప్రారంభించారు. పంచాయితీసర్పంచ్ మాదలసత్యవతి, మాజీసర్పంచ్ మాదలచిన్నారావు, గ్రామసచివాలయ డిడిఒ విజయ్, పంచాయితీకార్యదర్శి ఆగూరుఅశోక్, ఇతర పంచాయితీపెద్దల ఆధ్వర్యంలో ఈ ఆధార్నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ తాత్కాళిక ఆధార్నమోదు కేంద్రంవలన పంచాయితీపరిధిలోని లూసాం, మర్రివాడ, దొడ్డవరం, పిడతమామిడి, తాళ్లపాలెం, నిమ్మలగొంది తదితర గ్రామాలప్రజలకేకాక పరిసర చీడిపాలెం, బూదరాళ్ల పంచాయితీల ప్రజలకు కూడా వివిధ ఆధార్సేవలు అందుబాటులోనికి వచ్చినట్టయింది. కాగా దీనిని సద్వినియోగపర్చుకోవాలని సర్పంచ్, గ్రామసచివాలయ అధికారులు కోరుతున్నారు.

## గర్భవతులకు పౌష్టికాహార కిట్లుపంపిణీ

కొయ్యూరు, ఆగస్టు2, ప్రభాతవార్త



బుధవారం మండలంలోని రాజేంద్రపాలెం అంగనవాడికేంద్రం కేంద్రంగా గర్భవతులకు టిహెచ్ఆర్కిట్లు (పౌష్టికాహారం)పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్శాఖ ద్వారా సిడిపిఓ విజయకుమారి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, ఎంపిడిఓ లాలంసీతయ్య, తహాశీల్దార్ తిరుమలరావు తదితరుల చేతులమీదుగా రైస్, ఆయిల్, రాగిపిండి, ఎండుఖర్జూరం, శనగ, గుడ్లు, పాలు తదితర 10రకాల సరుకులతో కూడిన పౌష్టికాహారాన్ని గర్భవతులకు అందించారు. ప్రతీనెలా గర్భవతుల ఇళ్లకు ఈ టిహెచ్ఆర్ అందించనున్నట్టు సిడిపిఓ విజయకుమారి తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగనవాడికార్యకర్తలు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులు దారిమళ్లింపుపై కేంద్ర పంచాయితీరాజ్ శాఖ

**మంత్రికి రాష్ట్ర పంచాయితీ ప్రతినిధులు బృందం ఫిర్యాదు**



**రాష్ట్ర సర్పంచులకు న్యాయం చేస్తా**

పాడేరు,ఆగష్టు 2,ప్రభాతవార

కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు కేటాయించిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు వైసిపి ప్రభుత్వం దారిమళ్లించిదని ఆ నిధులు పంచాయితీల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ వ్యవస్థను కాపాడాలని కోరుతూ ఎపి పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మిముత్యాలు అఖిల పక్షంగా అన్ని పార్టీల ప్రతినిధులతో 100 మంది ప్రతినిధుల బృంధం బుధవారం న్యూఢిల్లీ వెళ్లారు.ఈ సందర్భంగా కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రిని ఎంపిలు కింజారపు రామ్మోహన్నాయుడు,కనకమేడల రవీంద్రబాబుతో కలిసి వెళ్లి రాష్ట్రంలో పంచాయితీలకు జరుగుతున్న అన్యాయాలను నిధులు మళ్లింపులపై రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ వివరించారు.కేంద్ర మంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో ఉన్న సర్పంచులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పంచాయితీ నిధులు పంచాయితీలకే కేటాయించేలా చర్యలు తీసుకుంటామని సర్పంచుల ప్రతినిధుల బృందానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్టు రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రికి సర్పంచుల ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కేంద్ర మంత్రిని కలిసి సర్పంచుల సమస్యలు తెలియజేసిన వారిలో పంచాయితీ రాజ్ చాంబర్ శ్రీకాకుళం ప్రతినిధి రామకృష్ణ, విజయనగరం జిల్లా అధ్యక్షులు రౌతు సోమునాయుడు,పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోధరాజు,బొర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో విద్యార్ధులకు నేత్ర పరీక్షలు


**1311 మంది విద్యార్థులకు దృష్టిలోపాలు గుర్తింపు**



పాడేరు,ఆగష్టు 2,ప్రభాతవార్త

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా అల్లూరిసీతారామరాజు జిల్లాలో 25,131 మంది విద్యార్ధులకు కంటి పరీక్షలు నిర్వహించగా 1311 మంది విద్యార్ధులకు దృష్టిలోపాలు ఉన్నట్టు గుర్తించామని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ తమర్భ విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నారు.బుధవారం డాక్టర్ విశ్వేశ్వరనాయుడు పర్యవేక్షణలో పాడేరు తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నతి పాఠశాలలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా ఇందులో 46 మందికి అలాగే లోచలిపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నతి పాఠశాలలో నేత్ర పరీక్షలు నిర్వహించగా 29 మంది విద్యార్ధులకు కంటి అద్దాలు అవసరం కావడంతో వారికి అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్ధులకు కంటి సంరక్షణ పై అలాగే కంటి కలకలపై అవగాహన చేసినట్టు డాక్టర్ విశ్వేశ్వర నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాద్,ఉధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ట్రావెల్ బస్సు



కశింకోట, ఆగష్టు 2, ప్రభాతవార్త

మండలంలోని నర్సింగపల్లి గ్రామంలో బుధవారం ఉదయం డ్రైవరు నిద్రమత్తులో కెవిఆర్కు చెందిన ట్రావెల్ బస్సు అదుపుతప్పి రోడ్డు సైడుకు దూసుకు పోయింది.ఈ బస్సు హైదరాబాదు నుండి విశాఖపట్నంకు వచ్చే క్రమంలో నర్సింగపల్లి గ్రామంలో డ్రైవరు నిద్రమత్తు కారణంగా అదుపుతప్పింది.అదృష్టువాశాత్తు ప్రాణాపాయం జరగలేదు.అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు మైక్‌సెట్ వితరణ



జగదాంబ,జూలై 2,ప్రభాతవార్త

విద్యార్థులు సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ వారిలో ఉన్న మానవత్వాన్ని చాటుకోవాలని గాజువాక చైతన్య మహిళా జూనియర్ కళాశాల అధ్యక్షురాలుకె .శకుంతల అన్నారు. తన జన్మదిన సందర్భంగా బుధవారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన మైకెసెట్‌ను వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతివిద్యార్థి చదువుకునే సమయం నుంచి సేవా కార్యక్రమాలు అలవాటుచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాఫ్, ఎన్ఎస్ఎస్ కో ఆర్గనేటర్‌మాదేవి, భోధన సిబ్బంది, విద్యార్థినిలు, మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు మార్టిన్ పేరెరా, బిజ్జి,పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత

ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ సచివాలయం - 8లో రాగోలు వెంకటరమణ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ బీమా పథకం ద్వారా మృతుడి కుటుంబానికి లక్ష రూపాయలకు గాను తక్షణ సహాయం కింద 10వేల నగదును మృతుడి భార్యకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. కార్పొరేటర్‌తో పాటు సచివాలయం సెక్రటరీలు రామకష్ణ, కన్వీనర్లు పిల్లి వీర్రాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో కేశ సంరక్షణ తప్పనిసరి

జగదాంబ,ఆగస్టు 2, ప్రభాతవార్త

వర్షాల వల్ల జుత్తు చిట్లి,నిస్తేజంగా ఉండేలా చేస్తాయని,మృదువైన జుత్తు, చింపిరి నియంత్రణకు అలోవెరా, కోకోనట్‌తో కూడిన పారాచూట్ అడ్వాన్స్‌డ్ ఎంతో ఉపయోగపడుతుందని మారికో చీఫ్ ఆర్ అండ్ డీ ఆఫీసర్ డాక్టర్ శిల్పా వోరా తెలిపారు. మృదువైన, పోషకమైన జుట్టును అందిస్తుందన్నారు.ఈ హెయిర్ ఆయిల్ తేలికైనదని, జగిగటగాఉండదన్నారు. ఇది వర్షాకాలంలో మీ రాజువారీ జుత్తు సంరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. చింపిరిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ప్రకృతి మనకు పుష్కలంగా పోషకాహార పదార్థాలను అందించిందన్నారు. ఈ పదార్థాలలో కొన్ని కలిపినప్పుడు మన జుత్తుపై అద్భుతాలు చేయగలవన్నారు. కొబ్బరి దాని పోషక లక్షణాలు,అలోవెరా దాని తేమ ప్రయోజనాలు ఇలాంటివన్నారు. కలబంద, కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ కలిపినప్పుడు, ఇదిడైనమిక్ ద్వయం అవుతుందని తెలిపారు. ఇది చింపిరిని తగ్గించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు.

## ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న గోబడ్డీ సంస్థ

జగదాంబ, ఆగస్టు 2, ప్రభాతవార్త



గోబడ్డి ఆన్లైన్ యాప్ సంస్థ ద్వారా హోమ్ సర్వీసెస్, ఆఫీసుసర్వీసెస్, ప్లంబర్, కార్పెంటర్, పెయింటర్, ఎలక్ట్రిషియన్, హోమ్‌క్లీనింగ్, ఎసి సర్వీసెస్, కార్‌డ్రైవర్స్‌కి అనేక ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని గోబడ్డి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాధవధార గోబడ్డీ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో యాప్ పోస్టర్న్ వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశాఖలో మొట్టమొదటిసారిగా ప్రారంభించిన గోబడ్డి ఆన్లైన్ యాప్ సంస్థ శాఖతో పాటు అనకాపల్లి, విజయనగరం, కాకినాడలలో కూడా తమ సేవలను విస్తరింప చేశామన్నారు. ప్రస్తుతం తమ యాప్‌కి అన్ని జిల్లాల నుంచి విశేషస్పందన లభిస్తుందని ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ యాప్‌ద్వారా వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు వెల్లడించారు.కస్టమర్లు అందరికీ నాణ్యమైన సేవలు అతి తక్కువ సమయంలో అతి తక్కువ ధరలలో అందించడం ఎంతోసంతృప్తినిస్తుందన్నారు. రానున్న రోజులలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా సంస్థ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా రంగసాయినాటక గ్రంథాలయం వార్షికోత్సవం

### -నవరస మూర్తికి సురభి బాబ్జి రంగస్థల సేవా పురస్కారం

జగదాంబ,ఆగస్టు 2, ప్రభాతవార్త



నాటకరంగ అభివృద్ధికి అవిరళ కృషిచేస్తున్న రంగసాయినాటక సంఘం 13వవార్షికోత్సవ వేడుకలు పౌరగ్రంధాలయంలో అత్యంత ఘనంగా జరిగాయి. సంస్థ వ్యవస్థాపకులు,రంగస్థల ఉన్నతికి నిరంతరం కృషిచేస్తున్న బాదంగీర్‌సాయి సారథ్యంలో ప్రముఖ నటదర్శకులు నవరస మూర్తికి సురభిబాబ్జి రంగస్థల సేవా పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ డిప్యూటీ మేయర్ దాడిసత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ప్రతి నెల నాటిక-నాటక పరిషత్లును ప్రతిజిల్లాలో కూడా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. నాటకరంగ అభివృద్ధికి బాదంగీర్‌సాయి చేస్తున్నకృషిని అభినందించారు. రంగస్థల అభివృద్ధికి కృషిచేస్తున్న వారికి అండదండలుగా కళాకారులందరూ ఉండాలని కోరారు. గౌరవ అతిధిగా పాల్గొన్న విజయనిర్మాణ్ సంస్థ అధినేత సూరపనేని విజయకుమార్ మాట్లాడుతూ బాదంగీర్‌సాయి ఎల్లప్పుడూ రంగస్థలం గురించే తపన పడుతుంటారని కొనియాడారు. ప్రముఖ నట, దర్శకులు చలసాని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఉరభి నాటకరంగానికి ప్రపంచ ఖ్యాతిని ఆపాదించిన గనత సురభి బాబ్జికి దక్కుతుందని అన్నారు.కార్యక్రమానికి అతిధులుగావిచ్చేసిన బొబ్బాధవలేశ్వరరావు,కొణతాలరాజు, మాజీ ఎంఎల్‌సి రేవు రత్నకుమారి, సి.ఎ.లితక్‌పట్నాయక్ కళాసరిత్సాగరం' అయల సోమయాజుల జోగారావు,దండునాగేశ్వరరావు,బొట్టా వేణిఉ తదితరులుమాట్లాడుతూసన్మానగ్రహీత నవరసమూర్తి సన్మానప్రదాత బాదంగీర్‌సాయిల రంగస్థల సేవలను కొనియాడారు. ప్రముఖ పాత్రికేయులు , నటుడు ఎన్ఎన్ఆర్ నిర్వహించిన కార్యక్రమంలో మధురవాడ పోలాక్స్ పాఠశాలలో ఆరవతరగతి చదువుతున్న గంటిసాయిశివ కార్తికేయ ప్రదర్శించిన కీచకుడు,సంజయుడు ఏకపాత్రాభినయంఆలు ఆహుతుల హర్షధ్వానాలందుకున్నాయి. కార్య క్రమ సారథి గీసీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు వ్యవహరించారు. శివజ్యోతి, హేమ, సంధ్యాప్రియదర్శిని,గంటిసీతామహాలక్ష్మి, దేవి, సీతామూర్తి, సముద్రం వెంకటేష్, ఆంధ్రాబ్యాంక్ సుబ్రహ్మణ్యం,చమ్మచినబాబు, సిహెచ్‌రాజు, కిరణ్,రవి తదితరులు కార్యక్రమ విజయవంతానికి సహకరించారు. చివరగా యస్.శ్రీధర్ బాదంగీర్‌సాయికి యస్.కాశీ విశ్వనాథ్ రచించిన నాటక పుస్తకాలను అందచేసారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం ఆర్‌సి ఇన్‌చార్జి, బుచ్చియ్యపేట, రాంబిల్లి, దేవరాపల్లి, రావికమతం, చీడికాడ, కోటపాడు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996


## 5న శ్రీ సంతోషిమాత కొబ్బరిచెక్కలు వేలం

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా , పట్టణం గవరపాలెంలో వేంచేసిన శ్రీ సంతోషిమాత అమ్మవారి దేవస్థానం నందు భక్తులచే సమర్పించబడి వదిలి వేయబడిన కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కు కొరకు తేదీ 17వ తారీఖు ఆగస్టు 2023 నుంచి 15వ తారీఖు సెప్టెంబర్ 2023వరకు తేది 5వ తారీఖు సెప్టెంబర్ 2023 ఉదయం 10గంటలకు శ్రీ అమ్మవారి దేవాలయం వద్ద టెండరు కమ్ బహిరంగ వేలంపాటలు జరుపబడును ఆశక్తి గల వారు 5వేల రూపాయలు ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను పాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారు పాట మొత్తం చెల్లించవలెను పాటకాలమందు ఆధార్ కార్డు ఇవ్వవలెను. సదరు విషయమును తమ పత్రిక నందున్యూస్ గా ప్రచురించగలందులకు కోరుతున్నామని అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.వి.నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## వేడుకగా శ్రీమద్ భాగవత సప్తాహం ప్రారంభం

జగదాంబ,ఆగస్టు 2, ప్రభాతవార్త



వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలోగల శ్రీగీతాప్రచారసమితి కార్యాలయం శ్రీగీతాభవనంలో శ్రీగీతా ప్రచార సమితిస్థాపించి 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్బంగా లోకకళ్యాణార్థం విశ్వశాంతినికాంక్షిస్తూ ఓం మంగళ ధ్వని వేదమంత్రాలతో సాంప్రదాయ రీతిలో వేడుకగా శ్రీమద్‌భాగవత సప్తాహం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మందిరంలో వేంచేసి ఉన్న గోసహిత శ్రీకృష్ణపరమాత్మ నికిప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం భక్తులు సామూహికంగా శ్రీమద్‌భాగవతాన్ని పఠనం చేసారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ గౌరవ అధ్యక్షులు వై.కృష్ణమూర్తి జ్యోతిని వెలిగించి ప్రారంభించగా అధ్యక్షులుసిహెచ్.విశ్వేశ్వరరావు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.ఆజశేఖర్, ఉపాధ్యక్షులు పి.జగన్‌మోహన్‌రావు, కార్యదర్శిశ్రీ:?శణర్యుృాధశ్రజ; ఖక్షశాధికారి జివిఆర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంగనవాడి కేంద్రం, సామాజిక భవనం ప్రారంభోత్సవం

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు సూర్యనగర్-1, ప్రాంతంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగనవాడి కేంద్ర మరియు నూతన అంగనవాడి కేంద్రం, నూతన అంగనవాడి కేంద్రం, నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరావు, ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలులో భాగంగా మౌలిక వసతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాలా అంగనవాడి కేంద్రాలు సామాజిక నూతన భవనాలను కూడా నిర్మిస్తున్నారని అన్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, జీవీఎంసీ అధికారులు, 49వ వార్డు నాయకులు, సచివాలయం, కన్వీనర్లు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

అగనంపూడి ఆగస్టు 2, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు పెదమడక ఎంపీపీ పాఠాశాల లో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఎవేర్నెస్ అసోసియేషన్ విశాఖ జిల్లా చైర్మన్ మోటూరు వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన పింగళి వెంకయ్య జయంతికి ముఖ్య అతిధిగా ఏ డి సి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ కేక్ కటింగ్ చేసి పిల్లలకు కేకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయులు సగర్వంగా తలెత్తి వందనము చేసే భారత సర్వభౌమాధికారానికి ప్రతీక త్రివర్ణ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య 1878వసంవత్సరం ఆగస్టు రెండోవ తేదీన కృష్ణ జిల్లాలో జని ్మంచిన మన తెలుగువాడైనందుకు గర్వపడాలి అని అన్నారు. చిన్నపిల్లలకు అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలకు ప్రోత్సహిస్తున్న పరవాడ మండలం విద్యాశాఖ అధికారి దివాకర్‌కి బలిరెడ్డి అభినందనలు తెలియజేశారు. పెదమడక ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, సభ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎం నాగవేణి, సచివాలయం కన్వీనర్లు బల్ల పైడ్రాజు చీకటి అప్పలరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిబిడ్డల దగ్గరికే పౌష్టికాహారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి కె అనంతలక్ష్మి

అనకాపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త



తల్లి బిడ్డలు సంపూర్ణమైన ఆరోగ్యంగతో ఉండేందుకు ప్రభుత్వం వారి ఇంటి వద్దకే పౌష్టికాహారం పంపిస్తున్నారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కె అనంతలక్ష్మి తెలిపారు. బుధవారం నగరంలో గుండాల వద్ద గల సచివాలయాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు, పిల్లాలల ఆరోగ్య కోసం పౌష్టికారం కిట్లను ప్రభుత్వ అందిస్తున్నాట్లు చెప్పారు. జిల్లాలో 74అర్బన్ 1834గ్రామీణ ప్రాంతంలో 1908 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 9597మది గర్భిణులు 8751 బాలింతలు మొత్తం 18, 348 మందికి 5వ తారీఖులోగా అందజేస్తున్నారని చెప్పారు. 3కేజీల బియ్యం, కేజీ కందిపప్పు 1/2కేజీ పామాయిల్ 13గుడ్ల రెండున్నర లీటర్ల పాలు రెండు కేజీల బోడి పిండి, కేజీ అటుకులు పావు కేజీ బెల్లం పావు కేజీ వేరుశనగ , చెక్కిలు పావుకేజీ ఖర్జూరం రెండువ విడత 16. 17వ తేదీలో 12గుడ్లు రెండున్నర లీటర్ పాలు ప్రతినెల ఇస్తారని చెప్పారు. జిల్లా పరిషత్ ఉపచైర్‌పర్సన్ బి వరాహ సత్యవతి మాట్లాడుతూఅందజేస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు మాట్లాడుతూ తల్లి బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉండాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశంతో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్టు అందజేశారు మహిళాభ్యుదయం కోసం వారి ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గర్భిణీలనకు లను అందజేశారు. ఈసమావేశంలో స్థానిక నాయకులు దిలీప్‌కుమార్, గున్నం నాయుడు, పెంటకోట జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మణిపూర్ సంఘటన

### -నిరసన తెలిపిన న్యాయవాదులు

జగదాంబ, ఆగస్టు 2, ప్రభాతవార్త



మణిపూర్ సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, ఈ నేపథ్యంలో ప్రజా సంఘాల, అభ్యుదయవాదులు రాజకీయపార్టీలు మరి ముఖ్యంగా న్యాయవాదులు నిరసన కార్యక్రమాల ద్వారాసంఘటనకు ఖండిస్తు తీవ్రంగా స్పందించిన కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి శాంతిభద్రతల చర్యలు తీసుకోవడం, భాధితులపై అత్యా చారాలు, వర్గాల మధ్య పోరాటాల చర్యలు తీసుకున్నారని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ పేర్కొన్నారు.బుధవారం బిఎకె చాంబర్స్‌లో జరిగిన ఆ నేపథ ్యంలో మైటీ జాతీయులు, కుకీ నాగజా తుల మధ్య సామరస్యవాతావరణాన్ని చక్కదిద్దాలని రక్షణ కల్పించాలని ప్రజా సంఘాలు స్పందించిన కారణంగా సుప్రీంకోర్టు కూడా స్పందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, హోంశాఖలకు హెచ్చరిక చేస్తూ సమాధానం కావాలని శాంతియుత వాతావరణం చర్యలుచేపట్టాలని ఆదేశాలుజారీ చేసిన కారణంగా ఈరోజు పరిస్థితులు,శాంతియుతంగా కన్పిస్తున్న ఆ మారణహోమం ఉందని, ఈ సందర్భంగా ఎపి రాష్ట్రబార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా అక్కడ నివసి స్తున్న జాతలు కొండపైభాగంలో నివసిస్తున్నవారు, ఆర్థిక ,సామాజిక పరిస్థితులు చక్కదిద్దుకోవడానికి రాజ్యాధికారణంగ రాజ్యాంగ పరంగా సంక్రమిస్తున్న జాతుల రాయితీల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన బాటలో 'భోధించు, సమీకరించు,పోరాడు' అనే నినాదంతో ముందుకు తీసుకెళ్ళడం ద్వారా అక్కడ సమాజ నిర్మాణం జరగడానికి అవకాశాలున్నాయన్నారు.కోల్పోయిన హక్కులు నిరంతరం పోరాటం ద్వారా సాధించుకోవాలని బైపా అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర ్భంగా రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలను విచ్చేసిన అతిధులు, అభిమానులు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వి.చిన్నారావు, టి.బోసుబాబు, జి.సుబ్బారావు,పైలా శ్రీనివాసరావు,సంపత్, పి.ఈశ్వరి, రీనాకుమారి, ఎం.శారదా, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్‌కార్యదర్శి గొడుగురాజు బృందం తదితరులు పాల్గొన్నారు.

## అమర్నాథ్‌కు అవినీతిపై శ్రద్ధ ఎక్కువ, అభివృద్ధిపై తక్కువ : బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త



అనకాపల్లి శాషనసభ్యుడు జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ అవినీతి అక్రమాల డబ్బు మీద ఉన్న యావ పేదల సంక్షేమ పట్ల లేదని అనకాపల్లి పట్టణములో పేద ప్రజలకు తీరని అన్యాయం చేశారని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అమర్నాథ్‌పై విరుచుకుపడ్డారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో నిరుపేదలు 5600మంది ఉన్నారని ప్రభుత్వపరంగా లెక్కలు తేల్చగా వారిలో చాలామందికి 3,415 మందికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు టిడ్కో గృహాలను సత్యనారాయణపురం, కొండ కొప్పాక, శిరసపల్లి, రాజుపాలెం గ్రామాల్లో జీవీఎంసీ పరిధిలో నిరి ్మంచి 2018డిసెంబరు లో లబ్దిదారులు గృహప్రవేశాలు చేశారని వారు కరెంటు మీటర్లు ఆర్ఈసీఎస్ వారికి చెల్లించి మీటర్లు కూడా పొంది ఉన్నప్పటికీ అనకాపల్లి ప్రజలు ఓట్లు వేసిన అమర్నాథ్ 1270 గృహాలను విశాఖ దక్షిణ నియోజకవర్గానికి కేటాయించడం చూస్తే ఇతను అనకాపల్లికి శాసనసభ్యుడా? అని ప్రశ్నించారు. ఓట్లు వేసిన ప్రజలకు పంగనామాలు పెట్టి దక్షిణ నియోజకవర్గం లబ్దిదారులతో అవినీతికి పాల్పడి వారికి కేటాయించారని ఇంత నీతిమాలిన ఎమ్మెల్యేను ఏనాడు అనకాపల్లి కంటే విశాఖ పై మోజు ఎక్కువ అని స్థానికులను గెలిపించుకోకపోవడం వల్ల ఇటువంటి అగచాట్లు అనకాపల్లి ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. కొప్పాకలో 48గృహాలు నిర్మిస్తే ఒక్కరికి ఇవ్వకపోవడం సిరసపల్లిలో 48ఇల్లు నిర్మిస్తే స్థానికులకు 3ఇల్లు కేటాయించారని మూడు ప్రాంతాల్లో 576 నిరి ్మస్తే అందులో 544విశాఖ దక్షిణానికి ఇచ్చారని అనకాపల్లిలో పేదలకు అమర్నాథ్ ఎంత అన్యాయం చేస్తున్నారో తేట తెల్లమవుతుందని అన్నారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ 2021జనవరి నెలలో ముఖ్యమంత్రి జగన్ టిడ్కో ఇల్లు కు మౌలిక వసతులు కల్పించడం 3620కోట్లు రూపాయలు కేటాయించినట్లుగా పత్రికా ప్రకటనలు గుప్పించారని కానీ నేటికీ నాలుగు సంవత్సరాలు అవుతున్న రోడ్లు లేవు కాలువలు లేవు మంచినీరు సదుపాయం కల్పించలేదు. అయినప్పటికి తగదు నమ్మా ్మ అని టిడ్కో చైర్మన్ జమ్మున ప్రసన్న కుమార్ అనకాపల్లి వచ్చి సత్యనారాయణ పురం గృహాలను ఏప్రిల్ నెలలో పరిశీలించలేదని రంగులు మార్చుకున్నారు. తప్ప లబ్దిదారులు ప్రయోజనాలను కాపాడలేకపోయారని నారాయణరావు ఆవేదన వ్యక్తపరిచారు. మంత్రి అమర్నాథ్ కు అనకాపల్లి అభివృద్ధి పట్టదని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో మెడికల్ కళాశాల విషయంలో కూడా అనకాపల్లి నుంచి మాకవరపాలెం తరలిపోయిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారని అదే విధంగా మెట్టు ప్రాంత రైతుల కోసం టీడీపీ ప్రభుత్వం హయాంలో హార్టికల్చర్ పరిశోధన కేంద్రాన్ని పులివెందుల తరలిపోయిన నోరు మెదపలేదని మౌనవ్రతం వహించారని అలాగే కార్మికుల సంక్షేమాన్ని ఉద్ధరిస్తామని కోడూరులో టోనగర్ కు శంకుస్థాపన చేశారే తప్ప అడుగు ముందుకు పడలేదని ఇతని పదవీకాలం కేవలం ఆరుమాసాలే ఉందని ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావిడిగా ప్రజలను మోసం చేస్తు కాలం గడుపేస్తున్నారని వ్యాఖ్యనించారు. ఆగస్టు నెలాఖరు నాటికి టిడ్కో గృహాలను లబ్దదారులకు అందజేయకపోతే అనకాపల్లిలో అమర్నాథ్ ను అడ్డుకుంటామని హెచ్చరించారు. బోడి వెంకట్రావు, మల్ల గణేష్, పొలిమేర నాయుడు, బర్నికాన శ్రీనివాసరావు, సారిపల్లి శ్రీనివాసరావు, విల్లూరి రమణబాబు, అండిబోయిన శేషు పాల్గొన్నారు.

## జాతీయజెండా రూపకర్త పింగళి వెంకయ్యకు ఘన నివాళి

కశింకోట జూలై 2,ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరం గ్రామంలో స్వాంత్ర సమరయోధుడు భారతజాతీయ రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు ఉగ్గిన గంగునాయుడు సేవా సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రతెలుగురైతు కార్యదర్శి గొంతిన శ్రీనివాసరావు,తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరావు,రమణమూర్తి మాట్లాడుతూ భారతజాతీయ పతాక రూపకర్త జాతీయో ధ్యమంలోనే విద్య శాస్త్రీయ జాతీయ రంగాలలోనూ దేశానికి ఎన్నో సేవలందించారని పింగళి వెంకయ్య కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నైనంశెట్టి రమణారావు,మాజీ సర్పపంచ్ కర్రి దుర్గ నాయుడు,గంటాయుసేన జెర్రిపోతుల నూకునాయుడు,ఆంధ్ర ప్రసాద్,శెట్టిపల్లి అప్పలనాయుడుగుమ్మాల మాణిక్యం,మాజీ సర్పంచ్‌లు సిదిరెడ్డి శ్రీనివాసరావు,బుదిరెడ్డి గంగయ్య పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ట్రావెల్ బస్సు

కశింకోట, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలోని నర్సింగపల్లి గ్రామంలో బుధవారం ఉదయం డ్రైవరు నిద్రమత్తులో కెవిఆర్‌కు చెందిన ట్రావెల్ బస్సు అదుపుతప్పి రోడ్డు సైడుకు దూసుకు పోయింది. ఈ బస్సు హైదరాబాదు నుండి విశాఖపట్నంకు వచ్చే క్రమంలో నర్పింగపల్లి గ్రామంలో డ్రైవరు నిద్రమత్తు కారణంగా అదుపుతప్పింది. అదృష్టవాశాత్తు ప్రాణాపాయం జరగలేదు.అంతా ఊపిరి పీల్చుకున్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాశానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: అసిల్‌మెట్ట (విశాఖపట్నం))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: మెస్సర్స్ దుర్గా శ్రీ రాఘవేంద్ర ఇంజినీరింగ్ సర్వీసెస్ (ప్రొప్రయిటర్ : శ్రీ వేప వెంకట సత్య సుందరం) మరియు హౌసింగ్ లోన్ - శ్రీ వేప వెంకట సత్య సుందరం & శ్రీమతి వేప వెంకట పద్మజ** వారు **తేది.31-03-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 105640210001443 & టెర్మ్‌లోన్ (జిఇసిఎల్) అకౌంట్ నెం.10567121000038 & హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.10566015006828** లకు **రూ.1,27,45,286.87** పై (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) + **తేది.01-04-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.28-04-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.04-05-2022న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.01-08-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-03-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,27,45,286.87** పై (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) + **తేది.01-04-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**1) తేది.16.02.2008 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.565/2008 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి : లేటు రాజారావు గారి పేరున గల స్థిరాస్తి:** సమాన తనఖాలో గల విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మరియు జివిఎమ్‌సి పరిధి, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.1194, బ్లాక్ నెం.55 లోని 1440 చ॥గ॥లు లేదా 1204.027 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 201 చ॥గ॥లు లేదా 168.062 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో 30 చ॥గ॥లు లేదా 25.05 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో జ్యోతి ఎన్‌క్లేవ్ 3వ అంతస్తు నందు డోర్ నెం.10-40-17/11తో గల ఫ్లాట్ నెం.309 (డి-9) ఆస్తి. **హద్దులు : తూర్పు** : మెట్లు & లిఫ్ట్, **దక్షిణం** : కామన్ కారిడార్, **పడమర** : ఫ్లాట్ నెం.డి-8, **ఉత్తరం:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్ సైడ్.

**2) తేది.13.06.2006 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3000/2006 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి : లేటు రాజారావు గారి పేరున గల స్థిరాస్తి:** సమాన తనఖాలో గల గాజువాక సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గాజువాక మున్సిపాలిటీ పరిధి, పెద గంట్యాడ గ్రామం, వుడా లే అవుట్ సర్వే నెం.64/పి, ఫ్లాట్ నెం.హెచ్‌ఐజి-15 లోని 580.42 చ॥గ॥లు లేదా 485.92 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 25.70 చ॥గ॥లు లేదా 21.488 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.హెచ్‌ఐజి-16, **దక్షిణం** : ఫ్లాట్ నెం.హెచ్‌ఐజి-18, **పడమర** : 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్రైవేటు ఖాళీ భూమి.

ఆశిష్ కన్‌స్ట్రక్షన్స్ లోని అనుపాత కామన్ ఏరియాలు మరియు 900 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియాతో గల బాల్కానీలు, యూనిట్ నెం.ఎటి/2తో గల ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.హెచ్‌ఐజి-16, **దక్షిణం** : ఫ్లాట్ నెం.హెచ్‌ఐజి-18, **పడమర** : మెట్లు & ఫ్లాట్ నెం.ఎటి/3 యొక్క ఉమ్మడి గోడ, **ఉత్తరం:** కామన్ కారిడార్.

తేది : 01-08-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇకపై డిజిటల్ రూపంలో...

మాధవధార, ఆగస్టు 2, ప్రభాతవార్త



ఇక నుండి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి కార్డులు పేపర్ రహిత డిజిటల్ రూపంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలియజేయడమైనది. ఇంత వరకు కూడా డ్రైవింగ్ లైసెన్సుకు, ఆర్.సి కార్డుకు కార్డు ఫీజు రూ.200, పోస్టల్ చార్జీ రూ.25 వసూలు చేయడం జరిగింది. అయితే శనివారం నుండి కార్డు ఫీజులు డ్రైవింగ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయడం ఆపి వేయడం జరిగింది. అయితే శనివారం నుండి అన్ని డ్రైవింగ్ లైసెన్స్‌లో, ఆర్.సి కార్డులు డిజిటల్ విధానంలోనే జారీ చేయబడతాయి. ఇప్పటి వరకు ఫీజులు చెల్లించని డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సి కార్డులు, కార్డులు సరఫరా చేసిన తర్వాత జారీ చేయబడతాయి. అంతవరకు ట్రాఫిక్ పోలీసు, రవాణా శాఖ అధికారులు తనిఖీ చేసేటప్పుడు డిజిటల్ ఫార్మాట్‌లో ఉన్న కార్డులు చూపిస్తే సరిపోతుంది. మొబైల్ ఫోన్‌లో లేనివారు కారులను ప్రింట్ చేసుకొని తమతో పాటు ఉంచుకోవాల్సిన అవసరం ఉందని ఉప రవాణా కమీషనర్ రాజా రత్నం తెలిపారు.

## సత్యా కళాశాల విద్యార్థిని కుమారి ఎస్.పల్లవికి ఏషియన్ యూత్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఒక గోల్డ్, రెండు సిల్వర్ మెడల్స్

### రూ.30వేల నగదు ప్రోత్సాహం అందజేత

మాధవధార, ఆగస్టు 2, ప్రభాతవార్త



సత్యా కళాశాల విద్యార్థిని కుమారి ఎస్.పల్లవి ఉత్తరప్రదేశ్‌లో నోయిడాలో 28 జూలై నుంచి 5 ఆగస్టు వరకు జరుగుతున్న ఏషియన్ యూత్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో 64 కేజీల జూని యర్ విభాగంలో ఒక బంగారు పతకం రెండు రజిత పతకాలు సాధించింది. ఈ పోటీలో కుమారి పల్లవి స్నాచ్‌లో 87 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 109 కేజీలు, మొత్తం 196 కేజీలు ఎత్తి బంగారు, వెండి పతకా లను కైవసం చేసుకుంది. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి, కళాశాల సంచాలకులు డా.ఎం. శశిభూషణరావు విద్యార్థిని అభినందిస్తూ ధీర, సత్య విద్యాసంస్థల తరపున పల్లవికి పౌష్టికాహారం నిమిత్తం గత ఆరు నెలలుగా నెలకు రూ.30వేల నగదు సహాయం చేస్తున్నట్టు ఈనెల కూడా రూ. 30 వేల నగదును పల్లవి బ్యాంక్ అకౌంట్‌కు జమ చేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ పల్లవికి మంచి భవిష్యత్తు ఉన్నదని, ఈ విధంగా భవిష్యత్తులో కూడా అంతర్జాతీయ స్థాయిలో బాగా రాణించి ఎన్నో బంగారు పతకాలను సాధించి దేశానికి రాష్ట్రానికి అలాగే విజయనగరం జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. శశిభూషణ్ రావు మాట్లాడుతూ కుమారి పల్లవి జిల్లా స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో బాగా రాణిస్తున్నందుకు ఆ అమ్మాయిని ప్రోత్సహిస్తూ ఈ నగదు బహుమతిని ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో జరగబోయే అంతర్జాతీయ పోటీలలో ఎన్నో పతకాలు సాధించాలని ఆశించారు. కోచ్ చల్లా రాము మాట్లాడుతూ పల్లవి ఈ అంతర్జాతీయ పతకాలు సాధించడంలో సత్య విద్యాసంస్థల ఆర్థిక సహాయం ఎంతగానో తోడ్పడిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవ మణి, వైస్ ప్రిన్సిపాల్ కెప్టెన్ సత్యవేని అధ్యాపక, అధ్యాపకేతర బృందం పల్లవిని అభినందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.

## సీతం కళాశాలలో సక్షం ఇండక్షన్ ప్రోగ్రామ్‌పై ఇంటరాక్టివ్ సెషన్

మాధవధార, ఆగస్టు 2, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో సక్షం ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వై.శివనాగేశ్వరరావు ఏరియా మేనేజర్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, పి.రవిశంకర్ ఐసి-38 హెడ్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వై.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో విద్యార్థులకు ఉండే అవకాశాలు వాటి ప్రయోజనాలను తెలిపారు. అలాగే పి.రవిశంకర్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో ఉన్న కోర్సుల వివరాలు, ప్రయోజనాలను తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇన్సూరెన్స్ రంగంలో ఉండే అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ జీవితంలో ఆరోగ్య భీమా ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.ఎ విభాగాధిపతి డా.ఎస్.వరూధిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా అధ్యక్షుడిగా కోలా గురువులు



మాధవధార, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఎన్నికల దగ్గర పడుతున్న వేళ విశాఖపట్నంలో వైఎస్సార్సీపీని బలపరచి, విజయం దిశగా నడిపించేందుకు ఉత్తరాంధ్ర పార్టీ వ్యవహారాల బాధ్యులు వైవి సుబ్బారెడ్డి సలహా మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీనియర్ నాయకుడు కోలా గురువులను విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. ఈరోజు అతను జిల్లా పార్టీ కార్యాలయంలో నాయకుల సమక్షంలో అధ్యక్షత బాధ్యతలు చేపట్టారు. అతనిని వైఎస్సార్సీపి నాయకురాలు వరలక్ష్మితో పాటు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## ప్లాస్టిక్‌పై అవగాహన

మాధవధార,ఆగస్టు 2, ప్రభాతవార్త



51వ వార్డులో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పి. కోటేశ్వరరావు అంబేద్కర్ కాలనీలో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ పనులు, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన, యూజర్ చార్జెస్, డోర్ టు డోర్ గ్యాబేజ్, స్పందనపై జోనల్ కమిషనర్ ఆర్జీవి కృష్ణను ప్రశ్నించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు, సెక్రటేరియట్లు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి జయంతి



అరకులోయ, ఆగస్టు 2, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాల చరిత్ర విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భరత్‌కుమార్ నాయక్, అధ్యాపకులు వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఆయన స్మృతికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యని జాతీయ జెండా ఆవశ్యకత గొప్పతనాలను కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత జాతీయ జెండా కోసం పోరాడిన ప్రతి నాయకుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి మాట్లాడుతూ పింగళి వెంకయ్య స్వాతంత్ర్యోద్యమంలో 1906 నుంచి 1922 వరకు జరిగిన వివిధ ఘట్టాలలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగరాజు, ఎం.అనితకుమారి, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరీరాణి, ఎల్ఎంఎస్ గణేష్, ఎన్.నాగేశ్వరరావు, బి.గుర్రయ్య, ఎస్.రాజు, జి.సంధ్య, కె.గోపాలకృష్ణ, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమ సమాజం వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం

పీఎం పాలెం, ఆగస్టు 2, ప్రభాతవార్త



సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు ది పిపిపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ దాబాగార్డెన్స్‌లో గల ప్రేమ సమాజం, వృద్ధాశ్రమంలో వయోవృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.సురేష్ మాట్లాడుతూ సమాజంలో వృద్ధులకు, ఇతరులకు తన వైద్య సేవలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని, రాబోయే కాలంలో కూడా తన వైద్య సేవలు ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి డా.సురేష్ వైద్య సేవలు పొందుతున్న ప్రేమ సమాజంలోగల వయోవృద్ధులు డా.సురేష్‌కు దీవెనలు అందజేశారు. అక్కడ ఉన్న వృద్ధుల అందరూ ఒక కుటుంబంలా కలిసి మెలిసి ఉండడం వలన తనకు ఎంతో తృప్తినిచ్చిందని తనకు ఇటువంటి వయోవృద్ధులకు వైద్యసేవలు చేసేందుకు అవకాశం ఇచ్చిన వయోవృద్ధులకు ఎంతో రుణపడి ఉంటానని అక్కడి వృద్ధుల తనపై చూపించిన ప్రేమాభిమానాలు జీవితంలో మరువలేని అని తెలిపారు. కోవిడ్ జాగ్రత్తలు అందరూ కచ్చితంగా పాటించాలని అందరూ ఆరోగ్యంగా ఉండి ఆరోగ్య మహాభాగ్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రేమ సమాజం కార్యవర్గం తమ సమాజంలోని వయోవృద్ధులకు, ఇతరులకు డా.సురేష్ చేసిన వైద్య సేవలకు ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు.డా.సురేష్ మాట్లాడుతూ వైద్యరంగంలో ఇంతటి ఉన్నత స్థానానికి తన తల్లిదండ్రులే ముఖ్య కారకులని తెలిపారు.

## కొండపాలెంలో రైతుల వనరుల శిక్షణా కేంద్రం ప్రారంభం



నర్సీపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొండపాలెం పంచాయితీలో నీతిఆయోగ డబ్ల్యు గ్రామం అయిన కొండ పాలెం గ్రామంలో ఆర్బీకె వెలసిన అగ్రిటెక్ యశోద ఆధ్వర్యంలో గెంజి లోవమ్మ అనే మహిళా రైతుతో రైతుల వనరులశిక్షణ కేంద్రం రైతులు సమక్షంలో ప్రారంభించారు. యశోద మాట్లాడుతూ రైతుల వనరుల శిక్షణ కేంద్రం ఉద్దేశ్యం వ్యవసాయ గురించి ఆరోగ్యం-ఖర్చుల గురించి రైతులు అందరికీ అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్ బి.దేవి, జ్యోతి, మోడల్ మేకర్ రామకృష్ణ, మోదినాయుడు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

## 4న వల్లినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఈ నెల 4న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్‌స్టేషన్ నందు గల 11కెవి రేవళ్లపాలెం ఫీడర్, 11కెవి నవోదయ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం వల్లినగర్, మధురవాడ హైస్కూల్ ఏరియా, రేవాళ్ళపాలెం విలేజ్, రేవాళ్ళపాలెం పోలీస్ స్టేషన్, ఉజ్వల హాస్పిటల్, భాస్కర్ నగర్, టీచర్స్ లే అవుట్, వైభవ్ నగర్, ప్రశాంతి నగర్, గాయత్రీ కాలేజ్, డిఆర్‌కె రాజు లే అవుట్, అన్నంరాజు నగర్, రిక్షాకాలనీ, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

## మణిపూర్ ఘటనకు నిరసనగా అఖిలపక్షాల నిరాహారదీక్ష

నర్సీపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త



మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు నిరసనగా బుధవారం నర్సీపట్నంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు అధ్యక్షత వహించారు. ముందుగా డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలను ఉద్దేశించి అఖిలపక్ష నాయకులు. మాట్లాడుతూ అందరూ ముక్తకంఠంతో మణిపూర్లో జరుగుతున్న ఘటనలను ఖండించాలన్నారు. అక్కడ ఉ న్న బిజెపి ప్రభుత్వం, అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ, అమితాతో పాటు సీఎం రాజీనామా చేయాలన్నారు. అక్కడ రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనుధర్మాన్ని బిజెపి అమలు చేస్తుందన్నారు. అక్కడ ఈ దౌర్జన్యాలకు ఎవరైతే పాల్పడ్డారో వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అక్కడ మణిపూర్పై అవిశ్వాసం తీర్మానం పార్లమెంట్లో ప్రతిపక్షాలు పెడితే ఇక్కడ బిజెపి, వైఎస్సార్, జనసేన మద్దతు ఇవ్వకుండా మోడీకి సపోర్ట్ చేశారన్నారు. కాబట్టి మణిపూర్లో ఘటనలకు బాధ్యత వహిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి సపోర్ట్ చేసిన ఈ పార్టీలను ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలను విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి నెంబర్ మీసాల సుబ్బన్న, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాక్ రెడ్డి రామునాయుడు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు అడిగర్ల రాజు, ప్రజాబంధు పార్టీ నాయకులు ప్రసాద్, పాల్, ఐద్వా నాయకులు ఎల్.గౌరీ, సూర్యప్రభ, బహుజన్ ఐక్యవేదిక నాయకులు గంగాధర, రైతు సంఘం నాయకులు మేకా సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కొండలరావు, సూరిబాబు, అప్పలనాయుడు, గిరిబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నర్సీపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

బుధవారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఐసిడిఎస్ సిడిపిఒ మేరీ సువార్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ పోషణ (టేక్ హెూమ్ రేషన్) కిట్లను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా గర్భిణీలకు, బాలింతలకు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలు, బాలింతల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు బుల్లిదొర, వీరమాచినేని జగదీశ్వరి, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి నాయకులు భేతిరెడ్డి విజయ్, సూపర్‌వైజర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణకు అంగీకార పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రధాన రోడ్డు 90 అడుగుల విస్తరణలో నేపథ్యంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం భవన యాజమానుల నుండి అంగీకార పత్రాలు స్వీకరిస్తున్నారు. ప్రతీ భవన యజమానిని కలిసి రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా పలువురు యాజమానులు స్వయంగా అంగీకార పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, భవన యజమానుల ఆకాంక్షల మేరకే 90 అడుగులకు రోడ్డు కుదించామని చెప్పారు. దీనికి అందరూ భవన యజమానులు అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా తగ్గించాలని కొందరు పట్టుబడుతున్నారని, కొందరు భవన యజ మానులు కూడా తప్పుదారి పట్టిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి ప్రచారాలు నమ్మవద్దని, ఇంతకన్నా తగ్గించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, మాకిరెడ్డి బుల్లి దొర, సిరసపల్లి నాని, మున్సిపల్ కమిషనర్ కనకారావు, టౌన్ ఎస్టే గోవిందరావు, వైసీపీ నాయకులు యాదగిరి శేషు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పింగళి వెంకయ్య జయంతి



నర్సీపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

స్వాతంత్ర సమరయోధుడు, భారత జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకను నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి దమయంతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్రాంత లైబ్రేరియన్ కె. త్రిమూర్తులు ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక తెలుగువాడు జాతీయ జెండాను రూపకల్పన చేయడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. ఆ జెండా వెలుగులోనే స్వతంత్రం సాధించుకోవడం గొప్ప విషయన్నారు. జెండాకు ఉన్న మూడు రంగులు కాషాయ రంగు త్యాగానికి, తెలుపు రంగు స్వచ్ఛతకు పచ్చ రంగు సాఫల్యతకు, చిహ్నాలు కాగా మధ్యలో ఉన్న అశోక చక్రం ధర్మానికి గుర్తుగా నిలిచాయన్నారు. పింగళి వెంకయ్యతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గన్న గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య గ్రంథాల య ఉద్యమ కారులు కావడం మనందరికీ గర్వకారణం. అన్నారు. అనంతరం విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకర్, లైబ్రేరియన్ పి.దమయంతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చదువరులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పింగళి వెంకయ్య జయంతి. సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అర్హతే ప్రామాణికం గా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. బుధవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడూతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ నిరంతరం పని చేస్తున్నారన్నారు. రాజకీయాలు, పార్టీలతో పని లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా అందజేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ. తమరాన అప్పలనాయుడు, వైసిపి టౌన్ అధ్యక్షులు ఏకా శివ, వైసిస్ కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సద్వినియోగం చేసుకోవాలి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు, ఆగస్టు 2, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణను గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు దూరంగా ఉన్న బాలింతలు, గర్భవతులు ప్రతీ రోజూ వచ్చి పోషకాహారం తీసుకోవాలంటే కష్టంగా ఉంటుందని లబ్ధిదారుల ఇంటికే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ రేషన్ సరుకులు సరఫరా చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదించగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడం జరుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో 400 అంగన్వాడీ పోస్టులను భర్తీ చేశామన్నారు. ఐసిడిఎస్ అధికారులు మండల స్థాయిలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పంపిణీపై అవగాహన కల్పించాలని సూచించారు. సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాలలో ఐసిడిఎస్ సేవలు పోషకాహారం పంపిణీపై లబ్ధిదారులను చైతన్యవంతం చేయాలని చెప్పారు. నిర్దేశించిన లబ్ధిదారులకు సక్రమంగా పోషకాహారం పంపిణీ చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పర్యటించినపుడు లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటానని అన్నారు. ఐసిడిఎస్ పథక సంచాలకులు సూర్యలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టపై గర్భవతులకు అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలివ్వడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం 50 మంది లబ్దిదారులకు వైఎస్ఆర్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణలో పాలు, గుడ్లు, బెల్లం, చిక్కీలు, ఖర్జూరం, బియ్యం, పప్పులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పాడేరు సిడిపిఓ పి.రూస్సీరాణి, డా.జి.తనూజా రాణి, సూపరింటెండెంట్ రామ చంద్రమూర్తి, డిపిహెచ్ఎన్ఓ, భూలోకమ్మ, పలువురు సూపర్ వైజర్లు, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటరీ సహాయం అభినందనీయం

### నర్సీపట్నం ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందించిన గ్రామ వాలంటర్



గూడెంకొత్తవీధి, ఆగస్టు2, ప్రభాతవార్త

మండలంలో దామనాపల్లి పంచాయితీ దొడ్డికొండ గ్రామానికి చెందిన సిందేరి రాధమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలోలో చేరారు. రాధమ్మ భర్త సిందేరి సన్యాసి రావు భార్యకు సపర్యలు చేస్తూ తోడుగా ఆసుపత్రిలోనే ఉండడంతో పెన్షన్ ఇవ్వడానికి ఇంటికి వెళ్లిన వాలంటరీకి విషయం తెలియడంతో వాలంటరీ గబులంగి నరేష్ విషయం తెలుసుకొని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి చేరుకొని పెన్షన్ దారునికి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్‌దారుడు కష్టంలో ఉన్న మాకు సమయానికి వచ్చి పెన్షన్ అందించారని వాలంటరీని అభినందించారు.

## ఉబపాలంలో గర్భవతులకు, బాలింతలకు ఇంటికి పోషకాహారం పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవం

### అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే శిశు సంక్షేమ శాఖ లక్ష్యం : మండల శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీదేవి

గూడెంకొత్తవీధి, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోగల ఊబ పొలం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు ఇంటికి పోషకాహారం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మండల శిశు సంక్షేమ అధికారి లక్ష్మీదేవి ఆధ్వ ర్యంలో అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి కిముడు శివరత్నం, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీదేవి మాట్లాడుతూ బాలింతలు, గర్భవతుల ఆరోగ్యం దృశ్య ఇంటికి పోషకాహారం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఎటువంటి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారో వాటిపై అవగాహన కల్పించారు. కిట్లను ఏ విధంగా వినియోగించాలో వివరించారు. ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు, స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, వైస్ ఎంపీపీలు, ఎంపిటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణపై అవగాహన



గొలుగొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహణపై అంగన్వాడి సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా నేరుగా లబ్ధ దారులు ఇంటికి పోషణ పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడి కేంద్రం ద్వారా ఇంటింటికి సరఫరా చేసి వారి ఆరోగ్య పరిరక్షణకు, పోషక విలువలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం సేకరించే వారిని అన్నారు. ఇకమీదట గర్భిణీలకు, బాలింతలకు నేరుగా ఇంటి వద్ద అందించే కార్యక్రమం అన్నారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం లేకుండా ప్రభుత్వ లక్ష్యాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని చూపించారు. అలాగే ఇంటింటికి కార్యక్రమం సంపూర్ణ పోషణ ప్రాముఖ్యతను వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎంపీడీఓ ఎస్.దేవిడ్ రాజు, సిడిపిఓ శ్రీగౌరీ, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లి సొసైటీ అధ్యక్షుడిగా ఎలమంచిలి తాతబాబు

నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త



నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులుగా ఎలమంచిలి తాతబాబును రెండోసారి కొనసాగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పిఎసిఎస్ అధ్యక్షులు పదవి కాలం జూలై 31 తారీకుతో ముగిసిన విషయం తెలిసినదే. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు కొనసాగిన ఎలమంచిలి తాతబాబును మళ్ళీ కొనసాగిస్తూ ఉత్తర్వులు వచ్చాయి. ఈ మేరకు తాతబాబు పిఎసిఎస్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. తాతబాబు చైర్మన్‌గా డైరెక్టర్‌గా గొర్ల అప్పారావు, నల్లమట్టి సరోజినిలు కూడా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తాతబాబు మాట్లాడుతూ తనను రెండోసారి అధ్యక్షులుగా కొనసాగించేందుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యే గొల్ల బాబురావు, టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డడు ప్రసాద్, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిలతోపాటు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గొల్ల బాబురావు సారధ్యంలో సొసైటీని రైతులు భాగస్వామ్యంతో లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేస్తానని కాదు బాబు అన్నారు.

## 4న బొడమెట్టపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

శుక్రవారం 4న ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు చిట్టివలస రూరల్ సెక్షన్ నందు గల 11 కేవీ, బొడమెట్టపాలెం, నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని కావున బొడమెట్టపాలెం, రామునాయుడుపేట, ముద్దాడపేట, అల్లుపేట, రెల్లిపేట, దాకమర్రి రూరల్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## డా.సుధాకర్ రెడ్డి అకాల మరణం.. సంతాప సభ

భీమునిపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త



భీమిలి మున్సిపల్ మాజీ చైర్మన్ డి.ఎస్.డి. శైలేందర్ రెడ్డి తండ్రి 45 యేళ్ళగా భీమిలిలో వైద్యసేవలు అందించిన కీర్తి శేషులు డా.సుధాకర్ రెడ్డి అకాల మరణం కారణంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలపల్లి షణ్ముఖరావు, శిల్లా కరుణాకర్ రెడ్డి, జి.సన్యాసి రావు, వై.హరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి




భీమునిపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఒకటవ వార్డు జి.వి.ఎం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమంలోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారని వందేమాతరం, హెూమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారని విద్యార్థులకు తెలియజేశారు. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారని గాంధీతో పింగళి వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచిందని తెలియజేశారు. జెండాను అందచేస్తున్న చిత్రరూపం. 1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారని తెలియజేశారు. 1947, జూలై 22న భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారని చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదని అశోకుని ధర్మచక్రం పూర్వ సంస్కృతికి సంకేతమని వివరించారు. భారత జాతీయ పతాక సృష్టికర్త పింగళి వెంకయ్య స్మృత్యర్థం విజయవాడలో ఆదివారం 2008 ఫిబ్రవరి 3న తిరంగా (త్రివర్ణ) పరుగు నిర్వహించగా సుమారు లక్షమంది ఈ పరుగులో స్వచ్ఛందంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికిల ఏర్ని మానసా దేవి పాల్గొన్నారు.

## కూనవరంలో 4న ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి పర్యటన

### హెలిఫాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

కూనవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరద బాధితులను పరామర్శించడానికి శుక్రవారం కూనవరంలో పర్యటించను న్నట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటన విడుదల కాకపోయిన అల్లూరి సీతా రామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానేరో, రంప చోడవరం సబ్ కలెక్టర్ సుభిల భన్సాల్లు మండలంలో పర్యటించడం జరిగింది. పైడిగూడెంలో గతంలో ఏర్పాటు చేసిన హెలిఫాడ్‌ను సందర్శించి పరిశీలించడం జరిగింది. ముఖ్యమంత్రి ప్రసంగించడానికి వేదికగా కూనవరంలోని బస్టాండ్ ను పరిశీలించి అధికారులతో, ప్రజా ప్రతినిధులతో చర్చించారు. ముఖ్యంగా వరద బాధితులను సీఎం రాక కోసం పోలవరం నిర్వాసితులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. నిర్వాసితులు తాము వరదలతో ఎదుర్కొంటున్న పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించే అవకాశాలు ఉన్నాయి. అలాగే తమకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని వేడుకోనున్నట్లు తెలుస్తుంది.

## ప్రభుత్వ వసతి గృహాల వార్డెన్లతో రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న అవంతి శ్రీనివాస్



భీమునిపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల వార్డెన్లతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాస్ వసతి గృహాల పని తీరు మౌలిక సదుపాయాలు, భోజనాల ఏర్పాటు, మిగిలిన సీట్లు ఎన్ని ఉన్నాయి విషయమై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహాల సౌకర్యాలు ఇబ్బంది లేకుండా చూడాలని ఎటువంటి లోటుపాట్లు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రతి నెలకు ఒక వసతి గృహం సందర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

## శ్రీవారి శ్రావణ సప్తాహ మహోత్సవం



భీమునిపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

టీటీడీ కళ్యాణ మండపంలో శ్రీవారి శ్రావణ సప్తాహ మహోత్సవంలో భాగంగా బుధవారం ఉదయం 10గం.లకు స్వామివారికి అష్టోత్తర శత కలశాభిషేకం, అర్చన, హారతి, సాయంత్రం 5:30గం.లకు శ్రీవారికి పుష్పయా గం, పుష్పాంజలి, సంగీత సమర్పణ, శ్రీవారి సప్తహ మహోత్సవం ముగింపు సందర్భంగా బుధవారం ఉద యం నుంచి రాత్రి వరకు టీటీడీ ధార్మిక సంఘ సభ్యురాలు నల్లి హరిలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీవారి భక్తులచే, సుహాసునులచే, అనేక భక్త బృందాలచే కోలాటములు, భజనలు, నాట్యములు, విష్ణు సహస్రనామ పారాయణములు, అనేక మంది కళాకారులచే శ్రీస్వామి వారికి కళాభి వందనములు సమర్పించారు. ఈ కార్యక్రమాలు అన్నియు కార్తీక దీపోత్సవం టీమ్‌చే ప్రదర్శించారు.

## పెద్దేర్ జలాశయం ద్వారా ఖరీఫ్ సాగునీరు విడుదల



మాడుగుల, ఆగస్టు 2, ప్రభాతవార్త

మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా బుధవారం ఖరీఫ్ సాగునీరు విడుదల మొత్తం 15,105 ఎకరాలకు సంబంధించి రాచకట్ట ద్వారా 40 క్యూసెక్కులు ఆర్ఎంసి ద్వారా మరో 40 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేరు డిఇ వి.చిన్నం నాయుడు, ఏఈ సుధాకర్ రెడ్డి, పైడితల్లి నాయుడు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందించిన వాలంటీర్



మాడుగుల, ఆగస్టు 2, ప్రభాతవార్త

చీడికాడ మండలం, జైతవరం గ్రామ సచివాలయంలో, జైతవరం గ్రామానికి చెందిన కోడూరు లక్ష్మి ఇటీవలే తనకి కాలు విరిగిపోవడంతో, కుమార్తె దగ్గర విశాఖపట్నంలో, కంచరపాలెంలో ఉంటుంది. ఈ విషయం తెలుసుకున్న వాలంటీర్ కంటిపాము జ్యోతి బుధవారం విశాఖపట్నం వెళ్లి లబ్ధిదారునికి పెన్షన్ అందించింది. కోడూరు లక్ష్మీ మాట్లాడుతూ నాకు అనారోగ్యంగా ఉన్నప్పటికీ ఇంత దూరం వచ్చి వాలంటీర్ నాకు పెన్షన్ అందించడం పట్ల సీఎం జగన్మోహన్ రెడ్డికి ఎంతో కృతజ్ఞత కలిగి ఉంటానని ఇంత దూరం వచ్చిన వాలంటీర్ కంటిపాము సంతోష్‌కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

## బీజామృతంతో నారు శుద్ధి చేయడం రైతుకు మేలు



చోడవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త

చోడవరం మండలం ఖండేపల్లి గ్రామంలో కడిమి గంగ రాజు వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అడిషనల్ డిపిఎం ఆర్.వి స్వామి నాయుడు ఆధ్వర్యంలో బీజామృతంతో నారశుద్ధితో పాటు కొసలు తుంచి నటించడం జరిగింది. దీనివలన రైతులకు తెగుళ్ల అరికట్టడంతో పాటు కాండం తొలిచే పురుగును గ్రుడ్డు దశలోనే అరికట్టవచ్చని ఇది రైతులందరూ తప్పనిసరిగా ఆచరించాలని అడిషనల్ డిపిఎం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ నాగమణి, మోడల్ మేకర్ శ్రీనివాసరావు మండల ఇన్‌చార్జి సన్నీబాబు యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యామిలీ నెం.1 6న ప్రారంభం

ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త

తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న షో ఫ్యామిలీ నెం.1 ఆగస్టు 6న ప్రారంభమై ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, జీ తెలుగు ఛానల్లో ప్రసారం అవుతుందని మీడియా ప్రతినిధి తెలిపారు. యాంకర్ రవి, రోహిణి హోస్ట్ చేయనున్న ఈ షోలో ఎనిమిది సెలబ్రిటీ కుటుంబాలు పాల్గొననున్నాయని, అన్ని కుటుంబాలు ఆసక్తికరమైన పేర్లతో ఈ షోలో పోటీదారులుగా అలరించేందుకు సిద్ధమయ్యాయన్నారు. ఈ కుటుంబాలు వారం వారం సరికొత్త టాస్కో పాల్గొంటూ వినోదం పంచడంతో పాటు తమ జీవితాల్లోని ఒడిదొడుకులు, తాము ఎదుర్కొన్న పరిస్థితులు, సాధించిన విజయాలను ప్రేక్షకులతో పంచుకోనున్నాయని త్వరలో విడులకాబోతున్న 'ఉస్తాద్'చిత్రబృందం కూడా ఈ షోలో పాల్గొని సందడి చేయనుందని తెలిపారు.

## కోస్తా రాష్ట్రాల కోసం ....

7వ పేజీ తరువాయి..

కేటాయింపులతో పోల్చుకుంటే ఇది రెండున్నర రెట్లు అధికం. ఇది కాకుండా మరో 68 వేల కోట్లు రూపాయల తక్షణ సహాయ నిధిని కూడా ఏర్పాటుచేసినట్టు మంత్రిచెప్పారు. కోస్తా రాష్ట్రాలలో తుపాన్లు సంభవించినప్పుడుఎన్‌డిఆర్ఎఫ్ భారత వాతావరణ విభాగం (ఐఎండి), కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి)తోపాటు వివిధ పాటు వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఆధునికటెక్నాలజీని వినియోగిస్తూ విపత్తు సహాయ చర్యలను చేపడుతుందని చెప్పారు. అలాగేకోస్తా రాష్ట్రాలు ఆయా రాష్ట్రాలకు చెందిన ఎస్‌డిఆర్ఎఫ్‌ల ద్వారాసహాయ, పునరావాస కార్యక్రమాలనుచేపడుతున్నట్టు తెలిపారు. ఇందుకోసం ఎన్‌డిఆర్ఎఫ్ నుంచి ఎస్‌డిఆర్ఎఫ్‌కు కేటాయించే నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించుకోవచ్చని చెప్పారు.

## పార్టీ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డి శ్రమిద్దాం!

7వ పేజీ తరువాయి..

ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇన్ఫర్మేషన్ అండ్ పారిశ్రామిక శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతవరకు 2,26,000కోట్లు నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేసి 95శాతం పైగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సాధించామన్నారు. పార్టీకోసం అహరహం శ్రమించి కష్టపడి పనిచేసే వారిని తమ అధినేత సీఎం జగన్ గుండెల్లో పెట్టి చూసుకుంటారన్నారు. అంతేకానీ స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీ ని వీడే వారిని ఎంతమాత్రం పట్టించుకోమన్నారు. రానున్నా ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు మరల మన సీఎం జగన్మోహన్‌రెడ్డి నే బలపరచి మరల ఎన్నుకోవాలన్నారు. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన కోలా గురువుల తనపై నమ్మకంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు. ఈకార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, భీమిలి ఎమ్మెల్యే అవంతి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, చోడవరం ఎమ్మెలే య్ కరణం ధర మ్మశ్రీ, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, రవీంద్రబాబు, ఆడారి ఆనంద్, అక్రమాని విజయనిర్మల , బొద్దేటి ప్రసాద్, చింతలపూడి వెంకటరామయ్య, తైనాల విజయ్‌కుమార్, జోనల్ ఇన్‌చార్జిలు అల్లంపల్లి రాజబాబు, కంపాహానోకు ముత్తంశెట్టి శివసందీప్, మారుతి ప్రసాదు, పీలా వెంకటలక్ష్మీ, బర్కత్ అలీ, బైరవపు రాధా, నాయకులు, నడింపల్లి కృష్ణంరాజు, రవిరెడ్డి, పేర్ల విజయ్ చందర్, బాణాల శ్రీనివాస్ కర్రి శ్రీను శేఖర్, మరిదాస్, కొండా రజీవ్, చొక్కర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదు...

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ ని నమ్ముకున్న వారికి ఎప్పుడు అన్యాయం చేయదు అని దీనికి నిదర్శనం కోలా గురువులే అని , చట్ట సభలో కూర్చోబెడతానని సీఎం జగన్ హామీ ఇచ్చారు.చంద్రబాబు నాయుడు కుట్రలు వలన గురువులు ఓడిపోయారుఅని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమన్నాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుడును రాజ్యసభకు పంపిన చరిత్ర జగన్‌దే అని అన్నారు. బీసీలకు అధిక ప్రాధాన్యత సీఎం జగన్ ఇస్తున్నారని అన్నారు పరిపాలన రాజధానికి అధ్యక్షుడుగా గురువులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. కచ్చితంగా గురువులను చట్ట సభలో సీఎం కూర్చోబెడతారని అన్నారు. ఈ నేపధ్యంలో ఆయన విశాఖ జిల్లా నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కోలా గురువులను అభినందించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ గురువులను సీఎం జగన్ గుండెల్లో స్థానం ఉంటుందని తెలిపారు. జిల్లా అధ్యక్ష పదవి చాలా ముఖ్యమైనది కోలా గురువులకు సీఎం హామీ ఇచ్చారు. గురువులకు అన్యాయం చేసిన నలుగురు ఎమ్మెలే య్యలను రోజు తీరక్కుండనే సీఎం జగన్ సస్పెండ్ చేశారు. అవసరం కోసం పదవులు కోసం వచ్చిన వారే పార్టీ వీడతున్నారు.జగన్ ను సీఎం చేయాలనే వారికి అన్యాయం జరగదు.. దసరాకి ఈ ప్రాంత ప్రజల కోరిక నెరవేరుతుంది. ఈనేపథ్యంలో కోలా గురువులు మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇస్తానని మాట ప్రకారం ఎమ్మెలీస సీటు ఇచ్చారు. చంద్రబాబు కుట్ర వలన నేను ఎమె ్మల్సీగా ఓడిపోయాను ఈసందర్భంగా జిల్లా డీసీసీబీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర సీఎం ఇచ్చే ...

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దసరాకు మనకు బ్రహ్మాండమైన కానుకను అందజేయనున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు వైఎస్ఆర్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షునిగా కోలా గురువులు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపీ రీజనల్ కోఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సభకు అధ్యక్షత వహించారు. ఈసభలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి కష్టాల్లో ఉన్నప్పుడు ఆయనకు అండగా నిలిచిన వారిని గుర్తుంచుకొని వారికి తగిన న్యాయం చేస్తూ వస్తున్నారని అన్నారు. పార్టీ కోసం శ్రమించే వారిని జగన్మోహన్‌రెడ్డి ఎన్నడూ విడిచిపెట్టలేదని వారికి సముచిత స్థానాలు ఇస్తూనే ఉన్నారని అమర్నాథ్ చెప్పారు. ఇందుకు కోలా గురువులే నిదర్శనమని ఆయన అన్నారు. 2019ఎన్నికల్లో అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన గురువులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఆయనను మత్స్యకార్పొరేషన్ చైర్మన్ గా నియమించారని మంత్రి తెలియజేశారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఒక ఓటు తేడాతో ఓడిపోయిన గురువులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సానుభూతి తెలియజేయడమే కాకుండా డిసిసిబి చైర్మన్ పదవి, జిల్లా పార్టీ అధ్యక్ష పదవులను ఇచ్చి ఆయనను ఉన్నత స్థానంలో కూర్చోబెట్టారి తద్వారా బీసీల పట్ల జగన్మోహన్‌రెడ్డి తన మక్కువను చాటుకున్నారని చెప్పారు. పార్టీ కోసం కష్టపడే వారిని జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడు తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని అమర్నాథ్ అన్నారు. పదవులు అన్నిటికన్నా పార్టీ అధ్యక్ష పదవిచాలా కీలకమైనదని ప్రతిపక్షంలో ఉండగా తాను పార్టీ అధ్యక్షునిగా చాలా కాలం పనిచేశామని అమర్నాథ్ చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిని 30ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చూడాలని పేదలకు మరింత మేలు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీలోకి ఇలా వచ్చి అలా వెళ్ళిపోయిన వాళ్ళు కొద్ది మందేనని పార్టీ కోసం పనిచేసిన వారు ఎవరు బయటకు వెళ్లలేదని ఆయన అన్నారు. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు శ్రేణులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడు అండగా ఉంటారని చెప్పారు. 2019ఎన్నికల్లో ఓడిపోయిన కోలా గురువులను ఏ విధంగానైనా ఆదుకోవాలని ఆలోచించి ఆయనకు ఎన్ని వత్తిడిల ఉన్న కీలక బాధ్యతలు అప్పచెప్పారని ఆయన తెలియజేశారు. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదని బ్యాక్ బన్ అని భావించిన వ్యక్తి అని అన్నారు. మత్స్యకారులను చట్టసభలోకూర్చోబెట్టారని ఆయన చెప్పారు. రానున్న ఎన్నికల్లో విశాఖజిల్లాలో అన్ని స్థానాలను వైసీపీ గెలుచుకకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సుబ్బారెడ్డి అన్నారు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోలా గురువులకు రెండు పదవులు ఇచ్చి బీసీలు తలెత్తుకునేలా చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు.పార్టీ కోసం శ్రమించేవారు వారికి పదవులు రాకపోతే నిరాశ చందనవసరం లేదని పదవులే వారిని వెతుక్కుంటూ వస్తాయని అన్నారు. ప్రభుత్వ విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ పార్టీలో ఎవరైతే కష్టాల్లో ఉన్నారో వారిని ఇష్టపడి ఒక సిస్టంలో కూర్చోబెట్టే నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. వచ్చే ఎన్నికలల్లో పార్టీ జయకేతనం ఎగరవేసేలా పార్టీ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న తనను గుర్తించి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవిని ఇచ్చి మహిళా సాధికారత అంటే ఏమిటో చూపించారని అన్నారు. నగర మేయర్ హరివెంకటకుమారి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నత పాలనలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి కెకె రాజు మాట్లాడుతూ విశాఖ నగరాన్ని అత్యుత్తమ రకరకాలుగా తీర్చిదిద్దేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారని చెప్పారు. గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ కష్టపడే వారికి పదవులు వస్తాయని కోలా గురువుల ద్వారా నిరూపితమైందని అన్నారు. ఎమ్మెల్సీ వరదు కళ్యాణి మాట్లాడుతూ పార్టీకి నమ్మకంగా పనిచేసినందువలన ఇందమందికి ఇన్ని పదవులు లభించాలని చెప్పారు. పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కోలగురువులు మాట్లాడతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రడ్డి తనపై పెట్టిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలో అన్ని అసెంబ్లీ పార్లమెంటు స్థానాలను వైసీపీ కైవసం చేసుకునేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళతానని చెప్పారు.

## రెడ్యూస్ రీయూజ్...

7వ పేజీ తరువాయి..

శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ లోడగల అప్పారావు లతో కలిసి పరిశీలించారు. అసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రెడ్యూస్ రీయూజ్, రీసైకిల్ సెంటర్ ల ద్వారా ఎంతో ఉపయోగముందని తక్కువ వినియోగం పునర్వినియోగం శుద్ధి చేసి వినియోగం (త్రిబుల్ ఆర్) పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి పర్యావరణ నియంత్రణ కోసం ఎంతో ఈ సెంటర్ ఉపయోగపడాలని వ్యర్థాల నిర్వాహణకు స్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తాయని మేయర్ పేర్కొన్నారు. పదార్థాల్లో అనేక రకాల గాజు, కాగితం, మెటల్, ప్లాస్టిక్ టైర్లు దుస్తులు, పుస్తకాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల్ని ఈ త్రిబుల్ ఆర్ సెంటర్ ద్వారా సేకరించి తద్వారా రీసైకిల్ పిల్లలకు పనికొచ్చే ఆట వస్తువులు తోపాటు వినియోగించుకోగలిగే అనేక వస్తువులు తయారు చేయొచ్చు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖను ప్లాస్టిక్ రమిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎకో వైజాగ్ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యవంతులుగా చేసి విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అనంతరం భీమిలి శాసనసభు ్యలు మాట్లాడుతూ విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటువంటి త్రిబుల్ ఆర్ సెంటర్ ల ద్వారా పనికిరాని వస్తువులతో అనేకమైన ఆకృతులను తయారు చేసి మరల వినియోగించవచ్చన్నారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, ఏ ఎం ఓ హెచ్ కిషోర్ ,జోనల్ కమిషనర్‌కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడూ శంకుస్థాపనలే కానీ ఈ నాలుగున్నారేళ్లలో..

7వ పేజీ తరువాయి..

శంకుస్థాపన చేసి ప్రాజెక్టు పనులు ప్రారంభించిన వాటికి మీరు మళ్ళీ రెండో సారి శంకుస్థాపన పేరుతో హడావిడి చేసి ఆ రోజు తెచ్చిన పలుగు, పార, తట్ట కూడా ఇక్కడే వదిలేసి వెళ్ళిపోయారు....ఈ రోజుకి మీరు శంకుస్థాపన చేసి ఏ ఒక్క చోటు కూడా ఒక్క చిన ఏన ఇటుక కూడా వెయ్యలేదు. మడమ తిప్పడం మాట తప్పడం మా ఇంటావంటా లేదని విశ్వసనీయత అనే పదానికి నేను పెంటేంట్ అని చెప్పుకుని తిరుగుతున్నారు. కదా.. నేను మిమ్మల్ని సూటిగా అడుగుతున్నాను మీకు నిజంగా చిత్తశుద్ధి కానీ ధైర్యం కానీ ఉంటే మీరు అధికారంలోకి వచ్చిన ఈ నాలుగన్నారేళ్లలో ఏ ఒక్క చిన్న ప్రాజెక్టు అయిన పూర్తి చేసి ప్రారంభించామని మీరు కానీ మీ నాయకులు కానీ నిర్భయంగా ఆధారాలతో ప్రజలకు చూపించగలరా...?

## అడవుల పరిరక్షణలో ....

7వ పేజీ తరువాయి..

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

అటవీప్రాంతంలో నివసించే ప్రజలను కూడా సమాన భాగస్వాములను చేసినపుడే అడవుల పరిరక్షణ పటిష్టంగా జరుగుతుందని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమూహాలు, ప్రభుత్వం ఉమ్మడి కృషే ఒక్కటే అవడుల పరిరక్షణకు ఏకైక పరిష్కారం అని ఆయన అన్నారు. ఈ విషయంలో గత నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ లో అనుసరిస్తున్న భాగస్వామ్య అటవీ యాజమాన్య విధానాన్ని (పిఎఫ్ఎం) యావత్తు దేశం స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఉమ్మడి అటవీ యామాన్య విధానం (జేఎఫ్ఎం) సామూహిక యాజమాన్య విధానం (సిఎఫ్ఎం) విధానాలను అనుసరించే ఆంధ్రప్రదేశ్ లో భాగస్వామ్మ అటవీ యాజమాన్య వ్యవస్థ కొనసాగుతోందని విజయసాయిరెడ్డి చెప్పారు. స్థానిక ప్రజలతో ఏర్పడిన వన సంరక్షణ సమితులే రాష్ట్ర వ్యాప్తంగా అడవులకు సంరక్షకులు అయ్యాయి. భాగస్వామ్య అటవీ యాజమాన్యం విధానం ఆంధ్రప్రదేశ్‌లో సత్ఫలితాలను ఇస్తోంది. ఇందులో భాగస్వాములైన స్థానిక ప్రజలు ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. అడవుల జీర్ణోద్ధరణ గణనీయంగా జరుగుతోంది పోడు వ్యవసాయం కోసం అడవుల నరికివేత తగ్గింది అక్రమ కలప వ్యాపారం కోసం చెట్ల నరికివేత తగ్గింది. అటవీ ఉద్యోగుల భద్రత పెరిగిందని ఆయన వివరించారు. రాజ్యాంగపరంగా అడవులు రాష్ట్రా జాబితా కిందా గుర్తించినా దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో క్రమేపీ అవి ఉమ్మడి జాబితా కిందకు చేరాయని ఆయన అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న అటవీ సంరక్షణ అమలులో ఉన్న అటవీ సంరక్షణ చట్టం ప్రకారం అడవులకు సంబందించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేసే సౌలభ్యం ఉంది. అయితే ఈ బిల్లులో పొందుపరచిన ఒక క్లాజ్ కింద అడవుల వినియోగం అటవీ భూముల అసైన్‌మెంట్ వంటి అంశాలపై ఇకమీదట నిర్ణయాధికారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే అని పేర్కొనడం జరిగింది. అంటే ఇక మీదట ఏ ప్రైవేట్ సంస్థకైనా భూములు కేటాయించదలచినపుడు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై అటవీ శాఖ మంత్రి వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. అడవులకు సంబంధించిన చట్టాల రూపకల్పన లేదా సవరణలు చేసేటప్పుడు కేంద్ర ప్రభుత్వం విధిగా ఆయా రాష్ట్రాలను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విశాఖ కేంద్రంగా ఎపి పంద్రాగస్టు వేడుకలు

జగదాంబ,ఆగస్టు 2, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఆంధ్రప్రదేశ్ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విశాఖకేంద్రంగా ఘనంగా నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ ఆర్కేబీచ్ కేంద్రంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. అదే మాదిరిగా ఈ సారి కూడా విశాఖకేంద్రంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్టు ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## రైతు భరోసా కేంద్రాల్లో 40 టన్నుల యూరియా అమ్మకానికి సిద్ధం

### ఏఓ పెరవలి రమేష్‌నాయుడు



రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం జెడ్డంగి, కొమరాపురం గ్రామాల్లో ఉన్న రైతు బరోసా కేంద్రాల్లో 40 టన్నుల యూరియా రైతులకు తక్కువ ధరకే అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు అన్నారు. 45 కిలోల భారత్ యూరియా రూ.280లు అని అన్నారు. రైతు పట్టా, ఆధార్ జిరాక్సు కాఫీలు, పోన్‌నెంబరుతో వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకుని నగదుని చెల్లించి తీసుకుని వెళ్ళవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ప్రవీణ్, సతీష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల ...



విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం లో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల వార్డెన్లుతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అవంతి శ్రీనివాస్ వసతి గృహాల పని తీరు మౌలిక సదుపాయాలు భోజనాల ఏర్పాటు, మిగిలిన సీట్లు ఎన్ని ఉన్నాయి విషయమై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్య పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహాల సౌకర్యాలు ఇబ్బంది లేకుండా చూడాలని ఎటువంటి లోటు పాట్లు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రతినెలకు ఒక వసతి గృహం సందర్శిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

## ఎయు హబ్‌లో కోట్ల రూపాయల విశేష ఏర్పాట్లతో నిర్మాణాలు

7వ పేజీ తరువాయి..

రూమ్‌లు కూడా ఉన్నాయిఫార్మాక్యూటికల్ క్లాస్‌రూమ్‌లు కూడా ఉన్నాయి. దీనిలో అంతర్జాతీయ బిజినెస్ చేపట్టడానికి, మాస్టర్‌ప్రోగ్రామ్స్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు ఉన్నాయి.ఎయు-అవంతిని 12000 విస్తీర్ణంలో 11 కోట్లతో అత్యద్భుతంగా నిర్మాణం జరిగింది. 44 కోట్ల రూపాయలతో బయోటెక్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది.ఇంకుబేషన్ ఎలిమెంట్121 స్టార్టప్స్‌లున్నాయి.స్టార్టప్ అండ్ టెక్నాలజీఇంక్యుబేషన్ హబ్ 30,000 ఎస్ఎఫ్‌టిలో 21కోట్లతో నిర్మించారు.దీనిలో 121 స్టార్టప్‌లున్నాయి. స్టార్టప్ఇకో సిస్టమ్ కూడా ఉంది.

## అరుదైన ఖనిజాల వెలికితీతకు...

7వ పేజీ తరువాయి..

మార్చడం సవాళ్ళతో కూడిన పని అని ఆయన చెప్పారు. అందుకే అరుదైన ఖనిజాల వెలికితీతలో క్లిష్టమైన ఇలాంటి పనులు నిర్వహించడానికి భారీ పెట్టుబడులతోపాటు మౌలిక సదుపాయాలు ఉండాలి కానీ మన దేశానికి ప్రస్తుతం ఆ సామర్థ్యం లేదని విజయసాయిరెడ్డి అన్నారు. అరుదైన ఖనిజాల వెలికితీతలో పాలుపంచుకునే ప్రైవేట్ రంగ మైనింగ్ సంస్థలకు ప్రభుత్వ సబ్సిడీ రూపంలో ప్రోత్సాహకాలను ప్రకటించాలని ఆయన గనుల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. రక్షణ, వ్యవసాయ, ఇంధన, ఫారా , టెలికామ రంగాల అవసరాలను పరిగణలోకి తీసుకుని 30రకాల అరుదైన ఖనిజాల అవసరం ఉన్నట్లుగా గనుల మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన నివేదికను ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి ప్రస్తావించారు ఈ 30రకాల ఖనిజాలలో కనీసం 10ఖనిజాలలో 7రకాలను దైశం చైనా నుంచే దిగుమతి చేసుకుంటోంది. ఇది చాలా ప్రమాదకరం అన్నారు. ఆయన అరుదైన ఖనిజాల దిగుమతులపై ఇండియా ఆధారపడవలసిన అవసరం తప్పుతుందని ఈ బిల్లులో చెబుతున్నారు చైనాతో పోటీపడే స్థాయిలో ఇంత భారీ లక్ష్యాన్ని చేరుకోవడం ఏ విధంగా సాధ్యమో స్పష్టంత ఇవ్వాలని ఆయన గనుల శాఖ మంత్రిని కోరారు. అరుదైన ఖనిద నిక్షేపాల అన్వేషణ, తవ్వకాలతోపాటు వినియోగం అనంతరం వాటిని రీస్కైక్లింగ్ చేసే విధానంపై కూడా ప్రభుత్వ దృష్టి సారించాలని విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రీస్కైక్లింగ్ అనేది సుదీర్ఘమైన సవాళ్ళతో కూడిన ప్రక్రియే అయినపప్పటికీ ఇది చాలా చౌకైనది దీర్ఘకాలంలో అరుదైన ఖనిజాలను సంపూర్ణంగా వినియోగించుకోవడానికి రీస్లైకింగ్ దోహదం చేస్తుందని అన్నారు. రీస్కైక్లింగ్ దోహదం చేస్తుందని అన్నారు. రీసైక్లింగ్ విధాన ప్రక్రియపై ప్రస్తుతం ఎలాంటి చట్టం లేదు .కాబట్టి దీనిపై విధానాన్ని రూపొందించాలని ఆయన గనుల శాఖ మంత్రికి విజ ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ స్థలంలో కల్వర్టు నిర్మాణం చేసిన వారిపై...

7వ పేజీ తరువాయి..



నిర్మాణం చేస్తున్న భూకబ్జాదారు లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కల్వర్టు నిర్మాణానికి ఆర్డీఓ, జీవీఎంసీ కమిష నర్ ఎలా అనుమతులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వంలో ఈఎస్ఐ హాస్పటిల్‌కి ప్రభుత్వం స్థలం కేటాయించిందని, హాస్పటిల్ నిర్మాణానికి అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని ఇప్పుడు నిర్మాణం మొదలు పెడితే ఆదిలోనే ఇలాంటి అడ్డంకులు సృష్టించడం తగదని అన్నారు. హాస్పటిల్ నిర్మాణం పూర్తయిన తర్వాత మిగతా నిర్మాణానికి రహదారులకు ఆలోచించి పరిమితి ఇస్తే బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖను అభివృద్ధి చేసింది టీడీపీయే

7వ పేజీ తరువాయి..

పరిస్థితి చూసి అక్కడ గండి బాబ్జీ సెల్ఫీ తీసుకున్నారు. అక్కడనుంచి బయలుదేరి పరిసర ప్రాంతాలలో ఉన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం నెహ్రూ బజార్ వరకు కొనసాగింది ఈ సందర్భంగా గండి బాబ్జీ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో ప్రతిప్రాంతాన్ని కూడా సందర్శించడం జరిగింది. అక్కడ సమస్యలను తెలుసుకుని అవగాహన చేసుకున్నాను ఈ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి అనేది కూడా జరగదు అని అన్నారు. నవరత్నాలు అని నవ మోసాలు చేశారు. జగన్‌రెడ్డి ని విమర్శించారు. ఇనార్బిట్ మాల్ రావడానికి జగన్‌రెడ్డి కారణం కాదు ఆ సంస్థ వారు పోర్టు స్థలాన్ని సంవత్సరం క్రితమే లీజుకు తీసుకుంటే నిర్మాణాన్ని సంవత్సరం కాలంగా జగన్‌రెడ్డి కాలయాపన చేశారని అన్నారు. ఈరోజు అతనేదో చేసినట్టే గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు ఇనార్బిట్ మాల్ కోసం రహేజా ప్రతినిధులు ఎప్పుడో డబ్బులు కట్టి అన్ని అనుమతులు తీసుకుంటే జగన్ ఇప్పుడు శంకుస్థాపన చేశారు అని అన్నారు. సమస్యల వద్ద దిగిన సెల్ఫీలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపిస్తాము అని చెప్పారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు మరమ్మత్తులు చేయకపోవడంతో వలన మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. అని చెప్పారు. విశాఖ దక్షిన నియోజకవర్గంలో ఎమ్మెల్యే సొంత ప్రయోజనాలు చూసుకుంటున్నారు. తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎందుకు ఉన్నారో అర్థం కావడం లేదు అని ఎద్దేవా చేశారు. విశాఖ రూపురేఖలు మార్చుతామని సీఎం జగన్ ప్రగల్భాలు పలుకుతున్నారు అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మి శివప్రసాద్, పి వి రమణరావు, గురునాధరావు,బాబీ బి ఏ రెడ్డి, కనకరావు గంగ రాజు, గుర్రాచారి శంకరరెడ్డి, మజ్జి వెంకన్న నాగేంద్ర రెడ్డి, రాంబాబు రెడ్డి, బొట్టా శంకర్, రామచంద్రరెడ్డి, జగన్ నాగభూషణం శేషు, సుజాత, సుగుణ, అచ్చియ్యమ్మ గనగళ్ళ సత్యవి గాయిత్రీ దేవి పాల్గొన్నారు.

## వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ ప్రతి గ్రామానికే...



విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

పిల్లలు, గర్భిణీలు వారి ఆరోగ్య సమతుల్యతతో పోషకమైన ఆహారం సరఫరా చేయబడుతుందని పిల్లలలో తక్కువ బరువు సమస్యను పరిష్కరదిశగా ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలపెమెంట్ ఆధారిటీ (ఐటిడిఎ), మహిళా, శిశుఅభివృద్ధి శాఖ రాష్ట్ర జిల్లా స్థాయిలో అమలు చేసే విధానం కృషి చేస్తున్నాయని ఉమ్మడి విశాఖ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్ల అనురాధ తెలిపారు. విశాఖపట్నం, లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ టెక హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం గర్భవతులు బాలింతులు సౌకర్యార్థం ఇంటికే పోషకాహారకిట్ లను పలువురికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, గొందు సీతారామ్, పడి వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ రెడ్యూస్ రియూజ్...

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలోని ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ రెడ్యూస్ రియూజ్ రీసైకిల్ సెంటర్ ను మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మేయర్ గోలగాని హరివెంకటకుమారి , కార్పొరేటర్ లొడగల అప్పారావు, రామ్మోహన్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పరిశీలించి అధికారులు స్థానిక ప్రజలకు ఈ సెంటర్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ నగర పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరు తాము వాడిన ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను గాజుసీసాలు పనికిరాని బట్టలు మొదలైనవి ఈ సెంటర్‌కి అందించినట్లయితే అవి రీస్లైకింగ్ చేపడతాయని తెలిపారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు మనందరికీ తెలుసునని కలిగే అనర్థాలు మనందరికీ తెలుసని ప్లాస్టిక్ వల్ల మానవాళికే కాకుండా జల జీవరాసులకు కూడా ముప్పు వాటిల్లుతుందని అనేక రోగాలకు కారణం అవుతుందన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## పాడేరు డిగ్రీ కళాశాలలో డా.బిఆర్ అంబేద్కర్

### ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశానికి 16వ వరకూ గడువు పొడిగింపు

పాడేరు,ఆగస్టు 2,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2023-24 సంవత్సరంకు గాను ప్రవేశ గడువు ఈనెల 16వ తేదీ వరకూ పొడిగించినట్లు పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్స్‌పాల్ డా.వనుము చిట్టిబ్బాయి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఎ,బికాం, బిఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.ఇంటర్,ఐటిఐ, పాలిటెక్నిక్, డిప్లొమా,ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు ఈ డిగ్రీ ప్రవేశాలకు అర్హులని స్టడీ సెంటర్ -128 కో ఆర్డినేటర్ ఎ.మురళీధర్‌రావు తెలిపారు.అడ్మిషర్లు వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో విద్యార్థుల యొక్క పూర్తి వివరాలు నమోదు చేసి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని స్టడీ సెంటర్‌కు వచ్చి అప్లికేషన్ వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.తర్వాత నెట్ సెంటర్‌కు వెళ్లి ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలని అడ్మిషన్లు కావలసిన వారు ఎస్ఎస్‌సి మార్కుల మెమో,ఇంటర్ మార్కు మెమో,కులం,ఆదార్ కార్డు,రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో అధ్యాయన కేంద్రాన్ని సంప్రదించాలని ప్రిన్స్‌పాల్ డాక్టర్ చిట్టిబ్బాయి సూచించారు.ట్యూషన్ ఫీజు తృతీయ.ద్వితీయ మరియు 2017 నుండి 2022 వరకూ అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు ఈనెల 16వ తేదీ చివరి గడువని మరిన్ని వివరాలు కోసం 9490458635,7382929728 లేదా 949472020 సెల్ నంబర్లను విద్యార్థులు సంప్రదించాలని ప్రిన్స్‌పాల్ డా.చిట్టిబ్బాయి పేర్కొన్నారు.

# తల్లి బిడ్డా ఆరోగ్యంగా ఉండాలి

## సొంత అన్నలా చూసుకుంటున్న సీఎం జగన్ -గర్భిణీలు, బాలింతలకు రేషన్ పంపిణీ



విజయనగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త

తల్లి బిడ్డా ఆరోగ్యంగా ఉండాలని భవిష్యత్ తరాలు శక్తివంతంగా మారాలన్న గొప్ప లక్ష్యంతో, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని, జిల్లా పరిసత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. అక్కా చెల్లమ్మలను సొంత అన్నలా చూసుకుంటూ, వారి సంక్షేమం కోసం సీఎం నిరంతరం తపన పడుతున్నారని పేర్కొన్నారు. గర్భినీలు బాలింతల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం శ్రీకారం చుట్టారు. జిల్లా మహిళాభివృద్ధి పశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక్కొక్కరికీ సుమారు రూ.1010 విలువైన పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని చెప్పారు. దీనిలో భాగంగనే ఇంటికి తీసుకెళ్ళేందుకు వీలుగా పోషక పదార్థాల కిట్లను రూపొందించి అందజేస్తోందని చెప్పారు. ఈ పదార్థాల నాణ్యతనునేరుగదా ముఖ్యమంత్రి పరిశీలించి అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా సచివాలయ స్థాయిలోనే వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలను గ్రామీణ స్థాయిలోనే అందుబాటులో ఉంచారని చెప్పారు. గర్భం దాల్చిన దగ్గర నుంచి వారి ఆరోగ్యం పట్ల నిత్యం పర్యవేక్షణ ఉంచాలని మహిళా శిశు సంక్షేమశ్శాఖ అధికారులకు సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, వారికి ఎటువంటి లోటు రాకుండా చూడాలని కోరారు. బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉండాలటే పోషకాహారం ముఖ్యమని అన్నారు. గర్భిఈలు జంకుఫుడ్‌కు దూరంగా ఉండాలని, ప్రభుత్వం పంపణీ చేస్తున్న పోషక పదార్థాలను వినియోగించాలని కోరారు. సమయానిఇక ఆహారం తీసుకోవాలని, వీలైనంత వరకు టివి, మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని కోరారు. తప్పనిసరయితే తప్ప సిజిరియన్ల జోలికి పోకుండా, వీలైనంత వరకు బిడ్డను సహజ సిద్ధంగా కనడం ఎంతో శ్రేయస్సకరమన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ పి.సురేష్‌బాబు, రాష్ట్ర మహిళా కమిషనర్ సభ్యురాలు జి.ఉమ, బాలల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ హిమబిందు, డిఎసిఎం చైర్మన్ డాక్టర్ అవనాపు భావన, జిల్లా పరిషత్ మహిళా సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ శాంతకుమారి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఎం.లయయాదవ్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డిఆర్ఒ ఎం.గణపతిరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారతాధికారిణి బి.శాంతకుమారి, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ మన జీవన విధానం



గరుగుబిల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

తోటపల్లిలోని ప్రకృతి అతిదిదేవోభవ ప్రాంగణంలో బుధవారం జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జిలు 80 మంది కార్యకర్తల సమీక్షా సమావేశం డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల్లో, 235 గ్రామ పంచాయతీలలో, 306 గ్రామ సంఘాలతో, 70,130 మంది రైతులతో 1,32,589 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేయిపించడం జరుగుతుదంని ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాలు అనుకూలంగా ఉన్నందున పంటలు ముందుగా వేసుకోవడానికి అనుకూలంగా ఉన్నందున ప్రతి కార్యకర్త రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు సలహాలు అందివ్వాలని, ప్రతి ఒక్కరూ కూడా ప్రకృతివ్యవసాయమే మనజీవన విధానంగా మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. నవధాన్యాలతో భూమిని సారవంతం చేసుకోవడం, పలు పంటలు,అంతర పంటలు మిశ్రమ పంటలు వేసుకుని భూమిలో సేంద్రీయ కర్బన శతాన్ని పెంచుకోవాలని, సహజ వనరులను ఉపయోగించుకోవాలని అవసరమైనచో కషాయాలు, ద్రావణాలు ఉపయోగించాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలోని సేవలను సద్వినియోగం అందరూ చేసుకోవాలన్నారు. మండలాల వారీగా ప్రకృతి వ్యవసాయ ప్రగతిని సమీక్షించడం జరిగింది. చేయాల్సిన కార్యక్రమాలు వివరించడం జరిగింది. గ్రామంలోని మొత్తం విస్తీర్ణం ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటిస్తూ ఒక కాంపాక్ట్‌బ్లాక్‌గా తయారు చేయాలని సూచించడం జరిగింది. శ్రీ రాగి శ్రీవరి, చిరుధాన్యాలు, అపరాలు విస్తీర్ణం పెంచాలని, వరి పొలంలోని గట్లను విశాలం చేసి ఆకుకూరలు, కాయగూరలు వేసుకుని అదనపు ఆదాయం రైతులు పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కువ మంది రైతులతో పొలంబడి కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికా ఆర్.విజయభారతి, జిల్లా ప్రకృతి వ్యవసాయ అసోసియేషన్ సభ్యుడు దేవిప్రసాద్, మానస, శాదర, అన్నపూర్ణ, శోభ, శ్రీనివాస్, మాస్టర్‌ట్రైనీలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 4వ ఆర్థిక కార్యాలయాల సముదాయం ప్రారంభం



విజయనగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త

నగరంలోని కలెక్టర్టరేట్ కార్యాలయం సమీపంలో కొత్తగా నిర్మించిన ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యాలయాల సముదాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్) రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య, శాననసభా వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కలిసి ఆగస్టు 4న ప్రారంభించనున్నట్లు జిల్లా ఖజానా లెక్కల అధికారి ఆర్.ఎ.ఎస్.కుమార్ వెల్లడించారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అధ్యక్షతన వహిస్తారని, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు,అధికారులు, రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్.మోహనరావు పాల్గొంటారని తెలిపారు. రూ.14.30 కోట్ల వ్యయంతో మూడు అంతస్తుల్లో నిర్మించిన ఈ భవన సముదాయంలో జిల్లా ఖజానా అధికారి కార్యాలయంతో పాటు, పే అండ్ అకౌంట్స్ కార్యాలయం ఏ.పి ప్రభుత్వ బీమా కార్యాలయం, జిల్లా ఆడిట్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.


# వరినారుమడిలో యాజమాన్య పద్ధతులను రైతులు పాటించాలి



దత్తిరాజేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఖరీఫ్ మొదలయ్యే కాబట్టి రైతులు వరినారు మడి, ఉడికే ముందు వరికి తెగుళ్ళ రాకుండా రైతులు యాజమాన్య పద్ధతుల పాటించాలని ఏవో అనూరాధ అన్నారు. మండల కేంద్రంలో రాజు పాలెంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వరిలో పాటించాల్సిన పద్ధతులను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి ఆకు తీసి ముందు ఐదు సెంటిమీటర్ల ఆకుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవడం వల్ల ఆకు ఊడిచిన తరువాత ఆకు ముడత కాండం తొలుచు పురుగు రాకుండా నివారించవచ్చు. ఆకు చివర్లు త్రుంచి నాటడం వలన ఆకు చివర్లలో ఉన్న పురుగుగుడ్లను ముందుగా నివారించుకోవచ్చన్నారు. ఆఖరిదుక్కిలో ఒక్క ఎకరా దమ్ము మడికి 40 కేజీలు డిఏపి పది కేజీలు యూరియా 15 కేజీల పొటాష్ ఎరువుల వేసుకోవాలని ఊడిచిన మూడు రోజుల లోపు కాలిబాటలు వేయడం వల్ల తూర్పు పడమర ద్వారా వేయాలని దానివల్ల గాలి వెలుతురు బాగా తగలడం వల్ల పిలకలు సమృద్ధిగా వచ్చి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. కాలి బాటల వల్ల ఎలుకలు పురుగుమందులను జల్లు కోవడానికి వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పొలం యజమాని రైతులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రక్షణ చట్టాలను అమలు చేయాలి



సాలూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

మణిపూర్ ఆదివాసీలపై దాడులు చేస్తున్న మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని, అన్ని విధాలుగా వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి బిరేంద్ర సింగ్ వెంటనే రాజీనామా చేయాలని గిరిజనులకు రక్షణా ఉనన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు జరగబోయే బంద్‌ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిదరపు అప్పారావు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లకు పూర్తిగా బిజెపి ప్రభుత్వ కారణమని కులం మతం పేరుతో ఆదివాసీ గిరిజనుల మధ్య చిచ్చురేపి రాజకీయంగా లబ్ధిపొందాలని ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఆదివాసీ సంపదను కార్పొరేట్లకు అప్పగించాలని కుట్ర చేస్తుందని ఈ కుట్రలను ఆదివాసీలు ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. మణిపూర్‌లో ప్రశాంత వాతావరణం కల్పించాలని అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అధ్యక్ష కార్యదర్శులు వి.సుందర్రావు,గెమ్మెల జాకాకరం తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలుతోనే శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

వీరఘట్టం, ఆగస్టు 2 ప్రభాతవార్త

తల్లిపాలు తాగడం వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. బుధవారం మండలంలోని వండువ గ్రామంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముర్రుపాలను తాగడం వల్ల శిశువుకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని కావున తల్లి, బిడ్డకి బంధం ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఆశ, అంగన్వాడీ, ఎఎన్ఎంలు విస్తృత ప్రచారం చేస్తూ పుట్టిన వెంటనే శిశువుకు పాలు ఇవ్వాలని దీని వలన కలిగే లాభాలను వారికి తెలియజెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో ఈ నెల 7వ తేదీ వరకు ఎంతో ఘనంగా తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించాలని అన్నారు. అంతకు ముందు గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలను నిర్వహించి వాటి యొక్క విశిష్టతను తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి బి.సిమ్మమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిడితాన కళ్యాణి, సూపర్‌వైజర్ రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, శారద, భవానీ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పౌష్టికాహార సరుకులు పంపిణీ



దత్తిరాజేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని 73 అంగన్వాడీ కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్సార్ సంపూర్ణ పౌష్టికాహారం సరుకులను ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు బాలింతలకు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెదమానాపురం అంగన్వాడీ కేంద్రంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు నేరుగా వారి ఇంటికే సరుకులు అందించడం జరుగుతుందన్నారు. గర్భిణీలకు బాలింతలకు రక్తహీనత నివారించడానికి పిల్లల్లో పోషణ స్థితి మెరుగుపరచడానికి ఈ సరుకులు ఉపయోగపడతాయన్నారు. మూడు కేజీల బియ్యం కందిపప్పు కేజీ ఆరకేజి ఆయిల్ 25 గుడ్లు నెలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సరుకులను గర్భిఈ బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసు, సూపర్‌వైజర్ ధనలక్ష్మి, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్‌లో రమణ, కల్పనలకు స్థానం





గజపతినగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్‌వర్క్, ఆర్ట్,పిఈటి ఇన్‌స్ట్రక్టర్ల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యఓఉడు సైకం శివకుమారి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాగవతుల శంకరరావు ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో రాష్ట్ర జిల్లా ప్రతినిధులను యూనియన్ పునర్వ్యవస్థీకరణ చేపట్టి ఏకగ్రీవగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర యూనియన్ ప్రత్యేక సమావేశంలో యూనిట్ వెల్ఫేర్ అసోసియేషన కార్యవర్గాన్ని కూడా పనర్వ్యవస్థీకరించడం జరిగింది. అయితే రాష్ట్ర యూనియన్‌లో విజయనగరం జిల్లా నాయకులకు సముఇచత స్థానం లభించింది. విజయనగరం జిల్లాకు చెందిన మండల వెంకటరమణ (ఆర్ట్‌టీచర్)ను రాష్ట్ర కన్వీనర్‌గా, రిట్టపల్లి కల్పన (క్రాఫ్ట్‌టీచర్)ను రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ విషయాన్ని వారు బుధవారం ఓ సంయుక్త ప్రకటనలోతెలిపారు. రాష్ట్ర నాయకత్వం మాపై నమ్మకంతో నియమించిన ఈ బాధ్యతలు సంఘం పురోభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. రాష్ట్రఅధ్యక్షురాలు శివకుమారి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి నియామకం పట్ల యూనిటీ యూనియన్ జిల్లా ప్రదాన కార్యదర్శి కె.శంకరరావు, ఉపాధ్యఓఉడు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిళా అధ్యక్షురాలు లక్ష్మి కార్యదర్శులు జిల్లా కార్యవర్గం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# వాలంటరి నిద్రమాత్రలు సేవించి ఆత్మహత్యయత్నం



బొబ్బిలి:ఆగస్టు 2ప్రభాతవార్త

బొబ్బిలి 31వార్డు వాలంటరీ నిద్రమాత్రలు సేవించి ఆత్మహాత్యాయత్నాకి పాల్పడ్డాది. బుదవారం పట్టణపరిదిలో తారకరామాకాలనీ 31వార్డుకు చెందిన గొల్లపల్లి విజయలక్ష్మి భర్త గొల్లపల్లికుమార్ వార్డు వాలంటరిగా పనిచేస్తుందని వార్డు కౌన్సిలర్ చోడిగంజి అన్నసూర్యమ్మ భర్త రాజగోపాలరావు వార్డు వాలంటరికు మనం చెప్పినట్లు వినకుండా ఉంది నేను చెబుతున్నా తీసేయండి నేను లెటర్‌వ్రాసి ఇస్తానని ఎడ్మిన్‌కు లెటరు ఇచ్చాడు అది తెలుసు కొన్న వాలంటరి గొల్లపల్లివిజయ లక్ష్మి ఆయన ప్రతీ విషయం చెప్పిచేయాలని వాహన మిత్ర జాగాన శశికాంత్‌కు మంజూరికి సచివాలయం ధరఖాస్తు చేసినందకు నన్నుతీసియాలని ఎడ్మిన్‌కి లెటరు ఇచ్చారని నేను అత్మహాత్యకు తలపడ్డానని ఆమె తెలియజేసారు. దీనినితో బొబ్బిలి ప్రభుత్వఆసుపత్రి లో కావలసిన వైద్యం చేయడంతో ప్రణాపయం నుంచి బయటపట్టాది. అర్హులందరకుప్రభుత్వం మంజూరి చేయమన్నారు. నేను చేంది ప్రతీ కౌన్సిరల్ భర్తకుచెప్పాలని హుకుం జారీచేయడంపై ఆమె మండి పట్టారు. ఆమేను జనసేన రాష్ట్రకార్యనిర్వహాక కార్యదర్శిపాలూరు బాబు తన బృందం నీవెంటమేముంటామని భరోషా ఇచ్చారు.

# పౌష్టికాహార లోపానికి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు దోహదపడతాయి



గుర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త

గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహార లోపం నివారణకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు దోహదపడతాయని తాతావారి కిత్తలి, జమ్ము సర్పంచ్‌లు బెల్లాన మంగమ్మ,గొర్లె నరసింహ మూర్తి తెలిపారు. బుధవారం ఆయా గ్రామ అంగన్వాడీ సెంటర్‌లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైఎస్సార్ సంపూర్ణ పౌష్టిక ఆహార ద్వారా టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీ, బాలింతలలో రక్తహీనత నివారించడానికి పిల్లలలోని పోషణ స్థితి మెరుగు పరచడానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతంలో సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీలు, బాలింతలకు నేరుగా వారి ఇంటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు లబ్దిదారులకు ఇచ్చే సరుకులు మూడు కేజీలు బియ్యం, పప్పు ఒక కేజి, నూనె 500 మి.లీ, వైఎస్సార్ కిట్లలలో బెల్లం 250 గ్రామాలు, రెండు కేజీలు రాగి పిండి, 250 గ్రాములు వేరు శెనగ చక్కి, డ్రైఫూట్‌లు 250 గ్రామాలు, అటుకులు ఒక కేజి, పాలు ఐదు లీటర్లు 25 కోడి గుడ్లు పంపిణీ చేయుటకు ఒక్క నెలకు లబ్దిదారునుకు సుమారు రూ.850 రూపాయలు విలువగల పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలమృతం 1 గ్రుడ్లు 25, 2.5 లీటర్లు పంపిణీకు ఒక లబ్దిదారునుకు సుమారు రూ.620 విలువగల పోషకాహారం అందిస్తారన్నారు. 3-6 పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను నిర్వహిస్తూ ఒక నెలకు ఒక లబ్దిదారునకు సుమారు రూ.553 విలువగల పోషకారాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. మూఢనమ్మకాలు విడనాఇ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు వి.ఎస్.ఎస్.గుప్త, సర్పంచ్ ప్రతినిధి రామునాయుడు, అంగన్వాడీ కార్యకర్త రమాదేవి, జమ్ము గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.లింగాలవలసలో ఉచిత వైద్య శిబిరం



దత్తిరాజేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని ఎం.లింగాలవలస గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ ఆనంద్‌కుమార్ అన్నారు. గ్రామంలో ప్రజలకు వైద్య తనిఖీలు, రక్తపరీక్షలు చేయగా ఐదుగురికి నీళ్ల విరోచనాలు కేసులు నమోదయ్యాయి. అందుకే ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి ఈ రెండు నెలలు ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అర్జున్ జితేంద్ర ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్లు పంపిణీ



బలిజిపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త

వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమం కింద గర్భిణీలు, బాలింతలకు ఇంటింటికి రేషన్ పంపణీ నియోజకవర్గ స్థాయి కార్యక్రమం బలిజిపేట మండలం చిలకపల్లి గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించారు. ఐసిడిఎస్ ఆద్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషన్ ఇంటింటికి కిట్ల పంపిణీ చేసి టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతతో బాధపడకుండా అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పోషకాలతో కూడిన బలవర్ధకమైన సంపూర్ణ పోషక ఆహారాన్ని అందించడమే వెస్సార్ సంపూర్ణ పోషణ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అలజంగి జోగారావు, ఎంపిపి గుడివాడ నాగమణి, సర్పంచ్ సుందరరావు, ఐసిడిఎస్ సిడిపిఒ సి.హచ్.సుగుణ, సూపర్‌వైజర్ సంబాన సులేఖ, తదతరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహంంతోనే సంపూర్ణ ఆరోగ్య



బొబ్బిలి:ఆగస్టు 2ప్రభాతవార్త

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. బుదవారంస్థానికబొబ్బిలి, బాడంగి ఐసిడిఎస్ పరిదిలో నిర్వహించిన సంపూర్ణపోషణ, తల్లిపాలు వారోత్సవాలు లోబాగంగా ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గర్భిణీలకుబాలింతలకు ఆయన చేతుల మీదుగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేసారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, ఎంపిపి శంబంగిలక్ష్మి,ఐసిడిఎస్ పిలఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్యకు ఘన నివాళి

సంతకవిటి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మన భారత జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యకు సిరిపురం జెడ్పీహెచ్ఎస్, ఉన్నత పాఠశాలలో ఘన నివాళి అర్పించారు. బుధవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వజ్జ వెంకటరావు ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ



కొత్తవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఐసిడిఎస్ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఇంటికి పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, కొత్తవలస ఐసిడిఎస్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఎటువంటి ఆటంకం లేకుండా గర్భిణీలకు, బాలింతలకు, సకాలంలో పోషకాహార కిట్లు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడు బాబు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, పిఎసిఎస్ చైర్మన్ గొరపల్లి శివ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చా ఎర్రయ్యరామస్వామి, తుమ్మికాపల్లి కొండలరావు, సంతపాలెం ఎంపిటిసి వెలగల రమణ, ఐసిడిఎస్, సిడిపిఒ ఉమాదేవి, దాడి శ్రీనివాసరావు, కర్రిదేవుడుబాబు అంగన్వాడీ కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.

# తుమ్మికాపల్లిలో టేక్‌హోం రేషన్ పంపిణీ



గజపతినగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం -1లో గర్భిణీలు బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు బుధవారం పంపిణీ చేశారు. అంగన్వాడీ కార్యకర్త సుబాషిని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ఉప సర్పంచ్ బెల్లాన గౌరినాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని టేక్‌హోం రేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంపూర్ణ పోషణ కిట్లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ -2 కార్యకర్త జయలక్ష్మి, ఆశ కార్యకర్త రమణమ్మ, వైసిపి నాయకులు గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర వైద్య పర్యవేక్షణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్



మక్కువ, ఆగస్టు 2 ప్రభాతవార్త

పార్వతీపురంమన్యం జిల్లాలో ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఎఎన్ఎం పోస్టులు వెంటనే భర్తీ చేయాలని రెగ్యులర్‌గా మెడికల్ చెక్‌ఆప్ చేయాలి, ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు డి.పండు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలల్లో గాని పోస్టుమెట్రిక్ కళాశాల హాస్టల్లో గాని ఎఎన్ఎంని నియమించి మెడికల్ చెక్‌ఆప్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎర్ర సామంతవలస ఆశ్రమ పాఠశాల పదోతరగతి చదువుతున్న బిడ్డిక మహేంద్ర మృతి పాఠశాల రెగ్యులర్ ఎఎన్ఎం ఉంటే ఈ పరిస్థితి రాకపోయి ఉండవచ్చని అన్నారు. ఇప్పటికైనా గిరిజన విద్యార్థులపైన ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే పర్యవేక్షణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలి, అదేవిధంగా చనిపోయిన విద్యార్థికి ప్రభుత్వం యాభై లక్షలు నష్టపరిమారం చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలి, అదేవిధంగా పాఠశాలల్లో మాస్టల్స్‌లో వైద్యానికి సంంధించిన మందులు ప్రభుత్వమే అందజేయాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆశ్రమ పాఠశాలలో పర్యవేక్షణ చేపట్టి వైద్యం మెనూ సక్రమంగా అమలు పరిచే విధంగా కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ప్రవీణ్, కె.వెంకటస్వామి పాల్గొన్నారు.

## నంద గ్రామంలో వైద్యాధికారులు సూచన

నంద గిరిజన గ్రామంలో బుధవారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్యామ్ డిప్యూటీ డిఎంండ్‌హెచ్ఒ డాక్టర్ వెంకటరమణ శంబర వైద్యాధికారి డాక్టర్ రఘుకుమార్ నంద గ్రామాన్ని సందర్శించారు. నంద గ్రామంలో ఎర్ర సామంత వలస ఆశ్రమ పాఠశాలలో ఏఎల్ఒ, ఎంసిటి ప్రోగ్రాం జరిపామని ఫీవర్ సర్వే కూడా చేపట్టామని శంబర వైద్యాధికారి రఘు కుమార్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌కు జిల్లా మలేరియా అధికారులకు తెలియజేశారు. విద్యార్థిని కోల్పోవడం బాధాకరమని అనానరు. ఇకమీదటకు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామస్తులతో వైద్యాధికారులు అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామస్తులతో ఏదైనా వైద్య పరంగా సమస్య ఉంటే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని ఎటువంటి ఆర్ఎంపిలపై ఆధారపడకుండా వైద్య సేవలు అందించడానికి ఎప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.

# ఇకపై ఇంటి వద్దకే పోషకాహారం : ఎంపిపి



తెర్లాం, ఆగస్టు 2 ప్రభాతవార్త

గర్భినీలకు, బాలింతలకు ఇక నుంచి ఇంటి వద్దకే వైఎస్సార్ సంపూర్ణ పోషణ అందిస్తున్నట్లు ఎంపిపి నర్సుపల్లి ఉమాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను కార్యక్రమం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఎంతో ఆరోగ్యంగా ఉంటే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎంపిడిఒ శంబంగి రామకృష్ణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు రక్తహీనత లేకుండా ఉంటే పుట్టిన పిల్లలు కూడా ఆరోగ్యంగా పుడతారని ప్రతీ ఒక్క గర్భిణీలు, బాలింతలు ఇంతవరకు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి, పోషకహారం తీసుకుని వారిన ఇకం నుంచి నేరుగా ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి జె.త్రినారావు, వైద్యాధికారి వంశీకృష్ణ, అంగన్వాడీ సూపర్‌వైజర్ ఉషారాణి, వెంకటలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు ఉన్నారు.

# ఏజెన్సీలో ఎడతెరిపిలేని వర్షాలు

గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త

గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతుండగా పలు రోడ్లు జలమయమయ్యాయి. అలాగే పంట పొలాలు చెరువులు నిండుకుండల్లా తలపిస్తున్నాయి. విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్డు పక్కన చిరు వ్యాపారులు, ఇళ్లకే పరిమితమయ్యారు. గుమ్మలక్ష్మీపురంలో జరగాల్సిన బుధవారం వారపు సంత అంతంత మాత్రమే సాగింది.

## ముమ్మురంగా వరి ఉభాలు

ఏజెన్సీ ప్రాంతంలోని గత మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పంట పొలాల్లో సమృద్ధిగా నీరు చేరుతుండగా గిరిజన రైతన్నలు వరి ఉభాలు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ పనుల్లో రైతన్నలు బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే వరి ఊభాలు సగం పూర్తి కావాల్సి ఉండగా ఈ ఏడాది వర్షభావ పరిస్థితులు అనుకూలం లేకపోవడంతో వరి నారు రైతన్నలకు చేతికి అందక ఉభాలు ప్రక్రియలో జాప్యం జరిగిందని రైతన్నలు వ్యక్తం చేస్తున్నారు.

# మోడల్‌స్కూల్‌లో ఖాళీల భర్తీకి ధరఖాస్తులాహ్వానం



ఇచ్ఛాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త

పురుషోత్పఉరం ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఈ నెల 5లోగా ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శివప్రసాద్ చెప్పారు. ఇంటర్మీడియెట్ గ్రూప్‌ల్లో మిగిలిన సీట్లుకు ధరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. ధృవపత్రాల్లో కార్యాలయంలో సంప్రదించాలని పూర్తివివరాలకు 7382669499 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

# బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



రేగిడి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలం లక్ష్మీపురం పాఠశాలలో పని చేసిన బి.రామలక్ష్మి, పి.వెంకటరమణ, కె.అనంతరావు, ఏ.పార్వతీశ్వరరావు, ఎస్.నాగభూషణరావు, డి.సూరపునాయుడులు బదిలీపై వెళ్లారు. వీరికి పాఠశాలలో ప్రధానోపాధ్యాఉలు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కెంబూరు వెంకటేశ్వరరావు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా బదిలీ ఉపాధ్యాయులకు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీరంతా ఉత్తమ సేవలు పాఠశాలకు అందించారని వీరి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లలితమ్మా రాష్ట్రాభివృద్ధి మీ కంటికి కనిపించడం లేదా



### చర్చకు రండి ఛాలెంజ్ చేసిన రొంగలి

శృంగవరపుకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త

లలితమ్మా రాష్ట్ర అభివృద్ధి మీ కంటికి కనిపించడం లేదా చర్చకు రండి అంటూ వైసిపి రాష్ట్రకార్యదర్శి యలమంచిలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రొంగలి జగన్నాథం చాలెంజ్ విసిరారు. ఇటీవలే ఎస.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి చేసిన ఆరోపణలు ఆయన ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం ఎస.కోటలోని రొంగలి క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలోని 14 ఏళ్ళుగా చంద్రబాబు పాలనలో జరగని అభివృద్ధిని వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ళలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అభివృద్ధి సంక్షేమ ఎలా ఉంటుందో చేసి చూపించారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో పలు ప్రాజెక్టుల పేరుతో వేలాది కోట్ల రూపాయలను దోపిడీ చేశారని ఆయన ఆరోపించారు. ఈ రోజు సిఎం జగన్ కేవలం నాలుగేళ్లలో అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి లక్షలాది వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అలాగే రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ఏరాప్టఉ చేసే నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు సీఎం జగన్ కల్పించారని తెలిపారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఇక ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఎస్.కోట నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా ఉంటూ ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేసి చూపించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్ళీ వైఎస్సార్‌సిపి విజయబేరి మోగిస్తుందని ఆయన తెలిపారు. లిలితమ్మా ఈ రోజు చాలెంచ్ విసరుతున్న మీరు ఎస్.కోట నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశారో నిరూపించాలని దేనికైనా మేము చర్చకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే కోళ్ళకు రొంగలి సవాల్ విసిరారు.

# ప్రజలకు చేరువలో ప్రభుత్వ సేవలు : ఎమ్మెల్యే

గజపతినగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త



గ్రామ సచివాలయాలు ఏర్పాటు ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ అయ్యాయని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన మండలంలోని మరుపల్లి, ఎం.గుమడాం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతి చిన్న పనికి మండల కార్యాలయం చుట్టూ తిరగాల్సి పరిస్థితి ఉండేదన్నారు. ఆ పరిస్థితులకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో స్వస్తి పలకడం జరిగిందన్నారు. తమ గ్రామాల్లోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, తుమ్మికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాదరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, వైస్ ఎంపిపి గెద్ద దమయంతి సర్పంచ్ రామలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు గెద్ద రమేష్, రెడ్డి పద్మావతి, ఎంపిడిఒ కొవ్వాడ కిశోర్‌కుమార్, తహాశీల్దార్ అరుణకుమారి, మండల ఇంజనీరింగ్ అధికారి అప్పలనాయుడు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు మేలు చేస్తుంది




విజయనగరం టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :

విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ చాలా ఉపయోగకరమని విశ్రాంతి ప్రిన్సిపాల్ టి.ఎల్.ఎన్.మూర్తి అన్నారు. డిమ్స్ కంప్యూటర్ శిక్షణ సంస్థ 30వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం సంస్థ కార్యాలయంలో జరిగిన వేడుకలలో మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిమ్స్ అదినేత డిమ్స్ రాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ సంస్థల ద్వారా అనేక మంది ఉద్యోగులకు కంప్యూటర్‌లో శిక్షణ అందించినట్లు చెప్పారు. మెరిట్ సాధిచంఇన పేద విద్యార్థులకు, వాసవీక్లో, రోటరీ క్లబ్‌లు ద్వార పంపుతున్న అనేక మంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 35 వేల మంది విద్యార్థులు శిక్షణ పొంది వివిధ ఉద్యోగాలలో స్థిరపడినట్లు చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో ఐఎస్ఓ సర్టిఫికేట్ కలిగిన ఏకైక సంస్థ డిమ్స్ కంప్యూటరీ అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బాగ్యలోక్మి, బ్రాంచ్ ఇన్‌చార్జి సురేష్, సీనియర్ ప్యాకల్టీ భవానీ, శంకర్, అంజలి తదతరులు పాల్గొన్నారు.

# అచ్చెంనాయుడును కలిసిన ఆశావాహులు

కురుపాం, ఆగస్టు 2 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడుని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దత్తి లక్ష్మణరావు, మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గ టిక్కెట్ ఆశిస్తున్నా ఆశావహులు బుధవారం నిమ్మడ గ్రామంలో కలిశారు. బిడిక తమ్మయ్య, బిడ్డిక పద్మావతి, పువ్వల లావణ్య, విజయ్‌కుమార్ మాస్టార్, భూపతిదొర మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. కురుపాం నియోజకవర్గ పరిస్థితులు సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి



నెల్లిమర్ల,ఆగస్టు 2 ప్రభాతవార్త

నగర పంచాయితీలో ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, విజయవంతం చేయాలని కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ సూచించారు. బిఎల్ఓలుతో కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ వివరాలు తెలుసుకుని అర్హులైన వారిని కొత్త ఓటర్లగా చేర్చాలని అన్నారు. అలాగే మరణించిన వారి వివరాలను తెలుసుకుని నోటీసు అందజేసి అనంతరం జాబితా నుంచి తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు

# పజల ఆరోగ్య పరిరక్షణే జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం

గరివిడి, ఆగస్టు 2 ప్రభాతవార్త

వెస్సార్ సంపూర్ణ పోషణకు సంబంధించి గర్భిణీలకు పౌష్టికాహార కిట్లను మండలంలోని కొదూరు, తాటిగూడ, కొండపాలెం తదితర గ్రామాల్లో పంపిణీ కార్యక్రమం జరిగింది. కొండపాలెంలో సర్పంచ్ పి.ప్రమీల కుమార్ ప్రాదేశిక సభ్యుడు యడ్ల సూర్యారావు, కొండపాలెం -4లో ప్రాదేశిక సభ్యురాలు బొంపల్లి పద్మావతి, డిసిసిబి డైరెక్టర్ శివకుకాంతరావు, బొంపల్లి వెంకటరావు, వాల్లె శ్రీను, అంగన్వాడీ ప్రతినిధి చంద్రకళ పంపిణీ చేశారు. అలాగే తాటిగూడలో యడ్ల అప్పారావు, కోడూరులో సన్యాసిరావు, పి.జగన్మోహిణి పంపిణీ చేశారు. పౌష్టికాహారంతోనే గర్భిణీలు ఆరోగ్యం పెరిగే బిడ్డ ఎదుగుదల ఆధారపడి ఉంటుందని ఆహుతులు పేర్కొంటూ ప్రతీ గర్భిణీ సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారసేవనం చేయాలన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడతుందని వారన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### మేజర్‌పంచాయితీ సర్పంచ్ లక్ష్మణరావు

కవిటి,ఆగష్టు 2ప్రభాతవార్త:



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాద్యమౌతుందని అదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సదాశయమని కవిటిమేజర్ పంచాయితీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈమేరకు బుధవారంనాడు కవిటిసచివాలయంలో అంగన్వాడీల అద్వర్యంలో బాలింతలకు అలానే చూలింతలకు నేరుగా ఇంటికే పౌష్టికాహారం అనే పేరుతో సరుకులు పంపిణీ కార్యక్రమము జరిగింది. ఈ సందర్భముగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యమే ప్రభుత్వ ద్యేయం అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తలస్తున్నారని, పేద, దనిక బేదం లేకుండా ప్రతి ఒక్కరికి పౌషికాహారం అందాలన్నది ఆయన ద్యేయం అని తెలిపారు. ఈ సరుకులు అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా అందిచాల్సిన బాధ్యత అంగన్వాడీలపై ఉందని తెలిపారు. ఈ కార యక్రమములో ఇఒ వీరబద్రస్వామి, ఎంపిటిసి హేమలత ధర్మారావు, ఉపసర్పంచ్ కుమారి ధుర్యోదన, గ్రామపెద్దలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశక్తి కార్యక్రమం మహిళలకు వరం

### నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు
### జరజాపుపేటలో ఘనంగా మహాశక్తి కార్యక్రమం
### వందలాది గా పాల్గొన్న మహిళలు



నెల్లిమర్ల,ఆగస్టు 2 ప్రభాతవార్త

టిడిపి అధిష్టానం రూపొందించిన మహాశక్తి కార్యక్రమం మహిళలకు వరం వంటిదని టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ జిల్లా మహిళా అద్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. నగర పంచాయితీ పరిధిలోనిజరజాపుపేటలో ఆ గ్రామ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్, నగర పంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన మహాశక్తి కార్యక్రమానికి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మహాశక్తి వాహనానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పార్టీ జిల్లా మాజీ అద్యక్షుడు మహంతి చిన్నంనాయుడు జెండా ఊపి మహాశక్తి కార్యక్రమానికి జెండా ఊపి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా బంగార్రాజు, వనజాక్షిలతో పాటు పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద ఎత్తున గ్రామంలోని అన్ని వీదుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బంగార్రాజు, వనజాక్షి మహాశక్తి కార్యక్రమంపై మహిళలకు వివరించారు. మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం, మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 15 వందలు రూపాయిలు ఆర్థిక సాయం, ఎంత మంది పిల్లలు చదువుతున్నా వారికందరికి తల్లికి వందనం పేరుతో 15 వేలు వంతున ఆర్థిక సాయం అందుతుందని అన్నారు. దీపం పదకం కింద ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలెండర్‌లు ఇవ్వనున్నామని బంగార్రాజు, వనజాక్షి వివరించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టారు. ఈ కార్యక్రమం జరజాపుపేటలోని స్మాకర స్థూపం వద్ద ప్రారంభమై రావిచెట్టు వీధి, రాజావీధి, ఎల్లమ్మపుట్ట, ఎస్‌సి కాలనీ, తాడుతూరి వీధి, సముద్రపు వీధి, పంచాయితీ కార్యాలయం వీధి, మొండి వీధి ప్రాంతాల మీదుగా తిరిగి స్థూపం వద్దకు చేరింది. ఈ కార్యక్రమంలో బంగార్రాజు, వనజాక్షిలతో పాటు మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పతివాడ అప్పలనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, పార్టీ నాయకులు కాళ్ల రాజశేఖర్, పోలుబోతు సత్యనారాయణ, మద్దిల శ్రీను, మహిళా విభాగం జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, నగరపంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొంతు ఉమ, నియోజక వర్గ అధ్యక్షురాలు చిల్ల పద్మ, రాష్ట్ర క్రిస్టియన్ విభాగం కార్యదర్శి చీకటి సుహాసిని, నియోజకవర్గ కార్యదర్శి కోట్ల సునీత, మండల కమిటిల అద్యక్షురాళ్లు మంగమ్మ, యడ్ల లక్ష్మి, పార్టీ నాయకులు కాళ్ల సత్యవతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాలను తొలగించి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

రామభద్రపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండలంలోని చింతవలస జగనన్న కాలనీలో అక్రమ కట్టడాలను తొలగించి, అర్హులైన నిరుపేద లబ్దిదారులకు ఇళ్ల స్థల పట్టాలు ఇవ్వాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బాబు పాలూరి, మండల నాయకులు మహంతి ధనుంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్‌కు, అక్రమ కట్టడాలపై వినతి పత్రం అందజేస్తూ నిజమైన లబ్దిదారులకు కాకుండా వైసిపి పెత్తందారులు చేతిలోకి అయిదు పది ప్లాట్లు చొప్పున వారు గుప్పిట్లో పెట్టుకున రియల్‌ఎస్టేట్ ప్లాట్లు అమ్ముకున్నట్లుగా యధేచ్చగా అమ్ముకున్న తీరును జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అలాగే పట్టాలు లేకుండా కూడా ఎవరో కొంత మంది పలుకుబడి గల వ్యక్తలు ఇళ్ల నిర్మాణం అక్రమంగా చేపట్టారని ఈ విషయం ప్రభుత్వం అధికారులు చూసి చూడనట్లుగా ఎందుకు వ్యవహరిస్తునానరని ప్రశ్నించారు. రామభద్రపురం జనసేన నాయకులు తహశీల్దార్‌తో మాట్లాడుతూ ల్దిదారులు వివరాలు కావాలని అడిగితే నా దగ్గర లేదు పాత ఎమ్మార్‌ దగ్గర ఉందని బీరువాలో ఉన్నాయని తాళం నా దగ్గర లేదని చెప్పడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. లేఅవుట్ తహశీల్దార్ కార్యాలయంలో, హౌసింగ్ డిపార్‌మటమెంట్‌లో లేవని చెపపటం చాలా అవమానాలకు దారి తీసినట్లు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గంగాధర్, మహేష్, సతీష్, వెంకటేష , బాష, రవి, దివ్య, రమ్య, జనసేన క్యాకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.కోట పశువైద్యశాలను సందర్శించిన జిల్లా అదికారులు

లక్కవరపుకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల పశువైద్య చికిత్సాలయంను జిల్లా పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎ.విశ్వేశ్వరావు పశు సంవర్ధకశాఖ విజయనగరం డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ వై.వి.రమణ బుధవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులు తనిఖీ చేశారు. ఎల్.కోట వెటర్నరీ డాక్టర్ గాయత్రికి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పశుకిశాన్ క్రెడిట్ కార్డులు ద్వారా రుణం పొందేందుకు దరఖాస్తులు రైతుభరోసా కేంద్రాల ద్వారా పెట్టించాలని, రాయితీపై అందిస్తున్న సంపూర్ణ మిశ్రమ దాణాను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాలని అత్యవసర పరిస్థితుల్లో 1962 నెంబర్‌కి కాల్ చేసి పశు అంబులెన్స్ సేవలు వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ప్రబల కుండా ముందుస్తుగా వ్యాక్సినేషన్‌లు వేయాలని, గత సంవత్సరంలో ఆవులకు వచ్చిన లంపీ స్కిన్ వ్యాధి రాకుండా ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో ప్రతీ ఆవుకు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం

ఇచ్ఛాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త



తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని జెడ్పీటీసీ ఉప్పాడ నారా యణమ్మ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా సంపూర్ణ పోషణ మరియు ఇంటికి రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 6వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ పరపటి మంజులత, మహిళ పోలీస్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. 21వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్‌యాదవ్ పాల్గొన్నారు. ఎంపీపీ బోర పుష్ప, అరకభద్ర 1, 2, టి.బరంపురం, కె.శాసనాం, పి.శాసనాం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈదుపురంలో జెడ్పీటీసీతో పాటు సర్పంచ్ నర్తు ప్రసాద్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి పాల్గొన్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి, సూపర్‌వైజర్ నీలవేణి పర్యవేక్షణలో తేలుకుంచిలో కార్యక్రమం నిర్వహించారు. బెల్లుపడ 12, 13, 14 మరియు 15 వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండపల్లి, భవానీపురంలో సర్పంచ్ పిట్ట శశిరేఖ, పిట్ట మామయ్య పాల్గొన్నారు. 16వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య కార్యక్రమాని ్న ప్రారంభించారు. 11వవార్డులో కౌన్సిలర్ ఆశి లీలారాణి అంగన్వాడీ కార్యకర్తలు జయలక్ష్మి పట్నాయక్, శ్రీదేవి, శ్రీనివాస్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

# మనోబంధు సేవలు నిరుపమానం

ఇచ్ఛాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త



స్థానిక రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి మనోబంధు అనే సంస్థను ఏర్పాటు చేశారు. రోడ్లపై అనాధలుగా సంచరించే మానసిక రోగులకు సపర్యలు చేసి ప్రాథమిక చికిత్స అందించి అనంతరం విశాఖపట్నం మెంటల్ హాస్పిటల్‌కు తరలించే ఉద్దేశ్యంతో చేపట్టిన సేవలు నిరుపమానంగా నిలుస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో ఉన్న మానసిక రోగులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి నిబంధనల ప్రకారం విశాఖపట్నం హాస్పిటల్‌కు తరలిస్తున్నారు. ఇప్పటికే చాలా మందిని తరలించగా తాజాగా మరో ముగ్గురిని తీసుకు వెళ్లారు. సాధారణంగా రోడ్లపై ఉండే యాచకులకు, సాధువులకు ఎవరైనా భోజనం పెట్టి సపర్యలు చేస్తారు. కాని మానసిక రోగులకు దూరంగా ఉంటారు. వారి ఏ క్షణాన ఎలా ప్రవర్తిస్తారో తెలియక భయపడుతుంటారు. అటువంటి వారి పట్ల ఉదాసీన వైఖరి ప్రదర్శించి వారికి సేవలందించడం పట్ల లోకేశ్వరరావురెడ్డి సేవలను అందరూ కొనియాడుతున్నారు. నియోజకవర్గంలో తమ సంస్థ సేవలు మరింత విస్తృతపరుస్తున్నట్లు చెప్పారు.

# బాహుదా శాశ్వత వంతెన నిర్మాణం పూర్తి చేయండి

ఇచ్ఛాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త



బాహుదానదిపై కూలిన వంతెన స్థానంలో పక్కనే మరో కొత్త వంతెనను పూర్తిస్థాయిలో శాశ్వతంగా నిర్మించాలని సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థికపర ఆమోదం కోసం సంబంధిత శాఖకు పంపినట్లు తెలిపారని చెప్పారు. అలాగే పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ చీఫ్ బాలునాయక్‌ను కలిసి విశ్వసముద్ర ఇంజనీర్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ మేరకు పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఇప్పటికే 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బాహుదా వంతెన నిర్మాణానికి సాంకేతిక పరిపాలన పర ఆమోదం లభించినట్లు చెప్పారు.

# ఎంఎల్‌సి నర్తుకు రాజకీయ సేవలతోనే గుర్తింపు

### జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు



కవిటి,ఆగష్టు 2ప్రభాతవార్త:

ఎంఎల్‌సి నర్తు రామారావుకు రాజకీయ సేవలతోనే ఎనలేని గుర్తింపు వచ్చిందని ప్రజల్లోను ప్రభుత్వ పరంగా ముఖ్యముగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గుర్తింపు నిచ్చారని ఆయన రాజకీయ సేవలు అమోఘం అద్భుతం అంటూ జిల్లాపరిషత్ చైర్మన్ పిరియా విజయ సాయిరాజులు అన్నారు. ఈమేరకు బుధవారంనాడు మండలం వరకపంచాయితీ నర్తుపుట్టుగ గ్రామములో ఎంఎల్‌సి నర్తు రామారావు చామంతి దంపతులకు, జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులకు ఘనంగా సన్మానించే కార్యక్రమము జరిగింది. ఈ సందర్భముగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన విజయసాయిరాజు మాట్లాడుతూ వైసిపిపార్టీకి నర్తు రామారావు అందించిన సేవలు వెలకట్టలేనిదని అలానే ఆయన జీవితం ప్రజలకు అంకితం చేసారని ఆయన పార్టీకి కంకణ బద్దుడై పార్టీ విజయమే తమ విజయంగా బావిస్తారని ఘంటాపథంగా తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్, కంచిలి జెడ్‌పిటిసి ఇప్పిలి క్రిష్ణారావు, సర్పంచ్‌లు బద్రి ప్రకాష్, వరక సర ్పంచ్ ప్రతినిధి శ్రీకాంత్‌పురియా, వైసిపినేతలు నర్తు శివాజీ, బెందు జగదీష్, దట్టి అజయ్, లక్ష్మణరావు, లచ ్చయ్య, గ్రామపెద్దలు వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు.

# మంత్రి సారధ్యంలో అభివృద్ధి చెందుతున్న ఉద్దానం : ఎంపీపీ దానయ్య

మందస, ఆగస్టు 2 ప్రభాతవార్త



మందస మండలం దున్నవూరు పంచాయతీ చిన్న దున్నవూరు గ్రామంలో 4 లక్షల రూపాయల గడపగడపకు మన ప్రభుత్వం నిధులు ద్వారా బస్‌షెల్టర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య శంకుస్థాపన చేశారు. ఇప్పటికే దున్నవూరు పంచాయతీకి సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లీనిక్, రట్టి నుంచి బారువ వరకు తారురోడ్డు నిర్మాణం, రక్షణ గోడలు ఇలా కోట్ల రూపాయలు నిధులతో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని సర్పంచ్ తిమ్మల కృష్ణారావు, ఎంపీటీసీ తెప్పల ఉమాపతి సంతోషం వ్యక్తం చేశారు. దీన్ని చూసి ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ గత నాలుగేళ్లలో ఒక్కరోజు కూడా దున్నవూరు పంచాయతీలో అడుగు పెట్టలేదు. చిన్నదున్నవూరు గ్రామ ప్రజల చిరకాల వాంఛ బస్‌షెల్టర్‌ని మంజూరు చేసిన మంత్రి అప్పలరాజుకి ప్రజలందరు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆదినారాయణ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పురుషోత్తం, కె.కోదండరావు, బత్తిని ఖగేష్, పోతయ్య, గిరి, మహిళలు పాల్గొన్నారు.

# వరుసగా నాలుగోసారి పిఎసిఎస్ అధ్యక్ష పదవి చేపట్టిన 'చింతాడ'



కొత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

కొత్తూరు ప్రాథమిక సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షులుగా మండలంలోని గులివిందలపేటకు చెందిన చింతాడ సూర్యనారాయణ వరుసగా నాలుగోసారి దక్కించుకున్నారు. ఇదే విషయమై ఆయన స్థానిక విలేకర్లకు ప్రకటనలో పేర్కొన్నారు. వరుసగా నాలుగోసారి అధ్యక్షులుగా పదవీ స్వీకరణకు ప్రధాన కారకులు పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతమ్మకు బుధవారం చింతాడ సూర్యనారాయణ ఆమెకు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువ కప్పి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నమ్మకంతో నాలుగోసారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మకు చింతాడ మాటిస్తూ మండలంలో శక్తివంచన లేకుండా రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలుపుతూ ఆమెకు మరోమారు అభినందనలు తెలిపారు. చింతాడ ఎంపిక పట్ల మండలంలో పలువురు వైకాపా నేతలు రైతుల నుంచి పెద్దఎత్తున అభినందనలు వెల్లువెత్తాయి.

# జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 147వ జయంతి

పాతపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త



పాతపట్నంలో కెజీబివి కళాశాల ప్రిన్సిపాల్ అరుణనాయుడు అధ్యక్షతన పాతపట్నంకు చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారసెల్లి రామరాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 147వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సంద్భంగా అరుణనాయుడు, రామరాజులు మాట్లాడుతూ పింగళి వెంకయ్య 1876 ఆగస్టు 2వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం దగ్గరలో గల భట్ల పెనుమర్రులో జన్మించారని, ఒక జాతికి, ఆ జాతి నిర్వహించే ఉద్యమానికి ఒక పతాకం అవసరమన్న గొప్ప వాస్తవం వెంకయ్యకు 1906లోనే కలిగిందని అనవచ్చు. పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను 1947 జనవరి 22న తేదీన భారత రాజ్యాంగ సభ ఆమోదించిందని, ఈ జాతీయ పతాకాన్ని 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎగురవేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.సుధారాణి, జె.అన్నపూర్ణ, ఎస్.జయమ్మ, జి.రేణుక, ఎన్.లక్ష్మి, జై.హరికుమారి, జి.అప్పమ్మ, వి.అమరావతి, ఎస్.స్వాతి, ఎస్.సుగుణావళి విద్యార్థులు పాల్గొన్నారు.

3-8Pg 9cheli :Layout 1 1/1/02 6:30 AM Page 1



# తల్లిపాలు బిడ్డకు అమృతం



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం.. సకల పోషకాల మిళిత మైన ఈ పాలు పసిపిల్లల్ని బాలారిష్టాల నుంచి రక్షించడంలో తోడ్పడతాయి. అయితే కొంతమంది తల్లులు ఉద్యోగం, ఇతర కారణాల రీత్యా చంటి పిల్లలకు పాలివ్వడం కొన్ని నెలల్లోనే ఆపేసి డబ్బా పాలను ఆశ్రయి స్తుంటారు. ఇది ఆరోగ్యపరంగా అటు బిడ్డకు, ఇటు తల్లికి మంచిది కాదు. అందుకే బిడ్డకు తల్లిపాల ఆవశ్యకత గురించి మహిళల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఏటా ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయి. ఈ క్రమంలో తల్లిపాల వల్ల పిల్లలకు, పాలివ్వడం వల్ల తల్లికి కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

**బిడ్డకు కలిగే ప్రయోజనాలివే..** ఎంతో తాజాగా... ఏ వయసు వారైనా సరే.. ఆహార పదార్థాలు ఎంత తాజాగా తీసుకుంటే అంత ఆరోగ్యంగా ఉంటారు. ఇది పసిపిల్లలకూ వర్తిస్తుంది. తల్లిపాలు బిడ్డకు ఎప్పటికప్పుడు తాజాగా, వారికి కావాల్సిన ఉష్ణోగ్రత వద్ద లభిస్తాయి. అంతేకాదు. వాటిలో ఎలాంటి హానికరమైన సూక్ష్మక్రిములు ఉండవు. కాబట్టి తల్లిపాలు తాగడం వల్ల పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుగుతారు.

**జీర్ణవ్యవస్థ పదిలం ....** బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత నాలుగైదు రోజుల వరకూ తల్లి వక్షోజాల్లో ఉత్పత్తయ్యే పాలను ముర్రు పాలు అంటారు. ఇవి పాపాయికి ఎలాంటి అలర్జీ, ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయి. అలాగే ఈ పాలు బిడ్డ జీర్ణవ్యవస్థకు ఎలాంటి హాని కలగకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కాబట్టి పాపాయికి ఈ పాలు పట్టించడం వారి ఆరోగ్యానికి, ఎదుగుదలకు చాలా అవసరం.

**అపార తెలివితేటలు...** తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల మెదడు చురుగ్గాపనిచేస్తుందని అలాంటి వారు చదువులో బాగా రాణిస్తారని పలు పరిశోధనల్లో వెల్లడైంది. కాబట్టి పిల్లలు బాగా చదవాలన్నా భవిష్యత్తులో అభివృద్ధి సాధించాలన్నా పుట్టిన పాపాయికి కొన్ని నెలల తల్లిపాలను అందించడం తప్పనిసరి.

**పోషకాల ఖజానా....** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. ఈ పాలలో విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు, కార్బొహైడేట్లు.. వంటి ఎన్నో పోషకాలతో పాలు పాపాయి శరీరానికి అవసరమైన కొవ్వులు కూడా పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తోడ్పడతాయి. అలాగే తల్లిపాలు సులభంగా జీర్ణమవడంతో పిల్లలకు మలబద్ధకం, జీర్ణసంబంధిత సమస్యలు ఎదురుకాకుండా జాగ్రత్త పడచ్చు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా..



**వయసుకు తగ్గ బరువు...** ఎదిగే బిడ్డ వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడ డంలోనూ తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయి. కేవలం ఇప్పుడే కాదు. పెద్దయ్యాక కూడా అధిక బరువు స్థూలకాయం.. వంటి సమస్యల బారిన పడకుండా కూడా కాపాడతాయి.

**ఆర్నెళ్ల తర్వాత కూడా...** బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం. ఆరు నెలలు దాటిన తర్వాత చాలామందిపిల్లలకు ఘనాహారం ఇస్తుంటారు. ఈ క్రమంలో తల్లిపాలు ఇవ్వడం ఆపేస్తుంటారు. ఫలితంగా పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందకుండా పోయే అవకాశం ఉంది. కాబట్టి ఆరు నెలలు దాటిన తర్వాత కూడా పిల్లలకు ఘనాహారంతోపాటు మధ్యమధ్యలో తల్లిపాలు కూడా ఇవ్వడం మంచిది కనీసం సంవత్సరం వరకైనా వీటిని కొనసాగించడం తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరం.

**దృఢమయ్యే అనుబంధం..** తల్లి బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లీబిడ్డలిద్దరి మధ్య ఉండే బంధం మరింత దృఢమవుతుందని చెబుతున్నారు. నిపుణులు. పిల్లలు తల్లిపాలు తాగుతున్న క్రమంలో తల్లిప్రేమ, ఆప్యాయతను చవిచూస్తారు. అలాగే తల్లిఒడిని మించిన సురక్షితమైన ప్రదేశం మరెక్కడా లేదనే భావన వారిలో కలుగుతుంది. ఈ భావాలన్నీ పిల్లలకు తల్లిపై, తల్లికి పిల్లలపై ఉండే ప్రేమను మరింతగా పెంచి వారిద్దరి మధ్య బంధాన్ని పటిష్ఠం చేస్తాయి.

**ప్రయోజనాలు మరెన్నో...** తల్లిపాలు తాగడం వల్ల క్యాన్సర్లు, గుండె సంబంధిత సమస్యల ముప్పు చాలావరకు తగ్గుతుందనేది నిపుణుల అభిప్రాయం. . తల్లిపాలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచడంలోకీలక పాత్ర పోషిస్తాయి. తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల శరీరంపై అన్ని రకాల వ్యాక్సిన్లు బాగా జీవిచేస్తాయని కొద్ది పరిశోధనల్లో వెల్లడైంది. తల్లిపాలు తాగిన పిల్లలకు పెరిగి పెద్దయ్యాక మధుమేహం బారిన పడే ముప్పు తక్కువేనంటున్నారు కొన్ని అధ్యయనాలు.

**తల్లికీ ఎంతో మంచిది....** తల్లిపాలు తాగడం వల్ల పాపాయికే కాదు. పాలిచ్చే తల్లికీ ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అవేమిటంటే...

- బిడ్డ రొమ్ము పుట్టినప్పుడు తల్లి మెదడు నుంచి సంకేతాలు వెలువడి. ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలవుతుంది ఆది పాలు పడడానికి కాకుండా గర్భాశయం త్వరగా సంకోచించడానికి దోహదం చేస్తుంది. దీంతో కాన్పు తర్వాత రక్తస్రావమూ తగ్గుతుంది ఎందుకంటే మాతృ మరణాల్లో చాలావరకు రక్తస్రావం అగకపోవడమే ప్రధాన కారణం.
- కాన్పు తర్వాత ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన కుంగుబాటు.. వంటివి బిడ్డకు పాల్విడం వల్ల తగ్గుముఖం పడతాయి.
- బిడ్డకు పాలివ్వడం వల్ల ప్రెగ్నెన్సీలో పెరిగిన బరువును సైతం సులభంగా తగ్గచ్చు. అదెలాగంటే పాపాయికి పాలు పట్టే క్రమంలో తల్లి శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా ఖర్చవుతాయి. తద్వారా తల్లులు ఈజీగా బరువు తగ్గేయచ్చు.
- పాలు పట్టడం వల్ల తల్లి మధుమేహం, అధిక రక్తపోటు బారిన పడే అవకాశం చాలావరకు తగ్గుతుంది.
- పాలివ్వడం వల్ల నిద్ర కూడా హాయిగా పడుతుంది. చక్కటి మానసిక ఆరోగ్యానికీ, భావోద్వేగాల నియంత్రణకూ ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.
- బుజ్జాయికి పాలు పడుతున్నప్పుడు నెలసరి కాస్త ఆలస్యంగా వస్తుంది. తద్వారా ఆ వెంటనే గర్భం ధరించే అవకాశమూ చాలావరకు తగ్గుతుంది.
- బిడ్డకు పాలిచ్చే మహిళలకు రొమ్ము క్యాన్సర్/ గర్భాశయ కేన్సర్ ముప్పు తక్కువని, గుండె జబ్బులు, ఎముకలు గుల్లబారే అవకాశం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ❑



# మిస్ టీన్ విజేతగా యశస్విని

ఎలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామానికి చెందిన పండూరి యశస్విని మిస్ టీఎన్ ఆంధ్రప్రదేశ్ టైటిల్ సాధించింది. స్టార్ ఆంధ్రప్రదేశ్ 2023 ఫ్యాషన్ షో గ్రాండ్ ఫినాలేకు రెండు విభాగాల్లో రాష్ట్రవ్యాప్తంగా 68 మంది మహిళలు, చిన్నారులు హాజరయ్యారు. వీరిలో ఫైనల్‌కు చేరిన వారి మధ్య ఉత్సాహభరితంగా సాగిన పోటీలో స్టార్ ఆంధ్రప్రదేశ్ విభాగంలో యశస్విని విజేతగా నిలిచింది. ముఖ్య అతిథులుగా బిగ్‌బాస్ ఫేమ్ అనిల్ రాథోడ్, న్యాయ నిర్ణేతగా మిస్టర్ ఒలింపియా అరుణ్‌పాల్, మిస్ ఇండియా 2022 సంతోషిని హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. స్టార్ ఆంధ్రప్రదేశ్ సీజన్ పోటీల్లో 5వేల మంది అడిషన్స్‌లో పాల్గొన్నారు. వీరిలో 68 మంది మాత్రమే ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తన కుమార్తె విజయంపై యశస్విని తండ్రి పండూరి గోవిందరావు హర్షం వ్యక్తం చేశారు. ❑

# అందమైన నల్లపూసలకీ బిళ్లల కళ

పక్కబిళ్లతో వచ్చిన మంగళసూత్రాల చెయిన్లపై మన ఆడాళ్లు ఎంతలా మనసు పారేసుకున్నారో కదా! హిట్టయిన ఈ ట్రెండ్‌తో మరోసారి మగువల మనసు దోచుకోవాలనుకున్నారు తయారీదారులు. అందుకే నల్లపూసలతో జత చేసేశారిలా.. ఈ జోడి మీకెలా తోచింది మరి.















# కోకోనట్ ఖీర్



కావలసినవి : చిక్కటి పాలు–2 కప్పులు (కాచి, చల్లార్చుకోవాలి) కొబ్బరి బొండాం మీగడ–అరక కప్పు( ఇందులో కాచి చల్లార్చిన పాలలోంచి పావు కప్పు పాలు కలిపి, మిక్సీ పట్టుకోవాలి) కొబ్బరు కోరు – 1 కప్పు, నెయ్యి–2 టేబుల్ స్పూన్లు, పంచదార – పావు కప్పు. ఏలకులపొడి- పావు కప్పు, ఏలకులపొడి – టీ స్పూన్, ఫుడ్‌కలర్ –కొద్దిగా (అభిరుచిని బట్టి), జీడిపప్పు ముక్కలు, పిస్తా ముక్కలు, కిస్మిస్–గార్నిష్‌కి సరిపడా (అభిరుచిని బట్టి, నచ్చినవి మరిన్ని కలుపుకోవచ్చు. అయితే అన్నిటినీ నేతిలో దోరగా వేయించుకోవాలి)

**తయారీ విధానం :** ముందుగా నేతిలో కొబ్బరి కోరు వేసుకుని గరిటెతో దోరగా వేయించుకుని.. అందులో పంచదార వేసుకుని తిప్పుతూ ఉండాలి. పంచదార పూర్తిగా కరిగిన అనంతరం పాలు, కొబ్బరి మీగడ మిశ్రమం వేసుకుని దగ్గరపడేవరకూ తిప్పుతూ ఉండాలి. అభిరుచిని బట్టి ఫుడ్ కలర్ వేసుకుని, ఒకసారి కలిపి, చివరిగా ఏలకుల పొడి నేతిలో వేయించి పెట్టుకున్న డ్రైఫ్రూట్స్ ముక్కలు వేసుకుని బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేసుకుని వేడి వేడిగా ఉన్నప్పుడే నచ్చిన విధంగా సర్వ్ చేసుకోవచ్చు. ❑

# సౌందర్యానికి చిట్కాలు



అందంగా కనిపించాలని.. దొరికిన సౌందర్య ఉత్పత్తులన్నీ వాడటం వల్ల వాటిలోని రసాయనాలు హాని చేసే ప్రమాదం ఉంది. బదులుగా ఇంటి చిట్కాలను పాటిస్తే అందమూ ఆరోగ్యమూ మీ సొంతమవుతాయి.

- పాల మీగడలో రెండు చుక్కల నిమ్మ రసం కలిపి స్నానానికి వెళ్లే ముందు రాసుకోవాలి. కాసేపయ్యాక కాస్త పెసర పిండిలో గులాబీ నీళ్లు కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టుకుని స్నానం చేస్తే.. మచ్చలు, మొటిమలు వంటివి తగ్గి ముఖం కాంతులీనుతుంది.
- కీరదోస, నిమ్మరసాన్ని సమపాళ్లలో తీసుకుని చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ఉదయాన్నే ముఖానికి రాసుకుని పదిహేను నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే క్రమంగా చర్మఛాయ మెరుగుపడుతుంది.
- రెండు చెంచాల నిమ్మరసంలో చెంచా తేనె, గుడ్డులోని తెల్లసొన వేసి బాగా గిలకొట్టాలి. దీన్ని ముఖం, మెడ, చేతులకు రాసుకుంటే.. నలుపు తగ్గు తుంది. చర్మం బిగుతుగా మారుతుంది.
- చుండ్రు ఇబ్బంది పెడుతున్నప్పుడు నిమ్మరసంలో రెండు చుక్కల ఆలివ్ నూనె కలిపి తలకు పట్టించి మర్దన చేయాలి. ఆపై ఆవిరి పట్టి గాఢత తక్కుగా ఉండే షాంపూతో తలస్నాం చేస్తే సరి. వెంట్రుకలు నిగనిగలాడతాయి. సమస్య దూరమవుతుంది. ❑

## చెలి చిట్కా

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# కౌన్సెలింగ్ చేయించడం మంచిది



డాక్టర్ ఎన్.బి.సుధాకరరెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయి విచిత్రంగా ప్రవర్తిస్తోంది. పదవ తరగతిలో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించింది. అయితే ఇప్పుడు యే కాలేజీ నచ్చలేదని మొండికి వేస్తున్నది. మా మండల కేంద్రంలో ఉన్న ఒక ప్రైవేటు జూనియర్ కాలేజీలో అయితేనే చదువుతానని పట్టుపడుతున్నది. ఇక్కడే చదివి ఐఐటిలో సీటు తెచ్చుకుంటానని చెపుతున్నది. బలవంతంగా బయట చదివించే ప్రయత్నం చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని బెదరిస్తోంది. మా అమ్మాయి ఆరునుంచి పదవతరగతి వరకు ప్రభుత్వం నిర్వహించే ఆదర్శ పాఠశాలలో చదివింది పదవతరగతిలో జిల్లాలో మొదటి స్థానం తెచ్చుకున్నది. దీనితో జిల్లా కలెక్టరు కూడ ప్రభుత్వం తరపున 50 వేలు బహుమతిగా ఇచ్చారు. ఇంకా చాల సంస్థలు సన్మానం చేశారు. దీంతో రాష్ట్ర స్థాయిలో పేరున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాము. అయితే వారం రోజులు కూడ అక్కడ ఉండలేక తిరిగి వచ్చేసింది. పోనీలే అనుకుని మాకు దగ్గరలోని పట్టణంలోఉన్న పేరున్న విద్యాసంస్థలో చేర్పించాము. అక్కడి నుంచి రెండో రోజే వచ్చేసింది. ఎంత బ్రతిమిలాడినా అక్కడ చదవనని మొండికేసింది. కారణం అడిగితే ఆ కాలేజీలో లెక్చరరు సరిగా పాఠాలు చెప్పరని చెప్పింది. అలాగే హాస్టల్లో ఉన్న విద్యార్థులు ఎవరి లోకంలో వారు ఉన్నారని, తాను వారితో కలిసి ఉండలేనని చెప్పింది. తరువాత మరొక ప్రైవేటు జూనియర్ కళాశాలలో చేర్పిస్తే మూడు రోజులకే ఇంటికి వచ్చేసింది. ఇంటి నుంచి రోజు వెళ్ళ రావడానికి వేలుగా ఉన్న మా మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో చదువుతానని అంటోంది. అక్కడ సరైన వసతులు లేవు. మంచి లెక్చరర్లు కూడ లేరంటే తాను స్వయంగా చదువుకుని ఐఐటిలో సీటు సంపాదించుకుంటానని చెపుతున్నది. లెక్చరర్లు చెప్పి చదివిస్తేనే ర్యాంకులు రావడం కష్టం కదా? అలాంటిది స్వంతంగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవడం కష్టం కదా అంటే వితండవాదం చేస్తున్నది. తాను ఏకలవ్యునిలాగా చదివి ర్యాంకులు సాధిస్తానంటున్నది. ఎవరు ఎన్ని చెప్పినా వినడం లేదు. ఈ నెల రోజుల్లో రెండు కిలోల బరువు తగ్గింది ఇప్పుడు ఆమె బరువు 37 కిలోలు ఉంది. రుతుక్రమంలో సమస్యలు ఉన్నాయి. అనవసరంగా భయపడుతున్నది. ఏదో గ్రహదోషం ఉంటుందని భావించి శాంతి చేయించాము అయినా ఆమెలో మార్పు రాలేదు. ఈ దశలో మాకు తెలిసిన ఒక లెక్చరరు సైకాలజిస్టుకు చూపమన్నారు. ఆ మాటవిని తనకు మానసిక సమస్యలు ఏవీ లేవని, అలా లోపంఉంటే జిల్లాలో మొదటిస్థానం ఎలా వస్తుందని అంటున్నది. ఆమె అభిప్రాయం నిజమే కదా అనిపిస్తున్నది. మానసిక సమస్యలు ఉన్నవారు చదువులో వెనుక బడతారని విన్నాను. ప్రథమ శ్రేణి విద్యార్థిలో కూడ మానసిక సమస్యలు ఉంటాయి అంటే నమ్మలేకపోతున్నాము. ఈ పరిస్థితులలో ఏమి చేస్తే మంచిదో సరైన సలహా ఇవ్వండి .


- ఒక సోదరి, ఏపి

**జవాబు :** అమ్మా! మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మాయి అనవసరమైన భయం, ఆందోళనకు గురవుతున్నదని భావించక తప్పదు. ఆమె ఎక్కడా ఉండలేక పోతున్నది. బరువు తగ్గింది. రుతుక్రమంలో తేడాలు ఉన్నాయి. ఈ ప్రాథమిక అంశాలను విశ్లేషిస్తే ఆమెలో హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి, భయం, ఆందోళన ఉందని భావించక తపపదు. ఆమె మంచి విద్యార్థి అనడంలో సందేహం లేదు. జిల్లాలో మొదటి ర్యాంకు తెచ్చుకున్న ఆమెలాంటి చాలమంది చదివే కాలేజిలో చదవడానికి భయపడుతుండవచ్చు. ఇప్పుడు తనకంటే బాగా చదివేవారు, తనతో సమానమైన వారితో పోటీపడవలసి ఉంటుందన్న సంకోచం ఆమెను భయానికి గుర్తి చేస్తుండవచ్చు. అందరు బాగ చదివే పిల్లలతో పోటీపడి ప్రథమ శ్రేణిలో నిలవడం కష్టమని ఆమె భావిస్తుండ వచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతానికి చెందిన తాను చాల డబ్బున్న పిల్లల మధ్య ఉండటానికి సంకోచిస్తుండవచ్చు. వారితో సమానంగా బట్టలు, డబ్బు లేదన్న అంశం ఆత్మన్యూనతకు దారితీసి ఉండవచ్చు. ఆమె నిద్రాహారాలు తగ్గించి రాత్రి పగలు కష్టపడి చదివి ర్యాంకు తెచ్చుకుని ఉంటుంది. దీనివల్ల ఆమెలో దీర్ఘకాలిక ఒత్తిడి కొనసాగి డిప్రెషన్‌కు దారితీసి ఉండవచ్చు. ఇవన్నీ కలిసి ఆమెలో పోటీ నుంచి తప్పుకునే మానసిక స్థితిని కల్పించి వుండవచ్చు. క్రీడాకారులుకూడ కొంతమంది క్లిష్టమైన సమయాలలో ఇలా వ్యవహరిస్తుంటారు. ఇలాంటి సమస్యను 'విత్ డ్రాయల్ సింద్రోమ్' అంటారు. అంటే ఉపసంహరించుకోవడం లేదా వెనుదిరిగి పారిపోయే మానసిక లక్షణం అన్నమాట. కాబట్టి అనుభవం ఉన్న సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించడం, ఉత్తమం. సైకాలజిస్టు అనునయంతో అన్ని విషయాలు రాబట్టి, విశ్లేషించి సమస్యలను తెలుసుకుంటారు. తగిన విధంగా మానసిక చికిత్స అందిస్తారు. ఆమెలో ఉన్న అనవసర భయాలను తొలగించి ఆత్మవిశ్వాసం కలిగిస్తారు. ఇక మీరు భావించినట్టు మంచి మార్కులు తెచ్చుకునే వారిలో మానసిక సమస్యలు ఉండవని భావించడం పొరపాటు. తెలివి తేటలు, మేథస్సుకు మానసిక సమస్యలకు సంబంధం లేదు. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు కూడ, డిప్రెషన్‌కు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. కాబట్టి తక్షణం ఆమెకు కౌన్సెలింగ్ చేయించండి. కొద్ది రోజులు ఆలస్యమైనప్పటికి మానసికంగా కోలుకున్న తరువాత కాలేజీకి పంపండి. లేదా ఐఐటి లాంటి పెద్దలక్ష్యం పెట్టుకోకుండా మీ మండలంలోని కాలేజికి పంపండి. అయినా కౌన్సెలింగ్ తప్పనిసరి అని గుర్తించండి. ❑

వ్యధ

# కూలీ రెండు రూపాయలు

ఆధ్యాత్మికం



**సాయి సచ్చరితలోకనబడే** పేరు వామన్ గోండ్‌కర్. సాయిబాబా భిక్ష స్వీకరించిన ఐదు గృహాలలో ఒకటి. ఈయన గృహంలోనేరాధాకృష్ణమాయి కొంతకాలం నివసించింది. ఆమె అనేక సాయి మహిమలను ఈ గృహంలోనే చూపించింది. సాయిబాబా భిక్ష చేసే ఈ గృహం ద్వారా కొన్ని విశేషాలను గ్రహించవచ్చును. సాయిబాబా ఈ గృహాన్ని ఒక వైపు నుంచి ఎక్కి రెండవ వైపు నుంచి దిగాడు నిచ్చేన ద్వారా. అందువలన రాధాకృష్ణమాయికి జ్వరం తగ్గటం సాయి మహిమగా పేర్కొంటారు. ఇది ఒక వింత మార్గము,జలుబ్బును నయం చేసేందుకు. గృహాన్ని ఎక్కటం, దిగటం ఒక నిచ్చెన ద్వారా చేశాడు సాయి. ఆ నిచ్చెన తెచ్చిన వ్యక్తికి అణానో, బేడో ఇవ్వక రెండు రూపాయలు ఇవ్వటం అందరినీ ఆశ్చర్య పరచింది. సాయి చెప్పారు 'సేవను ఉచితంగా ఎవరూ పొందరాదు. కష్టమునకు తగిన ప్రతిఫలాన్ని ఇవ్వాలి. ఇక్కడ తగిన ప్రతి ఫలము లేదా కూలీ అంటే, సేవ చేయించుకున్నవాడు ఆ సేవకు ఇవ్వ గలిగిన దానికంటే కొంచెం ఎక్కువగానే అనుకోవాలి. ఆ రెండు రూపాయల విషయంలోని అసలు రహస్యాన్ని శ్రీ శివనేశన్ స్వామి గారు తెలిపారు. ఆ నిచ్చెన తెచ్చినది వెంకూ షింపే కాంబ్లేకర్. అతనికి సంతానం లేదు. సాయి ఇచ్చిన రెండు రూపాయలను మహా ప్రసాదంగా స్వీకరించాడు. వాటిని పూజా మందిరంలో పెట్టుకుని పూజించాడు. రెండు రూపాయలు ఇద్దరి కుమారులకు ప్రతీక కాబోలు. ఇరువురు పుత్రులు జన్మించారు వెంకూషింపే కాంబ్లేకర్‌కే. అతని కోర్కె అలా తీర్చారు గోండ్కర్ గృహం ముందు రెండు రూపాయ లిచ్చి. సాయిబా కష్టానికి తగిన కూలీ నివ్వటమే గాక కాంబ్లేకర్ కోరుకున్ననను అతని ఇచ్చను నెరవేర్చాడు. ఈ సంఘటన జరిగింది వామన్ గోండ్కర్ ఇంటి వద్ద.

గోండ్కర్ షిరిడీలో భూస్వామి. అతనే లెండీ బాగ్‌ను మారేశ్వర్ ప్రధాన్‌కు విక్రయించాడు సాయి బాబా కోసం. ప్రధాన్ దానిని సంస్థానానికి సమర్పిం చాడు. వామన్ గోండ్కర్ 15 మార్చి 1964న సమాధి చెందాడు. వామన్ గోండ్కన్ వలె సాయికి సేవ చేస్తూ భక్తులకు సహాయ పడుదుము గాక.

- యం.పి.సాయినాథ్

## గ్రంథాలయంలో పింగళి జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త



సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో మన జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా పింగళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్, లైబ్రేరియన్ కె.రామకృష్ణ, రీడర్స్ పాపారావు, నారాయణ, ఉమా, భీమారావు, వంశీ, ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి దాసురాజు విరాళం

సంతబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్ప స్వామి వారి ఆలయానికి మరువాడ సర్పంచ్, సామాజిక కార్యకర్త సూరాడ దాసురాజు విరాళం అందించారు. భక్తులు సహకారంతో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి తన వంతు సాయంగా 10వేల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో అప్పిని వెంకటేష్, గున్న కృష్ణ, పట్నాన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు

నందిగాం, ఆగస్టు 2 ప్రభాతవార్త



నందిగాం అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో నందిగాం సర్పంచ్ జడ్యాడ రమణమ్మ, ఎంపీటీసీ అంబోడి విష్ణులు పాల్గొన్నారు. ఎసిడిపిఓ బి.ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ వై.శారదాభాయి, మహిళా పోలీసులు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి తాగునీరు కల్పనే ధ్యేయం

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకే జలజీవన్ పథకం అమలు యొక్క ఉద్దేశ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం పొందూరు మండలంలో సుమారు 54 లక్షల నిధులతో రాపాక పంచాయతీ పరిధిలోని వావిలిపల్లిపేట గ్రామంలో సుమారు 75 లక్షల నిధులతో నందివాడ గ్రామంలో మరియు సుమారు 69లక్షలు నిధులతో నరసాపురం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి సభాపతి తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. అదే విధంగా త్రాగునీటి అవసరాన్ని గుర్తించి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటిసి లోలుగు కాంతారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల టౌన్ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, గాడు నాగరాజు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బడాన సునీల్, వైస్ ఎంపీపీ వందన వెంకటరావు, స్థానిక సర్పంచ్‌లు కొంచాడ గిరి, మజ్జి శైలజ, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మాత, శిశు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి

సంతబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త



అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించి వారి సంక్షేమం కోసం పాటు పడడమే ప్రభుత్వ ధ్యేయం అని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి అన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా బుధవారం సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టెక్కలి సీడీపీఓ హైమావి ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు, బాలింతలకు పది రకాల కిట్లు పంపిణీ చేశారు. అలాగే మండలంలో బోరుభద్ర, నౌపడ, డీజీపురం, సెలగపేట, భావనపాడు తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోషణ అందుకున్న మహిళలు తీసుకోవల్సిన జాగ్రత్తలు సీడీపీఓ సూపర్‌వైజర్‌లు వివరించారు. ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎసిడిపిఓ రూపలత, సంతబొమ్మాళి సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, ఎంపీటీసీ దూబ, అంగన్వాడీ సూపర్‌వైజర్లు రమాకుమారి, పద్మలత, అంగన్వాడీ కార్యకర్తలు, పలువురు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## బాలింతలకు, గర్భవతులకు మేలు చేకూర్చే వైఎస్సార్ సంపూర్ణ పోషణ

### తొగరాం గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం

ఆమదాలవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త



తల్లిబిడ్డ ఆయురారోగ్యంగా ఉండేందుకు బాలింతలకు, గర్భవతులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ఆలంబనగా నిలుస్తుందని తొగరాం గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం అన్నారు. బుధవారం నియోజకవర్గానికి చెందిన పలువురు బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం గర్భవతులు, బాలింతలు మరియు 6 నుంచి 72 నెలల పిల్లల కొరకు ఉపయుక్తకరంగా నిలుస్తుందని అన్నారు. ఈ పథకం ప్రకారం గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు ప్రత్యేక పోషకాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పిల్లల్లో రక్తహీనతను మరియు పోషకాహార లోపాన్ని నివారించడమే ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ పాలు, గుడ్లు, కేంద్రం వద్దనే ఆహారం అందించడంతో పాటు ఐరన్ మాత్రలు మరియు కాల్షియం మాత్రలు అందజేశారు. అంగన్వాడీ సెంటర్‌లో అందించే సేవలతో పాటు వారి ఇంటి దగ్గర తక్కువ ధరతో అధిక పోషకాలు అందించే ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా వారి పోషక లోపాన్ని రక్తహీనతను పూర్తిగా తగ్గించవచ్చునని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## షో, ఫ్యామిలీ నెం.1 6న ప్రారంభం

ఎచ్చెర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త

తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ కుటుంబాలతో కలిసి సందడి చేయనున్న షో ఫ్యామిలీ నెం.1 ఆగస్టు 6న ప్రారంభమై ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు జీ తెలుగు ఛానల్‌లో ప్రసారం అవుతుందని మీడియా ప్రతినిధి తెలిపారు. యాంకర్ రవి, రోహిణి హోస్ట్ చేయనున్న ఈ షోలో 8 మంది సెలబ్రిటీ కుటుంబాలు పాల్గొననున్నాయని, అన్ని కుటుంబాలు ఆసక్తికరమైన పేర్లతో ఈ షోలో పోటీదారులుగా అలరించేందుకు సిద్ధమయ్యాయి.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు


పలాస, ఆగస్టు 2 ప్రభాతవార్త



తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల కాశీబుగ్గ ఐసిడిఎస్ పరిధిలో గల అంగన్వాడీ సెంటర్‌లలో గర్భిణీ స్త్రీలకు మహిళలు, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు చేతుల మీదుగా వైఎస్సార్ కిట్లును గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, కమిషనర్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, ఐసిడిఎస్ పిఓ శర్వాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లత, పి.గంగమ్మ, ఎస్.సరస్వతి, ధనలక్ష్మి, అరుణ, సునీతలు పాల్గొన్నారు.

## ఆమదాలవలస వైకాపా నాయకుల్లో వర్గపోరు

ఆమదాలవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త



ఆమదాలవలస వైకాపా నాయకుల్లో వర్గపోరు తీవ్రమైంది. ఇటీవల పొందూరు మండలానికి చెందిన వైకాపా నాయకులు సువ్వారి గాంధీ ఆముదాలవలసలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అయితే ఆ వేడుకల నుంచి వైకాపా మరో నాయకులు చింతాడ రవికుమార్ వర్గానికి చెందిన కార్యకర్తలు బుధవారం ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. కర్రలతో కొట్టుకుని ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితులు సృష్టించారు. ఆమదాలవలస పట్టణానికి సమీపంలో ఉన్న కొర్లకోట జంక్షన్ వద్ద చింతాడ రవికుమార్, సువ్వారి గాంధీ ఇద్దరు పక్కపక్కనే వైకాపా కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. బుధవారం మాటల యుద్ధంతో చెలరేగి చిలికి చిలికి గాలివానగా మారింది. ఇరువర్గాల వాళ్లు వాట్సాప్ మెసెజ్ ద్వారా ముందుగా కవ్వింపు చర్యలకు దిగడంతో ఇరువర్గాలు రోడ్లపైకి వచ్చి ఒకరిపై ఒకరుకర్రలతో దాడి చేసుకున్నారు. ఆముదాలవలసలో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వైకాపా ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడంతో చర్చనీయాంశంగా మారింది. ఘర్షణ జరుగుతున్న సంఘటన తెలుసుకున్న ఇన్‌చార్జ్ సిఐ ఆదాం, ఎస్సై వై.కృష్ణ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాలపై లాఠీచార్జి చేయడంతో ఇరువర్గాలు పరుగులు తీశారు. దీంతో ఆ ప్రాంతం నిర్మానుష్యంగా మారింది.

## ఆయుష్మాన్ భారత్‌లో రోగులను నమోదు చేయండి

నరసన్నపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్‌లో రోగుల పేర్లు నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మీనాక్షి ఆదేశించారు. బుధవారం నరసన్నపేట మండలం బొరిగివలస సచివాలయంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీని ద్వారా రోగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి వైద్యాధికారి శ్రీనాథ్ పాల్గొన్నారు.

## దళితుల సామాజిక భవన నిర్మాణ స్థల సమస్యను పరిష్కరించాలి

కొత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండలంలోని కుంటిభద్ర సామాజిక భవనం నిర్మాణం స్థలం సమస్యపై అధికార యంత్రాంగం సామరస్యంగా పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తూరు మండలానికి చెందిన కుంటిభద్ర గ్రామంలో సర్వే నెంబర్ 91/6లో సుమారు 5 సెంట్లు విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిలో గత 40 సంవత్సరాలుగా కొంత మంది దళితుల అనుభవంలో ఉందన్నారు. ఆ భూమిలో సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని అధికార ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఒత్తిడి తీసుకు రావడం, ఇదే విషయమై అధికారులు దళితులను బెదిరింపులు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని దళితులు సామాజిక భవనం నిర్మాణంపై సామరస్య పూర్వకంగా పరిష్కారం చేయాలని, దళితుల మధ్య తగాదాలకు కారణం కాకూడదని ఆయన అన్నారు. గతంలో దళితులు అందరూ ఐక్యంగా సామాజిక భవనం నిర్మాణం కోసం వేరే స్థలంలో పునాదులు వేశారని ఆ స్థలంలో సామాజిక భవనం నిర్మాణం చేపడితే ఇబ్బందులు ఏమిటో చెప్పాలని ఆయన అన్నారు. దళితుల సమస్యను పరిష్కరించాలని, గతంలో సామాజిక భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో ప్రస్తుతం సామాజిక భవనం నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కొత్తూరు తహశీల్దార్ చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కుంటిభద్ర గ్రామ దళితులు రాజు, సురేష్, రమేష్, తులసి, సింహాచలం, వాసు రమణ పాల్గొన్నారు.

## చైతన్యలో నాసా స్పేస్ సెటిల్‌మెంట్ అవార్డు

నందిగాం, ఆగస్టు 2 ప్రభాతవార్త



స్థానిక పలాస శ్రీచైతన్య పాఠశాలలో నాసా స్పేస్ సెటిల్‌మెంట్ అవార్డు కార్యక్రమం నిర్వహించారు. గత ఏడాది పాఠశాలలో నిర్వహించిన స్పేస్ హోటల్ స్పేస్, కాలనీ ప్రాజెక్టులలో 20 మంది విద్యార్థులు మూడు ప్రాజెక్టులు చేయగా అందులో ఆరుగురు విద్యార్థులు ప్రయోగాత్మకంగా చేసిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకుంది. విద్యార్థిని విద్యార్థులకు ఉత్తరాంధ్ర ఏజీఎం సురుష్‌బాబు, రీజనల్ ఇన్‌చార్జ్ రామనాయుడు, కోఆర్డినేటర్ బాలరాజు, పాఠశాల హెచ్‌ఎం వై.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ రాము, డీన్ కోటేశ్వరరావు, అసోసియేట్ డీన్ షన్ముఖరావు, సి.ఇన్‌చార్జ్ జోగారావు, ఎఓ జైబాబు, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీలవేణి, నాసా ఇన్‌చార్జ్ ధర్మారావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎర్ర రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టించి ప్రయోగాత్మకంగా చేసిన ప్రాజెక్టులు ఇంటర్నేషనల్ స్థాయిలో సాయి ప్రియ పండా, దున్న జ్యోత్స్న, స్నేహసాహు, తిరుమ రెడ్డి రోజాశ్రీ, గిని మనీషా గెలుపొందినందుకు సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ ప్రాజక్టులు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిగా పదోన్నతికి అభినందనలు

కంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త

కంచిలి మండలం చిన్నకొజ్జిరియా గ్రామానికి చెందిన గొనప షన్ముఖరావు జిల్లా జడ్జిగా ఎంపికైనందుకు పలువురు అభినందనలు తెలిపారు. ఈయన ప్రస్తుతం కైకలూరులో సీనియర్ సివిల్‌జడ్జిగా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం హైకోర్టు నుంచి ఆదేశాలు ప్రకారం జిల్లా జడ్జిగా పదోన్నతి లభించడం పట్ల ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, చిన్న కొజ్జిరియా సర్పంచ్ గొనప సీతారాంతో పాటు మకరాంపురం గ్రామస్తులు టి.వి.రమణ, తదితరులు అభినందనలు తెలిపారు.

## గర్భిణీలకు సంపూర్ణ పోషకాహారం అందించడమే జగనన్న లక్ష్యం

కంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త

గర్భిణీలకు, బాలింతలకుసంపూర్ణ పోషకాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. బుధవారం కంచిలి మండల కార్యాలయంలో తల్లిపాలు వారోత్సవాలు, సంపూర్ణ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా కంచిలి ఎంపిపి దేవదాసురెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారులు, స్థానికుల సమక్షంలో గర్భిణీలకు సీమంతాలు చేస్తూ సంపూర్ణ పోషకాహారాన్ని అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గర్భిణీ బాలింతలకు ఇంటి వద్దకే సంపూర్ణ పోషకాహారం అందించాలనే ఉద్దేశం ఎట్ హోం రేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపిఓ ఇందిర, తహశీల్దార్ హైమావతి, ఎండిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఓ శివరాంప్రసాద్, లడ్డుకేశ్వరపాత్రో, వజ్జ మృత్యుంజయం, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం

కోటబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త



తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు, బాలింతలకు, గర్భవతులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని మండలంలోని కురుడు పంచాయతీ సర్పంచ్ కోతి చిన్నారావు ఎంపీటీసీ చుక్క లోకనాథంలు అన్నారు. బుధవారం కురుడు అంగన్వాడీ కేంద్రంలో పలువురికి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. ఈ పథకం ద్వారా గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు ప్రత్యేక పోషకాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సమగ్ర ఓటరు సర్వే

కోటబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సమగ్ర ఓటరు సర్వే కార్యక్రమం బూత్‌స్థాయి అధికారి బుధవారం చేపట్టారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో చేరవచ్చునని మృతి చెందిన వారి ఓట్లు తొలగింపు, రెండు చోట్ల పేరు నమోదు, అలాగే నకిలీ ఓట్లు ఉన్నట్లయితే గుర్తింపు తదితర విషయాలతో కూడిన సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారు. వీరితో పాటు ఈ సర్వేలో ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, సచివాలయ కన్వీనర్ దుబ్బ సింహాచలంలు పాల్గొన్నారు.

## 263 మంది పశువులకు ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు

కోటబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఆగస్టు నెల 1నుంచి 31 వరకు పశువులకు ముద్ద చర్మ వ్యాధులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి అన్నారు. దీనిని పాడి రైతులు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని ఊడికల పాడు, దుర్గంపేట, వరహాలమ్మపేట, ఎరకయ్యపేట గ్రామాల్లో 263 పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. ఆయనమ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని పాడి రైతులందరూ వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, కురుడు పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, పశువైద్య సిబ్బంది ముకుందరావు, నారాయణరావు, పాడి రైతులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రక్తహీనత నివారించేందుకే వైఎస్సార్ కిట్లు : ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

వీరఘట్టం, ఆగస్టు 2 ప్రభాతవార్త



గర్భిణీ, బాలింతలకు రక్తహీనత నివారించడానికి వైఎస్సార్ కిట్లును ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని దీన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. బుధవారం మండలంలోని వండువ గ్రామంలో వైఎస్సార్ సంపూర్ణ పౌష్టికాహారం ద్వారా టేక్‌హోం రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీ, బాలింతలలో రక్తహీనత నివారించడానికి పిల్లల్లో పోషణ స్థితి మెరుగుపర్చడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీలు, బాలింతలకు నేరుగా వారి ఇంటికి బియ్యం 3 కేజీలు, పప్పు 1 కేజీ, నూనె 0.500 మి.లీ మరియు వైఎస్ఆర్ కిట్‌లో బెల్లం 250 గ్రాములు, రాగిపిండి 2 కేజీలు, వేరుశనగ చెక్కి 250 గ్రాములు, డ్రై డేట్స్ 250 గ్రాములు, అటుకులు 1 కేజీ, పాలు 5 లీటర్లు మరియు 25 కోడిగుడ్లు పంపిణీ చేయుటకు ఒక నెలకు ఒక లబ్ధిదారులనకు సుమారు రూ.850లు విలువ గల పోషకాహారంను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 6 నెలల నుంచి 3 సంవత్సరాల్లోపు పిల్లలకు బాలామృతం-1 (ప్యాకెట్) గుడ్లు 25, పాలు 2.5 లీటర్లు పంపిణీకి ఒక లబ్ధిదారునకు సుమారు రూ.620లు విలువ గల పోషకాహారంను మరియు 3-6 పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను నిర్వహిస్తూ ఒక నెలకు ఒక లబ్ధిదారునలకు సుమారు రూ.553లు విలువ గల పోషకాహారంను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. లబ్ధిదారులకు కిట్లును అందజేశారు. పాలకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి.సిమ్మాలమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మిడితాన కళ్యాణి, సూపర్‌వైజర్ రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, శారద, భవానీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ఏపీ రాష్ట్రం గర్భిణీలకు మరో తల్లి : ఎంపీపీ కర్నే దీప

బూర్జ, ఆగస్టు 2 ప్రభాతవార్త



గర్భిణీలను, బాలింతలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కన్నతల్లిగా చూసుకుంటుందని ఎంపీపీ కర్నేన దీప అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బూర్జ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణపోషణ (టేక్‌హోం రేషన్) కిట్లును గర్భిణీలకు, బాలింతలకు ఆమె చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజానికి తల్లిదండ్రులు కూడా అంత ప్రేమాభిమానాలతో బిడ్డలను చూడలేరని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గర్భిణీలను అందరినీ తన బిడ్డలుగా భావించి గర్భిణీలకు పుట్టబోయే బిడ్డలు అందంగా, ఆరోగ్యవంతంగా ఉండాలనే ఆశతో వారికి ఈ కిట్లు అందజేయడం జరిగిందన్నారు. జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలన్నీ సక్రమంగా పని చేస్తున్నాయని, ఏ కేంద్రం నుంచి కూడా ఒక ఫిర్యాదు కూడా ఇప్పటి వరకు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీకా వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి

జలుమూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండలంలోని చల్లవానిపేట, లింగాలవలస సచివాలయాల్లో వ్యాధి నిరోధక టీకాలు పరిశీలన జరుగుతుందని వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించవలెను. ఈ టీకా వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ టీకాలు క్షయ, పోలియో, కంఠసరి, కోరింతదగ్గు, ధనుర్వాతం, పచ్చకామెర్లు, నీళ్ల విరోచనాలు, నిమోనియా, మెదడువాపు, తట్టు, రూబిల్ల వ్యాధులను నివారించడం జరుగుతుంది. ప్రతి నెల అన్ని అంగన్వాడీ సెంటర్ నందు మొదటి, రెండవ శనివారం మొదటి బుధవారం గర్భిణీ స్త్రీలకు టీడీ ఒకటి, రెండు ఇంజక్షన్లు వేయబడును. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ చిన్నరాజులు, ఎఎన్‌ఎంలు మోహిని, సంతోషి, ఎంఎల్‌హెచ్‌పి అమ్ములు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో నూతనంగా టెక్కలి నుంచి కొత్తూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

కొత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మ చొరవతో నూతనంగా టెక్కలి నుంచి కొత్తూరుకు జర్జంగి, శ్రీముఖలింగం, హిరమండలం మీదుగా నూతనంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటైందని మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు స్థానిక విలేకర్లకు బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇది వరకు కొత్తూరుకు పాలకొండ డివిజన్ కేంద్రంగా ఉండేదని, ఇటీవల జిల్లాల వికేంద్రీకరణలో భాగంగా టెక్కలి డివిజన్‌కు మార్పు చెందడంతో ఇక్కడి నుంచి టెక్కలి డివిజన్ కేంద్రానికి వెళ్లడానికి ప్రజలు చాలా అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఇది వరకు టెక్కలి సబ్‌కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు సారిపల్లి తెలిపారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపిన సమస్య పట్ల కొత్తూరు మండల ప్రజలు డివిజన్ కేంద్రమైన టెక్కలి రావడానికి పడుతున్న ప్రయాణ ఇబ్బందులు గమనించి కొత్తూరు హిరమండలం ప్రజల సౌకర్యార్థం ఉదయం 9.30 గంటలకు టెక్కలి డిపో నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.30 బస్సు చేరుకుని తిరిగి 1 గంటకు కొత్తూరు ఆర్టీసీ సముదాయం నుంచి టెక్కలికి బయలుదేరుతుందని సారిపల్లి తెలిపారు. కొత్తూరు, హిరమండలం మండల ప్రజానీకం అవసరాలు అవస్థలు తెలుసుకుని అనతికాలంలోనే టెక్కలి నుంచి కొత్తూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడంలో ముఖ్యభూమిక పోషించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మకు పార్టీ మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, గండివలస ఆనందరావు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

సారవకోట, ఆగస్టు 1 ప్రభాతవార్త

నరసన్నపేట నియోజకవర్గ నాయకులు పనుతుల జయరామ్ ఆధ్వర్యంలో క్రియాశీలక వాలంటీర్లకు మరియు జన సైనికులకు కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సారవకోట మండల జనసేన పార్టీ నాయకులు సూర్యనారాయణ, జనసైనికులు పాల్గొన్నారు.

## సెల్‌టవర్‌ను ఏర్పాటు చేయరూ!

నందిగాం, ఆగస్టు 2 ప్రభాతవార్త

కొండల ప్రాంతం మదనాపురంలో బిఎస్‌ఎన్‌ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయాలని స్థానిక యువకులు కోరారు. ఈ మేరకు టెక్కలి సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు నమ్మి గున్నయ్య, రాంబాబు, పైల తేజారావు, ఖగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మదనాపురం, భర్తుపురం, జమ్మిపేట, కైజోల తదితర కొండల ప్రాంత గ్రామాలకు సెల్, నెట్ సేవలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పీఏసిఎస్ పాలకవర్గం పదవీకాలం పొడిగింపు

నందిగాం, ఆగస్టు 2 ప్రభాతవార్త

దిమిలాడ, లట్టిగాం పిఏసిఎస్ పాలకవర్గం పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించారు. దిమిలాడ చైర్‌పర్సన్‌గా బాలక మధుసూదనరావు, సభ్యులుగా బొంగి మోహనరావు, రట్టి నాగరాజు, లట్టిగాం చైర్‌పర్సన్‌గా కురమాన బాలకృష్ణారావు, సభ్యులుగా కవిటి వీరన్న, బుడ్డ ధనుంజయరావులు నియామకం పొందారు. ఈ పాలకవర్గం 2024 జనవరి 31వ తేదీ వరకు కొనసాగుతుంది.

## చెత్త నుంచి సంపద సృష్టించండి

నందిగాం, ఆగస్టు 2 ప్రభాతవార్త

చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం సంపాదించాలని డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ అన్నారు. వల్లభరాయుడుపాడు పంచాయతీలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్మీ కంపోస్టు తయారీ చేపట్టి రైతులకు విక్రయించాలని కార్యదర్శులు రామానాయుడు, నంద కిషోర్‌లకు సూచించారు. కేంద్ర నిర్వహణపై సూచనలిచ్చారు. అనంతరం వివిధ రకాల మొక్కలు నాటారు. సర్పంచ్ ఎం.సీతారాం, ఉపసర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మొక్కలు మానవ మనుగడకు దోహదం : డ్వామా పీడీ చిట్టి రాజు

హిరమండలం, ఆగస్టు 2 ప్రభాతవార్త



మానవ మనుగడకు మొక్కలు దోహదపడతాయని డ్వామా పీడీ జి.చిట్టిరాజు అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన హిరమండలంలోని మోనింగి వారి చెరువు గట్టుపైన 100 మొక్కలు, శుభలయ కాసిన చెరువు గట్టుపైన 100 మొక్కలను ఉపాధిహామీ పథకంలో భాగంగా నాటించారు. ఈ సందర్భంగా పీడీ జి.చిట్టిరాజు మాట్లాడుతూ జిల్లాలో లక్ష మొక్కలు నాటాలని ఈ వర్షాకాలంలో ప్రతి గ్రామంలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటించాలని అన్నారు. మొక్కలు కాయలు, పండ్లుతో పాటు మంచి ఆక్సిజన్‌ను ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ బి.శ్రీనివాసరావు, సర్పంచ్ వి.చిరంజీవి, ఎంపీటీసీ ప్రతినిధి మీసాల రామకృష్ణ, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

రాజాం, ఆగస్టు 2 ప్రభాతవార్త

భారతదేశ త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలు రాజాం మున్సిపాలిటీ పరిధి బొబ్బిలి రహదారిలో ఉన్న గ్యాస్ గొడౌన్‌లో రెడ్‌క్రాస్, కోవిడ్ 19 రిలీఫ్ టీం సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చీపురుపల్లి డిఎస్పీ శ్రీనివాస్ చక్రవర్తి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ జెండాను రూపకల్పన చేసిన మహానుభావుడని, జాతీయ పతాకం అనే ఆంగ్ల గ్రంధాన్ని రచించారని తెలిపారు. వెంకయ్య ఆంధ్రరాష్ట్రంలో జన్మించడం తెలుగు ప్రజలు చేసుకున్న పుణ్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంలో డిఎస్పీ చక్రవర్తి పోలీస్ యూనిఫాంలో ఉండి కూడా షూష్ తీయకుండా నివాళులు అర్పించడంతో స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. డీఎస్పీ చక్రవర్తి స్థానిక సిఐ కె.రవికుమార్, రెడ్‌క్రాస్, కోవిడ్ 19 రిలీఫ్ టీం సభ్యులు, కొత్తసాయి ప్రశాంత్‌కుమార్, మక్క అప్పలనాయుడు, పెంకి చైతన్యకుమార్, సీనియర్ పాత్రికేయులు యాదవ్, తిరుమల, రాజా తదితరులు పాల్గొన్నారు.

03-08Pg10exHMNWJQEG:Layout 1 1/1/02 6:28 AM Page 1





## వన్డే విక్టరీ జోష్‌తో

# మరో టి20 సిరీస్!

### నేటి నుంచి భారత్ విండీస్ మధ్య ఐదు టి20 సిరీస్

**ట్రినిడాడ్,ఆగస్టు 2:** ప్రయోగాలుచేసి మరీ విండీస్‌పై వన్డేసిరీస్ సొంతంచేసుకున్న టీమిండియా రెండురోజుల వ్యవధిలోనే మరో సిరీస్‌కు సిద్ధం అయింది. ఈసారి వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌లో తలపడుతోంది. హార్దిక్ పాండ్య నాయకత్వంలోని భారత్ బరిలోని దిగుతుండగా కీలక ఆటగాళ్లను ఎంపికచేసుకుని మరీ విండీస్ సిద్ధం అయింది. కుర్రాళ్లకు సదవకాశం వచ్చిన ఈసిరీస్‌ను వినియోగించుకుంటే వచ్చే ఏడాది జరిగే పొట్టికప్ సంగ్రామంలో ఆడే అవకాశం వచ్చింది. ఇకకొత్తసిరీస్‌లో ఐదు టి20ల సిరీస్ వచ్చింది. యువ బౌలర్లు అర్షదీప్‌సింగ్; ఉమ్రాన్ మాలిక్, ఆవేశ్‌ఖాన్,ముకేష్‌కుమార్, చాహల్, రవిబిష్ణోయ్, అక్షర్‌పటేల్‌తోకూడిన భారతబౌలింగ్‌దళం బరిలోకి వస్తున్నది. రోవ్‌మన్‌పావెల్, కేల్ మేయర్స్, రోస్టన్‌ఛేజ్, హెట్‌మెయిర్, పూరన్, హోల్డర్ వంటి హేమాహేమీలైన టి20 బ్యాటర్లను తట్టుకుని పరుగులు కట్టడిచేయాలి. భారత్ వెస్టిండీస్‌లమధ్య టి20 సిరీస్ మ్యాచ్‌లు తొలిటి20 గురువారం జరుగుతుంది. రెండో టి20 ఆరోతేదీ, మూడు ఎనిమిది, నాలుగో టి20 12వ తేదీ ఐదో టి20 మ్యాచ్ ఆగస్టు 13 జరుగుతుంది.రాత్రి ఎనిమిది గంటలకు ఈమ్యాచ్‌లన్నీ ప్రారంభం అవుతాయి. ఇక భారత్ జట్టులో హార్దిక్ పాండ్య, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ,సంజుశాంసన్, అక్షర్‌పటేల్, చాహల్, అర్షదీప్‌సింగ్,ముకేష్‌కుమార్‌లుంటారని అంచనా. విండీస్‌నుంచి రోవ్‌మన్‌పావెల్, కేల్‌మేయర్స్, జాన్సన్ ఛార్లెస్, రోస్టన్ ఛేజ్,షిమ్రోఎన్ హెట్‌మెయర్, నికోలస్‌పూరన్; రొమారియో షెపర్డ్, ఒషానె థామస్, జాసన్ హోల్డర్, అకీల్ హుసేన్, అల్జారీజోసఫ్‌లను బోర్డునిర్ణయించింది.


## వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్, కుల్దీప్‌లు

# టాప్!

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 2:1తో టీమిండియా సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్‌కిషన్, కుల్దీప్ యాదవ్‌లు తన స్థానాలను మెరుగుపరుచుకున్నారు. బ్యాటింగ్ విభాగంలో ఇషాన్‌కిషన్ 43వ ర్యాంక్, బౌలర్లలో కుల్దీప్ 14వ ర్యాంకును సొంతంచేసుకున్నారు. విధ్వంసక ఓపెనర్ ఇషాన్ రెండో టెస్టు,మూడు వన్డేల్లో వరుసగా నాలుగు అర్ధసెంచరీలు కొట్టాడు. దాంతోఈ లెఫ్ట్ హ్యాండర్ 14 స్థానాలు ఎగబాకి 45వ ర్యాంకు సొంతంచేసుకున్నాడు. కుల్దీప్‌కూడా ఏకంగా 8స్థానాలు మెరుగుపడి 14వ ర్యాం కులో నిలిచాడు. ఈ సిరీస్‌లో కుల్దీప్‌మూడు వన్డేల్లోను ఏడు వికెట్లు తీసాడు.వన్డేసిరీస్‌లో రెండు, మూడు వన్డేలకు దూరంగా ఉన్న కోహ్లీ, రోహిత్‌లు ఒక్కో స్థానం కోల్పోయారు. అంతకుముందు టాప్10లో హిట్‌మ్యాన్ ఉంటే 11వస్థానం, 8వ స్థానంలో ఉన్న కోహ్లీ 9వ ర్యాంకుకు పడిపోయారు. ఇక బౌలింగ్ రాంకింగ్స్‌లో గాయంతో వన్డే సిరీస్‌కు దూరంఅయిన మహ్మద్‌సిరాజ్ ఒకస్థానం దిగజారి 677 పాయింట్లతోనాలుగో స్థానంలోనిలిచాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజం టాప్‌రాంక్ కాపాడుకున్నాడు. 886 పాయింట్లతో బాబర్ ఆజమ్ తొలిస్థానంలో ఉండగావండర్‌డుసెన్777 పాయింట్లతో రెండు,755 పాయింట్లతో ఫకర్‌జమాన్ మూడోస్థానంలో ఉన్నాడు. టీమిండియానుంచి శుభ్‌మన్‌గిల్ 724 పాయింట్లతో ఏడోస్థానంలో ఉన్నాడు. ఇకబౌలర్ల విభాగంలో జోష్ హేజిల్‌వుడ్ 705 పాయింట్లతో టాప్‌లో ఉంటే 686 పాయింట్లతో మిచెల్‌స్టార్క్, 682 పాయింట్లతో రషీద్‌ఖాన్‌లు రెండుమూడుస్థానాల్లో నిలిచారు.





## ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్‌లో..

# సింధు, ప్రణయ్,శ్రీకాంత్‌ల బోణీ

**సిడ్నీ:** భారత స్టార్ షట్లర్ పివిసింధు, ప్రణయ్; కిడాంబిశ్రీకాంత్‌లు ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో బోణీచేసారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలిరౌండ్‌లో మాజీ వరల్డ్ ఛాంపియన్ పివిసింధు 21-18, 21-13 తేడాతో భారత్‌కే చెందిన అష్మితా చాలిహాపై గెలుపొందింది. తనకంటే జూనియర్ అయిన అష్మితాపై పివిసింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. రెండుగేమ్స్‌ను వరుసగా గెలిచి రెండోరౌండ్‌కు దూసుకువెళ్లింద.ఇ తొలిరౌండ్‌లో కాస్తపోరాడిన అష్మితా రెండో రౌండ్‌లో సింధు స్మాష్‌లైన్‌గేమ్‌కు చేతులెత్తేసింది. పురుషుల సింగడిల్స్‌లో ఆరోసీడ్ హెచ్‌ఎస్‌ప్రణయ్ 21-18, 16-21, 21-15 తేడాతో హాంకాంగ్ షట్లర్ లీచూక్‌యీని ఓడించాడు. ఈ విజయం కోసం ప్రణయ్ ఎక్కువ శ్రమించాడు. హాంకాంగ్‌ప్లేయర్ గట్టిపోటీ ఇవ్వడంతోమూడు గేమ్స్‌లోనూ ప్రణయ్ ఎంతోకష్టపడాల్సివచ్చింది. రెండో గేమ్ ఓడినా మూడో గేమ్‌లో పుంజుకుని హాంకాంగ్ ప్లేయర్‌ను మట్టికరిపించాడు. ఇక మరో మ్యాయచ్‌లో కిడాంబి శ్రీకాంత్ 21-18, 21-7 తేడాతో జపాన్ ప్లేయర్ కేంటా నిషిమోటోను చిత్తుచేసాడు. శ్రీకాంత్ ఆడుతూ పాడుతూ ఈగేమ్ గెలిచాడు. ముందురోజు ప్రారంభం అయిన ఈ టోర్నీలో కామన్వెల్త్ గేమ్స్ రజత పతకధారులు డబుల్ షట్లర్లు పుల్లెల గాయిత్రి ట్రీసీ జాలీలు శుభారంభంచేసారు. 17వ ర్యాంకర్ గాయత్రి ట్రీసా 21-16, 21-17 తేడాతో 29వ ర్యాంకర్ కేథరిన్ చోయిజోసెపైన్‌వు జోడీని మట్టికరిపించారు.

# భద్రత రీత్యా భారత్ పాక్ మ్యాచ్ రీషెడ్యూల్!



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా అక్టోబరునుంచి ప్రారంభం అవుతున్న వన్డేప్రపంచకప్ కోసం అన్ని జట్లు సిద్ధం అవుతున్నాయి. భారత్ పాక్ మ్యాచ్‌తేదీపై మాత్రం ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది. భద్రతా కారణాల రీత్యా ఈమ్యాచ్ తేదీ మార్పుపై బిసిసిఐ, ఐసిసి అధికారిక ప్రకటన చేస్తాయని తెలుస్తోంది. తేదీమార్పుపై అటు పాక్‌క్రికెట్‌బోర్డుకూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ముందుగా విడుదలచేసిన షెడ్యూలుప్రకారం భారత్ పాక్ మ్యాచ్ అక్టోబరు 15న అహ్మదాబాద్ వేదికగా జరగాలి. అయితే నవరాత్రి ఉత్సవాల ప్రారంభంరోజునే ఈమ్యాచ్ ఉండటంతో భద్రతా సంస్థలు మ్యాచ్‌తేదీనిమార్చాలని బిసిసిఐకి సూచించాయి. దీనితో మ్యాచ్‌తేదీని ఒకరోజు ముందుకు అంటే 14వ తేదీకి మార్చాలని నిర్ణయించినట్లు సమాచారం. పిసిబి కూడా ఈ తేదీకి అంగీకరించింది. పాకిస్థాన్ తలపడే రెండు మ్యాచ్‌ల తేదీలమార్పులకు సంబంధించి ఐసిసి, బిసిసిఐ చేసినప్రతిపాదనలకు పిసిబి అంగీకరించిందని తెలుస్తోంది. అక్టోబరు 14న తెలామ్యాచ్ అంతకుముందు శ్రీలంకతోజరిగే మ్యాచ్ తేదీ కూడా మార్చాలనినిర్ణయించినట్లు సమాచారం. బాబర్ ఆజమ్ సేనశ్రీలంకతో హైదరాబాద్‌లో అక్టోబరు 12న మ్యాచ్ ఆడాలి. అయితే మొదటిమ్యాచ్ తేదీ మారుతుండటంతో ఈమ్యాచ్‌ను కూడా రెండురోజులముందుకు అంటే అక్టోబరు పదవ తేదీకి జరుపుతారని సమాచారం. దీనితో భారత్‌తోమ్యాచ్‌కుముందు పాకిస్థాన్‌కు మూడు రోజుల వ్యవది లభిస్తుంది. రెండుమ్యాచ్‌ల తేదీలను మార్చేందుకు ఐసిసి, బిసిసిఐలు పిసిబిని ఇసంప్రదించాయి. మరికొన్ని జట్లుకూడా మ్యాచ్‌లను రీషెడ్యూలుచేయాలనికోరుతున్నాయి. దీనితో త్వరలో అప్‌డేటెడ్ షెడ్యూలును ప్రకటించేందుకు బిసిసిఐ సిద్ధం అవుతోంది.

# వర్సిటీ గేమ్స్‌లో అథ్లెట్ పరుగు విడియో వైరల్!




**బీజింగ్:** చైనాలో జరుగుతున్న వేసవి వరల్డ్ యూనివర్సిటీగేమ్స్‌లో మహిళల 100 మీటర్ల రేసు విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కొత్త రికార్డులేమీ కాదు కానీ ఈ టోర్నీలో ఒక అథ్లెట్‌ప్రదర్శన విస్తుపోయేలాచేసింది. అంతర్జాతీయ టోర్నీలో పాల్గొన్న ఈ అథ్లెట్ కనీస పోటీ కూడా ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం ఆటకు ముందు వార్మప్ మూవ్‌మెంట్స్‌కూడా చేయలేకపోయింది. ఆమెప్రవర్తన అక్కడున్నవారిని ఆశ్చర్యపోయేలాచేసింది. చెంగ్డూవేదికగా జరుగుతున్న 31వ సమ్మర్ వరల్డ్‌వర్సిటీగేమ్స్ జరుగుతున్నాయి.మహిళల 100 మీటర్ల రేస్ నిర్వహించగా సోమాలియా తరపున నస్రా అబుకర్ ఆలీ అనే అథ్లెట్‌పాల్గొంది. రేసుప్రారంభానికి ముందు ఆటగాళ్లంతా పోటీకి సిద్ధం అవుతూ వార్మప్‌మూవ్‌మెంట్స్ చేస్తుంటే నస్రా వాటిని చేయలేకపోయింది. ఈ పోటీకి ఆమె ఏమాత్రం ఫిట్‌గా లేదు. ప్రారంభం కాగానే అథ్లెట్లు చిరుతల్లా దూసుకుపోతుంటే నస్రా మాత్రం చాలా నిదానంగా పరిగెత్తుతూ కనిపించింది. మిగిలినవారంతా 12 సెకన్లలోపే రేసును పూర్తిచేస్తే నస్రామాత్రం పార్కులో పరుగెడుతున్నట్లు బాధ్యతా రాహిత్యంగా ఉంది. ఈరేస్ వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కాగా ఈ అథ్లెట్ నస్రా సోమాలియా అథ్లెటిక్ ఫెడరేషన్ అధ్యక్షుడు మేనకోడలు కావడం ఈ వివాదానికి మరింత ఆజ్యంపోసింది. బంధుప్రీతి కారణంగానే కనీస అర్హతకూడా లేని ఈమెను పోటీలకు ఎంపికచేసారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

# వాణిజ్యం

# స్టాక్ మార్కెట్లకు ఫిట్చ్ రేటింగ్స్ ఎఫెక్ట్

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. అమెరికా సార్వభౌమ రేటింగ్‌ను ఫిట్చ్ రేటింగ్ ఏజెన్సీ తగ్గించడం ఇందుకు కారణం. ఎఎఎగా ఉన్న రేటింగ్‌ను ఎఎప్లస్‌కు తగ్గించడంతో పాటు రానున్న మూడేళ్లలో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణిస్తుందని సంకేతాలిచ్చింది. పెరుగుతున్న రుణ భారాన్ని ఇందుకు కారణంగా చూపింది. 2011లోనూ ఇలానే స్టాండర్డ్ అండ్ పూర్ రేటింగ్ ఏజెన్సీ అమెరికా రేటింగ్‌ను తగ్గించింది. అప్పట్లో ప్రపంచ మార్కెట్లు ఇలానే స్పందించాయి. ఇప్పుడూ అదే తరహాలో స్పందించడంతో సూచీలు పతనమయ్యాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లు సహా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలూ నష్టాల బాటపట్టాయి. దేశీయ సూచీల నష్టానికి కొన్ని ఇతర కారణాలూ తోడయ్యాయి. మొత్తానికి ఫిట్చ్ ఎఫెక్ట్‌తో సెన్సెక్స్ ఓ దశలో 1000కిపైగా నష్టపోయింది. తర్వాత కోలుకుంది. ఆసియా



మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా, యూరోపియన్ మార్కెట్లు కూడా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 66,064.41 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగించింది. ఓ దశలో వెయ్యికిపైగా పాయింట్లు క్షీణించి 65,431.68 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి కాస్త కోలుకుని 676.53పాయింట్లు నష్టపోయి 65,782.78 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 207 పాయింట్లు క్షీణించి 19,526.55 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా మినహా మిగిలిన అన్ని షేర్లు క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో గత కొన్ని రోజులుగా విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగుతున్నారు. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో రూ.93 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది.

## కింగ్‌ఫిషర్‌తోనే మాల్యా పతనం: కిరణ్ మజుందార్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ మాల్యా గురించి తెలియని వారు చాలా తక్కువ మందే ఉంటారు. ఎందుకంటే బ్యాంకులకు రూ.9వేల కోట్లకుపైగా రుణాలు ఎగేసి, విదేశాలకు పారిపోయిన వ్యక్తిగా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో తలదాచుకుంటున్న ఆయన్ను భారత్‌కు తీసుకు వచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ఆయనపై ముద్ర పడింది. దీనంతటికీ కారణం ఆయన స్థాపించిన కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ అనే చెప్పుకోవాలి. 2008 వరకు విజయ్ మాల్యా దేశంలో లిక్కర్ కింగ్‌గా గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యాపారవేత్త. మెక్ డొవెల్, యునైటెడ్ బ్రూవరీస్ సంస్థలకు అధినేతగా ఉన్నారు. కానీ చివరకు వ్యాపారా



లన్నీ అమ్ముకుని, కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసేసుకుని విదేశానికి పారిపోయే పరిస్థితికి దారి తీసిన కారణాన్ని మరో ప్రముఖ వ్యాపారవేత్త బయోకాన్ ఛైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా వెల్లడించారు. జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్ కాస్ట్‌లో తన అభిప్రాయాలను ఆమె పంచుకున్నారు. మాల్యా తనకు మంచి స్నేహితుడిగా ఆమె పేర్కొన్నారు. తనను సోదరిగా ఆయన పిలిచే వారని చెప్పారు. యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ అధినేతగా ఉన్న మాల్యా కొత్త వ్యాపారాల్లో ప్రయత్నాలు చేశారని, ఆ క్రమంలో 2003లో కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ స్థాపించడమే ఆయన చేసిన పెద్ద తప్పు అని కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. 2008లో ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన తర్వాత నుంచి మాల్యా పతనం మొదలైనట్లు చెప్పారు. 'వేగంగా అంతర్జాతీయ సర్వీసుల్లోకి వెళ్లడమే పెద్ద తప్పిదం. ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి ఆయన సామ్రాజ్య క్షీణత మొదలైంది. ఎయిర్‌లైన్స్ ఆర్థికంగా లాభసాటి కాలేదు. బీర్ వ్యాపారం వెలిగిపోతోంది. దానికే పరిమితమై ఉంటే అతడు ఇప్పటికీ గొప్ప విజయవంతమైన వ్యాపారవేత్తగా కొనసాగే వారు అని కిరణ్ మజుందార్ షా వివరించారు.

# క్షీణించిన అమెరికా క్రెడిట్ రేటింగ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 2:** అమెరికా ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగో లేదు. చైనా తర్వాత యుఎస్ పరిస్థితి సన్నగిల్లిందని రేటింగ్ ఏజెన్సీ చర్యలు హెచ్చరిస్తున్నాయి. ఇది నిజంగా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు షాకింగ్ న్యూసే. ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ అమెరికా క్రెడిట్ రేటింగ్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవలి సంవత్సరాల్లో యుఎస్ ఆర్థిక, రుణాల పరిస్థితి మరింత దిగజారిందని ఏజెన్సీ పేర్కొంది. 2011 తర్వాత అమెరికా క్రెడిట్ రేటింగ్ పడిపోవడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో ఫిట్చ్ అమెరికా రేటింగ్‌ను ఎఎఎ నుంచి ఎఎప్లస్‌కి తగ్గించింది. పెరుగుతున్న అప్పుల భారం దృష్ట్యా తాజా తగ్గింపు జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమెరికా అప్పులు జిడిపిలో 98శాతంగా ఉన్నాయి. గత 20యేళ్లలో అమెరికాలో పాలనా స్థితి మరింత దిగజారిందని ఫిట్చ్ పేర్కొంది. ఫిట్చ్ అనేది దేశాలు లేదా కంపెనీల క్రెడిట్ యోగ్యతను అంచనా వేసే ప్రపంచం లోని మూడు ప్రధాన స్వతంత్ర ఏజెన్సీల్లో ఒకటి. అయితే యుఎస్ ఆర్థిక మంత్రి జానెట్ యెల్లెన్ దీనిని ఏజెన్సీ తాజా చర్యను ఏకపక్షమైనదిగా పేర్కొన్నారు. 2018-2020 మధ్యకాలానికి సంబంధించిన పాత డేటా ఆధారంగా ఏజెన్సీ ఈ రేటింగ్‌ను ఇచ్చిందని ఆయన అన్నారు. రానున్న కాలంలో రేటింగ్ మరింతగా దిగజారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టు బడిదారులు క్రెడిట్ రేటింగ్‌లను ఇన్వెస్ట్‌మెంట్ నిర్ణయాలు తీసుకోవటానికి బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తారు. కంపెనీ లేదా ప్రభుత్వ సాధనాల్లో డబ్బు పెట్టుబడి పెట్టడంలో ఎంత రిస్క్ ఉంటుందో ఇది చూపిస్తుంది. యుఎస్ ప్రభుత్వ సాధనాల్లో పెట్టుబడి పెట్టడం సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. ఎందుకంటే దాని ఆర్థిక




వ్యవస్థ ప్రపంచంలోని అతిపెద్ద పరిమాణాన్ని కలిగిఉంది. ఇతర దేశాల కంటే స్థిరంగా ఉంది. అయితే ఈ యేడాది ప్రభుత్వం తీసుకున్న రుణంపై భారీ రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ దిగజారితే అది పరోక్షంగా ప్రపంచదేశాల ఆర్థికాలను దెబ్బతీస్తుంది.

# ఇండిగో నికరలాభం రూ.3091 కోట్లు

**ముంబై,ఆగస్టు 2:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అత్యధిక లాభాలను నమోదుచేసింది. మొదటి త్రైమాసికంలో రూ.3091 కోట్ల నికరలాభం ఆర్జించింది. రాబడులు కూడా 30శాతం పెరిగాయి. క్రమానుగతంగా లాభాలు 236శాతం లాభాలు ఆర్జించాయి. అంతకుముందు ఆర్థికసంవత్సరంలో ఇదే కాలంలో చౌకధరల విమానయానసంస్థ 1064.2 కోట్లనష్టం చవిచూసింది. ఏడాది గడిచేసరికి ఒక్కసారిగా లాభాల్లోకి దూసుకువచ్చింది. అదేవిధంగా మార్చి త్రైమాసికంలలో నికరలాభం కూడా 236శాతం పెరిగింది. 919.8 కోట్ల మేర నమోదయి లాభం ఒక్కసారిగా రూ.3091 కోట్లకు చేరింది. టికెట్ల ధరలు పెంచడం, పోటీ నీరసించడంతో ఇండిగో నికరంగా 16,683 కోట్ల అమ్మకాలుచేసింది. గత ఏడాదితోపోలిస్తే 29.7శాతం వృద్ధిని నమోదుచేసింది. 12,855.3కోట్లు గత ఏడాది తొలిత్రైమాసికంలో నమోదుచేసింది. మార్చి త్రైమాసికంతో పోలిస్తే 17.8శాతం పెరిగింది. ఇక రాబడులపరంగాచూస్తే 17160 కోట్లరూపాయలు ఆర్జించింది. నిర్వహణ పనితీరు, సేవల అమలు, మార్కెట్‌సానుకూల పరిస్థితులే రాబడులను పెంచినట్లు సిఇఒ పీటర్ ఎల్బర్స్ వెల్లడించారు. అంతేకాకుండా ఈత్రైమాసికంలోనే కొత్తగా 500విమానాలను ఆర్డర్‌చేసామని సిఇఒ తెలిపారు.

# హార్లే డేవిడ్‌సన్ ధరలు పెంపు!

**ముంబై, ఆగస్టు 2:** హార్లే డేవిడ్‌సన్ ప్రియులకు భారీ షాక్. హీరో మోటోకార్ప్ హార్లే డేవిడ్‌సన్ బైక్స్ లేటెస్ట్ బైక్ ధరలను భారీగా పెంచేసింది. ఏకంగా రూ.,10,500మేర ధరలను పెంచింది. ఈ పెరుగుదల అన్ని వేరియంట్లకు వర్తిస్తుందని హీరోమోటోకార్ప్ ధృవీకరించింది. ధర పెంపు తర్వాత, హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 బైక్ ధర రూ.2,39,500 నుంచి ప్రారంభమవుతుంది. ప్రస్తుత ప్రారంభ ధర ఆగస్టు 3 వరకు అందుబాటులో ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారులు రూ.5వేల టోకెన్ మొత్తాన్ని చెల్లించి బైక్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. హీరో మోటోకార్ప్ గత నెలలో విడుదల చేసిన హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 కొత్త ధరను ప్రకటించింది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిరంజన్ గుప్తా మాట్లాడుతూ, హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 ప్రారంభించినప్పటి నుంచి మంచి ఆదరణ లభించిందనీ, ఆన్‌లైన్ బుకింగ్‌ల తదుపరి విండోకు వర్తించే కొత్త ధరను ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. హీరో మోటో భాగస్వామ్యంతో, అమెరికా ప్రీమియం ఆటోమొబైల్ హార్లే డేవిడ్‌సన్ భారత మార్కెట్‌లో తన పోర్ట్‌ఫోలియోను అందుబాటులోకి తెస్తోంది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు హీరో మోటోకార్ప్ ధృవీకరించింది.




## బిఎఫ్ఎస్ఐ రంగాల్లో లాభాల వృద్ధి

### మోతీలాల్ ఓస్వాల్ అంచనా

**ముంబై, ఆగస్టు 2:** దేశంలోని బ్యాంకింగ్, ఫైనాన్స్, సర్వీసెస్ రంగాల పనితీరు అంచనాలకు అనుగుణంగానే ఉందని ప్రముఖ ఆర్థికసేవల సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ ప్రకటించింది. దేశీయ బ్రోకరేజి సంస్థ ఈ త్రైమాసికంలో ఈ రంగాల సేవలు 120 విభిన్న కంపెనీల సేవలను పరిగణనలోనికి తీసుకుని అంచనా వేసింది. వీటి అంచనాలు ఏటికేడాది చొప్పున చూస్తే 47శాతం పెరిగినట్లు వివరించింది. నిఫ్టీ 12 నెలల గరిష్టంగాను, ఐదు శాతం డిస్కౌంట్‌లో సుదీర్ఘ కాలంపు సగటులో నడిచినట్లు మోతీలాల్ ఓస్వాల్ వివరించింది. ప్రత్యేకించి బిఎఫ్ఎస్ఐ, ఆటో రంగాలు 42 శాతం వార్షిక వృద్ధితో ఉన్నాయి. ఆటోమొబైల్ రంగం 10,200 కోట్లు లాభాలు ఆర్జించింది. అదే గత ఏడాది తొలి త్రైమాసికంలో 2900 కోట్లు నష్టం చవిచూసింది. నిఫ్టీ 50సూచీలో ఉన్న 43 కంపెనీలు 43శాతం లాభాల్లో వృద్ధిని నమోదు చేసాయి. టాటామోటార్స్ బిపిసిఎల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకులున్నాయి.




బ్యాంకుల రాబడుల వృద్ధి కూడా స్థిరంగా ఉంది. యూనియన్ బ్యాంకు 15 బేసిస్ పాయింట్లు పెరిగినట్లు మోతీలాల్ ప్రకటించింది. ఇక ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపరంగా చూస్తే గత ఏడాది నుంచి చూస్తే మొదటి త్రైమాసికంలో రూ.24,300 కోట్లు లాభదాయకతను నమోదు చేసాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.8300 కోట్లు నష్టం చవిచూసిన కంపెనీలు ఈ సారి లాభాలు పెంచుకోగలిగాయి. ఇక ఐటి సేవలరంగపరంగా కంపెనీల పనితీరు నీరసించింది.

# ఆటో సేల్స్ రివర్స్‌గేర్!

**ముంబై, ఆగస్టు 2:** దేశీయంగా ఆటో అమ్మకాలు జులైలో నెమ్మదించాయి. మారుతి సుజుకీ, హ్యుండాయ్ మోటార్స్ కంపెనీల విక్రయాలు ఒక అంకె వృద్ధికి పరిమితమయ్యాయి. మారుతి సుజుకీ గత ఆర్థిక సంవత్సరం జులైలో మొత్తం 1,75,916 వాహనాలను విక్రయించగా, జులైలో ఈ సంఖ్య స్వల్పంగా 3శాతం పెరిగి 1,81,630 యూనిట్లకు చేరింది. 'ఈ జులైలో మా ఎస్‌యువి అమ్మకాలు 42,620 యూనిట్లు. కేరళ ఓనమ్ పండుగతో ప్రారంభం కానున్న పండుగ సీజన్ నుంచి ఆటో పరిశ్రమ అమ్మకాల్లో వృద్ధి ఆశించవచ్చు' అని కంపెనీ మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు. హ్యుండాయ్ మోటార్స్ ఇండియా ఈ జులైలో 66,701 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే ఏప్రిల్‌లో అమ్మిన 63,851 వాహనాలతో



పోలిస్తే నాలుగు శాతం అధికం. 'స్పోర్ట్ యుటిలిటీ వెహికల్ వాహనాలకు డిమాండ్ లభించడంతో జులైలో దేశీయంగా 60వేలకుపైగా అమ్మకాలను సాధించగలిగాము' అని కంపెనీ సిఒఒ తరుణ్ గార్గ్ తెలిపారు. టాటా మోటార్స్ స్వల్పంగా అమ్మకాలు తగ్గాయి. గతేడాది జులైలో 81,790 వాహనాలను విక్రయించగా, ఈ జులైలో నాలుగుశాతం తగ్గుదలతో 80,633 యూనిట్లకు పరిమితమయ్యాయి. మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో 18శాతం వృద్ధి సాధించింది. గతేడాది జులైలో మొత్తం 56,148 యూనిట్లకు విక్రయించగా, ఈ జులైలో 66,124 వాహనాలను అమ్మింది. ముఖ్యంగా ప్యాసింజర్ విభాగంలో 29శాతం వృద్ధిని నమోదు చేసింది. ద్విచక్ర వాహన విక్రయాలకు డిమాండ్ కొనసాగడంతో చెప్పుకోదగిన స్థాయిలో విక్రయాలు జరిగాయి. బజాజ్ ఆటో 10శాతం తగ్గుదలను నమోదు చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 12శాతం, హీరోమోటోకార్ప్ 32శాతం, టివిఎస్ మోటార్స్ 4శాతం అమ్మకాలు చొప్పున పెరిగాయి. మొత్తంగా వార్షిక ప్రాతిపదికన ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 3శాతం స్వల్ప పెరుగుదల నమోదు చేశాయి. ఈ జులైలో వీటి విక్రయాలు 3,52,492 యూనిట్లకు చేరాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.